సత్యమేవ జయతే


సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4 వెల: ₹ 5.50

సంపుటి: 17
సంచిక: 30

సోమవారం 22-4-2024



'ప్రజా ప్రతినిధులు చేయాల్సింది రెండే, ప్రజా సేవలో సమర్థతను చాటుకోవడమా! లేక తప్పుకోవడమా!'



బెంగళూరు రనౌట్

కోల్‌కతా ఖాతాలో ఐదో విజయం.. ఆఖరి బంతికి ఓడిన ఆర్‌సీబీ - 14లో



రేట్ల కోతతో రాణించేవి ఏవి?

బంగారానికి అనుకూలం.. ఈక్విటీలకు గణనీయ నష్టాలు - 15లో

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



ఎన్నికల్లో నెగ్గలేక రాజ్యసభకు..

లోక్‌సభ ఎన్నికల్లో నెగ్గలేనివారు.. రాజస్తాన్ నుంచి రాజ్యసభకు వెళ్లారని కాంగ్రెస్ నేత సోనియాపై ప్రధాని మోదీ విమర్శలు చేశారు.

వివరాలు 6లో ▸



నా భర్తను చంపాలని చూస్తున్నారు

ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను కడతేర్చాలని కేంద్రంలోని బీజేపీ సర్కార్ బలంగా కోరుకుంటోందని ఆయన భార్య సునీత ఆరోపించారు.

వివరాలు 6లో ▸



ఆగని ఇజ్రాయెల్ దాడులు

దక్షిణ గాజా నగరమైన రఫాలో శరణార్థి శిబిరాలపై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 22 మంది ప్రాణాలు కోల్పోయారు.

వివరాలు 6లో ▸



ముయిజ్జుకు భారీ మెజారిటీ

మాల్దీవుల పార్లమెంట్ ఎన్నికల్లో అధ్యక్షుడు ముయిజ్జు సారథ్యంలోని పీఎన్‌సీ 93కు గాను 60కి పైగా సీట్లలో విజయం సాధించింది.

వివరాలు 6లో ▸

ఫ్యాక్ట్‌చెక్

బాబు జమానాలో ఆస్తుల తాకట్టు.. రామోజీ దాచిపెట్టు

- ఆంధ్రాలో అప్పులపై ఈనాడు తప్పుడు ఇంటర్వ్యూ
- తప్పుడు గణాంకాలతో ఆర్థికవేత్త మహేంద్రదేవ్‌కు ప్రశ్నలు.. ఈనాడు చెప్పినట్లు రూ.10 లక్షల కోట్ల అప్పులేదు
- మొత్తం రూ.7.03 లక్షల కోట్లే
- ఐదేళ్లలో ఏటేటా సంక్షేమానికి, ఆర్థిక సేవలకు భారీ వ్యయం
- రాష్ట్ర ఆస్తులు తాకట్టు పెట్టి మరీ చంద్రబాబు రుణాలు
- బాబు హయాంలో పేదరికం 11.77 శాతం
- జగన్ పాలనలో 4.19 శాతం

12 లో



క్రాస్‌చెక్ చేసుకోవా రామోజీ

- రైతు ఆత్మహత్యలపై విష ప్రచారం
- త్రీమన్ కమిటీ విచారణతో పరిహారం అందజేత
- అయినా పనిగట్టుకొని దుష్ప్రచారం
- ఎన్నికల వేళ బాబు కోసం చావు రాతలు

2 లో

జజ్జనకరి.. జనారే..

జగన్ వెనుక జనాలే..



విశాఖపట్నంలోని అక్కయ్యపాలెంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు స్వాగతం పలుకుతున్న భారీ జనసందోహంలో ఓ భాగం

ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం వైఎస్ జగన్

సీఎం జగన్ రాకతో జనసంద్రమైన మహా విశాఖ

ఉత్సాహంగా 20వ రోజు మేమంతా సిద్ధం బస్సు యాత్ర

- దారి పొడవునా మానవహారం.. పూలు చల్లి స్వాగతం పలికిన జనం.. పలుకరించేందుకు రోడ్లపైకి వచ్చిన వృద్ధులు, మహిళలు, పిల్లలు
- జనసాగరాన్ని తలపించిన విశాఖ బీఆర్టీఎస్ రోడ్డు
- లాంగ్ మార్చ్‌లా వెంట నడిచిన జగన్ సైన్యం
- అక్కయ్యపాలెం పోర్టు స్టేడియం వద్ద కలశాలతో మహిళల స్వాగతం.. సీఎం సమక్షంలో పార్టీలో చేరిన పలువురు టీడీపీ, జనసేన నేతలు

10 లో


పాలన విశాఖ నుంచే..

గెలిచేది జగనే..

ఎన్నికల ముందు లావాదేవీలతో స్పష్టం చేసిన నందమూరి బాలకృష్ణ

రెండు నెలల కిందట రుషికొండలో రెండెకరాలకు పైగా స్థలం కొనుగోలు

- రుషికొండ బీచ్‌రోడ్‌లో రూ.65 కోట్లు పెట్టి జనవరిలో స్థలం కొన్న బాలయ్య
- ఈ స్థలం కొనుగోలు చేయడానికి అప్పటికప్పుడు కొత్త కంపెనీ ఏర్పాటు
- ఆ కంపెనీలో బాలకృష్ణకు, ఆయన కుటుంబీకులకే 100 శాతం వాటా
- గతంలో బాబు అధికారంలో ఉన్నప్పుడు అమరావతిలో స్థలం కొన్నా నష్టమే
- 6.5 కోట్లకు కొంటే రూ.2.4 కోట్లకు పడిపోయిందని వెల్లడించిన బాలయ్య
- రుషికొండలో ముఖ్యమంత్రి కార్యాలయం ఖాయం కనుక అక్కడే అనుకూలం
- టీడీపీ గెలుస్తుందనే ఆశ లేదు కాబట్టే రుషికొండవైపు బాలకృష్ణ చూపు
- అమరావతిపై టీడీపీకి సైతం ఆశలు పోయాయంటున్న రాజకీయ నిపుణులు



ANNEXURE NO. 1
Name: NANDAMURI BALAKRISHNA
Relation: Self

Annexure No: 1.2

	Details	Amount
Details of investments in Bonds, Debentures/Shares and Units in companies/Mutual Funds and Others and the amount	25% share of interest in the Partnership firm M/s NBK Classic2 LLP at Rushikonda Beach Road, S y Nos 9/5p, 12/2p, 12/3p Extent: Ac 10455 Sqyds Market Value Rs. 17,57,62,775/- 1/7 share of interest in the Property at ghazmendy,	175,762,775

విశాఖలోని రుషికొండలో కొనుగోలు చేసిన స్థలం గురించి అఫిడవిట్‌లో పేర్కొన్న బాలకృష్ణ

సాక్షి, ప్రత్యేక ప్రతినిధి: ఎన్ని కూటములు కట్టినా ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిచే అవకాశం లేదని తెలుగుదేశం పార్టీ ముఖ్య నేత, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఒక నిర్ణయానికి వచ్చేసినట్లు కనిపిస్తోంది. ఎందుకంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విశాఖపట్నాన్ని పాలనా రాజధానిగా ప్రకటించడాన్ని, అక్కడ రుషికొండలో కార్యాలయాన్ని నిర్మిస్తుండటాన్ని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. రాష్ట్రానికి రాజధానిని



లేకుండా చేశారంటూ... తన మద్దతుదారులందరికీ ఇదే నూరిపోస్తోంది. తాము గనుక గెలిస్తే అమరావతే రాజధాని అంటూ ఘంటాపథంగా చెబుతోంది కూడా. మరి అలాంటి పార్టీలో అత్యంత ముఖ్యుడైన నందమూరి బాలకృష్ణ... చంద్రబాబు తర్వాత పార్టీకి నెంబర్–2 స్థానంలో ఉన్న బాలకృష్ణ... ఎన్నికలకు కేవలం రెండు నెలల ముందు విశాఖలోని రుషికొండలోనే దాదాపు రూ. 65 కోట్లు పెట్టి

మిగతా 2వ పేజీలో ▶

డబ్బుతో బాబు ఓట్ల రాజకీయం

వైఎస్సార్‌సీపీ కుటుంబాల్లో ఉండే వారిని 'వెధవలు' అంటూ కోమటి జయరాం సంబోధిస్తారా?

- ఓటుకు రూ.6 వేల నుంచి రూ.10వేలు పెట్టండి.. ఒక్కొక్కరు పది వైఎస్సార్‌సీపీ కుటుంబాలను మార్చాలని ప్రచారం చేస్తారా?
- టీడీపీ ఎన్నారైల మనీ పాలిటిక్స్‌పై అప్రమత్తంగా ఉండాలి
- ఈ విష ప్రచారాలపై ప్రజలు ఎన్నికల సంఘానికి, పోలీసులకు ఫిర్యాదు చేయాలి
- ఇలాంటి ఎన్నారైలపై పోలీసు కేసులకు మేం వెనకాడబోం
- ప్రజలకు మంచి చేసిన సీఎం సైకో ఎలా అవుతారు?
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్

సాక్షి, అమరావతి: 'ఇక్కడ పుట్టి విదేశాల్లో స్థిరపడిన ఎన్నారైలు జన్మభూమి కోసం ఏదైనా చేయాలన్న తపనతో ఉంటారు. అలాంటి వారిని కూడా ఈ చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు



తమ విషప్రచారంతో మారుస్తారా? వాళ్లను ఆంధ్ర రాష్ట్రానికి రప్పించి కులాల్ని రెచ్చగొట్టి మీ డబ్బంతా ఇక్కడకు తెచ్చి ఓటుకు రూ.6 వేల నుంచి రూ.10వేలు పెట్టండి.. ఒక్కొక్కరు పది వైఎస్సార్‌సీపీ కుటుంబాలను మార్చాలని ప్రచారం చేస్తూ ఓట్ల రాజకీయం చేస్తారా?'.. అంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే మహ్మద్ అబ్దుల్ హఫీజ్‌ఖాన్ మండిపడ్డారు. 'అసలు టీడీపీ ఎన్నారై సెల్ కోఆర్డినేటర్

మిగతా 2వ పేజీలో ▶



ఆరోగ్యశ్రీ అండగా.. దిగుల్లేదిక

విదేశాలకు 'ఉద్యాన' కుసుమాలు

మలబార్ వార్

- వివరాలు I, II, III, IVలో

మంగళగిరి వైఎస్సార్‌సీపీ కార్యకర్త వెంకటరెడ్డి హత్య కేసులో

ఇద్దరు టీడీపీ గూండాల అరెస్టు

ఉద్దేశపూర్వకంగా ఘాతుకానికి పాల్పడినట్టు పోలీసుల నిర్ధారణ

బైక్‌తో ఢీకొట్టి.. రోడ్డుపై రక్తమోడుతున్నా వదలని లోకేశ్ అనుచరులు

బ్రెయిన్ డెడ్ అయి.. ఆపై ప్రాణాలు విడిచిన వెంకటరెడ్డి

2 లో



నిందితులు బాల ఈశ్వర్, మాదాల గురువర్ధన్



దాడి అనంతరం ఆస్పత్రిలో వెంకటరెడ్డి (ఫైల్)



వైఎస్సార్‌సీపీ ప్రభంజనం

సుస్పష్టం

- గుంట నక్కలు, ముళ్ల పందులు కూటమిగా ఒకవైపు
- జగన్ ఒక్కరే ఒకవైపు.. ఆయన వెంటే జనం
- పవన్ స్పష్టత లేని వ్యక్తి.. చంద్రబాబు కోసమే పుట్టాడు, పెరిగాడు
- ఎన్నికల అనంతరం బాబుతోనే ఆయన అంకం ముగుస్తుంది
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి

11 లో

శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో ఎంఎస్ రాజుకు టికెట్ ఇవ్వడాన్ని నిరసిస్తూ చంద్రబాబు చిత్రపటాన్ని చెప్పులతో కొడుతున్న టీడీపీ కార్యకర్తలు



బెదిరింపులు, ఒత్తిళ్లకు తలొగ్గిన చంద్రబాబు

5 అసెంబ్లీ స్థానాల్లో టీడీపీ అభ్యర్థుల మార్పు

- ఉండి సీటు ఎగరేసుకుపోయిన రఘురామకృష్ణరాజు.. సిట్టింగ్ ఎమ్మెల్యే రామరాజుకు షాక్.. పార్టీ పదవితో సరి
- బండారుకు మాడుగుల.. పైలా ప్రసాద్‌కు మొండిచేయి.. పాడేరు సీటు రమేష్ నాయుడు నుంచి గిడ్డి ఈశ్వరికి బదిలీ
- మడకశిరలో సునీల్ కుమార్‌ను తొలగించి ఎంఎస్ రాజుకు టికెట్.. వెంకటగిరిలో లక్ష్మీప్రియకు షాక్.. అభ్యర్థిగా ఆమె తండ్రి
- అనపర్తిపై ఇంకా సందిగ్ధమే.. దెందులూరు, తంబళ్లపల్లె బి ఫారాలు ఇవ్వని చంద్రబాబు
- ఉండిలో రామరాజు అనుచరుల ఆగ్రహం

3 లో



ఇంకొన్ని మార్పులు చేసుకొచ్చాను.. ఒకసారి చూడండి సార్!!

నేడు పదో తరగతి పరీక్ష ఫలితాల విడుదల

సాక్షి, అమరావతి : పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలను సోమవారం(నేడు) విడుదల చేయనున్నట్టు పరీక్షల విభాగం డైరెక్టర్ డి.దేవానందరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు విజయవాడలో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేష్ కుమార్ వెబ్‌సైట్‌లో 2023–24 టెన్త్ ఫలితాలను విడుదల చేస్తారని పేర్కొన్నారు. మొత్తం 6.23 లక్షల మంది విద్యార్థులు రెగ్యులర్‌గా, మరో 1.02 లక్షల మంది ప్రైవేట్‌గాను పరీక్షలు రాసినట్టు తెలిపారు.

సాక్షి వెబ్‌సైట్‌లో..

పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితా.లను విద్యార్థులకు ఒక్క క్లిక్‌దూరంలో విద్యార్థులకు సాక్షి అందుబాటులోకి తెస్తోంది. www. sakshieducation. com వెబ్‌సైట్ ద్వారా వేగంగా విద్యార్థులు తమ ఫలితాలను తెలుసుకోవచ్చు.

25న 'జేఈఈ' ఫలితాలు

సాక్షి, హైదరాబాద్: ఐఐటీలు, జాతీయ ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రవేశానికి నిర్వహించిన జేఈఈ మెయిన్–2 ఫలితాలు ఈ నెల 25న వెల్లడించబోతున్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ఈ మేరకు ఏర్పాట్లు చేస్తోంది. జనవరిలో మొదటి విడత మెయిన్స్, రెండో విడత మెయిన్ ఏప్రిల్ 4 నుంచి 12 వరకూ నిర్వహించారు. దేశవ్యాప్తంగా 12 లక్షల మంది వరకూ ఈ పరీక్షకు హాజరయ్యారు. మొదటి విడత మెయిన్స్‌కు ర్యాంకులు ఇవ్వరు. ఇందులో అర్హులైన వారు కూడా మంచి ర్యాంకుకు రెండో విడత పరీక్ష రాశారు. దీంతో జాతీయస్థాయి ర్యాంకులను ప్రకటించనున్నారు. జేఈఈ మెయిన్స్‌లో అర్హత సాధించిన 2.5 లక్షల మందిని అడ్వాన్స్‌డ్ పరీక్ష రాసేందుకు అర్హత కల్పిస్తారు.

క్రాస్‌చెక్ చేసుకోవా రామోజీ

- రైతు ఆత్మహత్యలపై విష ప్రచారం
- ఎన్నికల వేళ బాబు కోసం చావు రాతలు

సాక్షి, అమరావతి : నీకు రైతులపై అపారమైన ప్రేమ ఉండి ఉండవచ్చు. చంద్రబాబుకు అమాంతం అధికారం అప్పగించేయాలన్న ఆతృత ఉండవచ్చు. కానీ అందుకోసం పచ్చి అబద్ధాలను ప్రచారం చేయాల్సిన అవసరం లేదు కదా. ఒక వార్త, లేదా కథనాన్ని అచ్చేస్తున్నప్పుడు అందులో వాస్తవాలేమిటో నిర్ధారించుకోవడం పాత్రికేయ ధర్మం కదా! వాటిని క్రాస్‌చెక్ చేసుకోవడం జర్నలిజంలో ప్రాథమిక సూత్రం కదా! నిజాలతో పనిలేదు. క్షేత్రస్థాయి వాస్తవాలు పట్టనే పట్టవు. కేవలం బురద జల్లడమే లక్ష్యంగా అడ్డగోలుగా అబద్ధాలు రాసేయడమేనా?... 'మాటలతో ఓదార్చి చేతల్లో ఏమార్చి' శీర్షికతో అచ్చేసిన ఈ కథనంలో వాస్తవాలివిగో...



- అనంతపురం జిల్లాకు చెందిన మద్దిలి జయప్ప అనే రైతుకు ప్రతీ ఏటా రూ.13,500 చొప్పున ఐదేళ్లలో రూ.67,500 పెట్టుబడి సాయం అందింది. ఉచిత పంటల బీమా పథకం కింద రూ.10,750 బీమా పరిహారం జమైంది. ఆర్థిక బాధలు తాళలేక జయప్ప ఆత్మహత్య చేసుకోగా, త్రీమెన్ కమిటీ సిఫార్సు మేరకు రూ.7లక్షల పరిహారం మంజూరైంది. అది కుటుంబ సభ్యుల ఖాతాల్లో కూడా జమైంది. అయినా సరే పరిహారం జమ కాలేదంటూ నిస్సిగ్గుగా రాసేశారు.
- ఎన్టీఆర్ జిల్లాకు చెందిన గురిజాల శ్రీనివాసరావు భూయజమాని. ఈయనకు కూడా ఐదేళ్లుగా ఏటా రూ.13,500 చొప్పున ఐదేళ్లలో రూ.67,500 పెట్టుబడి సాయం అందింది. మరొక పక్క 2020–21లో పంట దెబ్బ తిన్నందుకు రూ.13,680 నష్ట పరిహారం వచ్చింది. వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకం కింద మరో రూ.42,655 బీమా పరిహారం జమైంది. వివిధ కారణాలతో ఆత్మహత్య చేసుకోగా.. ఈయనకు 13 ఎకరాలకు పైగా సొంత భూమి ఉండడం, రేషన్ కార్డు లేకపోవడం వంటి కారణాలతో త్రిసభ్య కమిటీ తిరస్కరించింది.
- ఎన్టీఆర్ జిల్లాకు చెందిన పిట్టంపల్లి కోటయ్య 2021–22లో కౌలుకు భూమి తీసుకొని సాగు చేశారు. ఆ ఏడాది ఇచ్చిన సీసీఆర్సీ కార్డు ఆధారంగా రైతు భరోసా కింద రూ.13,500 పెట్టుబడి సాయం అందించింది. ఆ తర్వాత వ్యక్తిగత కారణాలతో వ్యవసాయానికి దూరంగా ఉన్నారు. కోటయ్య ఆత్మహత్య చేసుకునే సమయంలో వ్యవసాయం చేయడం లేదన్న కారణంతో ఈ కేసును త్రీమెన్ కమిటీ తిరస్కరించింది. వ్యవసాయం చేయని ఈయనకు పరిహారం ఇవ్వకుండా మోకాలొడ్డారంటూ ఆరోపించడం విస్మయానికి గురి చేస్తోంది.
- పల్నాడు జిల్లా క్రోసూరు మండలం దొడ్లేరుకు చెందిన నంద్యాల గురవయ్యకు సొంత భూమి లేదు. ఐదేళ్లలో సెంటు భూమి కూడా కౌలుకు చేయలేదు. ఏ ఒక్క ఏడాది సీసీఆర్సీ కార్డు మంజూరు కాలేదు. దీంతో రైతు భరోసాతో సహా ఏ ఒక్క లబ్ధి పొందలేదు. వ్యవసాయమే చేయని గురవయ్య వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకుంటే పరిహారం ఇవ్వలేదని ఆరోపించడం ఎంతవరకు సమంజసం.
- ప్రకాశం జిల్లా శివరాజ్‌నగర్ గ్రామానికి చెందిన పులి వెంకటరెడ్డి కౌలురైతు. ఆత్మహత్య చేసుకున్న ఇతనికి రూ.7లక్షల పరిహారం మంజూరైంది. ఎన్నికల కోడ్ కారణంగా అతని కుటుంబ సభ్యుల ఖాతాకు జమ కాలేదు.

జగన్ పాలనలో దాపరికం లేదు

చంద్రబాబు మాదిరిగా రైతుల ఆత్మహత్యలను జగన్ ప్రభుత్వం ఏ దశలోనూ దాచలేదు. వ్యవసాయ కారణాలతో ఏ రైతు చనిపోయినా వెంటనే ఆ వివరాలను నమోదు చేయడమే కాదు.. క్షణం ఆలస్యం చేయకుండా త్రీమెన్ కమిటీ బాధిత కుటుంబం వద్దకు వెళ్లి విచారిస్తోంది. ఓదారుస్తోంది. నిబంధనల మేరకు అన్ని అర్హతలుంటే నిర్ణీత గడువులోగానే పరిహారం అందేలా చేస్తోంది. ఇందుకోసం ప్రతీ జిల్లా కలెక్టరేట్ వద్ద గ్రీన్‌చానల్‌లో ప్రత్యేక నిధి కూడా అందుబాటులో ఉంచింది. చనిపోయిన ప్రతీ ఒక్కర్ని నమోదు చేస్తే పరిహారం చెల్లించాలన్న సాకుతో బాబు హయాంలో రికార్డు కూడా చేసేవారు కాదు. టీడీపీ ఐదేళ్లలో కేవలం 450 మందికి మాత్రమే పరిహారం చెల్లించారు. అదీ కేవలం రూ.15.75 కోట్లు మాత్రమే. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఈ పరిహారాన్ని రూ.7లక్షలకు పెంచడమే కాకుండా పార్టీలకతీతంగా ఇచ్చి ఆదుకున్నది జగన్ ప్రభుత్వం.

పచ్చ పార్టీల మాటలు విని విమర్శిస్తే బాగోదు

- వైఎస్సార్ జిల్లాలో సునీతను హెచ్చరించిన స్థానికులు
- కాంగ్రెస్ తరఫున ప్రచారం చేస్తుండగా ఘటన

చక్రాయపేట: కాంగ్రెస్ పార్టీ తరఫున వైఎస్సార్ జిల్లా చక్రాయపేట మండలంలో ఆదివారం రోడ్ షో నిర్వహించిన వైఎస్ వివేకా కుమార్తె సునీతకు కల్లూరుపల్లె తాండాలో చుక్కెదురైంది. రోడ్‌షోలో భాగంగా కుమార్లకాల్వ, ఎర్రబొమ్మనపల్లె, రాజుపల్లె, ఎర్రగుడి మీదుగా కల్లూరుపల్లె సునీత తదితరులు గ్రామానికి చేరుకున్నారు. గ్రామంలోకి వెళ్లగానే ఆమె తులసిరెడ్డితో కలసి తెలుగుదేశం పార్టీ వర్గీయుల ఇంటికి వెళ్లారు. అనంతరం వీధుల్లో తిరగడానికి బయలుదేరగా గ్రామస్తులంతా వచ్చి మీరు వీధి వీధికి తిరగొద్దు.. చెప్పదలచుకున్నదేంటో రచ్చబండ వద్ద చెబుదురంటూ తీసుకెళ్లారు. తొలుత తులసిరెడ్డి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని విమర్శించారు. అనంతరం సునీత వివేకానందరెడ్డి హత్య విషయ ప్రస్తావనకు తీసుకు రాగానే 'రాజశేఖరరెడ్డిని చంపిన కాంగ్రెస్‌తో చేతులు కలపిన మీరు పచ్చ పార్టీల మాటలు విని విమర్శలు చేస్తే బాగోదు' అంటూ గ్రామస్తులు మూకుమ్మడిగా అడ్డుతగిలారు. జగనన్న ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి ఏంటో మాకు తెలుసు, జరిగిన మేలు కూడా తెలుసు.. అతివాగుళ్లు లేకుండా వెళ్లిపోతే బాగుంటుందని ఎదురు తిరిగారు. దీంతో కంగుతిన్న వారు కార్లు ఎక్కి వెళ్లిపోయారు.

వెంకటరెడ్డి హత్య కేసులో ఇద్దరు అరెస్ట్

తాడేపల్లి రూరల్: గుంటూరు జిల్లా తాడేపల్లి పట్టణ పరిధిలోని వైఎస్సార్‌సీపీ నేత, జేసీఎస్ కన్వీనర్ వెంకటరెడ్డి మృతి ఘటనలో ఇద్దరు టీడీపీ గూండాలను పోలీసులు అరెస్టు చేసి ఆదివారం రాత్రి కోర్టుకు హాజరు పరచగా కోర్టు రిమాండ్ విధించింది. టీడీపీ ర్యాలీకి వెళ్లి మద్యం తాగి, ఉద్దేశపూర్వకంగా సీఎస్ఆర్ కళ్యాణ మండపం రోడ్డులోకి వెళ్లి.. అక్కడ ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై బైక్‌లతో ఢీ కొట్టి వెంకటరెడ్డి మృతికి కారకులైనట్టు పోలీసులు నిర్ధారించారు. నిందితులైన మాదాల గురువర్థన్, బాల ఈశ్వర్లపై ఐపీసీ సెక్షన్ 304 (11) ఆర్/డబ్ల్యూ 34, 35 కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరిచారు.

అత్యంత పాశవికంగా దాడి

గురువారం రాత్రి స్థానిక సీఎస్ఆర్ రోడ్‌లో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలను లోకేశ్ అనుచరులు, టీడీపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. ఇక్కడ ప్రచారం చేయవద్దన్నారు. మద్యం మత్తులో బైక్‌లపై వచ్చిన వారు.. ఇక్కడ లోకేశ్ గెలవాలంటూ కేకలు వేశారు. టీడీపీకి, లోకేశ్‌కు అనుకూలంగా, వైఎస్సార్‌సీపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అక్కడే ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ బూత్ కన్వీనర్ మేకా వెంకటరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ కృష్ణారెడ్డి తదితరుల చుట్టూ బైక్‌లను తిప్పారు. వీరిని పట్టించుకోకుండా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రచారాన్ని కొనసాగించారు. ఈ క్రమంలో ఓ యువకుడు ద్విచక్ర వాహనంపై వచ్చి బూతులు తిడుతూ.. దురుసుగా ప్రవర్తించాడు. జేసీఎస్ కన్వీనర్ కృష్ణారెడ్డి కలగజేసుకుని ఇక్కడి నుంచి వెళ్లిపొమ్మనడంతో అతడిపై దాడిచేశారు. అంతలో మరో ఐదుగురు యువకులు ద్విచక్ర వాహనాలపై వచ్చారు. వారిలో ఒక యువకుడు మోటారు సైకిల్‌తో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలను ఢీకొట్టాడు. ముగ్గురు వైఎస్సార్‌సీపీ నాయకులు, బూత్ కన్వీనర్లు రోడ్డుపై పడిపోయారు. కుంచనపల్లికి చెందిన బూత్ కన్వీనర్ మేకా వెంకటరెడ్డిని మరోసారి ద్విచక్రవాహనంతో ఢీకొట్టడంతో ఆయన కిందపడిపోయారు. తలకు తీవ్ర గాయమైంది. వచ్చిన ఆరుగురిలో ఇద్దరు యువకులు రోడ్డుపై రక్తపు గాయాలతో ఉన్న వెంకటరెడ్డిని కాళ్లతో తన్నారు. తలకు గాయమై కోమాలోకి వెళ్లిన వెంకటరెడ్డిని మణిపాల్ ఆస్పత్రిలో చేర్చారు. బ్రెయిన్ డెడ్ అయిన వెంకటరెడ్డి శుక్రవారం రాత్రి మృతిచెందిన విషయం తెలిసిందే.

పాలన విశాఖ నుంచే.. గెలిచేది జగనే

▶ మొదటి పేజీ తరువాయి

భారీ స్థలం కొన్నారంటే ఏమనుకోవాలి? భవిష్యత్తు కనిపిస్తోంది కనక ఇప్పటికైనా జాగ్రత్తపడి స్థలం కొంటే భారీగా లాభపడవచ్చన్న అభిప్రాయం ఉండబట్టే కదా!!. దీనర్థం తెలుగుదేశం పార్టీ ఏ కోశానా గెలవదనే కదా?!.

అమరావతిలో కొన్నా... భారీ నష్టాలు

నిజానికి ఎన్టీఆర్ తనయుడిగా... చంద్రబాబుకు వియ్యంకుడిగా... టాప్ హీరోల్లో ఒకడిగా ఉన్న బాలకృష్ణకు ఆస్తులకు కొదవలేదు. ఇప్పుడు కొనకపోయినా... ఎప్పుడైనా ఎక్కడ కావాలంటే అక్కడ స్థలాలు, భవనాలు కొనే ఆర్థిక స్తోమత ఆయనకుంది. కాబట్టి ఆయన ఎక్కడ ఏది కొన్నా దాన్ని పెట్టుబడిగానే భావించాలి. ముందుముందు మంచి లాభాలొస్తాయనే ఉద్దేశంతోనే కొంటారు. కాకపోతే 2019లో చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు అమరావతిలో ధరలు పెరిగి బాగా లాభం వస్తుందనే ఉద్దేశంతో ఆయన ఎకరం స్థలం దాదాపు 6.5 కోట్లు పెట్టి కొన్నారు. కానీ ఆ తరువాత ఎన్నికలొచ్చి... చంద్రబాబు నాయుడు ఓడిపోవటం... రాజధానిగా ఆ ప్రాంతం సరైనది కాదని, అన్ని అర్హతలూ ఉన్న విశాఖపట్నాన్ని గనక రాజధానిని చేస్తే తక్కువ పెట్టుబడులతో ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దవచ్చని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భావించారు. దానికి అనుగుణంగానే విశాఖను ఎగ్జిక్యూటివ్ రాజధానిగా, అమరావతిని పాలనా రాజధానిగా, కర్నూలును న్యాయ రాజధానిగా చేస్తామని ప్రకటించారు. విశాఖలోని రుషికొండలో టూరిజం



విభాగం కార్యాలయాన్ని కూడా నిర్మించింది. కాకపోతే రుషికొండలో కార్యాలయ నిర్మాణాన్ని, విశాఖను రాజధానిగా ప్రకటించడాన్ని తెలుగుదేశం పార్టీ ఆది నుంచీ జీర్ణించుకోలేకపోతోంది. అమరావతిలో తమ రియల్ ఎస్టేట్ కలలు నిలువునా కూలిపోవటంతో విశాఖను రాజధానిగా ప్రకటించవద్దంటూ న్యాయస్థానాల్లో కేసులు వేసింది. ప్రతి స్థాయిలోనూ అడ్డుకునే ప్రయత్నం చేస్తూ వస్తోంది. ఎన్ని అడ్డంకులు సృష్టిస్తున్నా జగన్ సంకల్పం గట్టిది కావటంతో అవన్నీ వీగిపోతూ వస్తున్నాయి. రుషికొండ కార్యాలయాన్ని టూరిజం విభాగం ఆరంభించేసింది కూడా. ఈ నేపథ్యంలో జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక తాను విశాఖలోనే ప్రమాణ స్వీకారం చేస్తానని ముఖ్యమంత్రి జగన్ ఇటీవలే జనం సాక్షిగా ప్రకటన చేశారు.

ముందే స్థలం కొన్న బాలయ్య...

ప్రతి సర్వేలోనూ వైఎస్ జగన్ గెలుపు ఖాయమని వస్తుండటంతో పాటు తెలుగుదేశం పార్టీ అంతర్గతంగా చేస్తున్న సర్వేల్లోనూ వైసీపీ గెలుపు తథ్యమని తేలుతుండటంతో నందమూరి బాలకృష్ణ జాగ్రత్త పడ్డట్టు కనిపిస్తోంది. ఆయన వియ్యంకుడికి చెందిన గీతం కళాశాల కూడా సమీపంలోనే ఉండటంతో రుషికొండలోనే మంచి స్థలం చూడాలని ఈ ఏడాది జనవరిలో బాలకృష్ణ వారిని కోరినట్లు తెలిసింది. గతంలో ఆంధ్రాయూనివర్సిటీలో సుదీర్ఘకాలం వివిధ హోదాల్లో పనిచేసి... కొద్దికాలం గీతం వర్సిటీకి చైర్మన్‌గా కూడా పనిచేసిన విద్యావేత్త కోనేరు రామకృష్ణారావు కుటుంబీకులకు చెందిన స్థలం అక్కడ ఉండటంతో దాన్ని బాలకృష్ణ అల్లుడు డీల్ చేసినట్లుగా సమాచారం. కోనేరు కుటుంబీకులంతా దాదాపుగా విదేశాల్లో ఉండటంతో వారికి చెందిన 10,255 చదరపు గజాల (2.15 ఎకరాలు) బీచ్‌రోడ్‌కు అభిముఖంగా ఉన్న స్థలాన్ని జనవరిలోనే బాలకృష్ణ రూ.65 కోట్లకు కొన్నారు. ఇందులో 1150 చదరపుటడుగుల చిన్న ఇల్లు కూడా ఉంది. స్థలం కొన్న విషయం బయటకు రాకుండా బాలయ్య అప్పటికప్పుడు తన కుటుంబానికే 100 శాతం షేర్లుండేలా ఎన్‌బీకే క్లాసిక్–2 అనే ఓ లిమిటెడ్ లయబిలిటీ పార్టనర్‌షిప్ కంపెనీని ఏర్పాటు చేశారు. దాని పేరిటే భూమిని కొన్నారు. దీన్లో బాలకృష్ణకు వ్యక్తిగతంగా 25 శాతం... హెచ్‌యూఎఫ్ కర్తగా 30 శాతం; ఆయన భార్యాపిల్లలకు మిగిలిన 45 శాతం వాటా ఉన్నాయి. ఈ విషయాన్ని తాజాగా వేసిన ఎన్నికల అఫిడవిట్లో నేరుగా ఆయనే తెలియజేశారు. కాకపోతే ఇప్పటికిప్పుడు ఇంత హడావుడిగా బాలయ్య రుషికొండలో స్థలం కొన్నారని తెలిసిన రాజకీయ పరిశీలకులు ముక్కున వేలేసుకుంటున్నారు.

అందరి మేలు కోరే సీఎం జగనే మళ్లీ రావాలి



కూకట్‌పల్లిలోని నాగార్జున మోడల్ స్కూల్ ప్రాంగణంలో జరిగిన ఇన్‌స్పైర్ 'లెట్స్ ఓట్ ఫర్ వైఎస్ జగన్' అనే కార్యక్రమంలో పాల్గొన్న 'సాక్షి'మీడియా గ్రూప్ డైరెక్టర్ ఈశ్వర్ ప్రసాద్‌రెడ్డి తదితరులు

- సాక్షి మీడియా గ్రూప్ డైరెక్టర్ ఈశ్వర్ ప్రసాద్‌రెడ్డి
- వైఎస్సార్‌సీపీ సపోర్టర్స్–హైదరాబాద్ ఆధ్వర్యంలో 'లెట్స్ ఓట్ ఫర్ వైఎస్ జగన్' కార్యక్రమం

మూసాపేట: అందరి మేలు కోరే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని 'సాక్షి' మీడియా గ్రూప్ డైరెక్టర్ ఈశ్వర్ ప్రసాద్‌రెడ్డి అన్నారు. కూకట్‌పల్లి శాంతినగర్‌లో వైఎస్సార్‌సీపీ సపోర్టర్స్, హైదరాబాద్ ఆధ్వర్యంలో ఇన్‌స్పైర్ 'లెట్స్ ఓట్ ఫర్ వైఎస్ జగన్' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథి ఈశ్వర్‌ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు, పవన్, బాలయ్యలకు సొంత ప్రాంతంలో పోటీ చేసే దమ్ము లేదని, వారి ప్రాంతాల్లో పోటీ చేస్తే పుట్టగతులుండవన్న సంగతి వారికి తెలుసన్నారు. అధికారం కోసం ఎన్నో కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని.. వైఎస్సార్‌సీపీ శ్రేణులు వాటన్నింటినీ ధైర్యంగా తిప్పికొట్టాలని సూచించారు. అనంతరం సీనియర్ జర్నలిస్టు తిప్పరాజు మాట్లాడుతూ విజయవాడలో దేవాలయాలను కూల్చిన చంద్రబాబు కావాలో? సమాజమే దేవాలయం, మనుషులే దేవుళ్లుగా భావించే వైఎస్ జగన్ కావాలో ప్రజలు నిర్ణయించుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ విశ్లేషకులు సిపి నాగార్జున రెడ్డి, ఎంఇవి ప్రసాద్ రెడ్డి, సుబ్బారెడ్డి, వియల్‌యన్ రెడ్డి, నిర్వాహకులు ఎస్‌వీ సుబ్రహ్మణ్యం రెడ్డి, బానా రాఘవ, కె. చంద్రారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రాజశేఖర్, సురేంద్ర, శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

డబ్బుతో బాబు ఓట్ల రాజకీయం

▶ మొదటి పేజీ తరువాయి

జయరాం చేస్తున్న ప్రచారమేంటి? వైఎస్సార్‌సీపీ కుటుంబాల్లో ఉండే వారిని 'వెధవలు' అంటూ సంభోదిస్తూ.. వారిని మార్చమంటాడా? (టీడీపీ కార్యాలయంలో ఎన్ఆర్ఐ సెల్ కోఆర్డినేటర్ కోమటి జయరాం ప్రసంగం వీడియోను మీడియా ముందు ప్రదర్శించారు). చంద్రబాబు మరీ ఇంత అనైతిక రాజకీయం చేస్తారా? ఎన్ఆర్ఐలు గ్రామాలకు వచ్చి ఇలాంటి ప్రచారంచేస్తే ప్రజలు దయచేసి మోసపోవద్దు. వాళ్ల విష ప్రచారాలపై అప్రమత్తమై ఎన్నికల సంఘానికి, పోలీసులకు ఫిర్యాదు చేయాలి. ఇలాంటి ఘటనలపై కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలు కూడా సూమోటోగా కేసులు ఫైల్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ విధమైన ఎత్తుగడలకు ప్రయత్నించే నాన్ లోకల్ ఎన్ఆర్ఐలపైన మేం పోలీసు కేసులకు వెనకాడబోమని హెచ్చరిస్తున్నాం. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌ల రాజకీయ కుట్రలను ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారు. రేపటి ఎన్నికల్లో వారి పార్టీలకు రాజకీయ సమాధి కట్టడానికి సిద్ధంగా ఉన్నారు'.. అని ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం హఫీజ్‌ఖాన్ మీడియాతో మాట్లాడారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

అసలైన సైకోలు బాబు, పవనే..

రాష్ట్ర రాజకీయాల్లో అసలైన సైకోలు ఎవరని ప్రజలనడిగితే చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లేనని ఠక్కున చెబుతారు. అమరావతిలో అవినీతి, పాలనలో జన్మభూమి కమిటీల ఆరాచకంతో ప్రజలు తిరస్కరించిన చంద్రబాబు.. పిచ్చోడ్ని మించిన ప్రవర్తన కనబరిచే పవన్ రోడ్లపై ప్రజల ముందుకొచ్చి ఏం మాట్లాడాలో తెలీక పిచ్చిపిచ్చిగా వాగుతున్నారు. కరోనా కూడా నేను తెచ్చిందేనని చెప్పుకున్న మనిషి నువ్వు కాదా బాబూ? దీన్నిబట్టి మెంటల్, సైకో ఎవరు? నీ పార్టీ సింబల్ సైకిల్ పోవాలి అని చెప్పిన వ్యక్తి ఎవరు? నువ్వే కదా? నీ పార్టీ నేతలకూ, నీ చుట్టుపక్కల వారికి ఈ విషయం తెలిసినా నీకు చెప్పే ధైర్యం చేయలేకపోతున్నారు. చంద్రబాబు అర్థంచేసుకో.. మంచిచేసిన సీఎం జగన్‌ను పట్టుకుని సైకో అంటారా? ముఖ్యమంత్రి సైకో అయితే పేదల కోసం ఇంత చేస్తారా? పేదల కుటుంబాల్లో పిల్లలను ఇంగ్లిష్ మీడియంలో చదివిస్తారా? ప్రభుత్వ స్కూళ్లను ఆధునీకరిస్తారా? వారి చదువుకు అవసరమైన పుస్తకాల దగ్గర్నుంచీ దుస్తులు, బూట్లు ఉచితంగా పంపిణీ చేస్తారా? పిల్లలకు పోషకాహారం పెడతారా? కార్పొరేట్ విద్యకు తలదన్నే ప్రభుత్వ విద్య ఏ రాష్ట్రంలోనైనా చూశారా? గతంలో ఢిల్లీ మోడల్, కేరళ మోడల్ గురించి చెప్పేవాళ్లు. ఇవాళ దేశంలోనే ఏపీ మోడల్ విద్యావిధానాల గురించి చర్చ జరుగుతున్న విషయం తెలీదా?

లోకేశ్ హత్యా రాజకీయానికి 'మేకా' బలి..

ఇక మంగళగిరిలో నారా లోకేశ్ ఓడిపోయే పరిస్థితి ఉంది కాబట్టే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, అత్యంత వివాదరహితుడైన మేకా వెంకటరెడ్డిని దారుణంగా చంపారు. ఆ నియోజకవర్గంలో ప్రజలంతా ఆయన మాట వింటారని, తమకు నెగిటివ్ అవుతుందని టీడీపీ నాయకులు, లోకేశ్ కుట్రపన్ని మరీ వెంకటరెడ్డిని హత్య చేశారు. ఆయన మీకేం అన్యాయం చేశారు? మీ రాజకీయ దాహానికి నిండు ప్రాణాన్ని బలితీసుకున్నారు. మీ దుర్మార్గమైన రాజకీయ కుట్రలను మంగళగిరి ప్రజలు అసహ్యించుకుంటున్నారు. మోదీ, పవన్‌లను నాడు తిట్టి, నేడు పొగడటంలో మీ కూటమి పొత్తు గుట్టేంటి? వైజాగ్ స్టీల్‌ప్లాంట్, ప్రత్యేక హోదాపై బీజేపీతో ఏం చెప్పించదలిచారు? ఇక ప్రజలకు మీరేం చేశారో చెప్పుకోలేక సీఎం జగన్‌ని తిడుతున్నందుకు సిగ్గుపడాలి. అసలు చంద్రబాబు, పవన్‌లు ఊగిపోతూ రెచ్చగొట్టడంవల్లే ముఖ్యమంత్రిపై హత్యాయత్నం జరిగింది. కూటమి ఓడిపోతుందని టీడీపీ అంతర్గత చర్చల్లోనే అంగీకరించారు.

పెత్తందార్లకు ప్రతినిధిగా పనిచేస్తున్న మీరే సైకోలు..

నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అంటూ పేదలను అక్కునజేర్చుకుని వారి జీవనప్రమాణాల మెరుగుదలకు రూ.2.75 లక్షల కోట్లు డీబీటీ ద్వారా లబ్ధిని అందించిన వ్యక్తి సైకో అవుతాడా? అలాగే, పేదోడికి వైద్యం ఖరీదు కాకూడదని, గ్రామస్థాయి నుంచి నియోజకవర్గం, జిల్లా స్థాయి వరకూ వైద్యాలయాలను ఏర్పాటుచేసి నాణ్యమైన వైద్యం అందించే అసలుసిసలైన పాలకుడు సైకో అవుతాడా? పేదలకు సొంతింటి కల నెరవేర్చిన వారు సైకో అవుతారా? వృద్ధులు, వితంతువులు, విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వ పింఛన్ సొమ్ము రూ.3వేలు మొదటి తేదీనే ఇంటికి తెచ్చి అందిస్తున్న వ్యక్తిని సైకో అంటారా? నిజానికి.. పెత్తందార్లకు ప్రతినిధిగా పనిచేస్తున్న చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లే అసలైన సైకోలు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై టీడీపీ నేత కొడుకు దాడి

- హాకీ స్టిక్స్, స్టంప్స్, మారణాయుధాలు, రాళ్లతో బరితెగింపు
- పలువురికి గాయాలు.. హత్యాయత్నం కేసు నమోదు



గాయపడిన రవీంద్రరెడ్డి



అనిల్

తిరుపతి క్రైం: తిరుపతిలోని బైరాగిపట్టెడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై టీడీపీ నేత జేబీ రమణ కొడుకు బన్ను అలియాస్ భాను తన అనుచరులతో దాడికి తెగబడ్డాడు. మారణాయుధాలతో దాడి చేశాడు. నోటికొచ్చినట్లు మాట్లాడుతూ తిరుపతిలో కేవలం టీడీపీ, జనసేన పార్టీలకు మాత్రమే పనిచేయాలని బెదిరించాడు. తమకు నచ్చిన పార్టీలో ఉంటామని వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు సమాధానం ఇవ్వడంతో బన్ను తన అనుచరులైన కృష్ణవంశీ, విజయ్, బాలు, తరఖేష్ తమ వెంట తెచ్చుకున్న హాకీ స్టిక్స్, స్టంప్స్, మారణాయుధాలు, రాళ్లతో దాడికి బరితెగించారు. ఈ దాడిలో రవీంద్రరెడ్డి, మిథున్, అనిల్‌రెడ్డి, సాయి, ప్రేము, పూజా, గోపి, రవికి బలమైన గాయాలయ్యాయి. మరికొందరికి స్వల్ప గాయాలయ్యాయి. మహిళలు ఉన్నారనే విచక్షణ కూడా లేకుండా వారిపైనా రాళ్లు విసిరి ప్రచార కార్యక్రమాన్ని అడ్డుకున్నారని బాధితుడు రవీంద్రరెడ్డి ఈస్ట్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన సీఐ మహేశ్వర్‌రెడ్డి ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసుతో పాటు హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిందితులను త్వరలోనే పట్టుకుని కోర్టులో హాజరుపరుస్తామని చెప్పారు.

ఏపీకి మళ్లీ జగనే ముఖ్యమంత్రి

ప్రముఖ సినీ నటుడు విశాల్



తమిళ సినిమా: వైఎస్ జగన్ మళ్లీ ఏపీ ముఖ్యమంత్రి అవుతారని ప్రముఖ సినీ నటుడు విశాల్ పునరుద్ఘాటించారు. 'రత్నం' సినిమా ఈ నెల 26న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో ఆదివారం చెన్నైలో జరిగిన సమావేశంలో.. జగన్ మళ్లీ సీఎం అవుతారని ఎలా చెప్పగలిగారంటూ మీడియా ప్రశ్నించింది. విశాల్ స్పందిస్తూ.. 'అది ఆ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష. వ్యక్తిగతంగా నాకు కూడా అలాగే అనిపించింది' అన్నారు. పవన్‌కళ్యాణ్ రాజకీయాలపై ప్రశ్నించగా.. 'రాజకీయాల్లోకి ఎవరైనా రావచ్చు. అయితే అందుకు మంచి ఆలోచన, మంచి మనసు, అంతకు మించిన సహనం చాలా అవసరం' అని విశాల్ అభిప్రాయపడ్డారు.



ప్రధాన నగరాలు, పట్టణాల్లో ఆదివారం నమోదైన ఉష్ణోగ్రతలు

నగరం/పట్టణం	గరిష్ఠం	కనిష్ఠం
తిరుపతి	45.0	24.0
రెంటచింతల	43.8	28.2
రాజమహేంద్రవరం	43.0	25.0
కడప	42.8	31.6
కర్నూలు	42.7	28.1
విజయవాడ	42.0	28.0
ఏలూరు	42.0	25.0
మార్కాపురం	42.0	25.0
నెల్లూరు	41.6	28.1
గుంటూరు	41.0	27.0
విజయనగరం	40.0	34.0
విశాఖపట్నం	37.0	27.0

భగభగల 'సన్'డే

సాక్షి, విశాఖపట్నం: రాష్ట్రంలో సోమవారం 26 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 64 మండలాల్లో వడగాడ్పులు వీచే ప్రమాదం ఉందని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. అలాగే మంగళవారం 46 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 88 మండలాల్లో వడగాడ్పులు వీయొచ్చని విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. సోమవారం శ్రీకాకుళంలో 9, విజయనగరంలో 8, పార్వతీపురం మన్యంలో 9 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు ఉంటాయన్నారు. అలాగే శ్రీకాకుళంలో 10 , విజయనగరంలో 16, పార్వతీపురం మన్యంలో 4, అల్లూరి సీతారామరాజులో 4, విశాఖపట్నంలో 1, అనకాపల్లిలో 3, కాకినాడలో 1, ఎన్టీఆర్‌లో 1, గుంటూరులో 6, పల్నాడులో 5, ప్రకాశంలో 9, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరులో 1, తిరుపతిలో 3 మండలాల్లో వడగాడ్పులు వీచే ప్రమాదం ఉందన్నారు. కాగా ఆదివారం కూడా సూర్యుడు భగభగలు కొనసాగాయి. నంద్యాల జిల్లా చాగలమర్రులో 45.5, తిరుపతి జిల్లా రేణిగుంటలో 45.4, ప్రకాశం జిల్లా దరిమడుగులో 44.8, అనంతపురం జిల్లా తరిమెలలో 44.2, వైఎస్సార్ జిల్లా బలపనూరు, అనకాపల్లి జిల్లా రావికమతం, పల్నాడు జిల్లా రావిపాడులో 43.8, నెల్లూరు జిల్లా కసుమూరులో 43.7, పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడలో 43.6, విజయనగరం జిల్లా ధర్మవరంలో 43.5 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 36 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 82 మండలాల్లో వడగాడ్పులు వీచాయి. ప్రజలు వీలైనంతవరకు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇంట్లోనే ఉండాలని కూర్మనాథ్ కోరారు. వృద్ధులు, గర్భిణులు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

సీఎం జగన్‌పై తప్పుడు వార్తలు రాస్తున్న ఈనాడుపై చర్యలు తీసుకోండి

- ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా కథనాలు
- ఎన్నికల అధికారులకు న్యాయవాది కాకుమాను ఫిర్యాదు

నరసరావుపేట: జగనన్న పాపాలు పేరుతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై కక్షగట్టి ముందస్తుగా ఎటువంటి వివరణలు తీసుకోకుండా కావాలని అవాస్తవాలతో తప్పుడు కథనాలు అచ్చేస్తున్న ఈనాడు దినపత్రిక ప్రతినిధులపై చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన న్యాయవాది, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కాకుమాను బాలహనుమంతరెడ్డి ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదివారం వెలగపూడిలోని ఎన్నికల అధికారులకు, కలెక్టరేట్‌లో ఎన్నికల అధికారులకు ఫిర్యాదు ఇచ్చారు. ఈనాడు ఆదివారం ఎడిషన్‌లో ప్రజారోగ్యానికి పట్టిన వైరస్ జగన్, జగనన్న కాళ్లకింద జనజీవన హక్కు, జగన్ ప్రచార కక్కుర్తి, పనితక్కువ ప్రగల్భాలు ఎక్కువ, కేంద్ర నిధులు హుష్‌కాకి.. అంటూ ఇంకా పలు హెడ్‌లైన్లతో ప్రభుత్వం నుంచి, ఆయా విభాగాల నుంచి ముందుగా ఎటువంటి వివరణ తీసుకోకుండానే వార్తలను వండి వార్చారని తెలిపారు. మార్గదర్శి చిట్‌ఫండ్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకున్నదనే కక్షతో సీఎం జగన్ పరువు ప్రతిష్టలను దిగజారుస్తూ వార్తలను అచ్చేస్తున్నారని పేర్కొన్నారు. ఇవి ఎన్నికల కోడ్ ఆఫ్ కాండక్ట్‌కు విరుద్ధమని తెలిపారు. వెంటనే ఆ పత్రిక పబ్లిషర్, న్యూస్ రిపోర్టర్లపై చర్యలు తీసుకుని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు రిపోర్టు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



కలెక్టరేట్‌లో ఫిర్యాదు అందజేస్తున్న న్యాయవాది కాకుమాను బాలహనుమంతరెడ్డి

బెదిరింపులు, ఒత్తిళ్లకు తలొగ్గిన చంద్రబాబు

5 అసెంబ్లీ స్థానాల్లో టీడీపీ అభ్యర్థుల మార్పు.. నిరసన తెలుపుతున్న కార్యకర్తలు

సాక్షి, అమరావతి/సాక్షి, భీమవరం/మడకశిర/దేవరాపల్లి (అనకాపల్లి జిల్లా): బెదిరింపులు, లాబీయింగ్‌కు లొంగిపోయిన టీడీపీ అధినేత చంద్రబాబు ఐదు అసెంబ్లీ స్థానాల్లో పార్టీ అభ్యర్థులను మార్చారు. మరో మూడు రోజుల్లో నామినేషన్ల ఘట్టం ముగుస్తుండగా చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయం టీడీపీలో మరోమారు దుమారాన్ని రేపింది. అభ్యర్థుల మార్పు జరిగిన నియోజకవర్గాల్లో కార్యకర్తలు, నేతలు ఆందోళనలకు దిగారు.

ఈ ఎన్నికల్లో పొత్తులో భాగంగా తెలుగుదేశం పార్టీ 144 అసెంబ్లీ, 17 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేస్తోంది. వీటన్నింటికీ కొద్ది రోజుల క్రితం చంద్రబాబు అభ్యర్థులను ప్రకటించారు. ఇప్పుడు బెదిరింపులు, ఒత్తిళ్లకు తలొగ్గి ఐదు స్థానాల్లో అభ్యర్థులను మార్చారు. ఉండి అసెంబ్లీ స్థానం అభ్యర్థిగా మంతెన రామరాజును తొలుత ప్రకటించిన చంద్రబాబు.. ఇప్పుడు ఆయనకు మొండిచేయి చూపించి, రఘురామకృష్ణం రాజుకు ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా నరసాపురం లోక్‌సభ స్థానం నుంచి ఎంపీగా గెలిచి, ఆ తర్వాత చంద్రబాబు పంచన చేరిన రఘురామకృష్ణరాజు ఈసారి అదే స్థానం నుంచి లోక్‌సభ బరిలో దిగాలని భావించారు. అయితే, నరసాపురం లోక్‌సభ స్థానం బీజేపీకి వెళ్లింది. బీజేపీలో చేరిపోయి నరసాపురం నుంచి పోటీ చేయాలని రఘురామ తీవ్రంగా ప్రయత్నించారు. అయితే, బీజేపీ ఆయన్ని దగ్గరకు రానివ్వలేదు. రఘురామకృష్ణరాజు ఒత్తిడికి తలొగ్గిన చంద్రబాబు.. నరసాపురం లోక్‌సభ స్థానాన్ని బీజేపీ నుంచి తీసుకొని, రఘురామకృష్ణరాజును టీడీపీ అభ్యర్థిగా నిలబెట్టాలని చేసిన ప్రయత్నాలు కూడా బెడిసికొట్టాయి. దీంతో రఘురామకృష్ణరాజు ఉండి అసెంబ్లీ స్థానంపై కన్నేశారు. ఉండి నుంచి టీడీపీ అభ్యర్థిగా తాను పోటీ చేయడం ఖాయమని కొద్దిరోజులుగా చెప్పుకొంటున్నారు. ఈ మేరకు చంద్రబాబును డిమాండ్ చేస్తూ వచ్చారు. ఆయనకు సీటు ఇవ్వకపోతే తాను ఇబ్బందుల్లో పడే పరిస్థితి ఏర్పడటంతో గత్యంతరం లేక చంద్రబాబు ఆయన్ని టీడీపీలో చేర్చుకుని ఉండి అసెంబ్లీ సీటు ఇచ్చారు. పార్టీతో సంబంధం లేకుండా బ్రోకర్ రాజకీయాలు చేసే రఘురామకృష్ణరాజుకి సీటు ఇవ్వొద్దంటూ రామరాజు వర్గం ఆందోళనకి దిగినా చంద్రబాబు పట్టించుకోలేదు. రామరాజును నరసాపురం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడిగా నియమించి బుజ్జగించే ప్రయత్నం చేశారు. ఇప్పటివరకు అక్కడ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షురాలిగా ఉన్న మాజీ ఎంపీ తోట సీతారామలక్ష్మిని పొలిట్ బ్యూరోలోకి తీసుకున్నారు.

➤ అనకాపల్లి జిల్లా మాడుగుల సీటును మరో లాబీయిస్టు, అక్కడి బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ ఒత్తిడితో బండారు సత్యనారాయణమూర్తికి ఇచ్చారు. బండారుకి పెందుర్తి సీటు ఇవ్వాల్సి ఉన్నా అది పొత్తులో జనసేనకు కేటాయించడంతో ఆయన్ని పక్కన పెట్టారు. అక్కడ అభ్యర్థిగా నిర్ణయించిన పైలా ప్రసాదరావు ఇప్పటికే నామినేషన్ వేశారు. అయినప్పటికీ సీఎం రమేష్ ఒత్తిడితో పైలాని తప్పించి బండారుకి ఇచ్చారు. చంద్రబాబు మోసం చేశారంటూ పైలా వర్గం ఆందోళనకు దిగింది.

➤ పాడేరు టికెట్‌ను రమేష్ నాయుడుకి ఇవ్వడంతో స్థానిక నేత గిడ్డి ఈశ్వరి స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి దిగుతానంటూ హెచ్చరించారు. దీంతో భయపడిన చంద్రబాబు పాడేరు టికెట్‌ను గిడ్డి ఈశ్వరికి ఇచ్చారు. రమేష్ నాయుడికి మొండిచేయి చూపారు.

➤ సత్యసాయి జిల్లా మడకశిర స్థానాన్ని డాక్టర్ సునీల్ కుమార్‌కి ఇచ్చినట్లే ఇచ్చి మార్చేశారు. టీడీపీ కార్యాలయంలో ఉండే ఎంఎస్ రాజుకి ఆ సీటు కేటాయించారు. అదేవిధంగా వెంకటగిరి స్థానానికి కురుగొండ్ల లక్ష్మీప్రియ పేరు ప్రకటించినప్పటికీ, ఇప్పుడు ఆమె తండ్రి కురుగొండ్ల రామకృష్ణకు టికెట్ ఇచ్చారు.

➤ తూర్పుగోదావరి జిల్లా అనపర్తి అసెంబ్లీ సీటుపై సందిగ్ధం వీడకపోవడంతో దాంతో ముడిపెట్టిన దెందులూరు, తంబళ్లపల్లె సీట్లను పెండింగ్‌లో పెట్టారు. బీజేపీకి కేటాయించిన అనపర్తి స్థానాన్ని టీడీపీకి ఇవ్వాలని ఇటీవల ప్రతిపాదించారు. లేకపోతే అక్కడ బీజేపీ అభ్యర్థిని మార్చి తమ పార్టీకి చెందిన నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని బీజేపీలో చేర్చుకుని అభ్యర్థిగా పెట్టాలని సూచించారు. ఆ సీటును తమకు ఇస్తే ప్రతిగా తంబళ్లపల్లె సీటు ఇస్తామని ప్రతిపాదించారు. కానీ బీజేపీ నేతలు తంబళ్లపల్లె వద్దని, దెందులూరు ఇవ్వాలని కోరినట్లు తెలిసింది. దీంతో ఈ మూడు సీట్లపై నిర్ణయం తీసుకోలేదు. అనపర్తి వ్యవహారం తేలాక దెందులూరు, తంబళ్లపల్లె అభ్యర్థులకు బీ ఫారాలు ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయించారు. దీంతో మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా మారింది. మరోవైపు మిగిలిన అభ్యర్థులకు చంద్రబాబు మంగళగిరి పార్టీ కార్యాలయంలో బీ ఫారంలు ఇచ్చి వారితో ప్రమాణం చేయించారు.


మడకశిరలో టీడీపీ ఫ్లెక్సీలు, బ్యానర్లు, జెండాలను తగులబెడుతున్న కార్యకర్తలు


మాడుగుల నియోజకవర్గం తిమిరాంలో సమావేశమైన పైలా ప్రసాదరావు వర్గీయులు

'బండారు' నామినేషన్‌కు వెళ్లకూడదని పైలా వర్గం నిర్ణయం

అనకాపల్లి జిల్లా మాడుగుల అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి మార్పుతో టీడీపీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. కొత్త అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తికి సహకరించకూడదని గతంలో అభ్యర్థిగా ప్రకటించిన పైలా ప్రసాదరావు వర్గీయులు నిర్ణయించారు. పైలా వర్గీయులు మండలంలోని తిమిరాంలో ఆదివారం రహస్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి 18 పంచాయతీలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. నెల రోజులు ప్రచారం చేశాక, హఠాత్తుగా బండారుకు బీ ఫారం ఇవ్వడాన్ని వారంతా తీవ్రంగా వ్యతిరేకించారు. మాడుగులలో సోమవారం జరిగే బండారు నామినేషన్ కార్యక్రమానికి హాజరవకూడదని నిర్ణయించారు.

ఉండిలో రామరాజు వర్గం ఆందోళనలు పట్టించుకోని బాబు

ఉండి నియోజకవర్గ టీడీపీ సీటు విషయంలో మొదటి నుంచి పంచాయితీ నడుస్తోంది. ఎమ్మెల్యే మంతెన రామరాజు, మాజీ ఎమ్మెల్యే వేటుకూరి శివరామరాజు సీటు కోసం ప్రయత్నించారు. సిట్టింగ్‌లకే సీటంటూ చంద్రబాబు తొలి జాబితాలోనే రామరాజును అభ్యర్థిగా ప్రకటించారు. దీంతో ఆయన నియోజకవర్గంలో ప్రచారం చేసుకుంటున్నారు. మరోపక్క సీటు ఆశించి భంగపడిన మాజీ ఎమ్మెల్యే శివరామరాజు స్వతంత్ర అభ్యర్థిగా దిగుతున్నారు. ఇప్పుడు సీటు ఈ ఇద్దరికీ కాకుండా రఘురామకృష్ణరాజు దక్కించుకున్నారు. రఘురామకృష్ణరాజు సోమవారం నామినేషన్ వేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఉండి నుంచి పోటీ చేస్తానని రఘురామకృష్ణరాజు కొద్ది రోజులుగా చెబుతుండటం, చంద్రబాబు తీరు కూడా ఇదే విధంగా ఉండటంతో రామరాజు వర్గీయులు ఆందోళనలు చేపట్టారు. మూకుమ్మడి రాజీనామాలకు సిద్ధపడ్డారు. జిల్లా పర్యటనకు వచ్చిన చంద్రబాబు వద్ద నిరసన తెలిపారు. నిరాహార దీక్షలు, భీమవరంలో టీడీపీ జిల్లా కార్యాలయం ముట్టడి కార్యక్రమాలు చేపట్టారు. గత ఎన్నికల్లో సైకిల్ గుర్తును తగలబెట్టిన రఘురామకృష్ణరాజుకు టికెట్ ఎలా ఇస్తారని, సీటు మారిస్తే చిత్తుగా ఓడిస్తామంటూ తీవ్రంగా హెచ్చరించారు. అయినా, చంద్రబాబు పార్టీ నేతల అభీష్టాన్ని పక్కన పెట్టి రఘురామకృష్ణరాజుకే చంద్రబాబు సీటిచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆదివారం రఘురామకృష్ణరాజు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి అధిక శాతం మంది హాజరు కాలేదు.

మడకశిరలో చంద్రబాబు ఫ్లెక్సీని చెప్పులతో కొట్టి నిరసన

శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర అసెంబ్లీ టికెట్ మార్పు టీడీపీలో మంటలు రేపింది. మొదట మాజీ ఎమ్మెల్యే ఈరన్న తనయుడు సునీల్‌కుమార్‌ను అభ్యర్థిగా ప్రకటించిన చంద్రబాబు.. ఇప్పుడు పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ రాజుకు టికెట్ ఇచ్చారు. దీంతో నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఆదివారం అభ్యర్థి మార్పు విషయం తెలియగానే సునీల్‌కుమార్ వర్గీయులు మడకశిరలోని టీడీపీ కార్యాలయం వద్దకు పెద్దసంఖ్యలో వచ్చి మోసకారి చంద్రబాబు అంటూ ఆందోళనకు దిగారు. కార్యాలయంలోని జెండాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లను బయటకు తీసుకువచ్చి తగులబెట్టారు. చంద్రబాబు, లోకేశ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చంద్రబాబు ఫ్లెక్సీలను చెప్పులతో కొట్టారు. లోకల్ ముద్దు.. నాన్ లోకల్ వద్దు అంటూ నినాదాలు చేశారు. రాజుకు సహకరించబోమని తేల్చి చెప్పారు. చంద్రబాబు పెద్ద మోసకారి అని టీడీపీ సీనియర్ నాయకుడు రాజగోపాల్ మండిపడ్డారు. స్థానికులు 18 మంది టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నా, వారిని కాదని నాన్‌లోకల్ వ్యక్తికి ఇవ్వడం అన్యాయమని అన్నారు. చంద్రబాబు ఎస్సీల ఉసురు పోసుకోవడం ఖాయమని, సునీల్‌కుమార్‌ను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయిస్తామని మరో సీనియర్ నేత హనుమంతేగౌడ్ చెప్పారు.

తంబళ్లపల్లెలో తలపట్టుకుంటున్న తమ్ముళ్లు!

- జయచంద్రారెడ్డికి బీఫామ్ ఇవ్వని చంద్రబాబు
- విజయవాడ వెళ్లి వచ్చిన మాజీ ఎమ్మెల్యే శంకర్
- ఏం జరిగిందో సస్పెన్స్
- అభ్యర్థి ఎవరో తెలియక టీడీపీ శ్రేణుల పరేషాన్

బి.కొత్తకోట: రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలకు నామినేషన్ల పర్వం మొదలైనా అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లెలో మాత్రం టీడీపీ అభ్యర్థి ఎవరో ఇంతవరకు ఖరారు కాలేదు. దీంతో టీడీపీ శ్రేణులు తలలు పట్టుకుంటున్నాయి. మొదట తంబళ్లపల్లె అభ్యర్థిగా జయచంద్రారెడ్డి పేరును చంద్రబాబు ప్రకటించారు. దీంతో విభేదాలు భగ్గుమన్నాయి. 2019 నుంచి నియోజకవర్గ ఇంచార్జిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్‌ను కాదని జయచంద్రారెడ్డికి సీటు ఇవ్వడంతో అగ్గిరాజుకుంది. అయితే ఇప్పుడు ఈయనకు కూడా చంద్రబాబు తన మార్కు షాక్ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులందరికీ బీఫామ్‌లు అందించిన చంద్రబాబు.. జయచంద్రారెడ్డికి ఇవ్వలేదు. బీఫామ్‌లు అందించడానికి విజయవాడలో సమావేశం నిర్వహించిన ఆయన తంబళ్లపల్లె అభ్యర్థిని సమావేశానికి పిలవలేదు. మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్‌ను టచ్‌లో ఉండాలని ఆయనకు సమాచారం ఇచ్చారు. మరోవైపు మదనపల్లె మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ భార్య సరళ పేరును అభ్యర్థిగా పరిశీలించాలని మాజీ మంత్రి అమర్‌నాథరెడ్డి సిఫార్సు చేయగా అది కూడా బెడిసికొట్టిందని అంటున్నారు. ఆమె మొరుసుకాపు సామాజికవర్గానికి చెందినవారని అమర్‌నాథరెడ్డి చెప్పగా.. చంద్రబాబు విచారణలో సరళ.. రెడ్డి సామాజికవర్గానికి చెందినవారని తేలింది. దీంతో ఆమెను కూడా పక్కనపెట్టారు. మరోవైపు అభ్యర్థిగా ప్రకటించి రెండు నెలలైనా ఆశించిన మేరకు ప్రచారం చేయకపోవడం, మాజీ ఎమ్మెల్యే శంకర్ వర్గాన్ని కలుపుకుని వెళ్లకపోవడం, ఆర్థిక పరిస్థితులు జయచంద్రారెడ్డిని పక్కనపెట్టడానికి కారణాలుగా చెబుతున్నారు. ఇంకోవైపు శంకర్ యాదవ్ విజయవాడ వెళ్లి చంద్రబాబును కలిసి వచ్చారు. అయితే చంద్రబాబు ఏంచెప్పారో చెప్పకుండా ఆయన సస్పెన్స్‌ను కొనసాగిస్తున్నారు. జయచంద్రారెడ్డిని కాదనుకుంటే ప్రత్యామ్నాయం శంకరే. ఒకవేళ ఆయన కూడా కాదంటే మూడో అభ్యర్థి ఎవరో తెలియడం లేదు. ఓవైపు నామినేషన్ల పర్వం నడుస్తున్నా ఇప్పటికీ అభ్యర్థిని ఖరారు చేయకపోవడంతో టీడీపీ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి.

చిన్నమ్మా.. ఇదేం 'పచ్చ'పాతం?

- అనపర్తి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఫొటో లేకుండా పురందేశ్వరి ఎన్నికల ప్రచారం
- ప్రచార రథంపై రాజమండ్రి పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని అభ్యర్థుల ఫొటోలు
- బీజేపీ అభ్యర్థి స్థానంలో టీడీపీ నేత నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఫొటో
- అనపర్తి సీటును ఆయనకే కట్టబెట్టేలా చక్రం తిప్పుతున్న చంద్రబాబు, పురందేశ్వరి
- నేడో, రేపో అధికారిక ప్రకటన
- ఇదే జరిగితే బీజేపీ అభ్యర్థి శివరామకృష్ణంరాజుకు తీరని అన్యాయం


పురందేశ్వరి ప్రచార రథంపై బీజేపీ అభ్యర్థికి బదులు నల్లమిల్లి ఫొటో ఉన్న దృశ్యం

సాక్షి, రాజమహేంద్రవరం: బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి 'పచ్చ'పాతం చూపుతున్నారా? మరిది చంద్రబాబు కళ్లల్లో ఆనందం చూసేందుకు ఎంతకైనా తెగిస్తున్నారా? బంధువులు, స్వప్రయోజనాల కోసం సొంత అజెండా అమలు చేస్తున్నారా? ఇందుకు కన్నతల్లి లాంటి బీజేపీ ప్రయోజనాలను కూడా ఆమె తాకట్టు పెడుతున్నారా? ఆమె వ్యవహారశైలి స్వపక్ష నేతలకే మింగుడు పడటం లేదా? అంటే రాజకీయ విశ్లేషకులు, బీజేపీలోని ఓ వర్గం నేతలు అవుననే అంటున్నారు.

బీజేపీ అభ్యర్థిని వదిలేసి టీడీపీ అభ్యర్థి ఫొటోతో ప్రచారం

టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తుకు పురందేశ్వరి తూట్లు పొడిచారు. తన మరిది చంద్రబాబు ప్రయోజనాల కోసం బీజేపీని నమ్ముకున్న నాయకులను నట్టేట ముంచేశారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాజమండ్రి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆమె ఎన్నికల ప్రచార రథంపై ఉన్న బ్యానర్‌లో అనపర్తి బీజేపీ అభ్యర్థి శివరామకృష్ణంరాజుకు బదులు టీడీపీ మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఫొటోను పెట్టుకోవడం పార్టీ వర్గాలను కూడా నివ్వెరపరిచింది. బీజేపీ అధిష్టానం ఖరారు చేసిన కృష్ణంరాజును కాదని, చంద్రబాబుకు లాభం చేకూర్చేలా ఆమె వ్యవహరించడంపై కమలనాథులు మండిపడుతున్నారు. ఈ విషయం బీజేపీ అధిష్టానం దృష్టికి వెళ్లడంతో పురందేశ్వరికి చివాట్లు పెట్టినట్లు సమాచారం. అభ్యర్థిని మార్చకముందే నల్లమిల్లి ఫొటో పెట్టుకోవడానికి అత్యుత్సాహం ప్రదర్శించడం వెనుక ఆంతర్యమేమిటనే ప్రశ్న తలెత్తుతోంది. దీని వెనుక చంద్రబాబు మాస్టర్ ప్లాన్ దాగుందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే తన మరిది చంద్రబాబు ప్రయోజనాలే లక్ష్యంగా సీట్ల కేటాయింపులో తన సామాజికవర్గానికి చెందిన వారికే పురందేశ్వరి పెద్దపీట వేసినట్లు విమర్శలున్నాయి.

సొంత పార్టీ అభ్యర్థికి అవమానం జరిగినా అదే తీరు..

అనపర్తి బీజేపీ అభ్యర్థి శివరామకృష్ణంరాజు ఇటీవల బిక్కవోలులో టీడీపీ, బీజేపీ, జనసేన జెండాలతో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుంటే ఆగ్రహించిన టీడీపీ నేతలు బలవంతంగా ఆయనతో టీడీపీ కండువా తొలగించి ప్రచారాన్ని ఆపేసి వెనక్కు పంపించేశారు. సొంత పార్టీ అభ్యర్థికి అంత అవమానం జరిగినా పురందేశ్వరి స్పందించిన దాఖలాలు లేవు. రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం బూరుగుపూడిలో ఇటీవల టీడీపీ, జనసేన, బీజేపీ మిత్రపక్షాల సమన్వయ సమావేశంలో వర్గ విభేదాలు భగ్గుమన్నాయి. ప్రధాని మోదీ ఉన్న ఫ్లెక్సీని టీడీపీ శ్రేణులు చించేశాయి. మోదీ ఫ్లెక్సీని కళ్లెదుటే చించేస్తున్నా.. పురందేశ్వరి వారించిన దాఖలాల్లేవు.

బీజేపీలోకి నల్లమిల్లి..

అనపర్తి అసెంబ్లీ స్థానాన్ని టీడీపీ మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి కేటాయించినట్లు చంద్రబాబు తొలుత ప్రకటించారు. అనంతరం బీజేపీతో పొత్తు కుదరడంతో ఆ పార్టీకి ఈ సీటును కేటాయించారు. ఈ నేపథ్యంలో నల్లమిల్లి రెబల్ అభ్యర్థిగా ప్రచారం మొదలు పెట్టారు. ఇలా అయితే తమకు నష్టం వాటిల్లుతుందని చంద్రబాబు, పురందేశ్వరి కొత్త డ్రామాకు తెర తీశారు. బీజేపీ అభ్యర్థిని పక్కకు తప్పించి, ఆ స్థానాన్ని నల్లమిల్లికి కట్టబెట్టేందుకు పావులు కదిపారు. అయితే, అధిష్టానం అనపర్తి నుంచి బీజేపీనే పోటీ చేస్తుందని స్పష్టంగా తేల్చిచెప్పింది. దీంతో చంద్రబాబు, పురందేశ్వరి సరికొత్త పథకం రచించారు. నల్లమిల్లిని బీజేపీలోకి తీసుకుని అనపర్తి బీజేపీ అభ్యర్థిగా పోటీలోకి దింపేందుకు రంగం సిద్ధం చేశారు. నేడో రేపో ఆయన పార్టీలో చేరడం, అనంతరం బీజేపీ అభ్యర్థిగా రంగంలోకి దిగడం ఖాయమన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఇదే జరిగితే ప్రస్తుత బీజేపీ అభ్యర్థి శివరామకృష్ణంరాజుకు తీరని అన్యాయం జరుగుతుంది.


డబ్బు డిపాజిట్ చేస్తేనే.. బీ-ఫామ్!

- నరసరావుపేట టీడీపీ అభ్యర్థి అరవింద్‌బాబుకు బీ-ఫామ్ ఇవ్వని చంద్రబాబు
- బీసీ నేతకు అన్యాయం చేస్తే ఊరుకోబోమంటూ బాబుపై ఆగ్రహం

సాక్షి, నరసరావుపేట: నోట్ల కట్టలతో రాజకీయాలు చేసే చంద్రబాబు తన అసలు నైజాన్ని మరోసారి చూపారు. ఎన్నికల్లో డబ్బులు విచ్చలవిడిగా పంచి ఎలాగైనా గెలవాలనే ఉద్దేశంతో నోట్ల కట్టలు చూపిన వారికే టీడీపీ బీ-ఫామ్‌లు ఇస్తున్నారు. తెలుగుదేశం తరఫున పోటీచేస్తున్న అభ్యర్థులకు ఆదివారం ఉండవల్లిలో బీ-ఫామ్‌లు ఇచ్చారు. పల్నాడు జిల్లా నరసరావుపేట అసెంబ్లీ స్థానం నుంచి అభ్యర్థిగా ప్రకటించిన చదలవాడ అరవింద్ బాబుకు మాత్రం బీఫామ్ ఇవ్వలేదు. కారణం ఆరా తీస్తే అసలు విషయం వెలుగులోకి వచ్చింది. పార్టీ తరఫున పోటీచేయాలంటే అరవింద్‌బాబు తొలుత రూ.30 కోట్లను నరసరావుపేట టీడీపీలో కీలకంగా వ్యవహరించే ఓ ప్రధాన సామాజికవర్గానికి చెందిన నాయకుడికి అప్పగించాలని షరతు విధించారట. అరవింద్‌బాబు రూ.12 కోట్ల వరకు ఇచ్చారని, మిగిలిన మొత్తం ఇవ్వడానికి కొంత సమయం కోరారని తెలిసింది. అయితే నగదు పూర్తిగా చూపలేదన్న కారణంతో ఆదివారం అరవింద్‌బాబుకు బీ-ఫామ్ ఇవ్వలేదని సమాచారం. దీంతో నరసరావుపేట టీడీపీ క్యాడర్‌లో అయోమయం నెలకొంది. తమ అభ్యర్థి మారతారేమోనని తెలుగుతమ్ముళ్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

బీసీ నేతకు అన్యాయం

దశాబ్దకాలంగా నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో పార్టీ బాధ్యతలు మోస్తున్న బీసీ నేత చదలవాడ అరవింద్‌బాబుకు చంద్రబాబు షాక్‌ల మీద షాక్ ఇస్తున్నారు. తొలి రెండు విడతల అభ్యర్థుల జాబితాలో చదలవాడ పేరు లేకపోవడంతో ఆయన అనుచరులు ఆందోళన చెందారు. పార్టీలో ప్రధాన సామాజికవర్గ నేతలు టికెట్ రాకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తీరా అభ్యర్థిగా ప్రకటించినా బీ-ఫామ్ ఇవ్వకపోవడంపట్ల చదలవాడ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారట. ఓ సామాజికవర్గం కావాలనే తనను పదేపదే టార్గెట్ చేస్తోందని, ఐదేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్న సమయంలో పార్టీకి దూరంగా ఉండి నేడు పెత్తనం చేయాలని చూడటం సమంజసం కాదని అరవింద్‌బాబు పేర్కొంటున్నట్లు తెలిసింది. ఈ గందరగోళం నేపథ్యంలో కొందరు నేతలు తాము ఎంత కావాలంటే అంత నగదు చూపుతామని తమకే టికెట్ ఇవ్వాలని టీడీపీ అధిష్టానం వద్ద బేరాలు పెడుతున్నట్లు తెలిసింది. కొత్తగా పార్టీలోకి వచ్చిన ఓ ఆర్యవైశ్య ప్రముఖుడు సైతం డబ్బులు ఎంతైనా ఫర్వాలేదు టికెట్ ఇవ్వమని అడుగుతున్నట్లు సమాచారం. మరోఅడుగు ముందుకేసి అరవింద్‌బాబు గెలవడం కష్టమని, అతడి విషయంలో పార్టీ అధిష్టానం మరోసారి పునరాలోచించాలని కోరినట్లు తెలిసింది. ఇదిచూసిన అరవింద్‌బాబు అనుచరులు మాత్రం బీసీ నేతకు అన్యాయం చేస్తే ఊరుకోబోమని చంద్రబాబుకు హెచ్చరికలు పంపుతున్నట్లు తెలిసింది.



జీవితంలో ఒక్క రోజు పట్ల కూడా పశ్చాత్తాపం వద్దు. మంచి రోజులు సంతోషం కలిగిస్తాయి. చెడ్డ రోజులు అనుభవాలనిస్తాయి. మరీ చెడ్డరోజులు పాఠాలు నేర్పుతాయి. అత్యుత్తమ రోజులు జ్ఞాపకాలనిస్తాయి.

– రిచర్డ్ ఫెయిన్‌మాన్

సాక్షి

సోమవారం, 22 ఏప్రిల్ 2024

భయంతో కూడిన ద్వేషం

పుస్తకాలే లేకుంటే, ప్రపంచం ఇంత పురోగతి సాధించగలిగి ఉండేది కాదు. ఇంత సాంకేతికత సాధించగలిగి ఉండేది కాదు. నాగరికతలో ఇంకా వెనుకబడి ఉండేది. పుస్తకాలు నాగరికత వేగాన్ని పెంచడంలో తిరుగులేని చోదకశక్తులు. మనుషుల్లోని అంతులేని అజ్ఞానాన్ని కొంతవరకైనా తొలగించగల ఘనత పుస్తకాలకే దక్కుతుంది. అలాగని ప్రతి పుస్తకమూ జ్ఞానసాగరాన్ని తనలో ఇముడ్చుకున్నదని చెప్పడానికి వీలులేదు గాని, జ్ఞానవికాసానికి దోహదపడే పుస్తకాలు కాలపరీక్షకు నిలిచి మనగలుగుతాయి. అజ్ఞానాన్ని అచ్చుపోసుకుని వెలువడిన పుస్తకాలు కాలగర్భంలో కలిసిపోతాయి. 'పుస్తకాలు లేని ఇల్లు ఆత్మ లేని దేహం లాంటిది' అన్నాడు రోమన్ తత్త్వవేత్త సిసిరో. జ్ఞాన సముపార్జనకు పుస్తకాలను మించిన సాధనాలు లేవు.

పుస్తకాల ప్రాశస్త్యం చెప్పుకోవాలంటే చాలానే ఉంటుంది. అయితే, ప్రపంచంలో పుస్తకాలను ప్రేమించిన వారు ఉన్నట్లే, పుస్తకాలను ద్వేషించేవారు కూడా ఉంటారు. జ్ఞానానికీ, మూర్ఖత్వానికీ చుక్కెదురు. జ్ఞానానికి ప్రతిరూపాలైన పుస్తకాలంటే మూర్ఖశిఖామణులకు బొత్తిగా సరిపడదు. పుస్తకాలు రాసేవాళ్లన్నా, వాటిని చదివేవాళ్లన్నా ద్వేషం. ఇలాంటి మూర్ఖశిఖామణులకు కర్మకాలి అధికారం తోడైతే కనిపించిన పుస్తకాన్నల్లా నామరూపాలు లేకుండా నాశనం చేస్తారు. పుస్తకాల పట్ల ఇలాంటివాళ్లు ప్రదర్శించేది ద్వేషమే అయినా, నిజానికి వారికి పుస్తకాలంటే తగని భయం. పుస్తకాల పట్ల ఉండే భయాన్ని 'బిబ్లియోఫోబియా' అంటారు. ఈ భయంలోనూ రకాలు ఉన్నాయి. కొందరికి ఎలాంటి పుస్తకమైనా సరిపడదు. ఇంకొందరికి కొన్నిరకాల ప్రత్యేకమైన పుస్తకాలంటే గిట్టదు. ఉదాహరణ చెప్పుకోవాలంటే చాలామందికి 'ఎర్ర'పుస్తకాలంటే పడదు. ఇలాంటివాళ్లను చూసే సుబ్బారావు పాణిగ్రాహి 'ఎరుపంటే కొందరికి భయం భయం/ పసిపిల్లలు వారికంటె నయం నయం' అని చురకలంటించాడు.

పుస్తకద్వేషం లేదా పుస్తకభీతి అనే మాయరోగం అచ్చుయంత్రం కనిపెట్టడానికి ముందు నుంచే ఉంది. క్రీస్తుపూర్వం ఏడో శతాబ్దిలో జెరమియా ప్రవక్త రాసిన పుస్తకంలో తనకు నచ్చని అంశాలు ఉండటంతో జూడా రాజు జెహోయకిమ్ దాన్ని తగులబెట్టించాడు. ఇది చరిత్రలో నమోదైన తొలి పుస్తక దహన ఉదంతం. చరిత్రకెక్కిన తొలి పుస్తకద్వేషి జూడా రాజు జెహోయకిమ్ మహాశయుడే! చైనాను క్రీస్తుపూర్వం మూడో శతాబ్దిలో ఏలిన చక్రవర్తి కిన్ షి హువాంగ్ పుస్తకాలను తగులబెట్టించడంతో సరిపెట్టుకోకుండా, నాలుగువందల అరవైమంది కన్ఫ్యూషియస్ అనుయాయులను సజీవ సమాధి చేయించాడు. పుస్తకాలను తగులబెట్టిన ఉదంతాలు చరిత్రలో అసంఖ్యాకంగా ఉన్నాయి. మత రాజ్యాల్లో పుస్తకదహనాల సంఖ్య కొంత ఎక్కువే అయినా, లౌకిక రాజ్యాల్లోనూ పుస్తక దహనాలు తక్కువేమీ కాదు. పద్దెనిమిదో శతాబ్దికి చెందిన తత్త్వవేత్త, రచయిత వోల్టేర్ పుస్తకాలను ప్రష్యాలోను, ఫ్రాన్స్‌లోను అక్కడి పాలకులు పలుమార్లు తగులబెట్టించారు. నాజీ నియంత హిట్లర్ నాయకత్వంలోని జర్మనీలో లెక్కకు మిక్కిలిగా పుస్తకదహనాలు జరిగాయి. మావో నాయకత్వంలోని కమ్యూనిస్టు చైనాలో కూడా పుస్తక దహనాలు జరిగాయి. పుస్తకదహనాలు మాత్రమే కాదు, పలుచోట్ల గ్రంథాలయాలకు గ్రంథాలయాలనే సర్వనాశనం చేసిన ఉదంతాలు ఉన్నాయి. భక్తియార్ ఖిల్జీ నలందా విశ్వవిద్యాలయాన్ని నాశనం చేసి, అందులోని వేలాది పుస్తకాలను తగులబెట్టించాడు. ఇలా పుస్తకాలను నాశనం చేసే మాయరోగాన్ని 'బిబ్లియోక్లాస్మ్' అంటారు. నియంతల్లోని 'బిబ్లియోఫోబియా' అనే పుస్తకభీతికి పర్యవసానమే 'బిబ్లియోక్లాస్మ్'. 'పుస్తకాలను తగులబెట్టే వాళ్లు చివరకు మనుషులను కూడా సజీవదహనం చేస్తారు' అన్నాడు జర్మన్ కవి హీన్రిక్ హీన్. పుస్తకద్వేషుల ఉన్మాదం ఆ స్థాయిలో ఉంటుంది మరి! పుస్తకద్వేషులు ఇప్పటికీ ఉండనే ఉన్నారు. తమకు నచ్చని పుస్తకాల మీద, వాటిని రాసిన రచయితల మీద విషం చిమ్ముతూనే ఉన్నారు, దాడులకు తెగబడుతూనే ఉన్నారు.

చరిత్ర పొడవునా, పుస్తకం ఎదుర్కొన్నంత ప్రతికూలత మరే ఆవిష్కరణా ఎదుర్కోలేదు. అయినా పుస్తకాలు ఇంకా మనగలుగుతూనే ఉన్నాయి. పుస్తకద్వేషులకు భయపడి రచయితలు కలాలను మూసేసుకున్న దాఖలాలు లేవు. ముద్రణశాలలు మూతబడిన ఉదంతాలు లేవు. పుస్తకప్రియులు పుస్తకాల పట్ల తమ ప్రేమను ప్రదర్శించడాన్ని మానుకున్న సందర్భాలూ లేవు. ప్రపంచంలో ప్రతిచోటా, ప్రతి భాషలోనూ కొత్త కొత్తగా రచయితలు పుట్టుకొస్తూనే ఉన్నారు. రచనలను సాగిస్తూనే ఉన్నారు. ముద్రణశాలలు ముద్రిస్తూనే ఉన్నాయి. ఎప్పటికప్పుడు కొత్త పాఠకులు పుట్టుకొస్తున్నారు. సరికొత్త పుస్తకాలనే కాకుండా, పునర్ముద్రణలు పొందిన పాత పుస్తకాలను కూడా సమాదరిస్తూనే ఉన్నారు. ద్వేషం మీద ప్రేమ విజయం సాధించగలదని చెప్పడానికి పుస్తకాల చరిత్రనే నిదర్శనంగా తీసుకోవచ్చు. చరిత్రలో పుస్తక ద్వేషులకు జనాలు తలవంచి ఉన్నట్లయితే, ఇప్పటికే పుస్తకాలు పూర్తిగా అంతరించిపోయి ఉండేవి. జనాల్లో పుస్తకాలపై ఉండే ప్రేమ మాత్రమే ఆ అనర్థాన్ని నివారించగలిగింది.

రష్యాకు, ఉక్రెనియాకు మధ్య జరుగుతున్న యుద్ధంలో ఉక్రెనియాలోని కొన్ని ప్రాంతాలను ఆక్రమించుకున్న రష్యన్ సైనికులు ఉక్రెనియన్ పుస్తకాలను తగులబెట్టారు. యుద్ధాలు, మూక దాడుల్లో ఆస్తినష్టం, ప్రాణనష్టంతో పాటు పుస్తకాలకూ నష్టం జరుగుతూ ఉంటుంది. అయితే, ప్రపంచంలో శాంతి సామరస్యాలను కోరుకునే మనుషులు ఉన్నంత వరకు, మనుషుల్లో వివేకం, విచక్షణ, విషయ జిజ్ఞాస బతికి ఉన్నంత వరకు పుస్తకాల మనుగడకు ముప్పేమీ ఉండబోదు.

ఎలక్టోరల్ బాండ్లకు ప్రత్యామ్నాయం

విశ్లేషణ



ఎస్.వై. ఖురేషీ

2018 కంటే ముందు రాజకీయ పార్టీలకు అందే చందాల్లో 70 శాతానికిపైగా నగదు రూపంలో అంటే నల్లధనంగానే అందేది. ఇది ప్రజాస్వామ్యయుతమైన ఎన్నికలకు ఏమాత్రం మంచి చేసేది కాదు. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా సమస్యను పరిష్కరించే ప్రయత్నమైతే జరిగింది కానీ, మరిన్ని సమస్యలను సృష్టించింది. దీనికి ప్రత్యామ్నాయంగా ఆచరణ సాధ్యమైన, సులువైన పరిష్కారం 'జాతీయ ఎన్నికల నిధి' (ఎన్‌ఈఎఫ్) ఏర్పాటు. దాతలందరూ ఈ నిధికి చందాలు ఇవ్వవచ్చు. ఎన్నికల్లో ఆ యా పార్టీల పనితీరును నిధుల పంపిణీకి ప్రామాణికంగా తీసుకోవచ్చు. పార్టీకి పడిన ప్రతి ఓటుకూ వంద రూపాయల చొప్పున కేటాయించినా ఆ యా పార్టీలు తమ రాజకీయ కార్యకలాపాలు నడిపేందుకు కావాల్సినన్ని నిధులు అందుబాటులోకి వస్తాయి.

ఎలక్టోరల్ బాండ్లు రాజ్యాంగ విరుద్ధమైనవని దేశ సర్వోన్నత న్యాయస్థానం ప్రకటించడంపై భారత ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. ''ఎన్నికల్లో నల్లధనం ఏరులా ప్రవహిస్తోందన్న ఆలోచన, చర్చ దేశంలో చాలాకాలంగా జరుగుతోంది. ఎన్నికల్లో నల్లధనం ప్రమేయం లేకుండా చూసేందుకు ఒక ప్రయత్నమైతే చేయాలని అనుకునేవాడిని. ఫలితంగా నాకు ఓ స్వచ్ఛమైన ఆలోచన వచ్చింది. ఇదే ఏకైక మార్గమని ఎప్పుడూ చెప్పుకోలేదు. ఆచరణలో మంచి జరిగిందా? చెడు జరిగిందా అన్నది చర్చించుకోవచ్చు. కానీ నిర్ణయాలు తీసుకోవడంలో మేము వెనక్కు తగ్గలేదని మాత్రం స్పష్టమవుతోంది. లోటుపాట్లు ఉంటే చర్చించుకున్న తరువాత మెరుగుపరిచేందుకూ అవకాశం ఉంటుంది. కానీ ఇప్పటికైతే మనం దేశాన్ని మళ్లీ నల్లధనపు యుగంలోకి తీసుకెళ్లాం. ఈ పరిణామాన్ని ఎవరూ హర్షించరు'' అని నరేంద్ర మోదీ ఇటీవల వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చర్యలు ఎదుర్కొంటున్న 26 కంపెనీల్లో 16 ఎలక్టోరల్ బాండ్లు కొన్నాయనీ, వీటిల్లో 37 శాతం బీజేపీకి వెళితే, 63 శాతం ప్రతిపక్ష పార్టీలకు వెళ్లాయని కూడా ప్రధాని చెప్పారు. నిజంగానే ఇది ఆశ్చర్యం కలిగిస్తుంది. కార్య, కారణాల మధ్య సంబంధం అస్సలు కుదరడం లేదు. కొన్ని రోజుల క్రితం ఓ మీడియా కార్యక్రమంలో హోమ్ మంత్రి అమిత్ షా కూడా 2018 కంటే మునుపటి పరిస్థితులకు వెళ్లడం వాంఛనీయం కాదని అన్నారు. అటు ప్రధాని, ఇటు హోమ్ మంత్రి ఇద్దరూ సరైన వ్యాఖ్యలే చేశారు.

2018 కంటే ముందు పరిస్థితి ఏమాత్రం గొప్పగా లేదన్నది వాస్తవం. రాజకీయ పార్టీలకు అందే చందాల్లో 70 శాతానికిపైగా నగదు రూపంలో అంటే నల్లధనంగానే అందేది. ఇది ప్రజాస్వామ్యయుతమైన ఎన్నికలకు ఏమాత్రం మంచి చేసేది కాదు. డబ్బులు ఇచ్చిన వారెవరో తెలియదు. క్రిమినల్స్, మద్యం వ్యాపారులు, ల్యాండ్ మాఫియా ఎవరైనా ఇచ్చి ఉండవచ్చు. విదేశాల నుంచి వచ్చినా ఆశ్చర్యం లేదు. ఈ వ్యవస్థ మారాలని ఎన్నికల కమిషన్‌తో పాటు అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్ వంటి సంస్థలు చాలాకాలంగా డిమాండ్ చేస్తున్నాయి. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా సమస్యను పరిష్కరించే ప్రయత్నమైతే జరిగింది కానీ, అది మరిన్ని సమస్యలను సృష్టించింది.

ఎలక్టోరల్ బాండ్ల ఉద్దేశం ఎన్నికల్లో నగదు పాత్ర తగ్గించడమే కాబట్టి... దాతల, స్వీకర్తల పేర్లు ప్రకటిస్తే సమస్య ఇట్టే తీరిపోయేదని నేను గతంలోనే ఒక కథనంలో ప్రస్తావించాను. ఈ సలహాను ప్రభుత్వం పాటించి ఉంటే ఈ రోజు సుప్రీంకోర్టు అంత తీవ్రమైన వ్యాఖ్యలు చేసి ఉండేది కాదు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై చాలా కాలం చర్చించుకోవచ్చు కానీ... ప్రస్తుతం ఆలోచించాల్సింది ఇకపై ఏం చేయాలన్నదే!



2018 కంటే ముందు పరిస్థితి కచ్చితంగా వద్దనే కోరుకుంటున్నాం. ఎన్నికల కమిషన్, పౌర సమాజం ఈ రెండు దశాబ్దాల కాలంలో చేసిన సంస్కరణ ప్రతిపాదనలను పరిశీలించి ప్రభుత్వం కొత్త పరిష్కారాన్ని వెతకాల్సి ఉంటుంది. నా వరకూ నేను ఆచరణ సాధ్యమైన, సులువైన పరిష్కారం ఒకదాన్ని సూచించాను. అదే 'జాతీయ ఎన్నికల నిధి' (ఎన్‌ఈఎఫ్) ఏర్పాటు. దాతలు ఈ నిధికి చందాలు ఇవ్వవచ్చు. అవసరమైతే పన్ను రాయితీలు ఉదారంగా ఇవ్వడం ద్వారా దాతలు ఈ నిధికి చందాలిచ్చేలా ప్రోత్సహించవచ్చు.

ఎలక్టోరల్ బాండ్లను ప్రవేశపెట్టినప్పుడు దాతలు గోప్యతను కోరుకుంటున్నారన్న వాదన వినిపించింది. ఎన్నికల నిధి వ్యవస్థలో ఈ సమస్య ఉండదు. ఎన్‌ఈఎఫ్ రెండు పద్ధతుల్లో చందాలు తీసుకోగలదు. ప్రభుత్వ ఖజానా నుంచి కేటాయింపులు; కార్పొరేట్, ఇతర వర్గాల నుంచి నిధులు. రాజకీయ పార్టీలకు నిధులందించేందుకు పన్నులు విధించడంపై ప్రజల్లో వ్యతిరేకత ఉంది కాబట్టి ప్రభుత్వం నిధులు కేటాయించడం అన్న ప్రతిపాదనను తొలగించవచ్చు. మిగిలింది కార్పొరేట్, ఇతర వర్గాల ద్వారా చందాలు స్వీకరించడం. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులను కూడా పరిగణనలోకి తీసుకోవచ్చు.

జాతీయ ఎన్నికల నిధి ద్వారా సేకరించే నిధులను క్రమపద్ధతి ద్వారా రాజకీయ పార్టీలకు పంపిణీ చేయవచ్చు. ఇటీవలి ఎన్నికల్లో ఆ యా పార్టీల పనితీరును నిధుల పంపిణీకి ఒక ప్రామాణికంగా తీసుకోవచ్చు. పార్టీకి పడిన ప్రతి ఓటుకూ వంద రూపాయల చొప్పున కేటాయించినా ఆ యా పార్టీలు తమ రాజకీయ కార్యకలాపాలు నడిపేందుకు కావాల్సినన్ని నిధులు అందుబాటులోకి వస్తాయని నేను గతంలోనే చెప్పాను. పోలైన ఓట్లలో ఎలాగూ అక్రమాలు చేయలేరు కాబట్టి ఈ పద్ధతిలో పార్టీలకు నిధులు రీయింబర్స్ చేస్తే ఇంకా కచ్చితంగా ఉంటుంది.

గత ఎన్నికల్లో మొత్తం 60 కోట్ల ఓట్లు పోలయ్యాయి. ఓటుకు వంద చొప్పున లెక్కవేస్తే ఆరు వేల కోట్ల రూపాయలవుతాయి. ఇవి సరిపోతాయా? కచ్చితంగా సరిపోతాయి. ఐదేళ్లలో రాజకీయ పార్టీలు సేకరించిన నిధులు కూడా దాదాపుగా ఇంతే ఉండటం గమనార్హం.

ఎన్‌ఈఎఫ్ అన్ని విధాలుగా నిజాయితీతో కూడుకున్నది. బలవంతపు వసూళ్లు, లంచాలు, క్విడ్ ప్రో కో వంటివి ఉండవు. ఈ వ్యవస్థ అమల్లోకి వస్తే ప్రైవేట్‌గా చందాలివ్వడాన్ని నిషేధించాలి. పార్టీ అకౌంట్లను 'కాగ్' ద్వారా ఆడిట్ చేయించాల్సి ఉంటుంది. ఒకవేళ ఫలానా పార్టీకి విరాళం ఇవ్వాలనుకునేవారు, 'ప్రతీకారానికి' భయపడనివారు ఎన్నికల సంఘానికి సమాచారం ఇచ్చి, చెక్ రూపంలో ఇవ్వొచ్చు.

కొత్త పార్టీలు వస్తే ఎలా? స్వతంత్రుల మాటేమిటి? ఎన్‌ఈఎఫ్‌పై జాతీయ స్థాయిలో చర్చ జరిగినప్పుడు ఈ అంశాలపై కూడా చర్చించి ఒక నిర్ణయం తీసుకోవచ్చు. ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెమొక్రసీ అండ్ ఎలక్టోరల్ అసిస్టెన్స్(స్టాక్‌హోమ్) 180 దేశాల్లో నిర్వహించిన అధ్యయనం ప్రకారం, 71 దేశాల్లో తాము పొందిన ఓట్లకు అనుగుణంగా పార్టీలకు ప్రభుత్వం ద్వారా నిధులు అందుతున్నాయి. ఇందులో 86 శాతం యూరప్ దేశాలు, ఆఫ్రికాలోని 71 శాతం దేశాలు, అమెరికాల్లోని 63 శాతం దేశాలు ఉన్నాయి. ఈ పద్ధతిని ఇండియాలో ప్రవేశపెట్టకపోవడానికి కారణం ఏమీ కనబడదు.

ప్రజాస్వామ్య మనుగడకు అతిపెద్ద సమస్యగా మారిన నల్లధన నిర్మూలనకు ఇదే సరైన సమయం. ఏ రకమైన సంస్కరణలను ప్రజాస్వామ్య వాదులు కోరుతున్నారు? వీటిల్లో ఒకటి ఎన్నికల్లో డబ్బుకు సంబంధించింది. దీంతోపాటు రాజకీయ పార్టీలు ఎన్నికల్లో పెట్టగల ఖర్చుకు గరిష్ఠ పరిమితిని నిర్ణయించడమూ అవసరం. స్వతంత్ర సంస్థతో ఆడిటింగ్ చేయించడమూ తప్పనిసరి చేయాలి. రెండోది – 'జాతీయ ఎన్నికల నిధి'ని ఏర్పాటు చేయడం. పన్నుల్లేని చందాలను స్వీకరించే కేంద్రంగా ఇది పనిచేస్తుంది. మూడోది – రాజకీయ పార్టీల్లో అంతర్గత ప్రజాస్వామ్యాన్ని, పారదర్శకతను పెంచేందుకు వాటిని సమాచార హక్కు పరిధిలోకి తేవాలి. అక్రమాలు జరిగాయన్న కచ్చితమైన సమాచారం ఉంటే ఎన్నికలను రద్దు చేసే అధికారం కమిషన్‌కు కట్టబెట్టడం నాలుగోది. ఐదవది – కోర్టుల్లో తీవ్రస్థాయి నేరాల కేసులు పెండింగ్‌లో ఉన్న నేతలు ఎన్నికల్లో పాల్గొనకుండా నిషేధం విధించడం. ఆరవది – పన్నుల మినహాయింపు మాత్రం పొందుతూ, నిర్దిష్ట కాలావధిపాటు ఎన్నికల్లో పాల్గొనని పార్టీల గుర్తింపును రద్దు చేసే అధికారం కమిషన్‌కు ఇవ్వాలి. పెయిడ్ న్యూస్‌ను ఎన్నికలకు సంబంధించిన నేరంగా గుర్తించి రెండేళ్ల శిక్ష విధించడం ఏడవ ప్రతిపాదన. ''మన పూర్తి శక్తితో అవినీతికి వ్యతిరేకంగా పోరాడాలి'' అన్నారు ప్రధాని. దీనికి పూర్తి నిబద్ధుల మవుదాం.

వ్యాసకర్త భారత మాజీ ఎన్నికల ప్రధాన అధికారి

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

తెలుగులో పిలవలేరా?



బహుభాషల దేశంలో పెరిగిన తెలుగు మూలాలున్న ఒక మలేషియన్‌గా, వివాహ ఆహ్వాన పత్రికలు తమ స్థానిక భాషల్లో ఇవ్వనివారిని నేను ఒక్కరిని కూడా చూడలేదు. కానీ తెలంగాణ, ఆంధ్రల్లోని తెలుగువాళ్లు తమ ఆహ్వానాలను ఇంగ్లీషులో ఇస్తూ, తెలుగులో 'లిప్యంతరీకరణ' (ఒక భాషను ఇంకో భాష అక్షరాల్లో రాయడం) చేస్తున్నారు. తెలుగు ఎక్కడ?

– ప్రియశ్రీ నరగడం, తెలుగు మలేషియన్

రహస్య ఓటు



నేననుకోవడం 'మన బృందాల్లోని' చాలామంది రహస్యంగా ట్రంప్, మోదీకి ఓటేస్తారు; కానీ తమను దూరం పెడతారేమో అనే భయంతో బయటికి చెప్పరు. అలా జరగకూడదని మనం అనుకుంటే అలా ఎందుకు జరుగుతున్నదో ఆలోచించాలి.

– దీక్షా బసు, రచయిత్రి

పర్యవసానం



ఇరాన్ మీద సద్దాం హుస్సేన్ దాడి చేసినప్పుడు, అది విప్లవ ప్రభుత్వాన్ని కూల్చుతుందని అరబ్బులు, అమెరికన్లు భావించారు. దానికి బదులుగా ఆ దేశం మీద ముల్లాల పట్టు పెరిగేట్టు చేసింది. 1982లో లెబనాన్ మీద ఇజ్రాయిల్ దండెత్తినప్పుడు 40 ఏళ్ల శాంతిని వాగ్దానం చేసింది. కానీ హెజ్బొల్లాను సృష్టించడానికి ఇరాన్‌కు అవకాశం ఇచ్చింది.

– స్టాన్లీ జానీ, జర్నలిస్ట్

మెనూ ఏమిటి?



ప్రతి ఒక్కరూ ఏం తింటున్నారనే దాని మీద ఈ ప్రభుత్వానికి ఎంత ఆసక్తి ఉందంటే, అతి త్వరలోనే మనందరం మన ఆధార్ కార్డులను బిగ్ బాస్కెట్ అకౌంట్‌కు లింక్ చేయాల్సి ఉంటుంది!

– కాజోల్ శ్రీనివాసన్, కమెడియన్

నయా బానిసత్వం



ఇప్పటి బానిసలు ఇక ఏమాత్రమూ గొలుసుల్లో బంధితులై లేరు; వాళ్లు తమ అణిచివేతదారులను కాపాడటంలో తీరిక లేకుండా ఉన్నారు.

– అడేమోలా, పాన్-ఆఫ్రికనిస్ట్

ఇన్ బాక్స్

సాధారణ బోగీలు వెంటనే పెంచాలి!

ఇటీవల నేను మహబూబాబాద్ నుండి వరంగల్‌కు ఉదయం పూట కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో వెళ్లడానికి స్టేషన్‌కు వెళ్లాను. కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో ముందుభాగాన ఇంజన్ తర్వాత ఒక జనరల్ బోగీ ఉంటుంది. దాని వెనుక ఏసీ బోగీలు ఉంటాయి. సాధారణ బోగీలో ఎక్కడానికి స్థాయికి మించి ఎక్కువ రష్ ఉండటంతో అతి కష్టం మీద ట్రైన్ ఎక్కడానికి ప్రయత్నం చేశాను. నాతోపాటు ఒక స్త్రీ చంకలో చిన్న పాపను ఎత్తుకొని ట్రైన్ ఎక్కడానికి ప్రయత్నం చేస్తూ కింద పడింది. కింద పడటంతో చంకలో ఉన్న పాప తలకు దెబ్బ తగిలింది. అయినా కూడా ఆ స్త్రీ కింద పడి లేచి మళ్ళీ ట్రైన్ ఎక్కడానికి ప్రయత్నం చేస్తూ ఉండగా... ఆ పాప వాంతి చేసుకుంది. వృత్తిరీత్యా డాక్టర్‌ని కావడంతో ఆ వాంతి చేస్తున్న క్రమాన్ని గమనించిన నేను వెంటనే ఆమెను బండి ఎక్కనీయకుండా ఆపాను. నేను కూడా వరంగల్‌కు వెళ్లే ప్రయాణాన్ని విరమించుకుని వెంటనే 108కు ఫోన్ చేసి ఆమెను జిల్లా కేంద్రంలో ఉన్న హాస్పిటల్‌కు తరలించాను. నేను అనుకున్నది నిజమే అయింది. ఆ పాపకు తలకు దెబ్బ తగలడంతో బ్రెయిన్‌కు గాయమై నాలుగు రోజులకు అభం శుభం తెలియని ఆ పాప చనిపోయింది. పుట్టెడు దుఃఖంలో ఉన్న తల్లికి కౌన్సెలింగ్ చేసి నెమ్మదిగా ఇంటికి తరలించాం. 16 రోజుల తర్వాత నాకు ఒక ఫోన్ కాల్ వచ్చింది అదే స్త్రీ మూర్తి దగ్గర నుంచి! ఆమె గర్భవతి కావడంతో రైలు ఎక్కుతున్న క్రమంలో కింద పడినప్పుడు ఆ తల్లి కడుపుకూ దెబ్బ తగిలింది. దాంతో కడుపులో ఉన్న పిండం కూడా చనిపోయింది... ఇదీ ఆమె ఫోన్‌కాల్ సారాంశం! నాకు ఒక వారం రోజులు నిద్ర పట్టలేదు.



ఈ తప్పు ఎవరిది? ఎవరు చేసిన పాపం ఇది? ఒక వారం రోజుల పాటు నిద్ర పట్టకుండా ఇదే అంతర్మథనంతో గడిపాను. సాధారణ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ప్రజల చేత కోటి ఉత్తరాలు రాయించడం ద్వారా ప్రతి రైలులో ఐదు సాధారణ బోగీలు ఏర్పాటు చెయ్యాలనే డిమాండ్‌ను తెలియచెయ్యాలని నిర్ణయానికి వచ్చాను. 'రైలులో ఐదు బోగీల సాధన సమితి'ని ఏర్పాటు చేసి ఉత్తరాలు రాసే పనిని ప్రారంభించాం. వరంగల్ కేంద్రంగా– కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డా॥ అంపశయ్య నవీన్ చేతుల మీదుగా మొదటి ఉత్తరం ప్రధానమంత్రికి రాయించి దేశవ్యాప్త కోటి ఉత్తరాల కార్యక్రమాన్ని మొదలుపెట్టాం. ఇప్పటికి తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలతో పాటు సూరత్, బెంగళూరు వంటి చోట్లా ఈ కార్యక్రమం నడుస్తోంది. సాధారణ, మధ్యతరగతి వర్గాలకు సంబంధించిన కూలీలూ, ఉద్యోగస్థులూ, మామూలు ప్రయాణికులు రోజుకు కోట్లాదిమంది రైళ్లలో చౌకగా ప్రయాణిస్తున్నారు. ఎప్పుడో రెండు దశాబ్దాల క్రితం రెండు సాధారణ బోగీలు ఉంటే చాలనే అంచనాను పరిగణనలో తీసుకొని ఇప్పటికీ వాటి సంఖ్యను అలాగే కొనసాగించడం పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకున్నప్పుడు సరికాదు. ప్రతి ఒక్కరూ ఈ అంశాన్ని ఒక సామాజిక బాధ్యతగా భావించి ప్రధానమంత్రికి ఒక ఉత్తరం రాయండి. ఉత్తరం రాయవలసిన అడ్రస్:

The Prime Minister, Prime Minister's office, 152, South Block, Raisina Hills, New Delhi-110011. ఈ అడ్రస్ పక్కన కింది భాగంలో మీ అడ్రస్, ఫోన్ నంబర్ రాయడం మరచిపోద్దు. ఫోన్ నంబర్ తప్పనిసరిగా రాయాలి. తద్వారా అంశం బలమైనదే కాబట్టి శాంప్లింగ్ సర్వేలో ఇంటెలిజెన్స్ వారు ఫోన్ నంబర్‌కు ఫోన్ చేసి ఎంక్వయిరీ చేసే అవకాశం ఉంటుంది. పేదవాడి ప్రయాణ సాధనం రైలుబండిలో మరిన్ని సాధారణ బోగీలు త్వరలోనే కేంద్రం కేటాయిస్తుందని ఆశిద్దాం.

– డాక్టర్ అశోక్ పరికిపండ్ల,
'రైలులో ఐదు సాధారణ బోగీల సాధన సమితి'– జాతీయ కన్వీనర్ । 99893 10141

మనల్నే అన్నట్లుగా లేదూ?!

కామెంట్



కరణ్ థాపర్

బహుశా ఇది ఎన్నికల సమయం అయినందున మన చుట్టూ తిరుగాడుతుండే ఆలోచనలు, ఆందోళనల పరిధితో ఒక నిర్దిష్ట సంబంధం కలిగి ఉన్న కొన్ని సూత్రీకరణలు, సార్వజనీనత కలిగిన కొన్ని ఉటంకింపులు ఒక సముదాయంగా నన్ను చుట్టుముట్టాయి. వివిధ మూలల నుంచి మన పైకి వచ్చి పడే సందేహాస్పద భావనలు కొన్నింటిని అవి సూదితో గుచ్చినట్లుగా తుస్సుమనిపిస్తాయి, తేల్చేస్తాయి. ఇది మిమ్మల్ని కూర్చోబెట్టి ఆలోచింపజేస్తుందని, కనీసం మీ మోముపై ఒక చిరునవ్వును పూయిస్తుందన్న నమ్మకంతో కొన్ని 'కోట్స్'ని మీతో పంచుకుంటున్నాను.

ఐజక్ అసిమోవ్ ఒకసారి ఇలా అన్నారు: ''మూర్ఖత్వం దేశభక్తిగా పరిగణన పొందినప్పుడు తెలివి కలిగి ఉండటం సురక్షితం కాదు''. దీనికి బెర్ట్రాండ్ రస్సెల్ ఒక ముఖ్యమైన అంశాన్ని జోడించారు. ''ఆధునిక ప్రపంచంలోని తిప్పలకు ప్రాథమికమైన కారణం తెలివితక్కువవారు ఆత్మవిశ్వాసంతో, మేధావులు తమ మది నిండా సందేహాలతో ఉండటం'' – అని. మార్క్‌ట్వైన్ ఒకడుగు ముందుకు వేసి, ''దేశభక్తి అంటే ఏమిటి? దేశం పట్ల అన్నివేళలా విధేయతను కలిగి ఉండటమా, లేక అవసరం అయినప్పుడు మాత్రం ప్రభుత్వం పట్ల విధేయతను చూపటమా?'' అని ప్రశ్నించుకున్నారు. బహుశా మాజీ యు.ఎస్. సెనెటర్ కార్ల్ షర్జ్ ఈ రెండిటినీ చక్కగా సమతూకం చేస్తూ, ''నా దేశం ఒప్పయినా, తప్పయినా కావచ్చు. ఒప్పయితే ఒప్పుగా ఉండనివ్వాలి. తప్పయితే ఒప్పుగా సరిదిద్దాలి'' అన్నారు.

అయితే ఈ రోజున మనం, నా దేశం తప్పు కావచ్చునన్న అంగీకారానికి సిద్ధమై ఉన్నామా? లేదా మూర్ఖత్వానికి మరో పేరైన పక్షపాతం దేశభక్తిని నిర్ణయిస్తుందా? లేదా మనం ప్రేమిస్తున్న దేశాన్నీ, దేశాన్ని పాలిస్తున్న ప్రభుత్వాన్నీ ఒకటిగా కలిపి చూసే పొరపాటు చేస్తున్నామా? అందుకే మూర్ఖులు మితిమీరిన ఆత్మవిశ్వాసంతో, తెలివైనవాళ్లు సందేహాలమయంగా ఉంటున్నారా?

ఈ ప్రశ్నలకు యువాల్ హరారి పొడిపొడిగా, చాలా తెలివిడిగా సమాధానాలు ఇచ్చారు. ''నేను కృత్రిమ మేధ కంటే సహజసిద్ధమైన బుద్ధిహీనతకు ఎక్కువ భయపడతాను'' అన్నారు. మనకు ఎన్నికల సమయం కావటంతో ఇక్కడ బుద్ధిహీనత ఎక్కువగా ఉండి, విలువైన మేధ తక్కువగా కనిపిస్తోంది.



మల్లికార్జున ఖర్గే-రాహుల్ గాంధీ ; నరేంద్ర మోదీ-అమిత్ షా

కాబట్టి ఇదంతా కూడా రాజకీయాల గురించి మనకేమి చెబుతోంది? దాని గురించే కదా ఇప్పుడు చెప్పుకోబోతున్నదంతా! ఇక్కడ చూడండి. మీరు ఎంచుకోటానికి ఎంపిక చేసిన కొన్ని కొటేషన్లు ఇవి: ''రాజకీయాలు అంటే కష్టాలను కోరి తెచ్చుకునే, ప్రతి చోటా కష్టాన్నే వెతుక్కునే, ప్రతిదాన్నీ తప్పుగా నిర్ధారించుకునే, ప్రతి దానికీ తప్పుడు నివారణల్ని అన్వయించే ఒక కళ'' (గ్రౌచో మార్క్స్). ''రాజకీయం అంటే ఒకర్నుంచి ఒకరిని కాపాడుతామన్న హామీతో పేదవారి నుంచి ఓట్లను, సంపన్నుల నుంచి ఎన్నికల ప్రచార నిధులను రాబట్టుకునే సొగసైన కళ'' (ఆస్కార్ ఎమిరెంగర్). ''రాజకీయాలన్నవి రాజకీయ నాయకులకు వదిలి వేయవలసినంత తీవ్రమైనవన్న నిర్ధారణకు నేను వచ్చాను'' (చార్ల్స్ డి గాలె).

మరి ఈ రాజకీయ కళ... ప్రధాన కళాసాధకులైన రాజకీయ నాయకుల గురించి మనకేమి చెబుతోంది? మళ్లీ మీకు ఇష్టమైన కొటేషన్‌ను ఎంచుకోండి. ''రాజకీయ నాయకులు ఎక్కడైనా ఒకేలా ఉంటారు. నదే లేని చోట నదిపై వంతెన నిర్మిస్తామని వారు వాగ్దానం చేస్తారు'' (నికేతా కృశ్చేవ్). ''సొరంగం చివర వెలుగును చూసినప్పుడు బయటకు వెళ్లి మరికొన్ని సొరంగాలను కొనుగోలు చేసే వ్యక్తులే రాజకీయ నాయకులు'' (జాన్ క్వింటన్). ''తన దేశం కోసం మీ ప్రాణాలను అర్పించే మనిషే రాజకీయ నాయకుడు'' (టెక్సస్ గినన్). ''ఊరి తాళం చెవుల్ని రాజకీయ నాయకుడికి ఇవ్వటానికి బదులుగా తాళాన్నే మార్చేయటం తెలివైన పని కావచ్చు'' (డౌగ్ లార్సన్). ''నేను బాలుడిగా ఉన్నప్పుడు, ఎలాంటి వారైనా దేశాధ్యక్షుడు కావచ్చని నాకు చెప్పారు. నేనిప్పుడు ఆ మాటను నమ్మటం ప్రారంభించాను (ఇర్వింగ్ స్టోన్).

మీరు ఇప్పటికీ నాతో ఉన్నట్లయితే – ఉన్నారనే అనుకుంటున్నాను – 'ప్రెసిడెంట్' అనే మాటకు జోసెఫ్ హెల్లర్ ఇచ్చిన వివరణ మిమ్మల్నేమీ ఆశ్చర్యపరచదు. ఈ వివరణ చక్కగా సరిపోయే నాయకులు చాలా కొద్దిమందే ఉంటారు. అదేమిటో చూడండి: ''ఈ ప్రెసిడెంటు తను ఇవ్వవలసినంత మేరకు పూర్తిగా మీకు మద్దతు ఇస్తారు. ఆ మద్దతుతో మనం – నిదానంగా వెళ్లవలసి ఉన్నప్పటికీ – వీలైనంత వేగంగా ముందుకు వెళ్లాలని కోరుకుంటాం. ఈ ప్రెసిడెంటుకు తలూపేవాళ్లంటే ఇష్టం ఉండదు. మనకు కావలసింది ఎవరంటే – మన నిర్ణయాలన్నిటినీ మనం తీసేసుకున్నాక వాటిని అంగీకరించే – చిత్తశుద్ధి గల స్వతంత్ర వ్యక్తులు''.

ఆడ్లయ్ స్టీవెన్సన్ 1952 నాటి తన ఎన్నికల ప్రసంగంలో రాజకీయ నాయకులు ఒకరితో ఒకరు ఎలా వ్యవహరిస్తారనే దానికి అత్యుత్తమమైన వివరణ ఇచ్చారు. అక్కడ కూడా, వాళ్లంతా ఒక్కటే. ''నేను నా ప్రత్యర్థులకు ఒక ఆఫర్ ఇచ్చాను. వాళ్లు నా గురించి అబద్ధాలు చెప్పటం మానేస్తే, నేను వాళ్ల గురించి నిజాలు చెప్పటం మానేస్తాను'' అన్నారాయన.

ఈ కోట్స్ అన్నీ కూడా మన చుట్టూ జరుగుతున్న వాటిని గుర్తుకు తెచ్చేవి కావా? నేను ఉటంకించిన వ్యక్తులు భారతీయులు కానప్పటికీ, వాళ్లు మన రాజకీయ నాయకుల గురించి, మన దేశం గురించి మాట్లాడినట్లుగా లేదా? సమాధానం 'అవును' కనుకైతే వాళ్లెంతో అనర్గళంగా వ్యక్తపరచిన అసౌకర్యం నుంచి మనం సౌకర్యాన్ని పొందగలమా?

ప్రజలు మారవచ్చు. దేశాలు వేర్వేరు కావచ్చు. కానీ రాజకీయ నాయకులు ఎక్కడైనా ఒకేలా ఉంటారు. రాజకీయాలూ ఒకే విధంగా ఉంటాయి!

వ్యాసకర్త సీనియర్ జర్నలిస్ట్

గ్రహం అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంత ఋతువు, చైత్ర మాసం, **తిథి:** శు.చతుర్దశి రా.2.50 వరకు, తదుపరి పౌర్ణమి, **నక్షత్రం:** హస్త రా.7.41 వరకు, తదుపరి చిత్ర, **వర్జ్యం:** తె.4.27 నుండి 6.11 వరకు (తెల్లవారితే మంగళవారం), **దుర్ముహూర్తం:** ప.12.24 నుండి 1.12 వరకు, తదుపరి ప.2.56 నుండి 3.44 వరకు, **అమృతఘడియలు:** ప.12.55 నుండి 2.43 వరకు; **రాహుకాలం:** ఉ.7.30 నుండి 9.00 వరకు, **యమగండం:** ఉ.10.30 నుండి 12.00 వరకు, **సూర్యోదయం:** 5.44, **సూర్యాస్తమయం:** 6.13.

క్లుప్తంగా...

గరుడ వాహనంపై కోదండ రాముడు

నేడు సీతారాముల కల్యాణం



ఒంటిమిట్ట: వైఎస్సార్ జిల్లా ఒంటిమిట్ట మండలం, ఏకశిలానగరిలో వెలసిన శ్రీ కోదండ రామాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా టీటీడీ వారు నిర్వహిస్తున్నారు. ఐదో రోజు ఆదివారం మోహినీ అలంకారంలో కోదండ రాముడు భక్తులకు దర్శనమిచ్చారు. కేరళ వాయిద్యాలు, కోలాటాల నడుమ మోహినీ అలంకారంలో శ్రీరాముడు గ్రామోత్సవంలో ఊరేగాడు. రాత్రి గరుడ వాహనంపై రాములోరు భక్తజనానికి అభయం ఇచ్చారు. కాగా, ఈ నెల 17వ తేదీ శ్రీరామ నవమితో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు 26వ తేదీ పుష్పయాగంతో ముగియనున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా సోమవారం పున్నమి వెన్నెల్లో సీతారాముల కల్యాణోత్సవం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో అత్యంత వైభవంగా నిర్వహించే ఈ కల్యాణోత్సవానికి రాష్ట్ర స్థాయి ప్రముఖులు, లక్షలాది మంది భక్తులు హాజరు కానున్నారు.

శాస్త్రోక్తంగా హాథీరామ్ బావాజీ విగ్రహ ప్రాణప్రతిష్ట



తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం వేదాంతపురంలో నిర్మించిన ఆలయంలో శ్రీవేంకటేశ్వరస్వామి ప్రియ భక్తుడు హాథీరామ్ బావాజీ విగ్రహానికి ఆదివారం ప్రాణ ప్రతిష్ట శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ భూక్యా శివనాయక్ ఆధ్వర్యంలో అర్చకులు ఉదయం విగ్రహానికి అభిషేకం చేశారు. గణపతిపూజ, నవగ్రహ, మృత్యుంజయ హోమం నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా శివ నాయక్ మాట్లాడుతూ ప్రపంచంలోనే ప్రప్రథమంగా రూ.5 కోట్లతో హాథీరామ్ బావాజీ ఆలయం ఇక్కడ నిర్మించినట్లు తెలిపారు. విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఆలయంలో ఈ నెల 27వ తేదీ వరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రూ.వేల కోట్ల ఆస్తులు ఉన్నా హాథీరామ్ బావాజీ మఠం నిర్వాహకులు మాత్రం బావాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కుసుమహరి నాయక్, హరిబాబు, ప్రసాద్, కిషోర్, చలపతి, ప్రభాకర్‌నాయక్ పాల్గొన్నారు.

సీఎం జగన్‌పై చంద్రబాబు వ్యాఖ్యలు దారుణం

గిరిజన ప్రజా సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు శంకర్ నాయక్

సాక్షి, అమరావతి: ఓటమి భయంతో చంద్రబాబు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై చేస్తున్న వ్యాఖ్యలు, వాడుతున్న పదజాలం అత్యంత దారుణమని, మరీ దిగజారి మాట్లాడుతున్నారని గిరిజన ప్రజా సమాఖ్య (జీపీఎస్) వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు వడిత్యా శంకర్ నాయక్ అన్నారు. ఈ మేరకు శంకర్ నాయక్ ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రిని పట్టుకుని బచ్చా అనడం చంద్రబాబు సంస్కారానికి అద్దం పడుతున్నదని పేర్కొన్నారు. తాను 40 ఇయర్స్ ఇండస్ట్రీ అని గొప్పలు చెప్పుకొంటే సరిపోదని, సీనియారిటీకి తగ్గ హుందాతనంతో వ్యవహరించాలని హితవు పలికారు. చంద్రబాబు ఎంత గొప్పోడో 2019 ఎన్నికల్లో ప్రజలు తేల్చిపారేశారని తెలిపారు. వైఎస్ జగన్‌ను ఒంటరిగా ఎదుర్కొనే సత్తా లేక చంద్రబాబు మళ్లీ కూటమిగా కట్టకట్టుకుని వస్తున్న చంద్రబాబుకు మరోమారు భంగపాటు తప్పదని, సీఎం వైఎస్ జగన్‌ను ప్రజలు మరోసారి ముఖ్యమంత్రిని చేస్తారని శంకర్ నాయక్ పేర్కొన్నారు.

పదవి కోసం ప్రజారాజ్యాన్ని అమ్మేసిన చిరంజీవి

నేషనల్ దళిత జేఏసీ చైర్మన్ పెరికె వరప్రసాదరావు



సాక్షి,అమరావతి: కేవలం కేంద్రమంత్రి పదవి కోసం ప్రజారాజ్యం పార్టీని సినీనటుడు చిరంజీవి కాంగ్రెస్ పార్టీకి గంపగుత్తగా అమ్మేశారని నేషనల్ దళిత జేఏసీ చైర్మన్ పెరికె వరప్రసాదరావు ధ్వజమెత్తారు. ఆదివారం తాడేపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇక రాజకీయాలు మాట్లాడనని, చేయనని చెప్పిన చిరంజీవి టీడీపీ, బీజేపీ, జనసేనకు మద్దతు తెలియజేయడం నీతిమాలిన చర్య అని దుయ్య బట్టారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే జీర్ణించుకోలేక చంద్రబాబు జనసేన, బీజేపీ కోర్టులో పిల్ వేయించి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. పక్క రాష్ట్రాల వాళ్లు మద్దతు ఇచ్చినంత మాత్రాన ఇక్కడ ఒరిగేదేమీ లేదన్నారు. అన్న చిరంజీవి బాటలోనే తమ్ముడు పవన్‌కళ్యాణ్ ఇప్పటికే తెలుగుదేశానికి జనసేన పార్టీని అడ్డంగా అమ్మేశారని పెరికె వరప్రసాదరావు వివరించారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు

కంకిపాడు/విజయవాడ రూరల్/లబ్బీపేట(విజయవాడ తూర్పు)/అనంతపురం కార్పొరేషన్/కదిరి: కృష్ణా జిల్లా గంగూరులో టీడీపీ ఉయ్యూరు పట్టణ మాజీ అధ్యక్షుడు పొగిరి రాము ఆదివారం ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి, మంత్రి జోగి రమేశ్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. అలాగే, నున్నకి చెందిన టీడీపీ సీనియర్ నేత, మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు దండు సుబ్రహ్మణ్యంరాజు గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్ సమక్షంలో పార్టీలో చేరారు. విజయవాడ తూర్పు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాశ్ సమక్షంలో 16, 17,18 డివిజన్‌లకు చెందిన 150 మంది బీజేపీ కార్యకర్తలు, ఆ పార్టీ ఓబీసీ జోనల్ ఇన్‌చార్జ్ రామకృష్ణ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ప్రకాశం జిల్లా కొత్తపట్నం మండలంలోని పలు గ్రామాల నుంచి టీడీపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.

రాయలసీమ బలిజ సంఘం గౌరవాధ్యక్షుడు బళ్లారి వెంకటరాముడు వైఎస్సార్‌సీపీలో చేరిక

రాయలసీమ బలిజ సంఘం గౌరవాధ్యక్షుడు బళ్లారి వెంకటరాముడు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆదివారం అనంతపురంలోని ఎ.నారాయణపురంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు. ఆయనతో పాటు బలిజ సంఘానికి చెందిన పలువురు నాయకులు కూడా పార్టీలో చేరారు. వెంకటరాముడు మాట్లాడుతూ.. బలిజల సంక్షేమానికి సీఎం జగన్ విశేష కృషి చేశారని వివరించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి తమ సంఘం తరఫున కృషి చేస్తామని చెప్పారు. అలాగే శ్రీసత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గానికి చెందిన టీడీపీ సీనియర్ నేత, రెస్కో మాజీ చైర్మన్ వనం గంగిరెడ్డి, ఆయన కుమారుడు సాయివర్ధన్‌రెడ్డి ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్.మక్బూల్ అహ్మద్ వైఎస్సార్‌సీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సీఎం జగన్ సంక్షేమాభివృద్ధి పాలన నచ్చి వైఎస్సార్‌సీపీలో చేరినట్లు వనం గంగిరెడ్డి చెప్పారు.



ఉయ్యూరు టీడీపీ నేత రామును వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న సజ్జల, ఎంపీ అయోధ్య రామిరెడ్డి, రమేశ్



నున్నలో మాజీ ఎమ్మెల్యే వంశీ సమక్షంలో పార్టీలో చేరిన టీడీపీ నేత సుబ్రహ్మణ్యంరాజు



విజయవాడలో వైఎస్సార్‌సీపీలో చేరిన బీజేపీ కార్యకర్తలతో తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాశ్



ఎమ్మెల్యే అనంత సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన బళ్లారి వెంకటరాముడు



ప్రకాశం జిల్లా కొత్తపట్నం మండలంలో పలువురిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి



వనం గంగిరెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి అహ్మద్

మల్లన్న సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి



జస్టిస్ జె.కె.మహేశ్వరి దంపతులకు స్వాగతం పలుకుతున్న అధికారులు

శ్రీశైలం టెంపుల్: శ్రీశైలం శ్రీ భ్రమరాంబాదేవి సమేత మల్లికార్జునస్వామిని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జె.కె.మహేశ్వరి కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. వేకువ జామున ఆలయం వద్దకు చేరుకున్న న్యాయమూర్తి దంపతులకు కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు, అర్చకులు, వేదపండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం న్యాయమూర్తి స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన జరిపించుకున్నారు. అమ్మవారి ఆలయం వద్దనున్న ఆశీర్వచన మండపంలో జస్టిస్ జె.కె.మహేశ్వరికి వేదపండితులు, అర్చకులు ఆశీర్వచనం పలుకగా, అధికారులు స్వామివారి శేష వస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. న్యాయమూర్తి వెంట కర్నూలు జిల్లా న్యాయమూర్తి ఎన్.శ్రీనివాసరావు, నంద్యాల జూనియర్ సివిల్ జడ్జి వి.ఆదినారాయణ ఉన్నారు.

పారా ఒలింపిక్స్‌కు కర్నూలు క్రీడాకారుడు

భారత రోయింగ్ జట్టులో కె.నారాయణకు చోటు



అనితాచౌదరి, నారాయణ

విజయవాడ స్పోర్ట్స్: ఈ ఏడాది జరగనున్న పారిస్ పారా ఒలింపిక్స్‌లో పాల్గొనే భారత రోయింగ్ జట్టులో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారుడు కె.నారాయణకు చోటు దక్కిందని ఏపీ రోయింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు తరుణ్ కాకాని తెలిపారు. ఈ నెల 19 నుంచి 21 వరకు దక్షిణ కొరియాలో జరిగిన పారా ఒలింపిక్స్ అర్హత పోటీల్లో నారాయణ పాల్గొన్నాడని చెప్పారు. రోయింగ్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో చండీగఢ్‌కు చెందిన రైల్వే క్రీడాకారిణి అనితా చౌదరితో కలిసి నారాయణ సత్తా చాటాడని పేర్కొన్నారు. కర్నూలుకు చెందిన నారాయణ కొన్నేళ్లుగా పారా రోయింగ్‌లో కఠోర శిక్షణ తీసుకుంటున్నాడని వివరించారు. నారాయణ దక్షిణ కొరియా నుంచి ఏపీకి చేరుకున్న తర్వాత సన్మాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

దళితులంటే బాబుకు చులకన

ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరు కనకారావు

సాక్షి, అమరావతి : దళితులంటే చంద్రబాబుకు చులకన భావం అని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరు కనకారావు విమర్శించారు. తన పాలనలో అడుగడుగునా దళితులను చంద్రబాబు అగౌరవపరిచారని దుయ్యబట్టారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికలు వచ్చినప్పుడు తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం మాల, మాదిగలను చంద్రబాబు వాడుకొంటారని, ఇకపై బాబు ఆటలు సాగనివ్వమని స్పష్టం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్, జ్యోతిరావు పూలే వంటి మహనీయుల స్ఫూర్తితో దేశ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా వెలివాడలకు చెందిన లక్షలాది మంది దళిత పిల్లలకు ప్రపంచస్థాయి విద్యను, అందులోనూ వారు ఆంగ్ల మాధ్యమంలో చదవగలుగుతున్నారని.. ఇది సీఎం జగన్ దయ వల్లే సాధ్యమైందని చెప్పారు. ప్రత్యేక శ్మశాన వాటికల ఏర్పాటు ద్వారా తరతరాల దళితుల ఆత్మగౌరవ సమస్యను పరిష్కరించి అణగారిన వర్గాల ఆత్మ బంధువు సీఎం జగన్ అని కొనియాడారు. అనేక పథకాల ద్వారా నేరుగా ఆర్థిక లబ్ధి చేకూర్చుతూ అన్ని రంగాల్లో దళితులను బలోపేతం చేశారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో దళితులంతా వైఎస్సార్‌సీపీని గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.

సామాజిక న్యాయం చేసిన పార్టీకే జై కొడదాం..

- బీసీలు, కాపులు, బ్రాహ్మణ, క్షత్రియ, ఆర్యవైశ్యులను దగా చేసిన టీడీపీ, బీజేపీ కూటమి
- వాస్తవాలు గమనించి ఆత్మ ప్రబోధానుసారం ఓటెయ్యాలి
- సామాజిక న్యాయ వేదిక పిలుపు

సాక్షి, అమరావతి: సార్వత్రిక ఎన్నికల్లో సామాజిక న్యాయం చేసిన రాజకీయ పార్టీకి ప్రజలు జై కొట్టాలని, బీసీ, కాపు, బ్రాహ్మణ, క్షత్రియ, ఆర్యవైశ్యులకు తగిన సీట్లు కేటాయించిన పార్టీకే ఆత్మ ప్రబోధానుసారం ఓటెయ్యాలని సామాజిక న్యాయ వేదిక(ఎస్‌జేఎఫ్) పిలుపునిచ్చింది. ఈ మేరకు ఎస్‌జేఎఫ్ రాష్ట్ర చైర్మన్ యర్రాకుల తులసీ రామ్‌యాదవ్, కన్వీనర్ పంచాది రంగారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగాల సింగరయ్యయాదవ్, కో కన్వీనర్లు పెద్దిరెడ్డి మహేష్, వంగా ఆంజనేయులు, విద్యార్థి, నిరుద్యోగ సంక్షేమ విభాగం రాష్ట్ర కన్వీనర్ మెర్ల నాగ సత్యనారాయణ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుత ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ సీట్ల కేటాయింపులో బీసీ, కాపు, బ్రాహ్మణ, క్షత్రియ, ఆర్యవైశ్యులకు వాస్తవంగా సామాజిక న్యాయం చేసిందెవరో వైఎస్సార్‌సీపీ, టీడీపీ, బీజేపీ జాబితాలను గమనిస్తే తేటతెల్లమవుతుందని తెలిపారు. మొత్తం 200 స్థానాలు(175 ఎమ్మెల్యే, 25 ఎంపీ స్థానాలు)ల్లో ఎస్సీ, ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాలు పోను మిగిలిన వాటిలో వైఎస్సార్‌సీపీ సామాజిక న్యాయం పాటించగా, టీడీపీ, బీజేపీ కూటమి అన్యాయం చేశాయని విమర్శించారు. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు, బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరిలు కుట్రపూరితంగా కాపు, బీసీ, బ్రాహ్మణ, ఆర్యవైశ్య సామాజికవర్గాలను దగా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ ఒక్క ఎంపీ సీటు కూడా కాపులకు ఇవ్వలేదని, కేవలం 11 ఎమ్మెల్యే సీట్లు మాత్రమే ఇచ్చిందని పేర్కొన్నారు. బీజేపీ కూడా ఆరు ఎంపీ, పది ఎమ్మెల్యే సీట్లలో ఒక్కటి కూడా కాపులకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అతి తక్కువ జనాభా ఉన్న కమ్మ సామాజికవర్గానికి మాత్రం అత్యధిక సీట్లు కట్టబెట్టడం దారుణమన్నారు. నాలుగు శాతం లోపు జనాభా ఉన్న కమ్మ వారికి టీడీపీ, బీజేపీ ఏకంగా 36 ఎమ్మెల్యేలు, ఐదు ఎంపీ సీట్లు కలిపి మొత్తం 41 సీట్లు ఇచ్చారని, దాదాపు 50 శాతం ఉన్న బీసీలకు 34 సీట్లతో సరిపెట్టారని తెలిపారు. ఇది ఏ విధమైన సామాజిక న్యాయమో చెప్పాలని ప్రశ్నించారు. చంద్రబాబుకు సామాజిక న్యాయం గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని, వారిది కమ్మ న్యాయం మాత్రమేనని ఎస్‌జేఎఫ్ నేతలు ఎద్దేవా చేశారు.

మాదిగల ద్రోహులు బాబు, మంద కృష్ణ

- టీడీపీ ఓటమే ధ్యేయం
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మయ్య మాదిగ



సాక్షిప్రతినిధి, ఒంగోలు: 'బీజేపీ, టీడీపీలు దశాబ్దాలుగా మాదిగలను నిలువునా మోసం చేస్తూ వస్తున్నాయి. ఎస్సీ వర్గీకరణ చేస్తామంటూ మూడు, నాలుగు దశాబ్దాలుగా ఆ రెండు పార్టీలు నమ్మబలికి మాదిగల ఓట్లు దండుకుంటూ వస్తున్నాయి. అందుకే బీజేపీతో జత కట్టిన టీడీపీని ఓడిద్దామని' రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ పిలుపునిచ్చారు. వర్గీకరణ వ్యవహారం సుప్రీంకోర్టులో ఉందని, అందుకు ప్రధాన కారణం కూడా చంద్రబాబేనని చెప్పారు. ఒంగోలులోని ఓ హోటల్‌లో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. మాదిగలకు మేలు చేస్తాననే మోసపూరిత మాటలతో మందకృష్ణ మాదిగ తన స్వార్థ ప్రయోజనాల కోసం ప్రతి ఎన్నికల్లో మాదిగలను బీజేపీ, టీడీపీలకు తాకట్టు పెట్టే పనిలో మునిగిపోయాడని ధ్వజమెత్తారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు అమరావతిలో మాదిగల సమావేశాలు పెట్టుకోనీయకుండా విజయవాడ వచ్చిన మందకృష్ణను పోలీసులచేత తిరిగి హైదరాబాద్‌లో బలవంతంగా వదిలిపెట్టిన విషయాన్ని మందకృష్ణ మరిచిపోయాడని మండిపడ్డారు. అప్పట్లో 2024 ఎన్నికల్లో చంద్రబాబును ఓడిద్దామని పిలుపునిచ్చిన మందకృష్ణ ఏ ప్యాకేజీ తీసుకుని ఇప్పుడు మద్దతిస్తున్నాడని నిలదీశారు. ఆడిన మాట తప్పని వైఎస్సార్ సీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఈ ఎన్నికల్లో మాదిగలు పూర్తిగా మద్దతు ఇచ్చి గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

వైభవంగా శ్రీవారి వసంతోత్సవాలు

నేడు స్వర్ణ రథోత్సవం



తిరుమల: తిరుమలలోని వసంతోత్సవ మండపంలో శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మధ్యాహ్నం శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామికి స్నపన తిరుమంజనం నిర్వహించారు. ముందుగా విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, నవకలశాభిషేకం, రాజోపచారం జరిపారు. అనంతరం ఛత్ర చామర వ్యజన దర్పణాది నైవేద్యం, ముఖ ప్రక్షాళన, ధూప దీప నైవేద్యం చేపట్టారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా క్షీర(పాలు), దధి(పెరుగు), మధి(తేనె), నారికేళం(కొబ్బరి నీళ్లు), హరిద్రోదకం(పసుపు), గంధోదకం(గంధం)తో స్నపనం నిర్వహించారు. శంఖధార, చక్రధార, సహస్రధార, మహాకుంభాభిషేకాలు చేశారు. ఈ వేడుకలో ఒక్కో క్రతువులో ఒక్కో రకమైన ఉత్తమజాతి పుష్పమాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు. సాయంత్రం అక్కడి నుంచి స్వామి వారు బయల్దేరి ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి చేరుకున్నారు. టీటీడీ ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వసంతమండపాన్ని శేషాచల అడవులను తలపించేలా తీర్చిదిద్దారు. వసంతోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు స్వర్ణరథంపై తిరుమాడ వీధులలో ఊరేగనున్నారు.

వైఎస్సార్‌సీపీకే మాలమహానాడు సంపూర్ణ మద్దతు : మంగరాజు



గణపవరం: దళితుల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దళితుల ఓట్లు అడిగే హక్కు ఉందని, మాలమహానాడు సంపూర్ణ మద్దతు వైఎస్సార్‌సీపీకేనని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు స్పష్టం చేశారు. ఆదివారం ఆయన స్థానిక మాలమహానాడు నాయకులతో కలిసి గణపవరంలో విలేకరులతో మాట్లాడారు. అధికారంలోకి వస్తే దళితులు, బడుగుల పవిత్ర గ్రంథమైన రాజ్యాంగాన్ని తిరగరాస్తామని ప్రకటించిన బీజేపీతో చేతులు కలిపిన టీడీపీ, జనసేనలకు గుణపాఠం చెప్పాలన్నారు. కొంతమంది దళిత దళారీ నేతలను కిరాయికి తెచ్చుకుని బాబు వైఎస్ జగన్‌పై ఆరోపణలు చేయిస్తున్నారని విమర్శించారు.

వివాహ వేడుకలో విషాదం

రణస్థలం : శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం అల్లివలసలో ఆదివారం రాత్రి విషాదం చోటు చేసుకుంది. గ్రామస్తుడు మైలపల్లి లక్ష్ముడు కుమారుడి వివాహం జరుగుతుండగా.. వివాహ వేదిక వద్ద విద్యుత్ షాక్ తగిలి జీడిపాలేనికి చెందిన అంబటి సీతమ్మ(45) మృతి చెందగా, మరో 11 మంది గాయపడ్డారు. వీరిని రణస్థలంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చారు. ఈ ఘటనతో వివాహం ఆగిపోయింది.

బాబును నమ్మి.. భవిష్యత్తు లేక

- రాజకీయ భవితవ్యం తేల్చుకోలేకపోతున్న పనబాక లక్ష్మి దంపతులు
- తిరుపతి లేదా బాపట్ల సీటు ఇస్తానని మోసం చేసిన చంద్రబాబు
- గతంలో తిరుపతి ఉప ఎన్నికల్లో ఓటమి తప్పదని తెలిసి పోటీలోకి దింపిన వైనం
- మోసపోయామని ఆంతరంగికుల వద్ద ఆవేదన వ్యక్తం చేసిన కేంద్ర మాజీ మంత్రి

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: నమ్మించి మోసం చేయడం టీడీపీ అధినేత చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని తెలిసినా కొంతమంది నేతలు ఆయన మాటలు నమ్మి మోసపోయి తమ రాజకీయ భవితవ్యం తేల్చుకోలేక మల్లగుల్లాలు పడుతున్నారు. తాజాగా ఉమ్మడి నెల్లూరు జిల్లాకు చెందిన కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి, ఆమె భర్త పనబాక కృష్ణయ్య చంద్రబాబు వెన్నుపోటుకు బలైన వారి జాబితాలో చేరిపోయారు. టీడీపీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన పనబాక దంపతులను చంద్రబాబు చివరకు కరివేపాకులా తీసిపడేశారు. ప్రస్తుత ఎన్నికల్లో ఆ దంపతులకు ఎక్కడా టికెట్ ఇవ్వకుండా మొండిచేయి చూపారు.

నాడు చక్రం తిప్పి.. నేడు నయవంచనకు గురై..

పనబాక లక్ష్మి కాంగ్రెస్ పార్టీ తరఫున నెల్లూరు పార్లమెంట్ స్థానం నుంచి మూడుసార్లు విజయం సాధించారు. అప్పట్లో ఆమె కేంద్ర స్థాయిలో చక్రం తిప్పారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజనతో నెల్లూరు పార్లమెంట్ స్థానం జనరల్ కావడంతో ఆ ఏడాది బాపట్ల నుంచి పోటీ చేసి విజయం సాధించారు. కేంద్ర మంత్రిగా దశాబ్ద కాలంపాటు పనిచేశారు. తన భర్త పనబాక కృష్ణయ్య కూడా రాజకీయాలపై ఆసక్తితో భారత రైల్వేలో ఉన్నత పదవి వదులుకుని రాజకీయాల్లోకి వచ్చారు. గూడూరు అసెంబ్లీ ఇన్‌చార్జిగా 2009–2019 వరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారు. 2019లో టీడీపీలో చేరారు. అప్పట్లో తిరుపతి పార్లమెంట్‌తో పాటు గూడూరు అసెంబ్లీ సీటు ఇస్తామని చెప్పి పార్టీలోకి ఆహ్వానించిన చంద్రబాబు అనంతరం హ్యాండిచ్చారు. పనబాక లక్ష్మికి మాత్రం తిరుపతి పార్లమెంట్ సీటు ఇచ్చి సరిపెట్టారు. ఆమె తిరుపతిలో ఓటమి పాలయ్యారు. అప్పుడు గెలిచిన వైఎస్సార్‌సీపీ ఎంపీ బల్లి దుర్గాప్రసాద్ అనారోగ్యంతో మృతిచెందగా.. తిరుపతి ఎంపీ సీటుకు ఉపఎన్నిక అనివార్యమైంది. ఆ ఉపఎన్నికలో టీడీపీ నుంచి పోటీ చేసేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో చంద్రబాబు పనబాక లక్ష్మి చేత బలవంతంగా పోటీ చేయించారు. రెండు సార్లు టీడీపీ తరఫున పోటీ చేసి బాగా ఖర్చు పెట్టినప్పటికీ ఆమెకు పార్టీలో సముచితస్థానం ఇవ్వలేదు. పనబాక కృష్ణయ్యను పూర్తిగా పార్టీ నుంచి దూరం చేసిన చంద్రబాబు ఈ దఫా పనబాక లక్ష్మిని కూడా దూరం పెట్టేశారు.

రాజకీయ భవితవ్యం ప్రశ్నార్థకం

ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో తిరుపతి పార్లమెంట్ సీటుతో పాటు సూళ్లూరుపేట అసెంబ్లీ టికెట్ తమకు ఇస్తారనే ఆశతో పనబాక దంపతులు చంద్రబాబు చుట్టూ తిరిగారు. కానీ చంద్రబాబు మాత్రం డబ్బు సంచులకే ప్రాధాన్యం ఇవ్వడంతో ఆ దంపతులకు నిరాశే మిగిలింది. తిరుపతి లేదా బాపట్ల ఎంపీ సీటు అయినా ఇవ్వాలని ప్రాధేయపడినా చంద్రబాబు కనికరించలేదు. తిరుపతి సీటు బీజేపీకి ఇచ్చి, బాపట్ల సీటు మాత్రం డబ్బు సంచులకు అమ్మేసుకున్నారని రాజకీయవర్గాల్లో చర్చగా జరుగుతోంది. సూళ్లూరుపేట అసెంబ్లీ సీటయినా ఇస్తారని ఆశపెట్టుకున్నా అక్కడ కూడా చంద్రబాబు మొండిచేయి చూపారు.

నమ్మి.. నాశనం చేసుకున్నాం..

చంద్రబాబును నమ్ముకుని తప్పు చేశామన్న బాధ పనబాక దంపతులను వెంటాడుతోంది. చంద్రబాబును నమ్మి రాజకీయ భవిష్యత్‌ను నాశనం చేసుకున్నామని ఆ దంపతులు తమ ఆంతరంగికుల వద్ద మదనపడినట్లు సమాచారం. ప్రస్తుత సార్వత్రిక ఎన్నికలకు దూరంగా ఉండాలని వారు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

కేంద్ర ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నించండి

మావోయిస్టు ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ లేఖ



ముంచంగిపుట్టు (ఏఎస్‌ఆర్ జిల్లా): కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక, ఫాసిస్ట్ విధానాలను ప్రశ్నించాలని సీపీఐ (మావోయిస్ట్) ఆంధ్ర ఒడిశా బోర్డర్ (ఏవోబీ) స్పెషల్ జోనల్ కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ ఆదివారం ఒక లేఖ విడుదల చేశారు. లోక్‌సభ, ఏపీ శాసనసభ ఎన్నికలు ప్రకటించగానే అన్ని పార్టీలు ప్రజలను మోసగించి అధికారంలోకి రావడానికి అరచేతిలో వైకుంఠాన్ని చూపెడుతున్నాయని లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం 2013లో పొందుపర్చిన హామీలను 10 సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు ఎందుకు అమలు చేయలేదని, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక హోదా, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ నేటికీ అమలు కాకపోవడానికి కారణాలు ఏమిటని నిలదీశారు. మతం ఆధారంగా భారత పౌరసత్వాన్ని కల్పించే సీఏఏపై రాజకీయ పార్టీల వైఖరేమిటో నిలదీయాలని, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్రం అమ్మకానికి పెట్టినా ఎందుకు మౌనం వహిస్తున్నారో చెప్పమనాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రాల అధికారాలను కాలరాస్తూ వాటిని మునిసిపాలిటీల స్థాయికి దిగజార్చి కేంద్రీకృత అధికారాన్ని నెలకొల్పే విధానాలపై అన్ని పార్టీల వైఖరేమిటో ప్రశ్నించాలన్నారు.

రాజకీయ రంగస్థలం

ఎన్నికల బరిలో సినీ తారలు ● కంగనా మొదలు రచన దాకా ● బీజేపీ, తృణమూల్ నుంచే ఎక్కువ

రాజకీయం కూడా రంగస్థలంగా మారిపోయింది. మన దేశంలో రాజకీయాలు, నటన దశాబ్దాలుగా పరస్పరం పెనవేసుకుపోయాయి. సినీ రంగంలో ఓ రేంజ్‌లో వెలిగిన పలువురు సూపర్‌స్టార్లు ఎన్నికల బరిలోనూ దుమ్ము రేపారు. ఈసారి కంగనా రనౌత్ మొదలుకుని రచనా బెనర్జీ దాకా పలువురు సినీ తారలు లోక్‌సభ బరిలో దిగుతున్నారు. ఈ జాబితాలో అధికార బీజేపీ ముందుంది. తృణమూల్ కాంగ్రెస్ కూడా ఈసారి తారాబలంపై గంపెడాశలు పెట్టుకుంది. ఎక్కువగా ఉత్తరాది నుంచే బరిలో దిగుతున్న ఈ తారల్లో పలువురు తెలుగు ప్రేక్షకులను అలరించినవారే కావడం విశేషం...!

– సాక్షి, నేషనల్ డెస్క్



కంగనా రనౌత్



సోదరుడికి తుపాకీ బొమ్మ, తనకు ఆడపిల్ల బొమ్మ తెచ్చినందుకు ఏమిటీ వివక్ష అని తండ్రినే ప్రశ్నించిన తత్వం కంగనది! చిన్నప్పటి నుంచే రెబెల్‌గా పేరుబడ్డారు. స్వయంకృషితో బాలీవుడ్‌లో రాణించారు. బాలీవుడ్ పరిశ్రమపై సంచలన ఆరోపణలు, బడా హీరోలపై కామెంట్లతో వార్తల్లో నిలిచారు. కంగనా హిమాచల్‌లోని స్వస్థలం మండి నుంచి బీజేపీ తరఫున పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి విక్రమాదిత్యను ఢీకొడుతున్నారు. ప్రచారంలో వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలుస్తున్నారు.

నవనీత్ కౌర్ రాణా



2004లో వచ్చిన 'శ్రీను, వాసంతి, లక్ష్మి' సినిమా ద్వారా తెలుగు ప్రజలకు పరిచయమయ్యారు. వివాహానంతరం రాజకీయ కెరీర్ ఆరంభించారు. 2011లో మహారాష్ట్రలోని బద్నేరా స్వతంత్ర ఎమ్మెల్యే రవి రాణాను పెళ్లాడారు. 2019లో లోక్‌సభ ఎన్నికల్లో అమరావతి నుంచి కాంగ్రెస్, ఎన్సీపీ మద్దతుతో ఇండిపెండెంట్‌గా గెలిచారు. ఈసారి కూడా అమరావతి నుంచే బీజేపీ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి బల్వంత్ వాంఖడే, అంబేడ్కర్ మనవడు ఆనందరాజ్ నుంచి పోటీ ఎదుర్కొంటున్నారు.

గోవిందా



ఈ బాలీవుడ్ సూపర్‌స్టార్ అసలు పేరు గోవింద్ అరుణ్ అహూజా. 2004లో బాలీవుడ్‌లో బిజీగా ఉంటూనే పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు. ముంబై నార్త్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ తరఫున బీజేపీ దిగ్గజం రాం నాయక్‌ను ఓడించారు. అనంతరం రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఇటీవలే మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేనలో చేరారు. ఈసారి పోటీ చేయబోనని ప్రకటించినా, ముంబైలో ఏదో ఒక లోక్‌సభ స్థానం నుంచి పోటీకి ఆసక్తిగా ఉన్నారు.

అరుణ్ గోవిల్



ప్రజాదరణ పొందిన రామాయణ్ సీరియల్‌లో రాముని పాత్రతో ప్రజలకు శాశ్వతంగా గుర్తుండిపోయారు. యూపీలోని తన స్వస్థలం మీరట్ నుంచి బీజేపీ తరఫున బరిలో దిగారు. అయోధ్యలో రామమందిరం ప్రారంభించిన ఊపులో ఉన్న బీజేపీ వ్యూహాత్మకంగా ఈ నిర్ణయం తీసుకుంది. మీరట్‌తో పాటు పరిసర లోక్‌సభ స్థానాలపైనా గోవిల్ ప్రభావం చూపుతారని ఆశిస్తోంది.

రవి కిషన్



భోజ్‌పురి సినిమాల్లో సూపర్‌స్టార్. రేసుగుర్రం తదితర సినిమాల్లో విలన్‌గా తెలుగు ప్రేక్షకులకు చిరపరిచితుడు. అసలు పేరు రవీంద్ర శ్యాం నారాయణ్ శుక్లా. యూపీలోని గోరఖ్‌పూర్ బీజేపీ సిట్టింగ్ ఎంపీ. మరోసారి అక్కడినుంచే పోటీ చేస్తున్నారు.

సురేశ్ గోపి



ఈ మలయాళ సూపర్‌స్టార్‌కు చిన్నప్పటి నుంచీ రాజకీయ మక్కువ ఎక్కువే. కాలేజీ రోజుల్లోనే ఎస్ఎఫ్ఐలో చురుకైన కార్యకర్తగా ఉన్నారు. 2016లో రాజ్యసభకు నామినేట్ అయ్యారు. అనంతరం బీజేపీలో చేరారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ తరఫున కేరళలోని త్రిసూర్ నుంచి పోటీ చేసి మూడో స్థానంతో సరిపెట్టుకున్నారు. ఈసారీ అక్కడి నుంచే బరిలో ఉన్నారు. కె.మురళీధరన్ (కాంగ్రెస్), వి.ఎస్.సునీల్‌కుమార్ (సీపీఐ) నుంచి గట్టి పోటీ ఎదుర్కొంటున్నారు.

హేమమాలిని



డ్రీమ్‌గాళ్‌గా దేశవ్యాప్త క్రేజ్ సంపాదించిన సూపర్‌స్టార్. 2011లో బీజేపీ తరఫున రాజ్యసభకు ఎన్నికవడం ద్వారా రాజకీయ అరంగేట్రం చేశారు. 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో యూపీలోని మథుర నుంచి వరుసగా గెలిచారు. హ్యాట్రిక్ కొట్టే ప్రయత్నంలో ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ముకేశ్ దంగార్, బీఎస్పీ నుంచి సురేశ్ గట్టి పోటీ ఇస్తున్నారు.

రచనా బెనర్జీ



చిరంజీవి హీరోగా వచ్చిన 'బావగారు బాగున్నారా'తో పాటు పలు తెలుగు సినిమాల్లో తన అందం, నటనతో అలరించారు. ఈ బెంగాలీ ముద్దుగుమ్మ అసలు పేరు ఝుమ్‌ఝుమ్ బెనర్జీ. 1997లో కన్యాదానం సినిమాతో పాపులర్ అయ్యారు. తెలుగులో 13 సినిమాల్లో నటించారు. ఒడియాలో ఏకంగా 36 సినిమాల్లో నటించి అక్కడి ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. రెండు పెళ్లిళ్లయ్యాయి. ప్రస్తుతం ఒంటరిగా ఉంటున్నారు. పశ్చిమబెంగాల్లోని హుగ్లీ నుంచి తృణమూల్ అభ్యర్థిగా రాజకీయ అరంగేట్రం చేస్తున్నారు. బీజేపీ సిట్టింగ్ ఎంపీ, నటి లాకెట్ చటర్జీతో తలపడుతున్నారు.

శత్రుఘ్న సిన్హా



బాలీవుడ్ దిగ్గజాల్లో ఒకరు. 'టాపిక్ ఈజ్ ఓవర్' అంటూ రక్తచరిత్ర సినిమాలో ఎన్టీఆర్ వేషధారణతో తెలుగు వారినీ అలరించారు. 1992లో న్యూఢిల్లీ లోక్‌సభ స్థానం ఉప ఎన్నికలో బీజేపీ నుంచి పోటీ చేశారు. కాంగ్రెస్ తరఫున బరిలో దిగిన మరో బాలీవుడ్ దిగ్గజం రాజేశ్ ఖన్నా చేతిలో ఓటమి చవిచూశారు. 1996లో రాజ్యసభకు ఎన్నికై వాజ్‌పేయి హయాంలో కేంద్ర మంత్రిగా కూడా చేశారు. 2009, 2014ల్లో బిహార్లోని పట్నా సాహిబ్ నుంచి బీజేపీ టికెట్‌పై గెలిచారు. 2019లో అక్కడినుంచే కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఈసారి పశ్చిమబెంగాల్‌లోని అసన్‌సోల్ నుంచి తృణమూల్ కాంగ్రెస్ తరఫున బరిలో ఉన్నారు. బీజేపీ అభ్యర్థి, కేంద్ర సహాయ మంత్రి ఎస్.ఎస్.అహ్లూవాలియా నుంచి గట్టి పోటీ ఎదుర్కొంటున్నారు.



ఎన్నికల విచిత్రం

గుసగుసలాడుకుంటున్న వీరిద్దరూ జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ భార్య కల్పన, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ భార్య సునీత. ఆదివారం జార్ఖండ్ రాజధాని రాంచీలో 'ఇండియా' కూటమి చేపట్టిన మహా ర్యాలీలో పాల్గొన్నారు. కేజ్రీవాల్, సోరెన్ వివిధ ఆరోపణలపై వేర్వేరు జైళ్లలో ఉన్న విషయం తెలిసిందే.

ఆగని ఇజ్రాయెల్ దాడులు

రఫా సిటీలో 22 మంది దుర్మరణం

రఫా(గాజా స్ట్రిప్): గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయెల్ దాడుల పరంపర కొనసాగుతోంది. ఆదివారం దక్షిణ గాజా నగరమైన రఫాలో శరణార్థి శిబిరాలపై ఇజ్రాయెల్ జరిపిన వేర్వేరు వైమానిక దాడుల్లో మొత్తంగా 22 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 18 మంది చిన్నారులు ఉన్నారు. కువైటీ ఆస్పత్రి దగ్గర జరిగిన దాడిలో భార్యాభర్తలు, వారి మూడేళ్ల చిన్నారి చనిపోయారు. మరో దాడిలో ఒకే కుటుంబానికి చెందిన 13 మంది ప్రాణాలు కోల్పోయారు. గాజాలోని మొత్తం 23 లక్షల జనాభాలో దాదాపు సగం మంది రఫాలోనే తలదాచుకుంటున్నారు. అయినా వారిపైనే ఇజ్రాయెల్ ప్రతిరోజూ వైమానిక దాడులు చేస్తూ తన ప్రతీకారం తీర్చుకుంటోంది. ఇజ్రాయెల్ ఆక్రమణలోని వెస్ట్‌బ్యాంక్‌లోని హెబ్రోన్ పట్టణ చెక్‌పోస్ట్‌పై ఆదివారం ఉదయం కత్తి, గన్‌తో దాడిచేసిన ఇద్దరు పాలస్తీనియన్లను హతమార్చామని ఇజ్రాయెల్ మిలిటరీ తెలిపింది. మరోవైపు ఉక్రెయిన్, పాలస్తీనియన్లకు సాయం కోసం ఉద్దేశించిన 26 బిలియన్ డాలర్ల ప్యాకేజీకి అమెరికా దిగువ సభ తన ఆమోదం తెలిపింది. ఈ ప్యాకేజీ కిందే పాలస్తీనియన్లకు 9 బిలియన్ డాలర్ల మానవతా సాయం అందించనున్నారు. ఇజ్రాయెల్–హమాస్ పోరులో ఇప్పటిదాకా 34,000కుపైగా పాలస్తీనియన్లు చనిపోయారు. ఆరునెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ఇకనైనా చరమగీతం పాడాలని ప్రపంచదేశాలు తమ వంతుగా దౌత్యమార్గాలను అన్వేషిస్తున్నాయి.

బీజేపీ టార్గెట్ చేసింది.. మాకు రక్షణ లేదు: మమత

కుమార్‌గంజ్: తనను, తన మేనల్లుడు అభిషేక్ బెనర్జీని కేంద్రంలోని అధికార బీజేపీ లక్ష్యంగా చేసుకుందని, తమకు రక్షణ లేదని భావిస్తున్నామని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత మమతా బెనర్జీ చెప్పారు. తృణమూల్ కాంగ్రెస్ నేతలకు, పశ్చిమ బెంగాల్ ప్రజలకు వ్యతిరేకంగా సాగుతున్న కుట్రలను రాష్ట్రంలో అందరూ ఒక్కటై ఎదిరించాలని పిలుపునిచ్చారు. ఆదివారం కుమార్‌గంజ్‌లో ఎన్నికల ప్రచార సభలో మమతా బెనర్జీ ప్రసంగించారు. బెంగాల్‌లో సోమవారం పెద్ద విస్ఫోటనం జరగబోతోందని, అది తృణమూల్ కాంగ్రెస్‌ను, ఆ పార్టీ నేతలను వణికించడం ఖాయం అంటూ బీజేపీ నేత సువేందు అధికారి చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందించారు. అక్రమ ఆస్తులను కాపాడుకోవడానికి ఓ ద్రోహి తమ పార్టీ నుంచి బీజేపీలో చేరాడని సువేందు అధికారిపై మండిపడ్డారు. చాక్లెట్ బాంబు పేలుళ్లు తమను ఏమీ చేయలేవని అన్నారు.

నన్నేమీ వాషింగ్ మెషీన్‌లో వేయలేదు

నాపై మోపిన కేసుల దర్యాప్తు కొనసాగుతోంది

బీజేపీతో జట్టుకట్టాక కేసులేవీ ఎత్తేయలేదు

విపక్షాల ఆరోపణలను తిప్పికొట్టిన అజిత్ పవార్

ఇంటర్వ్యూ



విపక్ష నేతలను పార్టీలో చేర్చుకుని వారి అవినీతిమరకలను బీజేపీ వాషింగ్‌మెషీన్‌లో వేసి మటుమాయం చేసి సచ్ఛీలుగా నమ్మబలుకుతోందంటూ బీజేపీపై కొంతకాలంగా ఆరోపణలున్నాయి. అయితే తననేమీ అలాంటి వాషింగ్‌మెషీన్‌లో బీజేపీ పడేయలేదని ఎన్సీపీ నేత అజిత్ పవార్ వ్యాఖ్యానించారు. ఎన్సీపీలో చీలిక తెచ్చాక ఏక్‌నాథ్ షిండే, బీజేపీ సర్కార్‌లో చేరిన అజిత్ పవార్‌పై ఉన్న పాత కేసులను బీజేపీ సర్కార్ కొట్టేసిందంటూ వచ్చిన వార్తలపై అజిత్ స్పందించారు. ఇండియాటుడే ముఖాముఖిలో అజిత్ ప్రస్తావించిన అంశాలు ఆయన మాటల్లోనే..

ఈడీ భయంతోనే ఎన్సీపీని చీల్చారన్న ఆరోపణలపై..

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులకు భయపడి కొందరు ఎన్సీపీ నేతలు పార్టీని చీల్చాలని నాపై ఒత్తిడితెచ్చారనేది శుద్ధ అబద్ధం. అందరు ఎన్సీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎన్డీఏలో చేరాలని ఎప్పుడో అనుకున్నారు. ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలో సంకీర్ణ కూటమి సర్కార్ కొనసాగుతున్న కాలంలోనే ఈ నిర్ణయం జరిగిపోయింది. సంబంధిత లేఖపై జయంత్ పాటిల్, అనిల్ దేశ్‌ముఖ్, జితేంద్ర అవ్హాద్, రాజేశ్ తోపే, ఇంకొందరు సీనియర్లు సంతకాలు చేశారు. బీజేపీతో జట్టుకట్టాలని మేం ఆనాడే అనుకున్నాం.

ఎక్కడి కేసులు అక్కడే..

''మహారాష్ట్రలో నీటిపారుదల కేసులో నాపై విపక్షాలు చేస్తున్నవన్నీ నిరాధార ఆరోపణలే. ఇప్పుడు నాపై ఆరోపణలు చేస్తున్న విపక్ష నేతలు అందరితోనూ గతంలో కలిసి పనిచేశా. నాపై ఇలాంటి ఆరోపణలు ఆనాడు చేయలేదు. ఇప్పుడు వారితో లేను. అందుకే నాపై ఆరోపణల బురద చల్లుతున్నారు. ఎన్డీఏ కూటమిలో చేరగానే బీజేపీ 'వాషింగ్ మెషీన్'లో ఉతికేసిందనేది అవాస్తవం. ఇరిగేషన్ కేసులో నాపై కేసులు ఏవీ ఎత్తేయలేదు. కేసులు అలాగే ఉన్నాయి. దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది''

సుప్రియా సూలేపై తన భార్య పోటీపై..

పవార్‌ల కుటుంబానికి కంచుకోటగా ఉన్న బారామతి లోక్‌సభ నియోజకవర్గంలో ఎన్సీపీ వ్యవస్థాపకుడు శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే సిట్టింగ్ ఎంపీగా ఉన్నారు. పార్టీ రెండు ముక్కలయ్యాక సుప్రియాపై ఇటీవల రాజకీయ అరంగేట్రం చేసిన తన భార్య సునేత్రను పోటీకి నిలబెట్టడాన్ని అజిత్ పవార్ సమర్థించుకున్నారు. ''ఇది పవార్ కుటుంబ సభ్యుల మధ్య ప్రజాస్వామ్యయుతంగా జరుగుతున్న పోరాటం. సుప్రియ, శరద్‌లకు వ్యతిరేకంగా ఓటేయాలంటూ వచ్చిన వార్తల్లో నిజం లేదు. నేను ఎవరినైనా అలా బెదిరిస్తే నా ముందుకు తీసుకుని రండి. అది నిజం అని చెప్పించండి చూద్దాం. ఫోన్‌లో బెదిరించానని వాళ్లు ఆరోపిస్తే, ఆ ఆరోపణల తాలూకు ఫోన్ రికార్డులనైనా చూపించమనండి'' అని సవాల్ విసిరారు.

–న్యూఢిల్లీ

ఓటు వినియోగించుకున్న కాసేపటికే వృద్ధుడి మృతి

కొట్టాయం: కేరళలో లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేసిన కొద్దిసేపటికే ఓ వృద్ధుడు మృతిచెందాడు. కొట్టాయం జిల్లాకు చెందిన 99 ఏళ్ల ఎ.కె.రామన్ నాయర్ శనివారం తన ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగించుకున్నాడు. ఎన్నికల సంఘం సిబ్బంది ఆయన ఇంటికి వచ్చి బ్యాలెట్ పేపర్ తీసుకెళ్లారు. తర్వాత కొన్ని నిమిషాల వ్యవధిలోనే చనిపోయాడని కుటుంబ సభ్యులు చెప్పారు. ఓటు వేసినందుకు చాలా ఆనందించాడని తెలిపారు. రామన్ నాయర్ చాలా రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. రెండు రోజుల క్రితమే ఆసుపత్రి నుంచి ఇంటికి చేరుకున్నాడు.

లోక్‌సభ ఎన్నికల్లో నెగ్గలేకే రాజ్యసభకు..

సోనియాపై మోదీ విసుర్లు

జైపూర్: ప్రజాబలం లేక లోక్‌సభ ఎన్నికల్లో నెగ్గలేనివారు రణక్షేత్రం వదిలేసి, రాజస్తాన్ నుంచి రాజ్యసభకు వెళ్లారని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ఎన్నో పాపాలు చేసిందని, అందుకే దేశ ప్రజలు ఆ పార్టీని శిక్షించారని చెప్పారు. ఒకప్పుడు 400 లోక్‌సభ స్థానాలు గెలుచుకున్న కాంగ్రెస్ ఇప్పుడు సొంతంగా కనీసం 300 స్థానాల్లో పోటీ చేయలేని దుస్థితిలో ఉందన్నారు. కాంగ్రెస్‌కు అభ్యర్థులు కూడా దొరకడం లేదన్నారు. ఆ పార్టీ పరిస్థితి పూర్తి దిగజారిందన్నారు. ఆదివారం రాజస్తాన్‌లోని జలోర్, బన్స్వారా జిల్లాల్లో సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. బహిరంగ సభలో ప్రసంగించారు. దేశాన్ని బలోపేతం చేసే సత్తా కాంగ్రెస్‌కు లేదని తేల్చిచెప్పారు. 2014కు ముందు నాటి పరిస్థితులను దేశ ప్రజలు ఎంతమాత్రం కోరుకోవడం లేదని స్పష్టంచేశారు. కాంగ్రెస్ పాలనలో పుట్టుకొచ్చిన అవినీతి, బంధుప్రీతి అనే చెదపురుగులు మన దేశాన్ని గుల్ల చేశాయని మండిపడ్డారు. కాంగ్రెస్ పట్ల ప్రజలు చాలా కోపంగా ఉన్నారని, ప్రధానంగా యువత మరోసారి కాంగ్రెస్ ముఖం చూడడానికి కూడా ఇష్టపడడం లేదని అన్నారు. విపక్షాలు 'ఇండియా' అనే అవకాశాద కూటమిగా ఏర్పడ్డాయని మోదీ ఆరోపించారు. ఆ కూటమి గాల్లోకి ఎగరడానికి ముందే దారం తెగిన గాలిపటంగా ఉందని ఎద్దేవా చేశారు.



ముయిజ్జు పార్టీకి భారీ మెజారిటీ

మాలె: మాల్దీవుల పార్లమెంట్ ఎన్నికల్లో అధ్యక్షుడు ముయిజ్జు సారథ్యంలోని పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్(పీఎన్‌సీ)భారీ మెజారిటీ సాధించింది. పార్లమెంట్‌లోని 93 సీట్లకు జరిగిన ఎన్నికల్లో పీఎన్‌సీ 60కి పైగా సీట్లతో మూడింట రెండొంతుల మెజారిటీ సాధించింది. 2 లక్షల మంది ఓటర్లలో ఆదివారం జరిగిన పోలింగ్‌లో 72.96% మంది ఓటేశారు. చైనా అనుకూలుడిగా పేరున్న ముయిజ్జు చర్యలతో భారత్‌తో మాలె సంబంధాలు దెబ్బతిన్నాయి. తాజా ఎన్నికల ఫలితాలు రెండు దేశాల మధ్య సంబంధాలపై మరింత ప్రతికూల ప్రభావం చూపుతాయని పరిశీలకులు భావిస్తున్నారు.

రాజస్తాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. 9 మంది మృత్యువాత

వివాహ వేడుకకు వెళ్లి వస్తుండగా విషాదం

కోటా: రాజస్తాన్‌లోని ఝలావర్ జిల్లాలో ఆదివారం వేకువ జామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు సోదరులు సహా మొత్తం 9 మంది మృత్యువాత పడ్డారు. ఝలావర్‌లోని ఖాన్‌పూర్, బరన్ జిల్లా హర్నవాడకు చెందిన చెందిన కొందరు మధ్యప్రదేశ్‌లోని దుంగ్రిలో వివాహ వేడుకకు హాజరయ్యారు. తిరుగు ప్రయాణంలో వారు ప్రయాణిస్తున్న మారుతి వ్యాన్ పచోలా గ్రామ సమీపంలో ట్రక్కును వేగంగా ఢీకొట్టింది. ఘటనలో వ్యానులోని తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోగా ఒకరు తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

నా భర్తను చంపాలని చూస్తున్నారు: సునీత

రాంచీ: మధుమేహంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న కేజ్రీవాల్‌ను కడతేర్చాలని కేంద్రంలోని బీజేపీ సర్కార్ బలంగా కోరుకుంటోందని ఆయన భార్య సునీత తీవ్ర ఆరోపణలు చేశారు. జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అరెస్ట్‌కు నిరసనగా రాంచీలో విపక్షాలు తలపెట్టిన 'ఉల్గులాన్(విప్లవ) న్యాయ్ మహార్యాలీ'లో సునీత మాట్లాడారు. ఈ భారీ బహిరంగ సభలో కాంగ్రెస్ చీఫ్ ఖర్గే, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్, ఎస్పీ చీఫ్ అఖిలేశ్ యాదవ్, జేఎంఎం చీఫ్ శిబూ సోరెన్, నేషనల్ కాన్ఫెరెన్స్ పార్టీ చీఫ్ ఫరూక్ అబ్దుల్లా, హేమంత్ సోరెన్ భార్య కల్పనసహా కూటమిలోని 28 పార్టీల ముఖ్యనేతలు హాజరయ్యారు. ''కేజ్రీవాల్‌కు జైలులో కెమెరా పర్యవేక్షణలోనే ఆహారం అందిస్తున్నారు. గత 12 సంవత్సరాలుగా షుగర్ వ్యాధితో బాధపడుతున్న కేజ్రీవాల్ రోజూ 50 యూనిట్లు(0.5 ఎంఎల్ డోస్) ఇన్సులిన్ ఇంజెక్షన్ తీసుకోవాల్సిందే. ఇన్సులిన్ ఇవ్వడం మానేశారు. వాళ్లు(బీజేపీ ప్రభుత్వం) నా భర్తను చంపాలనుకుంటున్నారు. అయినా సరే మేం నియంతృత్వంపై పోరాడి విజయం సాధిస్తాం' అని సునీత అన్నారు. ''విపక్షాల 'ఇండియా' కూటమి నుంచి వైదొలగాలని గిరిజన నేత హేమంత్ సోరెన్‌ను ఈడీ దాడులతో బీజేపీ భయపెట్టింది. జైలుకైనా వెళ్లారుగానీ బీజేపీకి ఆయన తలవంచలేదు'' అని కాంగ్రెస్ చీఫ్ ఖర్గే అన్నారు. మోదీ సర్కార్ అకారణంగా జైలులో నిర్బంధించిన కారణంగా ఈ సభకు కేజ్రీవాల్, హేమంత్ రాలేకపోయారని, వారి కోసమంటూ రెండు కుర్చీలను సభా వేదికపై ఖాళీగా ఉంచారు.

రాముడు అందరివాడు: అబ్దుల్లా

''రాముడు వాళ్ల మనిషి అన్నట్లు బీజేపీ భ్రమిస్తోంది. ఆయన హిందువులకు మాత్రమే చెందిన వారుకాదు మొత్తం మానవాళికి చెందిన వ్యక్తి. అందరివాడు'' అని ఫరూక్ అబ్దుల్లా అన్నారు. ''ప్రతిపక్ష పార్టీల ఏలుబడిలోని రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూల్చడమే బీజేపీ పనిగా పెట్టుకుంది. ఆ ఆటలు సాగవు'' అని హేమంత్ సోరెన్ సందేశాన్ని ఆయన భార్య కల్పన సభావేదికపై చదివి వినిపించారు.

ఎలక్షన్ బీట్

సూరత్ కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్ల తిరస్కరణ

నామినేషన్ పత్రాల్లోని సంతకాలు అసలైనవి కావని గుర్తించిన అధికారులు

సూరత్: గుజరాత్‌లోని సూరత్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగిన నీలేశ్ కుంభానీకి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఆయన నామినేషన్‌ను జిల్లా రిటర్నింగ్ అధికారి ఆదివారం తిరస్కరించారు. ఆయనను ప్రతిపాదిస్తూ నామినేషన్ పత్రాల్లో ముగ్గురు వ్యక్తులు చేసిన సంతకాల్లో తేడాలు ఉన్నట్లు గుర్తించారు. అలాగే ఇదే నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రత్యామ్నాయ అభ్యర్థిగా సురేశ్ పాడ్‌సాలా దాఖలు చేసిన నామినేషన్ పత్రాల్లోని సంతకాల్లో సైతం తేడాలు ఉన్నట్లు ప్రాథమిక విచారణలో తేల్చారు. ఇద్దరు అభ్యర్థులు మొత్తం నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. వారిని ప్రతిపాదిస్తూ చేసిన సంతకాలు అసలైనవి కావని గుర్తించామని, అందుకే ఇద్దరు నామినేషన్లను తిరస్కరిస్తున్నట్లు రిటర్నింగ్ అధికారి సౌరభ్ పార్థీ చెప్పారు. ఈ మేరకు ఉత్తర్వు జారీ చేశారు.

కోక్రాఝార్ ఎంపీ నామినేషన్ తిరస్కరణ

అస్సాంలో కోక్రాఝార్(ఎస్టీ రిజర్వ్‌డ్) నియోజకవర్గ సిట్టింగ్ ఎంపీ నబా హీరాకుమార్ శరానియా నామినేషన్‌ను అధికారులు తిరస్కరించారు. కోక్రాఝార్ నుంచి రెండుసార్లు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన నబా హీరాకుమార్ మూడోసారి పోటీ చేయడానికి సిద్ధమయ్యారు. ఆయన ఎస్టీ కాదని ఇటీవల గౌహతి హైకోర్టు తేల్చిచెప్పింది. దాంతో ఆల్ అస్సాం ట్రైబల్ సంఘం ఇచ్చిన ఎస్టీ సర్టిఫికెట్‌తో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సర్టిఫికెట్ చెల్లదని పేర్కొంటూ అధికారులు ఆయన నామినేషన్‌ను తిరస్కరించారు.

మమత పాలనలో అరాచకం: రాజ్‌నాథ్

జలంగి: టీఎంసీ అధినేత్రి, సీఎం మమతా బెనర్జీ పాలనలో పశ్చిమబెంగాల్‌లో అరాచకం రాజ్యమేలుతోందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆరోపించారు. మహిళా సీఎం ఉన్నప్పటికీ రాష్ట్రంలో సందేశ్‌ఖాలీ వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. సందేశ్‌ఖాలీ ఉదంతం గురించి విన్న ప్రతి ఒక్కరూ సిగ్గుతో తలదించుకుంటున్నారన్నారు. దోపిడీదారులు, గూండాల పాలనలో ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారని విమర్శించారు. ఆదివారం ముర్షిదాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో జరిగిన బీజేపీ ఎన్నికల ర్యాలీలో రాజ్‌నాథ్ ప్రసంగించారు. బంకించంద్ర చటోపాధ్యాయ, రవీంద్రనాథ్ ఠాగూర్ వంటి మహనీయులు జన్మించిన గడ్డ, దేశ సాంస్కృతిక పునరుజ్జీవనానికి వేదికగా ఉన్న బెంగాల్ నేడు నేర కార్యకలాపాలకు మరోపేరుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

వాళ్లొస్తే ప్రజాస్వామ్యం అంతం: ఖర్గే

సత్నా: కేంద్రంలో 'మోదీ–షా సర్కారు' మళ్లీ అధికారంలోకి వస్తే దేశంలో ప్రజాస్వామ్యం అనేదే ఉండదని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యానించారు. డాక్టర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని సైతం వారు బుట్టదాఖలు చేస్తారని ఆరోపించారు. మధ్యప్రదేశ్‌లోని సత్నాలో ఆదివారం జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా లక్ష్యంగా ఖర్గే విమర్శలు గుప్పించారు. మహిళలు, కార్మికులు, రైతులకు ఓటు హక్కును కల్పించిన రాజ్యాంగం ఉండాలంటే కాంగ్రెస్ పార్టీకి, హస్తం గుర్తుకే ఓటేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఇతర పార్టీల్లోని అవినీతి పరులైన నేతలను బీజేపీలో చేర్చుకుంటున్నారంటూ మోదీ, అమిత్ షాలపై ఆయన మండిపడ్డారు. అవినీతి నేతలను పరిశుద్ధులుగా మార్చేందుకు అమిత్ షా వద్ద వాషింగ్ మెషీన్ కలిగిన పెద్ద లాండ్రీయే ఉన్నట్లు కనిపిస్తోందని ఖర్గే వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ గెలిస్తే ఘర్షణలే: అమిత్ షా

కటిహార్: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ సారథ్యంలోని ప్రతిపక్షాలు గెలిస్తే దేశంలో ఘర్షణలు, అత్యాచారాలు, పేదరికం పెరిగిపోతాయని హోం మంత్రి అమిత్ షా ఆరోపించారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఉగ్రవాదం పట్ల మెతక వైఖరిని, అణగారిన వర్గాల ఉన్నతిపై ఉదాసీనతను చూపుతాయని ఆయన పేర్కొన్నారు. బిహార్‌లోని కటిహార్ లోక్‌సభ నియోజకవర్గంలో ఆదివారం జరిగిన బీజేపీ ఎన్నికల ర్యాలీలో అమిత్ షా మాట్లాడారు. తమ పార్టీ దేశానికి మొట్టమొదటి ఓబీసీ ప్రధానమంత్రిని అందించిందని చెప్పారు. కుటుంబపాలనకు నరేంద్ర మోదీ ముగింపు పలికారని ఆయన తెలిపారు. మోదీ ఉగ్రవాదం, నక్సలిజం అంతు చూశారన్నారు.

హక్కుల్ని హరించాలనుకుంటోంది

బీజేపీపై ప్రియాంకా గాంధీ ఫైర్

రాయ్‌పూర్: బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం దేశ రాజ్యాంగాన్ని మార్చివేయడంతోపాటు ప్రజల హక్కుల్ని హరించాలనుకుంటోందని కాంగ్రెస్ అగ్ర నేత ప్రియాంకా గాంధీ వాద్రా ఆరోపించారు. ఆదివారం ఆమె రాజ్‌నంద్‌గావ్, కాంకేర్ లోక్‌సభ నియోజకవర్గాల్లో జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీల్లో ప్రసంగించారు. 'ఈ ఎన్నికల్లో 400 లోక్‌సభ సీట్లను సాధిస్తే దేశ రాజ్యాంగాన్ని మార్చుతామని ఎన్నికల ర్యాలీల్లో బీజేపీ నేతలు, పలువురు మంత్రులు అంటున్నారు. ప్రధాని మోదీ, సీనియర్ నాయకులు మాత్రం అలాంటిదేమీ లేదని కొట్టిపారేస్తున్నారు. అయితే, మోదీ అనుమతి లేకుండానే బీజేపీ నేతలు అంత పెద్ద హామీ ఇస్తారని మీరు భావిస్తున్నారా?' అని ప్రియాంక ప్రజలను ప్రశ్నించారు. దేశ రాజ్యాంగాన్ని మార్చడం ద్వారా ప్రజల హక్కుల్ని హరించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆమె ఆరోపించారు. అదే జరిగితే ప్రజలకు కనీసం ప్రశ్నించే హక్కు కూడా లేకుండాపోతుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

వారసత్వమే ప్రతిపక్షాల లక్ష్యం: నడ్డా

ముంబై: ప్రతిపక్ష పార్టీలు వారసత్వ రాజకీయాలను కొనసాగించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయని బీజేపీ చీఫ్ జేపీ నడ్డా విమర్శించారు. శరద్ పవార్ సారథ్యంలోని ఎన్సీపీ(ఎస్పీ), ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన(యూబీటీ) ఇటువంటివేనని పేర్కొన్నారు. ఈ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోల్లో భారీ హామీలను ప్రకటించి, అధికారంలోకి వచ్చాక అమలు విషయాన్ని మర్చిపోతాయని విమర్శించారు. మహారాష్ట్రలోని బుల్డానా జిల్లాలో ఆదివారం జరిగిన ఎన్నికల ర్యాలీలో నడ్డా మాట్లాడారు. బీజేపీ గత పదేళ్లుగా కేంద్రంలో సుస్థిర ప్రభుత్వాన్ని అందించిందని చెప్పారు. అయోధ్యలో రామాలయ నిర్మాణం, ట్రిపుల్ తలాక్ రద్దు వంటి హామీలను ప్రధాని మోదీ సారథ్యంలో నెరవేర్చిందని, సీఏఏను అమలు చేస్తోందని నడ్డా తెలిపారు.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా

సోమవారం । 22 । ఏప్రిల్ । 2024



కార్తికేయుని ఆలయంలో రద్దీ

మోపిదేవి: స్థానిక శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం ఆదివారం భక్తులతో పోటెత్తింది. ఆలయ ఈఓ చక్రధర రావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



రసవత్తరంగా బాస్కెట్‌బాల్ పోటీలు

నూజివీడు: పట్టణంలో నిర్వహిస్తున్న ఏపీ స్టేట్ 9వ అంతర్ జిల్లాల జూనియర్ బాస్కెట్‌బాల్ పోటీల్లో కృష్ణా బాలికల జట్టు సెమీస్‌కు చేరగా బాలుర జట్టు క్వార్టర్ ఫైనల్‌కు చేరింది.



సుర్రుమన్న సూరీడు

భానుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. ఆదివారం విపరీతమైన వేడి, ఉక్కపోతతో జనాలను ఇబ్బందులకు గురి చేశాడు. వాహనదారులు అవస్థలు పడ్డారు.

గద్దె నీడలో కేటుగాళ్లు





'తూర్పు' ఎమ్మెల్యే గద్దెతో విజయనాగేంద్ర, (ఇన్‌సెట్) టీడీపీ జెండాతో నాగేంద్ర

- ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడి కనుసన్నల్లో కాల్‌మనీ, సెక్స్‌రాకెట్!
- అమ్మాయిలను ట్రాప్ చేయడం, వేధించడం పరిపాటి
- ఇటీవల పటమట పోలీస్ స్టేషన్లో ఓ కేసు నమోదు
- కాల్‌మనీ వ్యవహారాల్లోనూ పలు ఆరోపణలు

సాక్షి ప్రతినిధి, విజయవాడ: విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అండతో సెక్స్ రాకెట్, కాల్‌మనీ కేటుగాళ్లు రెచ్చిపోతున్నారు. టీడీపీ జెండా ముసుగులో ఉంటూ.. గద్దె నీడలో తిరుగుతూ వారు చేసే ఆగడాలకు ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. అమ్మాయిలను ట్రాప్ చేసి లోబరుచుకొని వేధింపులకు పాల్పడుతున్నారు. అవసరానికి డబ్బులు ఇవ్వడం, ఆపై మూడు, నాలుగు రెట్లు వసూలు చేసినా, ఇంకా బాకీ తీరలేదని దాడులకు తెగబడుతున్నారు. టీడీపీ నేతల ఇళ్లలోనే పేకాట శిబిరాలు నిర్వహిస్తూ దందాలు చేస్తున్నారు. ఇవన్నీ గద్దె ప్రధాన అనుచరుల్లో ఒకడైన విజయ నాగేంద్ర అలియాస్ బాబు ఆధ్వర్యంలో జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల వెలుగుచూసిన కొన్ని ఘటనలు కూడా దీనికి బలాన్ని చేకూర్చుతున్నాయి. ఈయన గద్దె కారులోనే తిరుగుతుంటారు. గద్దె వద్దకు పోలీసు స్టేషన్ పనుల నిమిత్తం వచ్చిన వారికి, తనకు పోలీసులు అంతా తెలుసు, మీ కేసు సెట్ చేస్తానని డబ్బులు గుంజుతారు. పనికాలేదని అడిగితే బెదిరింపులకు పాల్పడటం చేస్తుంటారని అక్కడి వారే చర్చించుకుంటున్నారు.

ఇవే నిదర్శనాలు..

- టీడీపీ నాయకుడు విజయ నాగేంద్ర ఇటీవల ఓ అమ్మాయిని ట్రాప్ చేశాడు. ఆమె తన వలలో పడిన తర్వాత తన వద్దే ఉంచి శారీరకంగా మానసికంగా వేధింపులు మొదలుపెట్టాడు. ఈ క్రమంలో ఆ అమ్మాయి గర్భవతి అయినా బలవంతంగా తీసేయించాడు. తాను ఎక్కడికి చెబితే అక్కడకు వెళ్లాలని వేదింపులు మరింత ఎక్కువ చేశాడు. ఎదురు మాట్లాడితే తీవ్రంగా కొట్టేవాడు. దీంతో ఆ అమ్మాయి పోలీసులను ఆశ్రయించింది. ఘటనపై విచారించిన పోలీసులు అసభ్యంగా ప్రవర్తించి, దాడి చేసింది వాస్తవమేనని కేసు నమోదు చేశారు. పటమట సీఐ మోహన్‌రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.
- పటమట ఎస్ఎస్ఎం స్కూల్ రోడ్డులో నివసించే రాయపురెడ్డి గణేష్ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తుంటాడు. కోవిడ్ సమయంలో ఆర్థిక ఇబ్బందులతో పటమటకే చెందిన విజయ నాగేంద్ర అలియాస్ బాబు వద్ద రూ.20 వేలు అప్పుగా తీసుకున్నాడు. ఇప్పటి వరకూ రూ.50 వేలు తిరిగి చెల్లించాడు. అవి వడ్డీకి సరిపోయాయని, అసలు రూ.20 వేలు ఇవ్వాలని ఇంటికి వెళ్లి గొడవ చేయగా, నాలుగు రోజుల గడువు కోరాడు. ఈ క్రమంలో గణేష్ అదే రోజు రాత్రి 9 గంటల సమయంలో ఆటోలో ఇంటికి వెళ్తుండగా నాగేంద్ర, మరో ఇద్దరు కలిసి డబ్బులు వెంటనే ఇవ్వాలని, అతడిపై దాడికి ప్రయత్నించగా, దగ్గరలో ఉన్న గణేష్ తమ్ముడు రాజు వచ్చి ఆపడానికి ప్రయత్నించారు. దీంతో నాగేంద్ర వారిద్దరిపై ఇనుప రాడ్లు, కర్రలతో విచక్షణా రహితంగా దాడి చేశారు. ఈ ఘటనపై పటమట పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

సెక్స్ రాకెట్ ఇలా..

విజయ నాగేంద్ర అమ్మాయిలను వలలో వేసుకోవడం, వారితో చనువుగా ఉన్నప్పుడు ఫొటోలు తీసి, అనంతరం వారిని బెదిరించి డబ్బులు వసూలు చేస్తాడని ప్రధానంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా చాలా మంది మహిళలను మోసం చేసినట్లు చెబుతున్నారు. అలా బెదిరించిన వారిలో విద్యార్థినులు, యువతులు ఎక్కువగా ఉన్నారంటున్నారు. వ్యభిచార కార్యకలాపాలను పటమట ప్రాంతంలో ఇతనే నిర్వహిస్తున్నాడని తెలుస్తోంది. ఈ విషయాలపై పోలీసులు లోతైన విచారణ చేస్తే మరిన్ని ఆసక్తికర అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అక్కడి ప్రజలు భావిస్తున్నారు.

బాబు ఆగడాలెన్నో..

టీడీపీలో ఉంటూ గద్దె రామ్మోహన్ అనుచరుడిగా ఉన్న విజయ నాగేంద్ర ఆగడాలు అన్నీఇన్నీ కావని పటమట ప్రజలు అంటున్నారు. కాల్‌మనీ తిప్పడంతో పాటు, పేకాట శిబిరాలు కూడా నిర్వహిస్తాడంటున్నారు. అంతేకాకుండా కొందరు పోలీసులను అడ్డు పెట్టుకుని కుర్రాళ్లను బెదిరిస్తుంటాడని చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన గ్యాంగ్‌వార్ కేసులో కూడా కొందరిని బెదిరించి పెద్ద మొత్తంలో వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.. ఇవన్నీ గద్దె రామ్మోహన్ కనుసన్నల్లో ఆయన అండదండలతోనే జరుగుతున్నాయనే అనుమానాలు అక్కడి ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ స్టేషన్లలోని కొంతమంది సిబ్బందితో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు పైకి బిల్డప్ ఇచ్చి, అనేక దందాలకు పాల్పడినట్లు ఆరోపణలున్నాయి.

వైభవంగా జైనుల శోభాయాత్ర



విజయవాడ వన్‌టౌన్‌లో శోభాయాత్ర నిర్వహిస్తున్న జైనులు

విజయవాడలో ఘనంగా మహావీర్ జయంతి వేడుకలు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): మహావీర్ జయంతిని పురస్కరించుకొని విజయవాడ వన్‌టౌన్‌లో జైనులు నిర్వహించిన శోభాయాత్ర ఆదివారం వైభవంగా జరిగింది. భగవాన్ మహావీర్ జన్మకల్యాణిక్ వేడుకలను పురస్కరించుకొని వన్‌టౌన్‌లోని వివిధ జైన్ ఆలయాల్లో పలు విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సంభవనాథ్ జైన్ శ్వేతాంబర్ మూర్తిపూజక్ సంఘ్, శ్రీ సంభవనాథ్ రాజేంద్రసూరి జైన్ శ్వేతాంబర్ ట్రస్టుల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం వన్‌టౌన్‌లో భారీ శోభయాత్రను నిర్వహించారు. మార్వాడీగుడి వీధిలోని ఆలయం నుంచి ప్రారంభమైన ఈ శోభాయాత్రలో జైనులు వందలాదిగా పాల్గొని నృత్యాలు చేస్తూ మహావీర్‌ను స్మరించుకుంటూ ముందుకు సాగారు. మహిళలు, పురుషులు జైన సంప్రదాయ వస్త్రధారణలో ఈ శోభాయాత్రలో పాల్గొన్నారు. అదేవిధంగా వెండి రథంలో మహావీరుని విగ్రహాన్ని జైనులు ఊరేగించారు. వాటితో పాటుగా భగవాన్‌సంభవనాథ్, పూజ్యగురు రాజేంద్రసూరి తదితరుల చిత్రపటాలను రమణీయంగా అలంకరించిన వాహనాలపై ఉంచి శోభాయాత్రలో ఊరేగించారు. ఈ సందర్భంగా జైనులు నివసించే ప్రాంతాల్లో వారి ముందుకు వచ్చిన మహావీరుని విగ్రహాలకు వారివారి సంప్రదాయరీతిలో నేలపై పీటలు ఉంచి బియ్యం చల్లి స్వాగతం పలికారు. అలాగే మొక్కులు సమర్పించుకున్నారు. ఈ శోభాయాత్ర మెయిన్‌బజార్, సామారంగంచౌక్, రమణయ్య కూల్‌డ్రింక్‌షాప్ సెంటర్, హిందూ హైస్కూల్, సుబ్బరామయ్యవీధి, ఆర్‌ఆర్‌వీధి తదితర ప్రాంతాల మీదుగా తిరిగి జైన్ దేవాలయానికి చేరుకుంది. కార్యక్రమంలో శ్రీ సంభవనాథ్ జైన్ శ్వేతాంబర్ మూర్తి పూజక సంఘ్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ బోడోతరియా, కార్యదర్శి పన్నాలాల్ జైన్, శ్రీ సంభవనాథ్ రాజేంద్రసూరి జైన్ శ్వేతాంబర్ ట్రస్ట్ అధ్యక్ష, కార్యదర్శులు రాజీవ్‌సోలంకి, నరేంద్ర రాథోడ్ కోశాధికారి రికిబ్‌చంద్‌జైన్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవానికి వేళాయె



విద్యుత్ దీపాలంకరణలో తిరుమలగిరి ఆలయం

జగ్గయ్యపేట: తిరుమలగిరిలోని వాల్మీకోద్భవ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం కానుండటంతో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయాన్ని విద్యుత్ దీప అలంకరణతో పాటు గర్భాలయాన్ని పలురకాల పూలతో అలంకరించారు. అంతేకాకుండా చలువపందిళ్లతో పాటు శ్రీవారి ఉత్సవమూర్తులు బ్రహ్మోత్సవాల్లో ఊరేగించేందుకు గరుడ, శేష వాహనాలు సిద్ధం చేశారు. గ్రామంలో రథోత్సవం ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఆలయ ఈవో నూతక్కి సాంబశివరావు ఆదివారం తెలిపారు.

వేడుకగా వెండి రథోత్సవం



వెండి రథంపై ఊరేగుతున్న ఆది దంపతులు



- ఆది దంపతులకు హారతులిచ్చి స్వాగతం పలికిన భక్తులు
- నేడు దుర్గామల్లేశ్వరుల కల్యాణోత్సవం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ఇంద్రకీలాద్రిపై చైత్రమాస బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా ఆదివారం సాయంత్రం స్వామి వారి వెండి రథోత్సవం నిర్వహించారు. కల్యాణోత్సవానికి సిద్ధమైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి భక్తుల ఇంట ముంగిటకు విచ్చేయడంతో వారు తన్మయానికి లోనయ్యారు. ఆది దంపతులకు పూజలు నిర్వహించి, హారతులు పట్టారు. మహా మండపం వద్ద వెండి రథంపై కొలువుదీరిన దుర్గా మల్లేశ్వర స్వామి వార్లకు ఆలయ ఈవో కేఎస్ రామరావు, ఆలయ అర్చకులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మేళతాళాలు, మంగళవాయిద్యాలు, అమ్మవారి నామస్మరణ మధ్య నగరోత్సవాన్ని ప్రారంభించారు. మహా మండపం నుంచి ప్రారంభమైన రథోత్సవం కనకదుర్గనగర్, కుమ్మరి పాలెం, కామకోటినగర్, శంకరమఠం, సితారా సెంటర్, సొరంగం మీదుగా చిట్టినగర్, కొత్తపేట, బ్రాహ్మణ వీధి గుండా మహా మండపానికి చేరుకుంది. రథోత్సవాన్ని పురస్కరించుకుని చిన్నారులు ప్రదర్శించిన కోలాట నృత్యం, బేతాళ నృత్యాలు, కేరళ కళాకారుల నాట్య ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఆలయ వైదిక కమిటీ సభ్యులు రంగావజ్ఝల శ్రీనివాసశాస్త్రి, ఈఈ ఎల్.రమాదేవి, ఏఈవో ఎన్. రమేష్‌బాబు పాల్గొన్నారు.

కల్యాణోత్సవానికి ఏర్పాట్లు..

చైత్రమాస బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఇంద్రకీలాద్రిపై సోమవారం రాత్రి దుర్గా మల్లేశ్వర స్వామి దివ్య కల్యాణోత్సవం జరుగుతుంది. సోమవారం రాత్రి 8 గంటలకు మల్లేశ్వర స్వామి వారి ఆలయం సమీపంలోని రాయబార మండపంలో ప్రముఖ కవి పండితులచే ఎదుర్కోలు ఉత్సవం జరుగుతుంది. అనంతరం రాత్రి 10.30 గంటలకు ఆలయ ప్రాంగణంలో ఆది దంపతుల కల్యాణోత్సవం జరుగుతుంది. కల్యాణోత్సవాన్ని వీక్షించేందుకు పెద్ద ఎత్తున భక్తులు దేవస్థానానికి విచ్చేయనుండటంతో ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే చలువ పందిళ్లు ఏర్పాటు చేయగా, భక్తుల సౌకర్యార్థం దేవస్థానం మరిన్ని ఏర్పాట్లు చేస్తోంది.

రైతులకు ఈనాం

- రైతులను రాజులు చేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం
- ఈనాం భూములకు రైతు వారీ పట్టాల పంపిణీ
- 1956 నుంచి ఎదురుచూస్తున్న సమస్యకు శాశ్వత పరిష్కారం
- రైతులకు పట్టాలిచ్చి ఆదుకున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వం



బీబీగూడెంలో రైతులు సాగుచేసుకుంటున్న ఈనాం భూములు

గన్నవరం రూరల్: మండలంలోని బీబీగూడెం గ్రామానికి చెందిన పలువురు రైతులు దశాబ్దాలుగా ఆ భూములను సాగుచేసుకుంటున్నారు. అయితే ఆ భూములపై బ్యాంకులు రుణాలు ఇవ్వవు. తనఖా పెట్టే అవకాశం లేదు. పండిన పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించే అవకాశం అసలే లేదు. పంట దెబ్బతింటే పరిహారం అన్న మాటే ఉండదు. వారు సాగుచేసుకుంటున్న పొలాలు ఈనాం భూములు కావడమే ఇందుకు కారణం. ఈ భూములకు రైతువారీ పట్టాలు ఇవ్వాలని సాగుదారులు ఎన్నో ఏళ్లుగా వేడుకుంటున్నా ప్రభుత్వాలు మాత్రం పట్టించుకోలేదు. ఏళ్ల తరబడి రైతులను వేధిస్తున్న ఈ సమస్యను వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో పరిష్కారం లభించింది.

64 మందికి 76 ఎకరాలు..

1956 సంవత్సరంలో బీబీగూడెం గ్రామంలో భూముల సర్వే జరిగింది. అయితే అప్పట్లో ఈ భూముల్లో ముళ్ల కంప ఉండటంతో సర్వే జరగలేదు. అనంతర కాలంలో వాటిని రైతులు సాగు చేసుకుంటున్నా సర్వే చేసే వీలులేకుండా పోయింది. ఆ తరువాత ఆ భూములకు పట్టాల కోసం రైతులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. 1984లో సైతం సర్వేకు ప్రయత్నించారు. అయినా ఫలితం లేకపోయింది. సుమారు 76 ఎకరాల్లో 64 మంది లబ్ధిదారులు ఉన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యను ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ ప్రభుత్వం దృష్టికి ప్రత్యేకంగా తీసుకెళ్లారు. పలుసార్లు రైతులను అధికారుల వద్దకు తీసుకెళ్లి వారి సమస్య నివేదించి దాని తీవ్రతను వివరించడంలో సఫలమయ్యారు. ఈ నేపథ్యంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం 2022 మార్చి 23వ తేదీన భూములను ప్రత్యేకంగా సర్వే చేసి, రైతు వారీ పట్టాలను మంజూరు చేసింది. 19–2ఏ, బీ, సీ, డీ వర్గీకరణ చేస్తూ ప్రతి ఒక్కరికీ పట్టా అందజేసి ఆ భూములపై శాశ్వత హక్కులు కల్పించింది. 1956 నుంచి ఎదురుచూస్తున్న ఈనాం భూముల సమస్యను పరిష్కరించి రైతులకు మేలు చేసిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ వంశీమోహన్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.



రైతులకు అందజేసిన రైతు వారీ పట్టా

జగనన్నను సీఎంను చేసుకుంటాం



దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న మా సమస్యను వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పరిష్కరించింది. ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ మాతో పాటు నియోజకవర్గంలో పలు గ్రామాల రైతులకు రైతు వారి పట్టాలు ఇప్పించి మేలు చేశారు. మాకు మేలుచేసిన ప్రభుత్వాన్ని గుర్తుంచుకుంటాం. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటాం.

– సామల కృష్ణారావు, లబ్ధిదారుడు, బీబీగూడెం

ప్రశాంతంగా ముగిసిన యూపీఎస్సీ పరీక్షలు



పరీక్ష తీరును పరిశీలిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ఎన్టీఆర్ జిల్లాలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఆధ్వర్యంలో నేషనల్ డిఫెన్స్ అకాడమీ, నేవల్ అకాడమీ, కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. జిల్లాలో మొత్తం 1,872 మంది అభ్యర్థులు పరీక్షలు రాసేందుకు వీలుగా అయిదు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ కళాశాల, బిషప్ అజరయ్య జూనియర్ కళాశాల, కేబీఎన్ కళాశాలలోని రెండు పరీక్ష కేంద్రాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకూ పరీక్షను నిర్వహించారు. ఉదయం పది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు వివిధ సెషన్లలో జరిగే పరీక్షలను ఎక్కడా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అధికారులు విజయవంతంగా నిర్వహించారు. వేసవి నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎన్డీఏ, ఎన్ఏ ఎగ్జామినేషన్‌కి సంబంధించి 1,127 మంది అభ్యర్థులకు గాను సెషన్–1కు 751మంది (66.64 శాతం), సెషన్–2కు 725 మంది (64.33%) హాజరయ్యారు. సీడీఎస్‌కు సంబంధించి 745 మంది అభ్యర్థులకు గాను సెషన్–1కు 263 మంది (35.30 శాతం), సెషన్–2కు 264 మంది (35.44 శాతం) హాజరయ్యారు.

పరీక్ష కేంద్రాల పరిశీలన..

నగరంలోని వివిధ పరీక్ష కేంద్రాలను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు ఆదివారం సందర్శించారు. ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ కళాశాల, బిషప్ అజరయ్య జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను పరిశీలించి అధికారులకు తగిన ఆదేశాలిచ్చారు. పరీక్షలను సజావుగా నిర్వహించడంలో భాగస్వాములైన వారినందరినీ అభినందించారు.

చెస్ టోర్నీలో విజేతలుగా అమూల్య, సాత్విక్

ముగిసిన రాష్ట్ర స్థాయి చెస్ టోర్నీ



విజేతలతో చెస్ అసోసియేషన్, చెస్ సంఘం ప్రతినిధులు

విజయవాడస్పోర్ట్స్: రాష్ట్ర స్థాయి అండర్–17 చదరంగ పోటీల్లో డి.సాత్విక్, జి.అమూల్య సత్తా చాటారు. కానూరులోని గ్రీన్ స్కూల్‌లో రెండు రోజుల పాటు ఏడు రౌండ్లలో జరిగిన ఈ పోటీలు ఆదివారం సాయంత్రం ముగిశాయి. బాలుర విభాగంలో డి. సాత్విక్ విన్నర్‌గా, భాస్కరరత్న షణ్ముఖ రెడ్డి రన్నర్‌గా నిలిచారు. బాలికల విభాగంలో జి.అమూల్య విన్నర్‌గా, వై.పెర్మీరక్షిత రన్నర్‌గా నిలిచారు. బాలుర, బాలికల విభాగంలో రన్నర్, విన్నర్‌గా నిలిచిన నలుగురు క్రీడాకారులు త్వరలో జరిగే జాతీయ పోటీలకు ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తారని ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి రామసుబ్బారెడ్డి తెలిపారు. అదేవిధంగా అండర్–7 బాలుర విభాగంలో సుధీర్, నందన్‌రెడ్డి, బాలికల విభాగంలో యశ్వితవర్మ, కావ్య, అండర్–9 బాలుర విభాగంలో కుశల్ కార్తికేయ, వశిష్ట, బాలికల విభాగంలో గురు వర్షిని, సహస్ర వర్మ, అండర్–11 బాలుర విభాగంలో వర్షన్, సుహాస్, బాలికల విభాగంలో పేర్మి రక్షిత, స్నేహశ్రీ, అండర్–13 బాలుర విభాగంలో షణ్ముఖ సాయి, యతిన్ రెడ్డి, బాలికల విభాగంలో అముఖ్య, త్రిపురాంబిక, అండర్–15 బాలుర విభాగంలో షణ్ముఖ రెడ్డి, దుర్వేశ్, బాలికల విభాగంలో సాయిదివ్య, కార్తిక సత్తా చాటారు. విజేతలకు ఏపీ చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రామసుబ్బారెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ సాయిఅపర్ణ, ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పి.రేణుక, చెస్ సంఘం కోనసీమ జిల్లా కార్యదర్శి సురేష్, ఎస్ఆర్ఆర్ అకాడమీ అధ్యక్షురాలు జె.సౌజన్య, కృష్ణాజిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.ఎం.ఫణికుమార్ ట్రోఫీలు, సర్టిఫికెట్లు అందజేశారు.

న్యూస్‌రీల్

వైఎస్సార్ సీపీ రాష్ట్ర కమిటీలో ఎన్టీఆర్ జిల్లా నాయకులు

విజయవాడస్పోర్ట్స్: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ రాష్ట్ర కమిటీలో ఎన్టీఆర్ జిల్లాకు చెందిన పలువురు నాయకులను నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొంది. పార్టీ రాష్ట్ర కార్యదర్శులుగా సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, ఆకుల శ్రీనివాస్ కుమార్, నరహరశెట్టి శ్రీహరి, అప్పిడి కిరణ్ కుమార్‌రెడ్డి, షేక్ బాషా, సంయుక్త కార్యదర్శులుగా షేక్ మహ్మద్‌వహీద్, కంభం కొండల రావు, నిమ్మల జ్యోతి, పల్లెం రవి, ధనేయుల రామకాశేశ్వరరావు(కాశి), వెన్నం రత్నారావు, గుండె సుందర్‌పాల్, దేవిరెడ్డి రమేష్‌రెడ్డి, చల్లా బ్రహ్మేశ్వరరావు, చంగంటి శ్రీనివాసరెడ్డి, మైలవరపు దుర్గాచిరంజీవి, పీతా మోహనరావు, వేదాంతం చైతన్య, కార్యవర్గ సభ్యులుగా ఎస్.ఎస్.రాజు, ఉమ్మడి ధనరాజ్, నిడదవోలు ఉదయ్, తోకల శ్యామ్, ఎం. వెంగయ్య, గరికిముక్కు రవికుమార్ నియమితులయ్యారు. అలాగే రాష్ట్ర మహిళా విభాగం కమిటీ సంయుక్త కార్యదర్శిగా వడ్లాని పూర్ణిమలత, రాష్ట్ర ఎస్సీ సెల్ కమిటీ కార్యదర్శులుగా మేదర సురేష్‌కుమార్, దాసి జయప్రకాష్‌కెనడి, మేడా శ్రీనివాసరావు, రాష్ట్ర బీసీ సెల్ కమిటీ కార్యదర్శులుగా బోను దుర్గానరేష్, బెజవాడ గణేష్, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ కమిటీ కార్యదర్శిగా ఎస్.ప్రవీణ్‌సజ్జన్‌ప్రసాద్ నియమితులయ్యారు.

'లయన్స్' డిస్ట్రిక్ అంబాసిడర్‌గా వేముల



విజయవాడ కల్చరల్: లయన్స్ డిస్ట్రిక్(కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలు) అంబాసిడర్‌గా 2024–2025 సంవత్సరానికిగానూ సాహితీవేత్త, కవి న్యాయవాది వేముల హజరత్తయ్య గుప్తాను నియమించినట్లు లయన్ గద్దే శేషగిరి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. గుప్తా సుదీర్ఘకాలంగా నగరంలో జరిగిన వందలాది సాహిత్య కార్యక్రమాలకు నాయకత్వం వహించారన్నారు. లయన్స్, అంతర్జాతీయ వాసవీ సంస్థ సామాజిక అభివృద్ధి సేవా సమితి ద్వారా, న్యాయవాదిగా ఉచిత సేవలు చేస్తున్న వేముల హజరత్తయ్య గుప్తాను అంబాసిడర్‌గా నియమించినట్లు చెప్పారు. పలువురు సాహితీవేత్తలు డాక్టర్ గుమ్మా సాంబశివరావు, వెన్నావల్లభరావు, గోళ్ల నారాయణరావు, పరచూరి విజయలక్ష్మి, బోడి ఆంజనేయరాజు అభినందనలు తెలిపారు.

634 సీ-విజిల్ ఫిర్యాదులకు పరిష్కారం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎన్టీఆర్ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు సీ-విజిల్ ద్వారా 634 ఫిర్యాదులు రాగా వాటన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించినట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఓటర్ హెల్ప్‌లైన్, నేషనల్ గ్రీవెన్స్ సర్వీసెస్ పోర్టల్ (ఎన్‌జీఎస్‌పీ) తదితర మార్గాల ద్వారా మొత్తం 1,635 ఫిర్యాదులు వచ్చాయని, 1,609 ఫిర్యాదులను పరిష్కరించామన్నారు. మిగిలినవి పురోగతిలో ఉన్నాయని వివరించారు. ఓటరు హెల్ప్‌లైన్ (1950) ద్వారా 288 ఫిర్యాదులు రాగా మొత్తం పరిష్కరించామన్నారు. ఎన్‌జీఎస్‌పీ ద్వారా 499 ఫిర్యాదులకు గాను 491, వాట్సాప్ నంబరు (9154970454) ద్వారా 38 ఫిర్యాదులు రాగా 34, కాల్ సెంటర్ (0866–2570051) ద్వారా 24 ఫిర్యాదులు రాగా 24, కంప్లయింట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (సీఎంఎస్) ద్వారా 66 ఫిర్యాదులు రాగా 58, సీఈవో మెయిల్స్ ద్వారా 14 ఫిర్యాదులు రాగా 11, జిల్లా ఎన్నికల అధికారి స్థాయిలో మీడియా మానిటరింగ్ ద్వారా 72 అంశాలకు సంబంధించి 69 అంశాలను పరిష్కరించినట్లు తెలిపారు.

దుర్గమ్మకు బంగారు నెక్లెస్





ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మకు హైదరాబాద్‌కు చెందిన భక్తులు ఆదివారం బంగారు నెక్లెస్‌ను కానుకగా సమర్పించారు. హైదరాబాద్ సైనిక్‌పురికి చెందిన చింతం రాంకుమార్ అమ్మవారిని దర్శించుకునేందుకు ఇంద్రకీలాద్రికి విచ్చేశారు. ఈ సందర్భంగా సుమారు రూ.2 లక్షలు వెచ్చించి 33 గ్రాముల బంగారంతో తయారు చేయించిన ఈ హారాన్ని ఆలయ పర్యవేక్షకుడు జగదీష్‌కు అందజేశారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. వేద పండితులు ఆశీర్వచనం, ఆలయ అధికారులు దాతలకు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను బహూకరించారు.

క్లుప్తంగా

24, 25 తేదీల్లో కళాక్షేత్రంలో చాగంటి ప్రవచనం



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఈ నెల 24, 25 తేదీలలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థాన ఆధ్వర్యంలో చాగంటి కోటేశ్వరరావు ఆధ్యాత్మిక, ధార్మిక ప్రవచనం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఆదివారం దుర్గగుడి ఈవో కేఎస్ రామరావు ఆలయ అన్ని కీలక విభాగాల అధికారులు, ఏఈవోలు, సూపరింటెండెంట్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. చాగంటి కోటేశ్వరరావు ప్రవచనానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని ఆలయ అధికారులకు సూచించారు. 24, 25 తేదీల్లో సాయంత్రం 6 గంటలకు కార్యక్రమం ప్రారంభించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో ఈఈలు కోటేశ్వరరావు, ఎల్.రమాదేవి, ఏఈవోలు సుధారాణి, ఎన్.రమేష్‌బాబు, చంద్రశేఖర్, జంగం శ్రీనివాసరావు, వైదిక కమిటీ సభ్యులు రంగావజ్ఝల శ్రీనివాసశాస్త్రి, సూపరింటెండెంట్లు, ఆలయ ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి యోగా ఉచిత శిక్షణ తరగతులు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): ఈ నెల 22 నుంచి ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ఆవరణలోని తమ అసోసియేషన్ హాలులో నెల రోజుల పాటు యోగాలో ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని అమరావతి యోగా అండ్ ఏరోబిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.వి.రమణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 6.30 గంటలకు జరిగే ప్రారంభ కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ప్రతి రోజూ ఉదయం 5.45 నుంచి 6.45 గంటల వరకు, సాయంత్రం 5.30 నుంచి 6.30 గంటల వరకు శిక్షణ తరగతులు జరుగుతాయని, ఆసక్తి ఉన్న వారు నేరుగా శిక్షణ తరగతులకు హాజరు కావచ్చునని తెలిపారు.

బాలికపై లైంగికదాడి కేసులో డీఎస్పీ విచారణ

బంటుమిల్లి: రెండు రోజుల క్రితం పాఠశాల బాలికపై టీచరు చేసిన లైంగిక దాడి కేసులో ఆదివారం బందరు దిశ డీఎస్పీ యు.నాగరాజు విచారణ చేశారు. మండల పరిధిలోని నాగన్నచెరువు పంచాయతీ శివారు ప్రాథమిక పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న 8 సంవత్సరాల బాలికపై ఉపాధ్యాయుడు బొల్లిముంత రామానందసాగర్ లైంగికదాడి చేసిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం విదితమే. డీఎస్పీ నాగరాజు పాఠశాలలోని విద్యార్థులను, ఆయా, కుకింగ్ ఏజెన్సీ సభ్యులు, పరిసరాల వారిని పిలిచి విచారించారు. విచారణలో పెడన, దిశ సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

పథకం ప్రకారమే సీఎంపై దాడి

- బస్సుయాత్ర జరిగే రోజు సాయంత్రం దాడి జరిగిన ప్రాంతంలో సమావేశం
- సీఎంపై నిందితుడు రాయి దాడి చేసేందుకు భయపడిన వైనం
- కరెంటు ఉండదు పారిపోవచ్చు.. నేను చూసుకుంటానని ఏ2 భరోసా
- భారీగా నిందితునికి డబ్బు ముట్టజెప్పినట్లు అనుమానాలు
- దాడి చేసిన తరువాత నిందితుడు స్నేహితులతో కలిసి పార్టీ చేసుకున్న వైనం
- కేసును తప్పుదోవ పట్టించేందుకు బొండా ఉమా బొంకులు



విజయవాడలో మేమంతా సిద్ధం బస్సు యాత్రలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి జరిగిన ప్రాంతం(ఫైల్)

సాక్షి ప్రతినిధి, విజయవాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని హత్య చేయాలన్న పక్కా కుట్ర తోనే ఆయనపై పదునైన సిమెంట్ కాంక్రీట్ రాయితో దాడికి ముందుగానే పథకం పన్నారు. నిందితుడు వేముల సతీష్ వాంగ్మూలంలో అనేక సంచలన విషయాలు బయటపడ్డాయి. విజయవాడలో మేమంతా సిద్ధం బస్సుయాత్ర రూట్‌లో ఉన్న అజిత్‌సింగ్‌నగర్ డాబాకొట్ల సెంటర్ సమీపంలో నిందితుడు వేముల సతీష్ తన స్నేహితులతో ఆ రోజు సాయంత్రం సమావేశం అయ్యాడు. నిందితుడు రాయిని గురి చూసి విసిరి లక్ష్యం ఛేదించడంలో దిట్ట కావడంతో కుట్రదారులు ఇతన్ని ఎంచుకున్నారు. బస్సుయాత్రకు ముందే రాయితో దాడి చేయాలని ప్లాన్ చేశారు. దాడి చేస్తే భారీ మొత్తంలో డబ్బులు ఇస్తామని నిందితుడిని ఏ2గా భావిస్తున్న వ్యక్తి మభ్యపెట్టాడు. అయితే బస్సు యాత్ర జరిగే రోజు సంఘటన ప్రాంతానికి చేరుకున్న నిందితుడు తొలుత ముఖ్యమంత్రిపై రాయి దాడి చేసేందుకు భయపడ్డాడు. సీఎం బస్సుయాత్రను చూసిన నిందితుడు పోలీసులు చుట్టూ ఉంటారు..జనాలు గుంపులుగా భారీ సంఖ్యలో ఉంటారు.. రాయి దాడి చేస్తే తాను పట్టుబడి పోతానని భయపడుతూ ఏ2 కు చెప్పాడు. అయితే కరెంటు ఉండదు, రాయితో దాడి చేసింది ఎవరో గుర్తు పట్టలేరని, దాడి చేసిన వెంటనే పారిపోవచ్చని, భయపడాల్సిన పని లేదని ఏ2 అతనికి అభయం ఇచ్చాడు. దీనికితోడు అతడు ఇచ్చిన డబ్బు నిందితుడిని సీఎంపై రాయి దాడి చేసేలా పురిగొల్పింది.

దాడి చేసిన వెంటనే నిందితుడు తన స్నేహితునికి ఫోన్‌లో సమాచారం ఇచ్చాడు, రాత్రి 11 గంటల సమయంలో నిందితుడు తన స్నేహితులతో కలిసి బర్త్‌డే పార్టీ చేసుకున్నాడు. సతీష్ దాడి చేశాడని ఏ2గా అనుమానిస్తున్న వ్యక్తికి తెలుసు. దీంతో అతడు నిందితుడు వేముల సతీష్ తల్లిదండ్రులను వెంటబెట్టుకుని సెంట్రల్ టీడీపీ అభ్యర్థి బొండా ఉమా వద్దకు తీసుకెళ్లాడు. రాయితో దాడి చేసిన విషయం బొండా ఉమాకు చెప్పారు. దాడి విషయం తనకు తెలిసిన వెంటనే బాధ్యత గల నాయకుడు అయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. అలా చేయకుండా నిందితుడు, కుట్రదారుడు అతని సన్నిహితులే కావడం, దాంతో పాటు తన పాత్ర ఎక్కడ బయట పడుతుందోనని, మీకు ఏమికాదులే, ఎవరికీ చెప్పకుండా సైలెంట్‌గా ఉండండి, నేను చూసుకుంటానని అభయం ఇచ్చాడు. బొండా స్కెచ్, నిందితుడికి అభయం ఇచ్చిన విషయం కాలనీలో అందరినోటా హాట్ టాపిక్‌గా మారింది. దాడికి పాల్పడిన విషయంపై క్లారిటీ ఉన్న బొండా ఉమా కేసును తప్పుదోవ పట్టించేందుకు రకరకాల యత్నాలు చేశాడు. చివరకు పోలీసులు, అధికారులపైనే బెదిరింపులకు తెగబడ్డాడు. ఇవన్నీ అతనిపై తీవ్ర అనుమానాలకు దారితీస్తున్నాయి. రాయి దాడి మూలాలన్నీ అతని వైపే చూపెడుతున్నాయి. పోలీసులు ఈ కేసుకు సంబంధించి శాస్త్రీయంగా ఆధారాలు సేకరించేందుకు లోతైన దర్యాప్తు చేస్తున్నారు. కొంతమంది టీడీపీ నేతలు కేసును తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతూ విచారణలో జోక్యం చేసుకుంటున్నారని, వీరి జోక్యంపైన సంబంధిత కోర్టుకు ఫిర్యాదు చేస్తామని పోలీసులు తెలిపారు.

వైఎస్సార్ సీపీలో భారీ చేరికలు



పార్టీలో చేరిన యువకులకు కండువా కప్పి ఆహ్వానించిన ఆసిఫ్



వైఎస్సార్ సీపీలో చేరిన సీపీఎం నాయకులతో గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి వంశీ

భవానీపురం(విజయవాడపశ్చిమ): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు పేదవారి జీవితాల్లో వెలుగులు నింపుతుండటంతో పలువురు ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని వైఎస్సార్ సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 41వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ ఇర్ఫాన్ సారథ్యంలో షేక్ గౌస్, దావూద్, జీఎంసీ బాబా ఆధ్వర్యంలో పలువురు ముస్లిం మైనార్టీ యువకులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గొల్లపూడి బైపాస్ రోడ్ పక్కన ఉన్న వైఎస్సార్ సీపీ పశ్చిమ ఎన్నికల ప్రధాన కార్యాలయానికి ఆదివారం రాత్రి వచ్చిన పలువురు మైనార్టీ యువకులకు ఆసిఫ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో పఠాన్ అమీరుల్లా, షేక్ ఇర్ఫాన్, షేక్ అమీద్, రియాజ్, అమీనుద్దీన్, బాజాన్, ఇషాక్, సయ్యద్ సర్దార్, నిజాం, హుస్సేన్ ఖదరి, షేక్ ఇమ్రాన్, ఖాజా, హుస్సేన్, మతిన్, షకీల్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లిం మైనార్టీలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. మైనార్టీలకు చంద్రబాబు చేసిందేమీ లేదని, తన మంత్రివర్గంలో ఒక్క ముస్లింకు కూడా స్థానం లేకుండా చేసి మైనార్టీల ద్రోహిగా మిగిలిపోయారన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలని, తద్వారా జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు.

వైఎస్సార్ సీపీలో చేరిన సీపీఎం, కేవీపీఎస్ నాయకులు

హనుమాన్‌జంక్షన్ రూరల్: ప్రజాప్రతినిధిగా నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయటంతో పాటుగా, ఆపన్నులకు సొంత సొమ్ముతో నిస్వార్థంగా సాయం అందిస్తున్న ప్రజా నాయకుడు డాక్టర్ వల్లభనేని వంశీ మరోసారి గన్నవరం ఎమ్మెల్యేగా గెలుపొందటం ఖాయమని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కొత్తూరి రంగారావు అన్నారు. గన్నవరం మండలం దావాజీగూడెంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీ, వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ గోసుల శివ భరత్‌రెడ్డి సమక్షంలో కులవివక్ష పోరాట సమితి (కేవీపీఎస్) జిల్లా కార్యదర్శి కొత్తూరి రంగారావు పార్టీలో చేరారు. ఆయనతో పాటు బాపులపాడు మండలం పెరికీడుకు చెందిన పలువురు సీపీఎం, కేవీపీఎస్, రైతు సంఘాల నాయకులు వైఎస్సార్ సీపీలో చేరారు. వీరందరికీ డాక్టర్ వల్లభనేని వంశీ కండువా కప్పి సాదరంగా వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానించారు. ప్రస్తుత ఎన్నికల్లో వంశీ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని రంగారావు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో సీపీఎం నాయకులు వెలగపల్లి రంగారావు, బట్టు ఇమ్మానియేలు, కొత్తూరు ప్రసాద్ తదితరులు ఉన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి వెలగపల్లి ప్రదీప్, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు యర్రంశెట్టి వెంకట రామాంజనేయులు, మాజీ ఉప సర్పంచ్ పందు నాగార్జున, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రత్తిపాటి జోగేశ్వరరావు, పార్టీ నాయకులు నక్కా బాబు పాల్గొన్నారు.

● మంత్రి జోగి రమేష్ వినూత్న ప్రచారం



ఉయ్యూరులో ప్రచారంలో భాగంగా ఇస్త్రీ చేస్తున్న మంత్రి జోగి రమేష్

ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ వినూత్న రీతిన వ్యవహరిస్తూ ఓటర్లను ఆకర్షిస్తున్నారు. కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గంలోని ఉయ్యూరు పట్టణంతో పాటుగా నియోజకవర్గంలోని పలు చోట్ల వృత్తిదారులు, వ్యాపారులు, కార్మికులు, కర్షకులతో మమేకమవుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఇస్త్రీ చేస్తూ.. ఆటో నడుపుతూ ఇలా జోగి చేపడుతున్న వినూత్న ప్రచారానికి అన్ని వర్గాల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది.

– ఉయ్యూరు

చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టమైన నిఘా

- నగదు, మద్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు



ప్రకాశం బ్యారేజీ వద్ద చెక్ పోస్టు సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): జిల్లాలో మద్యం, నగదు తదితరాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టమైన నిఘా కొనసాగుతోందని కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. ప్రకాశం బ్యారేజ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును ఆదివారం కలెక్టర్ ఢిల్లీరావు అకస్మాత్తుగా తనిఖీ చేశారు. వాహనాల తనిఖీ ప్రక్రియను పరిశీలించారు. చెక్‌పోస్టు వద్ద కార్యకలాపాలను పరిశీలించి, పటిష్ఠ నిఘాకు అనుసరిస్తున్న వ్యూహాలపై సమీక్షించారు. చెక్‌పోస్టు వద్ద అనుసరించాల్సిన వ్యూహాలను సిబ్బందికి తెలియజేశారు. వేసవి నేపథ్యంలో చెక్‌పోస్టు అధికారులు, సిబ్బందికి చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గరికపాడు, జొన్నలగడ్డ, ముక్త్యాల, గంద్రాయి, గంగినేనిపాలెం అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులతో పాటు అంతర జిల్లా, జిల్లా లోపల ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద పటిష్ఠ నిఘా ఉన్నట్లు తెలిపారు. చెక్‌పోస్టుల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తామని, లోపాలు ఏవైనా ఉంటే వెంటనే చక్కదిద్దుతున్నట్లు వెల్లడించారు. నగదు, మద్యం, మత్తు పదార్థాలు, విలువైన వస్తువుల అక్రమ రవాణాపై ప్రత్యేకంగా దృష్టి సారించడం జరిగిందన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. పోలీస్, ఎక్సైజ్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) సిబ్బందితో పాటు కేంద్ర బలగాలను కూడా మోహరించినట్లు వివరించారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్ఠంగా అమలుచేస్తున్నామన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు సమర్థంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఈఎస్ఎంఎస్)ను కూడా పకడ్బందీగా అమలుచేస్తున్నామన్నారు. ఇప్పటివరకు రూ.3.25 కోట్ల నగదు, రూ.30.67 లక్షల విలువైన 5,999 లీటర్ల మద్యం, రూ.7.35 లక్షల విలువైన మత్తు పదార్థాలు, రూ.2.32 కోట్ల విలువైన దాదాపు ఎనిమిది కిలోల విలువైన లోహాలు తదితరాలతో మొత్తం రూ.6.53 కోట్ల విలువైన సీజర్లు జరిగినట్లు కలెక్టర్ ఢిల్లీరావు వివరించారు.

దుర్గమ్మ సన్నిధిలో భక్తుల రద్దీ

పెద్ద ఎత్తున తరలివచ్చిన నూతన వధూవరులు



నూతన వధూవరులకు ఆశీర్వచనం ఇస్తున్న అర్చకులు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే అన్ని క్యూలైన్లు భక్తులతో కిటకిటలాడాయి. మరో వైపున దుర్గా మల్లేశ్వర స్వామికి నిర్వహించిన ఖడ్గమాలార్చాన, లక్ష కుంకుమార్చన, శాంతి కల్యాణం, శ్రీచక్రనవార్చన, ఛండీహోమంలో ఉభయదాతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉదయం 7 గంటల నుంచి అన్ని క్యూలైన్లలో రద్దీ కనిపించగా, మధ్యాహ్నం 1 గంట తర్వాత సాధారణ పరిస్థితి కనిపించింది. సాయంత్రం ఆరు గంటల తర్వాత రద్దీ మళ్లీ పెరిగింది. సాయంత్రం ఆరు గంటలకు అమ్మవారి పంచహారతుల సేవ, పల్లకీ సేవలోనూ పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

సూర్యోపాసన సేవ..

లోక సంరక్షణార్థం, సర్వ మానవాళికి సంపూర్ణ ఆరోగ్యాన్ని కాంక్షిస్తూ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో ఆదివారం సూర్యోపాసన సేవ నిర్వహించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని మహా మండపం వద్ద ఆలయ అర్చకులు సూర్య భగవానుడి చిత్రపటానికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పలువురు ఉభయదాతలు, భక్తులు సేవలో పాల్గొన్నారు. సేవలో పాల్గొన్న భక్తులకు ఆలయ అర్చకులు ప్రసాదాలను అందచేసి, ప్రత్యేక క్యూలైన్ మార్గం ద్వారా అమ్మవారి దర్శనానికి అనుమతించారు.

దర్శనానికి నూతన వధూవరులు..

సుముహూర్తం వేళ ఒక్కటైన పలువురు నూతన వధూవరులు దుర్గమ్మను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వీరికి ఉచితంగా అంతరాలయ దర్శనం, వేద ఆశీర్వచనం అందజేశారు. నూతన వధూవరులతో ఆలయ ప్రాంగణం సందడిగా కనిపించింది.

విద్యార్థి ఆత్మహత్యాయత్నం నివారించిన ఎస్ఐ

- కుమారుడి ప్రాణాలు కాపాడిన ఎస్ఐకు తల్లిదండ్రుల కృతజ్ఞతలు
- ఎస్ఐను అభినందించిన జిల్లా ఎస్పీ అస్మీ

గుడ్లవల్లేరు: కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలానికి చెందిన విద్యార్థి ప్రాణాలు కాపాడిన గుడ్లవల్లేరు ఎస్ఐ జి.సత్యనారాయణను జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మీ అభినందించారు. పోలీసులు చెప్పిన వివరాల మేరకు మండలంలోని లంకాదొడ్డికి చెందిన యువకుడు మచిలీపట్నంలో డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. అతను కళాశాలకు కొద్ది రోజులుగా గైర్హాజరు అవుతున్నాడు. ఆ మేరకు ఉపాధ్యాయులు ఫోన్ ద్వారా అతని తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. కుమారుని ప్రవర్తన పట్ల ఆందోళన చెందిన తల్లిదండ్రులు అతను శనివారం రాత్రి ఇంటికి వచ్చాక మందలించారు. మనస్తాపానికి గురైన ఆ యువకుడు బయటకు వెళ్లిపోయి తన ఫోన్ నుంచి తన తల్లిదండ్రులకు ఫోన్ చేసి ఇక తాను బతకనని చెప్పి ఫోన్ పెట్టేశాడు. ఆ మాట విన్న తల్లిదండ్రులు ఆందోళన పడుతూ స్థానిక ఎస్ఐ సత్యనారాయణకు సమాచారం అందించారు. ఆయన గుడివాడ డీఎస్పీ శ్రీకాంత్‌కు వెంటనే చెప్పారు. ఆయన ఆదేశాల మేరకు ఎస్ఐ ఆ విద్యార్థి ఫోన్ లొకేషన్‌ను గుర్తించి తన సిబ్బందితో కలిసి వెంటనే ఆగమేఘాలపై అక్కడకు వెళ్లారు. ట్రైన్ మరికొద్ది క్షణాల్లో రానుండగా రైల్వే ట్రాక్‌పై పడుకుని ఉన్న విద్యార్థిని పక్కకు లాగి రక్షించారు. రెప్పపాటులో నూరేళ్ల జీవితాన్ని కోల్పోయే ఆ విద్యార్థిని కాపాడి సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. తమ కుమారుడి నూరేళ్ల జీవితాన్ని కాపాడారని తల్లిదండ్రులు ఎస్ఐకు కృతజ్ఞతలు తెలిపారు. ఇది తెలుసుకున్న జిల్లా ఎస్పీ ఫోన్ ద్వారా ఎస్ఐ సత్యనారాయణను అభినందించారు.

దూర విద్యలో ఇగ్నో ఆధునిక కోర్సులు



గుంటూరు ఎడ్యుకేషన్: దూర విద్యా విధానంలో ఇగ్నో ఆధునిక కోర్సులు ప్రవేశపెట్టిందని ప్రాంతీయ కేంద్ర ఉప సంచాలకులు కె. సుమలత తెలిపారు. ఆదివారం పట్టాభిపురంలోని టీజేపీఎస్ కళాశాల ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయ (ఇగ్నో) అధ్యయన కేంద్రంలో నూతన విద్యాకోర్సులపై ఇండక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సుమలత మాట్లాడుతూ టీజేపీఎస్ కళాశాలలో 1987 నుంచి అధ్యయన కేంద్రం కొనసాగుతోందన్నారు. దేశ వ్యాప్తంగా 500 కేంద్రాలు, 58 కోర్సులతో దూర విద్యా విధానంలో ఇగ్నో అగ్రస్థానంలో నిలిచిందని తెలిపారు. విద్యార్థుల ప్రయోజనార్థం విజయవాడలోని ఇగ్నో ప్రాంతీయ కేంద్రం ఏర్పాటు చేసిన యూట్యూబ్ ఛానల్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇగ్నో కోర్సుల్లో ప్రవేశాలు, ఫీజుల చెల్లింపు, పేపర్ల ఎంపిక, అధ్యయన కేంద్ర సమయాలు, కౌన్సిలర్ల పాత్రపై అధ్యయన కేంద్ర సమన్వయకర్త ఏ. భాను మురళీధర్ వివరించారు. కార్యక్రమంలో ఇగ్నో సీనియర్ కౌన్సిలర్ బీవీహెచ్‌కే కామేశ్వరశాస్త్రి, ఎంఎస్ నారాయణ, డాక్టర్ కె. కొండయ్య,కళాశాల ప్రిన్సిపాల్ ఏబీపీ మనోహర్, కరస్పాండెంట్ కేవీ బ్రహ్మం, అధ్యాపకులు డాక్టర్ పి. దేవేంద్రగుప్తా, పి. నాగమణి, విద్యార్థులు పాల్గొన్నారు.

కంకిపాడు డొంకలో ఇరువర్గాల కొట్లాట



కొట్లాటలో గాయపడ్డ యువకులు

- ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలు
- గంజాయి బ్యాచ్‌గా అనుమానం



కంకిపాడు: కంకిపాడు పట్టణంలోని బైపాస్ సమీపంలో గల డొంక రోడ్డులో రెండు వర్గాలకు చెందిన యువకుల మధ్య కొట్లాట జరిగింది. ఈ కొట్లాటలో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఆదివారం జరిగిన ఈ ఘటన వివరాల్లోకి వెళితే... ఉయ్యూరు, గోసాల గ్రామానికి చెందిన యువకులు రెండు వర్గాలుగా ఏర్పడి కంకిపాడు బైపాస్ సమీపంలోని డొంక ప్రాంతానికి చేరుకున్నారు. రెండు వర్గాల మధ్య వాగ్వాదం తీవ్ర ఘర్షణకు దారితీసింది. ఖాళీ ప్రదేశాల్లో ఉన్న రాళ్లు, బీరు బాటిళ్లతో ఒక వర్గంపై మరో వర్గం రువ్వుకుంది. దీంతో రెండు వర్గాలకు చెందిన పలువురు యువకులకు గాయాలయ్యాయి. ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులు వైద్యం నిమిత్తం విజయవాడ ఆసుపత్రులకు వెళ్లినట్లు సమాచారం. ఘర్షణలో పాల్పడ్డ వారిలో గంజాయి బ్యాచ్ కూడా ఉన్నట్లు తెలిసింది. ఓ అమ్మాయి విషయంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తినట్లుగా సమాచారం. ఈ విషయమై ఎస్ఐ సందీప్‌ను వివరణ కోరగా, ఉయ్యూరు, గోసాల గ్రామానికి చెందిన కొందరు యువకులు ఘర్షణ పడటం వాస్తవమేనన్నారు. ఓ యువతి వ్యవహారంలో వీరంతా కొట్లాటకు దిగినట్లు ప్రాథమిక సమాచారం. ఆసుపత్రి వర్గాల నుంచి సమాచారం రాగానే పూర్తి వివరాలు సేకరించి, దర్యాప్తు వేగంగా పూర్తిచేస్తామని వివరించారు.

క్లుప్తంగా

అవినాష్‌ను అఖండ మెజార్టీతో గెలిపించండి



పటమట(విజయవాడతూర్పు): తూర్పు నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలను చేరేలా కృషి చేసిన దేవినేని అవినాష్‌ను సార్వత్రిక ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కుటుంబ సభ్యులు ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్, విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ (నాని)ను ప్రజలు గెలిపిస్తే నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తారని దేవినేని సుధీర, క్రాంతి తెలిపారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా 4వ డివిజన్, భారతినగర్ ప్రాంతాల్లో దేవినేని సుధీర, 13వ డివిజన్ జె.డి నగర్ ప్రాంతంలో దేవినేని క్రాంతి వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలిసి గడప గడపకు పర్యటించారు. ఫ్యాన్ గుర్తుకు రెండ్లు ఓట్లు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో 4వ డివిజన్ ఇన్‌చార్జ్ గల్లా రవి, 13వ డివిజన్ ఇన్‌చార్జ్ రమాయణపు శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కళాకారులు సాంస్కృతిక రాయబారులు



విజయవాడకల్చరల్: కళాకారులు సాంస్కృతిక రాయబారులని శాతవాహన కళాశాల కరస్పాండెంట్ నిడుమోలు రమా సత్యనారాయణ అన్నారు. స్వరార్చన సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని కౌతా పూర్ణానందం కళావేదిక మీద ఆదివారం నూతన తెలుగు సంవత్సరం, శ్రీరామనవమి సందర్భంగా సినీ సంగీత విభావరి, వివిధ రంగాలకు చెందిన వారికి ఆత్మీయ సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమా సత్యనారాయణ మాట్లాడుతూ కళాకారులకు ప్రపంచ వ్యాప్త గుర్తింపు ఉంటుందన్నారు. దేశ సాంస్కృతిక వైభవంలో వారు భాగస్వాములని తెలిపారు. సావిత్రి కళాపీఠం వ్యవస్థాపకురాలు పరచూరి విజయలక్ష్మి మాట్లాడుతూ సాంస్కృతిక సంస్థలు ప్రజాసేవలో పాల్గొనాలని సూచించారు. స్వరార్చన నిర్వాహకుడు యూవీ రత్నం సంస్థ లక్ష్యాలను వివరించారు. అనంతరం పరచూరి విజయలక్ష్మి, నిడుమోలు రమా సత్యనారాయణను నిర్వాహకులు ఆత్మీయంగా సత్కరించారు. నగరానికి చెందిన పలువురు గాయనీ గాయకులు పలు తెలుగు, హిందీ చిత్ర గీతాలను ఆలపించారు.

డాక్టర్ టీఎస్ రవికిరణ్‌కు భారత్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్సీ అవార్డు



మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): విద్యా రంగంలో సేవలు అందిస్తున్నందుకు గాను భారత్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్సీ అవార్డును అందుకోవడం చాలా సంతోషంగా ఉందని పీబీ.సిద్ధార్థ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ టీఎస్ రవికిరణ్ చెప్పారు. బ్రెయిన్ ఓ విజన్ సొల్యూషన్స్ అనే సంస్థ విద్యా రంగంలో విశేష సేవలు అందించిన వారికి ప్రతి ఏడాది అవార్డులను అందిస్తుందని రవికిరణ్ తెలిపారు. ఆదివారం సాయంత్రం విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ ఆవరణలో డాక్టర్ వైఎస్ మూర్తి ఆడిటోరియంలో ఈ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారని తెలిపారు. ఆలిండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (న్యూఢిల్లీ) చీఫ్ కో–ఆర్డినేటింగ్ ఆఫీసర్ డాక్టర్ బుద్దా చంద్రశేఖర్, బ్రెయిన్ ఓ విజన్ సొల్యూషన్స్ సీఈవో డాక్టర్ గణేష్ నాగ్ ఈ అవార్డును తనకు అందచేశారని పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల్లో విద్యా రంగంలో విశేష సేవలు అందిస్తున్న అధ్యాపకులు, ప్రొఫెసర్స్, అసిస్టెంట్స్ ప్రొఫెసర్స్‌లకు ఈ అవార్డులను అందుకున్నారని చెప్పారు.

అలరించిన కూచిపూడి నృత్యాలు

విజయవాడకల్చరల్: అభినయ నృత్యాలయం ఆధ్వర్యంలో శ్రీరామనవమి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సత్యనారాయణపురం సీతారామ కల్యాణ వేదికపై ఆదివారం చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు అలరించాయి. నాట్యాచారిణి కృష్ణగౌతమి ఆధ్వర్యంలో చిన్నారులు హిమజ, జ్యోత్నిక, హర్షిత, వర్షిణి, రమ్యలు కూచిపూడి సంప్రదాయంలో మహా గణపతింతో ప్రారంభించి వినాయక కౌతం, రామదాసు కీర్తన, పలుకే బంగారమాయనా, అన్నమయ్య సంకీర్తన తందనానా ఆహి, ధేంతలూరే, సిరినవుల వాడే కీర్తనలకు నృత్యాలను అభినయించారు. కృష్ణగౌతమి మాట్లాడుతూ కూచిపూడి నృత్య సంప్రదాయ రీతులను పరిరక్షించుకోవాలని కోరారు.

తూర్పు సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ప్రణాళిక

- ప్రజలకు భరోసా ఇస్తూ తూర్పు నియోజకవర్గ మ్యానిఫెస్టో రూపకల్పన
- రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి దిశగా ప్రణాళిక రూపకల్పన
- మౌలిక సదుపాయాల కల్పనకు కృషి
- ఇప్పటికే నాలుగున్నరేళ్లలో రూ.650 కోట్లుతో అభివృద్ధి



తూర్పు నియోజకవర్గ మ్యానిఫెస్టో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న డెప్యూటీ మేయర్ దుర్గ, నాయకులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): దమ్మున్న నాయకుడు ఉంటే అభివృద్ధి ఎలా చేయవచ్చునో నాలుగున్నరేళ్లలో తూర్పు నియోజకవర్గంలో చేసి చూపించారు. ఎన్నడూ లేని విధంగా రూ.650 కోట్లుతో అభివృద్ధి చేశారు. రూ.150 కోట్లుతో కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించారు. నియోజకవర్గంలో ప్రతి గడపకు మూడు సార్లు పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అలా ప్రజల విన్నపాల మేరకు రానున్న రోజుల్లో వాటిని పరిష్కరించేలా మ్యానిఫెస్టోను రూపకల్పన చేశారు. దానిని గుణదలలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గ కార్పొరేటర్లతో కలిసి డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ ఆవిష్కరించారు. విజయవాడ తూర్పు అవినాష్‌తోనే మార్పు అంటూ నియోజకవర్గ సమగ్రాభివృద్ధి నా బాధ్యత అనేలా మేనిఫెస్టో ఉంది.

రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి

తూర్పులో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని, రానున్న రోజుల్లో మరింత చేసేలా మ్యానిఫెస్టోను విడుదల చేసినట్లు డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ తెలిపారు. కొండ ప్రాంతాల్లో వాటర్ ట్యాంక్‌లు, మెట్లు, డ్రైనేజ్ సమస్యలు పరిష్కరించామని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామని పేర్కొన్నారు. దోబీఖానాలు, పార్కులు అభివృద్ధి చేశామన్నారు. పోలీస్ కాలనీ స్థలాలు ల్యాండ్ సీలింగ్ నుంచి తొలగించామని, రివర్ ఫ్రంట్ వ్యూ ఏర్పాటు, ఇలా అనేక పనులు చేశామన్నారు. రానున్న ఎన్నికల్లో తూర్పు నుంచి దేవినేని అవినాష్, పార్లమెంటు సభ్యునిగా కేశినేని శ్రీనివాస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అంబడిపూడి నిర్మలకుమారి, భీమిశెట్టి ప్రవల్లిక, మెరకనపల్లి మాధురి, రెహానా నాహీద్, కలపాల అంబేడ్కర్, వియ్యపు అమర్నాథ్, తంగిరాల రామిరెడ్డి, గల్లా రవి, ఎండీ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

మ్యానిఫెస్టో ఇదే...

- అన్ని డివిజన్‌లలో ఇళ్ల పట్టాల సమస్యను పరిష్కరించడంతో పాటు, క్రమబద్ధీకరించి రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పిస్తామన్నారు.
- కొండ ప్రాంతాల్లో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని, డ్రైనేజీ మంచినీటి సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు.
- అన్ని డివిజన్‌లలో రోడ్లు, యూజీడీ, సైడు డ్రెయిన్లు, మంచి నీటి సౌకర్యం మెరుగుపరుస్తామని, అవసరమైన చోట్ల కొత్త పైప్‌లైన్‌ను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.
- కార్మికనగర్‌లో లైబ్రరీ అభివృద్ధి, యారం వారి వీధిలో అంబేడ్కర్ భవన్ అభివృద్ధి చేస్తామన్నారు.
- మూడో డివిజన్‌లోని పంటకాలువ సమస్యకు పరిష్కారం, రజకుల చెరువు పరిధిలో ఇళ్ల పట్టాల సమస్య పరిష్కారం, మంచి నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.
- నాలుగో డివిజన్లో కాలనీల అభివృద్ధి, రోడ్లు, పార్కులు అభివృద్ధి చేస్తామన్నారు.
- ఐదో డివిజన్ క్రీస్తురాజుపురం కొండపైన మంచినీటి ట్యాంకు నిర్మాణం.
- 8వ డివిజన్ ఇబ్రాయేల్‌పేటలో విద్యుత్ సమస్యను పరిష్కరిస్తాం.
- 9వ డివిజన్‌లో కొత్తగా కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేస్తామని పేర్కొన్నారు.
- 11వ డివిజన్‌లో డ్వాక్రా మహిళల సమావేశాల కోసం గది ఏర్పాటు, ఏపీఐఐసీ కాలనీలో నీరు నిల్వకుండా చర్యలు.
- 13వ డివిజన్ జిమ్ ఏర్పాటుకు కృషి చేస్తాం.
- 14వ డివిజన్ దర్శిపేట చేపల మార్కెట్ వద్ద కొత్త స్టోమ్ వాటర్ డ్రెయిన్స్ కట్టిస్తాము.
- 15వ డివిజన్‌లో కొత్తగా హైస్కూల్ ఏర్పాటుకు కృషి చేస్తాం. దేవుడి మాన్యంలో వెంకటేశ్వర స్వామి గుడి, కళ్యాణ మండపం కట్టిస్తాము.
- 17వ డివిజన్ ఉర్దూస్కూల్ ఏర్పాటుకు కృషి చేస్తాం.
- 18వ డివిజన్ రాణిగారితోట వద్ద అండర్‌పాస్ ఏర్పాటుకు కృషి చేస్తాం.
- 19వ డివిజన్ ఫకీరుగూడెంలో డ్వాక్రా మీటింగ్ కోసం రూమ్ ఏర్పాటు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేస్తాం.
- 20వ డివిజన్‌లో ఉన్న ఎలిమెంటరీ స్కూల్‌కు నూతన భవన నిర్మాణం చేస్తాం, అమెరికన్ ఆస్పత్రి వద్ద అండర్‌పాస్ వేయించి రెండో వంతెన కట్టిస్తాం, కరకట్ట ప్రాంతంలో అవుట్‌ఫాల్ డ్రెయిన్స్ పునరుద్ధరిస్తాం.
- 21వ డివిజన్‌లో కళ్యాణ మండపం నిర్మాణం చేస్తాం.
- 22వ డివిజన్ దోభీఖానాలో రజకుల కోసం షెడ్ నిర్మాణం చేస్తాం.

24న దేవినేని అవినాష్ నామినేషన్

- రామలింగేశ్వరనగర్ పడవల రేవు నుంచి ర్యాలీ
- పెద్ద ఎత్తున ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపు



దేవినేని అవినాష్

లబ్బీపేట(విజయవాడతూర్పు): విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా దేవినేని అవినాష్ ఈ నెల 24న నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఆ రోజు ఉదయం 8 గంటలకు రామలింగేశ్వరనగర్ పడవుల రేవు వద్ద ర్యాలీ ప్రారంభమవుతుంది. అక్కడి నుంచి స్క్రూబ్రిడ్జి, బాలాజీనగర్, రాణిగారితోట వరకూ కొనసాగి, అక్కడ జాతీయ రహదారిపైకి వెళ్లి, తిరిగి కృష్ణలంక ఎమ్ హోటల్ వద్ద ఫీడర్‌రోడ్డులోకి వెళతారు. అక్కడి నుంచి ఫీడర్ రోడ్డులో డీసీఎం హోటల్ వరకూ ర్యాలీ కొనసాగనుంది. ర్యాలీకి తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలను ఉద్దేశించి దేవినేని అవినాష్ మాట్లాడిన అనంతరం నామినేషన్ దాఖలు చేసేందుకు సబ్ కలెక్టర్ కార్యాలయానికి వెళతారు. ఈ నామినేషన్ ర్యాలీకి విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కొరివి చైతన్య (వర) పిలుపునిచ్చారు.

ఏపీఐఐసీ కాలనీలో మౌలిక సదుపాయాలకు పెద్దపీట

తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్

ఆటోనగర్(విజయవాడతూర్పు): అంతర్గత రోడ్లు.. రైతుబజారు మార్కెట్... కల్వర్టు.. నాడు–నేడు కింద అదనపు తరగతి గదుల నిర్మాణం... కాలనీవాసులు ఆరోగ్యకరంగా ఉండేందుకు గాను ప్రాథమిక ఆరోగ్యకేంద్రం... మసీదుకు విలువైన స్థలాన్ని కేటాయించడం ..ఇలా చెప్పుకుంటూ పోతే అభివృద్ధి విషయంలో చాలా పనులు చేశామని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ అన్నారు. ఆదివారం 4వ డివిజన్ పరిధిలోని ఏపీఐఐసీ కాలనీలో స్థానికులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమం అబ్దుల్ రషీద్ అధ్యక్షతన నిర్వహించారు. ఎండను సైతం లెక్కచేయకుండా మహిళలు, కార్యకర్తలతో పాటు కాలనీ వాసులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అవినాష్‌కు మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దేవినేని అవినాష్ మాట్లాడుతూ విజయవాడ తూర్పు నియోజవర్గంలోని ఏపీఐఐసీకాలనీలో మౌలిక వసతుల కల్పన విషయంలో రాజీ లేకుండా నిధులు వెచ్చించి అభివృద్ధి చేసినట్లు చెప్పారు. రూ. 4 కోట్లకుపైగా ఖర్చు చేసి పనులు చేసినట్లు చెప్పారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కాలనీ ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఇంకా రెండు పనులు మిగిలి ఉన్నాయన్నారు. త్వరలో వీటిని చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎన్నికల్లో తనకు ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ (నాని)లకు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

గత పదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న గద్దె తూర్పులో ఒక్క పైసా అభివృద్ధి చేయలేదన్నారు. తన వయస్సు మూడు పదులైనా... ఏపదవి లేకపోయినా తూర్పు నియోజకవర్గ అభివృద్ధికి వందల కోట్లు తీసుకొచ్చి అభివృద్ధి చేసినట్లు చెప్పారు. గతంలో వర్షం వస్తే కనీసం నాలుగు రోజుల పాటు కాలనీలో నీరు నిల్వచేరి తీవ్ర అవస్థలు పద్దారని తెలిపారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వర్షం వచ్చిన ప్రతిసారీ నాలుగు డీజిల్ ఇంజన్‌ల ద్వారా వర్షపు నీటిని కేవలం గంటలో తోడేసిన ఘటనలు కోకొల్లలు ఉన్నాయన్నారు. 10 సంవత్సరాల పాటు ఎమ్మెల్యేగా గద్దె రామ్మోహన్ ఈ కాలనీ పరిస్థితి గురించి పట్టించుకోలేదని విమర్శించారు. కనీసం ఇటువైపు తొంగిచూడలేదని దుయ్యబట్టారు. గద్దె అధికారంలో ఉన్నప్పుడు ప్రజలు ఆయనకు కనపడలేదన్నారు. ఒక్క పనికూడా చేయకుండా ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయక పోగా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. ఎన్నికలు వచ్చాయని ప్రజల దగ్గరకు వచ్చి అభివృద్ధి చేస్తానని మరొక సారి నమ్మించి మోసం చేయడానికి కుయుక్తులు పన్నుతున్నారన్నారు. ప్రజలు గద్దె మాటలు వినే పరిస్థితిలో లేరన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మునునూరు సుబ్బారావు, జమ్ముల ప్రసాద్, షౌకత్, మహమ్మద్ ఖాశీం (అబ్బు), త్రిపురనేని చందు, జాన్‌పాడ్, రాజారావు, సత్యనారాయణ, కొండలరావు, జానీ, బాబ్జి, రాము, రమణ, దేవినేని సాంబశివరావు, రాజ్యం, రమణ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే అభివృద్ధి

తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్



రామలింగేశ్వరనగర్‌లో ప్రచారం చేస్తున్న అవినాష్

ఆటోనగర్(విజయవాడతూర్పు): రామలింగేశ్వరనగర్ పుట్టరోడ్డులోని పలు ప్రాంతాల్లో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన లభించింది. వైఎస్సార్ సీపీ విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్, డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గతో పాటు నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా పర్యటించారు. ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ఏ వీధికి వెళ్లినా నీవెంటే మేమంతా ఉంటామని అవినాష్‌కు మద్దతు తెలిపారు. తమ డివిజన్ అభివృద్ధికి బంగారు బాటలు వేసిన అవినాష్‌కు అండగా ఉంటామని చెప్పారు. ఈ సందర్భంగా దేవినేని అవినాష్ మాట్లాడుతూ 15వ డివిజన్‌లో రూ.33 కోట్లుతో అభివృద్ధి పనులు చేసినట్టు చెప్పారు. అంతకు ముందు పుట్టరోడ్డు వద్ద నాగేంద్రస్వామికి అవినాష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ 15వ డివిజన్‌లో రోడ్లు, డ్రెయినేజీ, క్రైస్తవుల శ్మశాన వాటిక అభివృద్ధితో పాటు ఎస్‌టీపీ ప్లాంట్, రోడ్ల నిర్మాణం, పాఠశాలకు స్థలాన్ని కేటాయించామని పేర్కొన్నారు. భవిష్యత్‌లో మరింతగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. 15వ డివిజన్‌లో రూ.65 కోట్లకు పైగా నగదు అర్హులైన పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇంత పెద్ద మొత్తంలో ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. డివిజన్ ప్రజలకు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ గుదిబండగా మారారని విమర్శించారు. దత్తత తీసుకున్న డివిజన్ ప్రస్తుత 15 వ డివిజన్‌ను గాలికి వదిలేశారని ధ్వజమెత్తారు. అబద్ధాలు.. అసత్యాలు చెప్పడం మినహా ప్రజలకు ఒనగూరిందేమీలేదన్నారు. కృష్ణానది కరకట్ట వాసులకు వరద ముప్పు నివారణకు రిటైనింగ్‌వాల్ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నిర్మిస్తే ... దానిని టీడీపీ వారు నిర్మించారని అబద్ధపు ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో మాజీ డెప్యూటీ మేయర్ ఆళ్ల చెల్లారావు, డివిజన్ అధ్యక్షులు వెంకటరెడ్డి, బాలాజీ, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న ఆర్‌ఆర్‌ఆర్ ఎగ్జిబిషన్



ఎగ్జిబిషన్ ముఖద్వార చిత్రాలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): వేసవిని పురస్కరించుకుని బృందావనకాలనీ వజ్ర గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన ఆర్‌ఆర్‌ఆర్ ఎగ్జిబిషన్ సందర్శకులను ఆకట్టుకుంటుంది. ఆర్‌ఆర్‌ఆర్ సెట్టింగులతో ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్‌ను ఆదివారం ఎగ్జిబిషన్ సొసైటీ మాజీ కార్యదర్శి మలినేని నారాయణప్రసాద్, నంది అవార్డ్స్ జ్యూరీ మెంబర్, నటుడు నందివాడ నాని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవిలో పిల్లలకు ఆటవిడుపు కోసం ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో జైంట్‌వీల్, మేరి కొలంబస్, బ్రేక్ డ్యాన్ డ్రాగన్ ట్రైన్, ఇండియన్ టొరాటోరా, ఇలాలియన్ ఐటమ్స్ వంటి ప్రత్యేకమైన ఆటవస్తువులు ఉన్నాయని పేర్కొన్నారు. ఎగ్జిబిషన్ నిర్వాహకులు గోపీనాథ్ మాట్లాడుతూ విజయవాడకే తలమానికంగా ఆర్‌ఆర్‌ఆర్ సమ్మర్ స్పెషల్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకూ ఎన్నడూ చూడని విధంగా ఆర్‌ఆర్‌ఆర్ చిత్రంలోని కోటను ఎగ్జిబిషన్ ప్రధాన ద్వారంగా ముస్తాబు చేసినట్లు తెలిపారు. ప్రతిరోజూ సాయంత్రం 4 నుంచి 10 గంటల వరకూ ప్రదర్శన ఉంటుందన్నారు. వజ్రగ్రౌండ్స్ అధినేత వల్లూరి రవితేజతో పాటు దొంతాల ప్రకాష్, కిరణ్ అడపా పాల్గొన్నారు.

500 మందికి వైద్య పరీక్షలు



ఆటోనగర్(విజయవాడతూర్పు): ఏపీఐఐసీ కాలనీలోని జమాక్ హోసింగ్ భవన సముదాయంలో ఆదివారం నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. విజయవాడ లేడీస్ సర్కిల్, రౌండ్‌టేబుల్, సంజీవిని స్వచ్ఛంద సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో సుమారు 500 మందికి అన్ని పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. బీపీ, షుగర్, బ్లడ్ కల్చర్, ఈసీజీ, దంత, కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు హర్ష, అమూల్య, డాక్టర్ చాగంటి సుబ్బారావు, సునీత, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

కట్నం కోసం వేధిస్తున్న భర్తపై కేసు నమోదు

పెనమలూరు: వరకట్నం కోసం భార్యను వేధిస్తూ, ఆమెపై దాడి చేసిన భర్తపై పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కానూరు మురళీనగర్‌లో నివశిస్తున్న షేక్ తస్లీమాబేగంకు 10 ఏళ్ల క్రితం కట్నకానుకలు ఇచ్చి షేక్ షాబాజితో వివాహం జరిపించారు. వీరికి ఇద్దరు పిల్లలు. భర్త ఫ్లెక్సీల ప్రింటింగ్ షాపులో పని చేస్తాడు. కాగా భర్త దురలవాట్లకు బానిసగా మారి భార్యను అదనపు కట్నం తీసుకురమ్మని వేధించసాగాడు. తస్లీమాబేగంపై దాడి చేసి చంపుతానని బెదిరించసాగాడు. దీంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

వైభవంగా పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట



అభయాంజనేయ విగ్రహ ప్రతిష్ఠలో నిర్వాహకులు

పటమట(విజయవాడతూర్పు): పటమట ఎలక్ట్రిసిటీ కాలనీ ఎనిమిదో రోడ్డు లోని నల్లూరు చక్రధర్‌రావు వీధిలో పంచముఖ ఆంజనేయస్వామి ధ్యాన మందిర విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకమైన కృష్ణ శిలతో తయారు చేయించిన పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహానికి తిరుపతిలో హోమాలు చేయించి ఈ నెల 18న కాలనీకి తీసుకొచ్చారు. మూడు రోజులపాటు యాగ క్రతులు నిర్వహించిన అనంతరం ఆదివారం ఉదయం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. తిరుమల నుంచి వచ్చిన రుత్వికులు, వేదాచార్యులు, ఆగమ శాస్త్ర ప్రకారం పూజలు నిర్వహించి ఉదయం 10 గంటల 52 నిమిషాలకు స్వామివారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. నల్లూరు కాశీ దంపతులు, గర్నేని చలపతిరావు, తిలక్ దంపతులు, నడకుదుటి నారాయణ దంపతులు ఆధ్వర్యంలో కాలనీ కమిటీ సభ్యులు, కాలనీ వాసులందరి సహకారంతో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉత్సవాన్ని కనులారా తిలకించేందుకు ఎలక్ట్రిసిటీ కాలనీతో పాటు పరిసర కాలనీల ప్రజలు వేలాదిమంది తరలివచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం హనుమాన్ చాలీసా కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీలోని మహిళలు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

లబ్బీపేట(విజయవాడతూర్పు): విద్యుత్ లైన్‌ల మరమ్మతుల నేపథ్యంలో మొగల్రాజుపురం సెక్షన్ మహాత్మాగాంధీ ఇండోర్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు ఏపీసీపీడీసీఎల్ కార్యనిర్వాహక ఇంజినీర్ బీవీ సుధాకర్ తెలిపారు. జమ్మిచెట్టు ఫీడర్ పరిధిలోని మధు గార్డెన్ ఏరియా, కిలారి బుచ్చిబాబు రోడ్డు, ఏఎస్ రామారావురోడ్డు, శాంతినగర్, జమ్మిచెట్టు సెంటర్, ఉడ్‌పేట, బాడవపేట, జాన్‌స్ట్రీట్, కారం మిల్లు రోడ్డ, గంగానమ్మటెంపుల్ వీధి, స్టేడియం వాటర్ ట్యాంక్ రోడ్డులో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

- **ఆటోనగర్(విజయవాడతూర్పు):** స్క్రూబ్రిడ్జి సమీపంలోని విద్యుత్ ఉపకేంద్రం, 11 కేవీ టెలిఫోన్ ఎక్స్చేంజ్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని కార్యనిర్వాహక ఇంజినీర్ బీబీ సుధాకర్ తెలిపారు. పకీర్‌గూడెం, ప్రగతినగర్, శ్రీరాంనగర్, చంద్రమౌళిపురం, ఎంజీ రోడ్డు బెంజిసర్కిల్, మైత్రేయ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

వైభవంగా చైత్రమాస ఉత్సవాలు



దుర్గమ్మ కొలువుదీరిన ఇంద్రకీలాద్రిపై చైత్రమాస బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం దుర్గామల్లేశ్వరస్వామి వార్లకు వెండి రథోత్సవం కనులపండువగా నిర్వహించారు. స్వామి వారు భక్తుల ఇంట ముంగిటకు విచ్చేయడంతో తన్మయానికి లోనయ్యారు.

–సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ





జజ్జనకరి జనారే..

జగన్ వెనుక జనాలే

సీఎం వైఎస్ జగన్ రాకతో జనసంద్రమైన మహా విశాఖ

మేమంతా సిద్ధం బస్సు యాత్ర నుంచి
సాక్షి ప్రత్యేక ప్రతినిధి:

సాగర తీరంలో పోటెత్తే కెరటాల ఘోష శనివారం విశాఖ బీఆర్టీఎస్ రోడ్డులో వినిపించింది! చిరు మందహాసంతో జగనన్న కదిలి వస్తుంటే ఉప్పొంగిన మహా సైన్యం వెంట నడిచింది! అశేష జనవాహిని నడుమ ప్రశాంత వదనంతో అడుగులు వేస్తున్న సీఎం జగన్ చూసి ప్రచండ భానుడు చల్లబడ్డాడు! ఆకాశం మేఘావృతమై జననేతకు ఘన స్వాగతం పలికింది. మహా విశాఖ చరిత్రలో కనీవినీ ఎరగని రీతిలో 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర వేపగుంట జంక్షన్ నుంచి గోపాలపట్నం, ఎన్ఏడీ జంక్షన్, కంచరపాలెం, అక్కయ్యపాలెం, మద్దిపాలెం మీదుగా ఎండాడ వరకు సాగింది. దారిపొడవునా అక్కచెల్లెమ్మలు హారతులు, చిన్నారులు కోలాటాలు, యువకులు డ్యాన్సులు, తీన్మార్ స్టెప్పులతో సీఎం జగన్కు సాదర స్వాగతం పలికారు. అభిమానుల కోలాహలం మధ్య ముఖ్యమంత్రి జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర 20వ రోజు ఆదివారం గ్రేటర్ విశాఖలో అపూర్వ రీతిలో సాగింది.

దారులన్నీ యాత్ర వైపే..

చిన్నయ్యపాలెం నైట్ స్టే క్యాంపు వద్ద సీఎం జగన్ను చూసేందుకు స్థానికులు, అనకాపల్లి జిల్లా వాసులు ఉదయం నుంచే పెద్ద ఎత్తున తరలి రావడంతో పరిసరాలు కోలాహలంగా మారిపోయాయి. పలువురు పార్టీ నేతలు సీఎం జగన్ను శిబిరం వద్ద కలిశారు. చిన్నయపాలెం వద్ద ఉదయం 10.30 గంటల సమయంలో ప్రారంభమైన బస్సు యాత్ర పెందుర్తి నియోజకవర్గంలోని పినగాడి, రాంపురం, చింతల అగ్రహారం, లక్ష్మీపురం, వరలక్ష్మీనగర్, వేపగుంట మీదుగా గోపాలపట్నం వరకు సాగింది. అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. దారిపొడవునా అక్కచెల్లెమ్మలు హారతులు ఇచ్చారు. లక్ష్మీపురం సెంటర్లో విద్యార్థినులు, యువతులు పూలుచల్లి స్వాగతం పలికారు. నాయుడుతోట మీదుగా సాగిన యాత్ర మధ్యాహ్నం భోజన విరామానికి గోపాలపట్నం చేరుకునే సరికి బీఆర్టీఎస్ రోడ్డు మొత్తం జనంతో నిండిపోయింది. పినగాడి నుంచి వేపగుంట జంక్షన్ వరకు సుమారు 14 కి.మీ ఉండగా సీఎం జగన్ ప్రతి సెంటర్లో ఆగి చిరునవ్వుతో అందరినీ పలుకరిస్తూ ముందుకు సాగారు. గత ప్రభుత్వంలో వృద్ధాప్య పెన్షన్ తీసుకునేందుకు మండుటెండలో వెళ్లిన రోజులను, ఇప్పుడు పొద్దు పొడవకముందే వలంటీర్ ఇంటికే వచ్చి ఇవ్వటాన్ని పినగాడిలో వృద్ధులు గుర్తు చేసుకున్నారు. మేలు చేసిన తమ బిడ్డను చూస్తుంటే ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. పలుచోట్ల ఫొటోలు తీసేందుకు వాహనదారులు పోటీ పడ్డారు.



విశాఖలోని గోపాలపట్నం రోడ్షోలో అశేష జనసందోహానికి అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి

బాధితులకు భరోసా..

- అరుదైన చర్మ వ్యాధితో బాధ పడుతున్న సబ్బవరానికి చెందిన చిన్నారి హరిత చికిత్స కోసం ఎన్ని ఆస్పత్రులకు తిరిగినా నయం కాలేదని, తమకు ఆర్థిక స్థోమత లేదని బాలిక తండ్రి రామకృష్ణ కన్నీటి పర్యంతమయ్యారు. చిన్నయపాలెం వద్ద వారిని గమనించిన సీఎం జగన్ దగ్గరకు పిలిచి వివరాలు తెలుసుకున్నారు. బాలికను ఆప్యాయంగా పలకరించి నీకేం కాదు.. నేనున్నానంటూ అభయమిచ్చారు.
- వెదుళ్ల నరవ ప్రాంతానికి చెందిన సర్వసిద్ధి దుర్గారావు చెట్టుపై నుంచి పడిపోవడంతో జీవచ్ఛవంలా మంచానికే పరిమితమయ్యాడు. పెదనాయుడుపాలేనికి చెందిన సబ్బవరపు శివ అరుదైన కేన్సర్తో బాధ పడుతున్నాడు. పినగాడి వద్ద అంబులెన్సులో ఉన్న వారిని గమనించిన సీఎం జగన్ వివరాలు తెలుసుకుని, ఆదుకుంటానని హామీ ఇచ్చారు.
- పెందుర్తి మండలం రాంపురం వద్ద దివ్యాంగ కవల సోదరులైన జి.జీవన్ కుమార్, జి.తరుణ్ కుమార్ ట్రైసైకిల్పై వచ్చి సీఎంను కలిశారు. తమ పై చదువులకు సాయం చేయాలని కోరారు. జీవన్ కుమార్ ఇటీవల ఇంటర్ ఫలితాల్లో 815 మార్కులు సాధించాడు. వారిద్దరినీ ఆత్మీయంగా పలకరించిన సీఎం జగన్ తగిన సహాయం అందిస్తామని భరోసానిచ్చారు.
- న్యూరో సమస్యతో బాధపడుతున్న చినబుచ్చిరాజుపాలేనికి చెందిన 11 ఏళ్ల పార్థివ్ కుమార్ సాయం కోరుతూ తన మేనమామ శివప్రసాద్తో కలసి బైక్పై రాగా ఎన్ఏడీ జంక్షన్ వద్ద వారిని గమనించిన సీఎం జగన్ బస్సు ఆపి అధికారులను పంపి బాధితుడి వివరాలను సేకరించారు.
- జేసీగా పనిచేసి పదవీ విరమణ పొందిన కాకర్ల నాగేశ్వరరావుకు టీడీపీ హయాంలో ఆటంకాలు సృష్టించడంతో రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాలేదు. ఇసుకతోట వద్ద ఆయన వీల్చైర్లో వచ్చి సీఎం జగన్కు వినతిపత్రం అందించగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

మురిసిన మహా విశాఖ..

ఉదయం పూట సాగిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర ఒక ఎత్తు కాగా మధ్యాహ్నం గోపాలపట్నం నుంచి కొనసాగిన యాత్ర మరో ఎత్తు. సూరీడు చల్లబడటంతో అభిమానుల రెట్టించిన ఉత్సాహం నడుమ గోపాలపట్నం నుంచి కనీవినీ ఎరుగని రీతిలో యాత్ర సాగింది. నదులన్నీ సాగరాన్ని చేరినట్లు దారులన్నీ జగన్ యాత్ర వైపే దారి తీశాయి. లక్షలాదిగా తరలి వచ్చిన అభిమానులు, కార్యకర్తలతో రోడ్డు మొత్తం నిండిపోయింది. ఇసుక వేస్తే రాలనంత జనంతో ఇసుకతోట జంక్షన్, తీన్మార్తో ఊగిపోయిన ఓల్డ్ కరసా ప్రాంతం, వందలాది కలశాలు నెత్తిన పెట్టుకుని స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉన్న మహిళలతో అక్కయ్యపాలెం జంక్షన్ కిక్కిరిశాయి. మహా విశాఖ ప్రధాన రోడ్డు 20 కి.మీ మేర జన సంద్రాన్ని తలపించింది. మద్దిపాలెం చేరుకున్న జననేతకు అక్కచెల్లెమ్మలు ఘన నీరాజనం పలికారు. గుమ్మడి కాయలతో దిష్టితీసి హారతులిచ్చారు. గోపాలపట్నంలో మధ్యాహ్న భోజన విరామం అనంతరం 3.30 గంటలకు తిరిగి ప్రారంభమైన బస్సు యాత్ర ఎండాడ వరకు సాగింది. సీఎం జగన్ రాత్రి 8.54 గంటలకు ఎండాడ నైట్ క్యాంప్కు చేరుకున్నారు.

మంచి చేసిన మారాజు..

'జగనన్న పాలనలో ప్రతి ఇంటికీ మేలు జరిగింది. ఏదో ఒక లబ్ధి చేకూరింది. మాది మత్స్యకార కుటుంబం. చంద్రబాబు పాలనలో వేట నిషేధం సమయంలో పస్తులుండాల్సిన పరిస్థితి. ఇప్పుడు మత్స్యకార భరోసా ఇస్తున్నారు. మా మనవళ్లకు ఈ ఐదేళ్లూ పుస్తకాలు కొనాల్సిన పరిస్థితి రాలేదు. బడికి పంపిస్తున్నందుకు అమ్మ ఒడి ఇచ్చారు. ఇంత మేలు చేసిన మారాజును చూడ్డానికి వచ్చా'..

– మైలపల్లి అప్పుల నర్సమ్మ, వాడ నరసాపురం

పేదల కష్టాలు తీర్చారు



ఎంతో మంది ముఖ్యమంత్రులు వచ్చారు, వెళ్లారు! జగన్ బాబు చరిత్రలో నిలిచిపోతాడు. పేదల కష్టాలు తెలుసుకుని తీర్చిన మనసున్న నాయకుడు జగన్. నాకు ఇద్దరు ఆడపిల్లలు. ప్రభుత్వ బడిలోనే చదివించా. పెద్దమ్మాయి పాలిటెక్నిక్ చదువుతోంది. చిన్నమ్మాయి పది పూర్తి చేసింది. ఇద్దరికీ జగనన్న విద్యా కానుక ఇచ్చారు. ఒక్కరికి అమ్మఒడి ఇచ్చారు. రైతు భరోసా వచ్చింది. నా భర్త చనిపోవడంతో ఒంటరి మహిళ పెన్షన్ కూడా ఇస్తున్నారు. నాలాంటి వారెందరికో పథకాలు వస్తున్నాయి. జగన్ సీఎం కాకుంటే ఇవేమీ వచ్చేవి కావు.

– గండి వరలక్ష్మి, చినగాడి (పెందుర్తి నియోజకవర్గం)

నిద్ర లేపి మరీ పింఛన్..



చంద్రబాబు పాలనలో నాలాంటి ముసలోళ్లు పెన్షన్ తీసుకోవాలంటే ప్రాణం పోయినంత పనయ్యేది. పొద్దునే పంచాయతీ వద్దకు వెళ్లి పుస్తకం లైన్లో పెట్టాలి. అదృష్టం ఉంటే ఆ రోజు ఏ సాయంత్రానికో డబ్బులిచ్చేవారు. లేదంటే 'రేపు రా' అనేవారు. ఇలా ఐదారు రోజులు తిరిగితేగానీ పెన్షన్ తీసుకోలేకపోతిమి. ఇప్పుడు జగన్ పంపిన వలంటీర్లు పొద్దున్నే నిద్ర లేపి మరీ పెన్షన్ ఇస్తున్నారు. ఆయన పాలనతో ప్రతి ఇంటికీ మేలు జరిగింది.

– సబ్బవరపు దేవుడమ్మ, చినగాడి

వైజాగ్ బాగుండాలంటే జగన్ రావాలి



టీడీపీ పాలనలో నాయకులు విశాఖను ఎంత దోచుకున్నారో ఇక్కడి ప్రజలెవరూ మరిచిపోరు. చంద్రబాబు బంధువులే ఎక్కువ అక్రమాలు చేశారు. విశాఖ బాగుపడుతోందంటే అది జగన్ పాలనలోనే. ఒకప్పుడు కేజీహెచ్కు వెళ్లాలంటే భయమేసేది. సరైన సదుపాయాలు, మందులు ఉండేవి కావు. ఇప్పుడు చాలామంది వైద్యం కోసం అక్కడికే వెళ్తున్నారు. జగన్ మళ్లీ సీఎం అయితే విశాఖ రాజధాని అవుతుంది. మరింత ప్రగతి సాధిస్తుంది.

– బి.సాంబశివరావు, వ్యాపారి (అక్కయ్యపాలెం)

జగన్ వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధి



ఆంధ్రప్రదేశ్లో ఇప్పుడు 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటవుతున్నాయి. పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు వచ్చాయి. ఎన్నో ఏళ్లుగా బాధపడుతున్న ఉద్దానం ప్రజలకు మేలు జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా వందల పరిశ్రమలు వచ్చాయి. అందరూ సంక్షేమం ఒక్కటే చూస్తున్నారు. జగన్ పాలనలో రాష్ట్రం అంతకంటే పది రెట్లు అభివృద్ధి సాధించింది. జగన్ మళ్లీ సీఎం అయితేనే భవిష్యత్ బాగుంటుంది.

– వై.సుబ్బారెడ్డి, వ్యాపారి (వైజాగ్ ఈస్ట్)


విశాఖలోని వేపగుంట జంక్షన్ వద్ద భారీగా హాజరైన జనసందోహానికి అభివాదం చేస్తున్న సీఎం జగన్

టీడీపీ, జనసేన నేతలు చేరికలు

చిన్నయపాలెంలోని నైట్ స్టే క్యాంపు వద్ద అనకాపల్లి, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన పలువురు వైఎస్సార్సీపీ నేతలు, పార్టీ కార్యకర్తలు ముఖ్యమంత్రి జగన్ను కలిశారు. సీఎం వారిని పేరుపేరునా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పార్టీ కార్యకలాపాలపై దిశానిర్దేశం చేశారు. ఇదే క్యాంపులో ఫెడరేషన్ ఆఫ్ ఏపీ అండ్ టీఎస్ ఎస్సీఆర్ఏ ఎన్జీవోస్ చైర్మన్, విద్యావేత్త అలీవర్ రాజు రాయ్, 2019లో జనసేన తరపున విశాఖ పశ్చిమ నుంచి పోటీ చేసిన గంపల గిరిధర్, జనసేన సీనియర్ నేత ఎస్.శ్రీనివాస్, జి.శ్రీజ, జి.ధనుష్, శంకర్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ కృష్ణ కుమార్, టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షురాలు, ఉడా మాజీ డైరెక్టర్ డి.భారతి, టీడీపీ యువజన విభాగం నేతలు చరణ్, సందీప్, కిరణ్మయి, దాసు సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరారు. వారికి సీఎం జగన్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.


సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరిన జనసేన సీనియర్ నేత గంపల గిరిధర్, శ్రీజ తదితరులు


సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరిన టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షురాలు డి.భారతి


కంచరపాలెం: రోడ్డుకు ఇరువైపులా కనుచూపుమేరలో జనమే జనం..


ఎన్ఏడీ జంక్షన్: సీఎం జగన్ను చూసిన ఆనందంలో ఓ షాపింగ్ మాల్ సిబ్బంది


పినగాడి జంక్షన్: సీఎం జగన్ కోసం ఎదురుచూస్తున్న స్థానికులు


చామలపల్లి: అభిమాన నేతకు అభివందనం


విశాఖపట్నంలోని అక్కయ్యపాలెం వద్ద అశేష జనసందోహానికి అభివాదం చేస్తున్న సీఎం జగన్


విశాఖలోని దొండపర్తి వద్ద రాత్రిపూట కూడా సీఎం జగన్ను చూసేందుకు భారీగా హాజరైన ప్రజలు


రాంపురం: సీఎం జగన్‌కు హారతి ఇస్తున్న మహిళలు


కంచరపాలెం: రోడ్ షోకు భారీగా తరలివచ్చిన ప్రజలు, అభిమానులు, పార్టీ శ్రేణులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివాదం


ఎన్‌ఏడీ జంక్షన్: జనసంద్రంగా మారిన రహదారి


గోపాలపట్నం: అన్నకు అరచేతితో హారతి..

జన ఉప్పెన..

ఉక్కునగరం జనంతో కిక్కిరిసిపోయింది. సాగరతీరం అశేష జనవాహినితో పోటెత్తింది. సీఎం వైఎస్ జగన్‌కు జేజేలు పలికింది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన 'మేమంతా సిద్ధం' బస్సుయాత్రకు ఆదివారం గ్రేటర్ విశాఖపట్నం ప్రజలు బ్రహ్మరథం పట్టారు. నగరంలోని రోడ్లన్నీ జనసంద్రాలుగా మారాయి. చిన్నయపాలెంలోని నైట్ క్యాంపు నుంచి ప్రారంభమైన సీఎం జగన్ బస్సుయాత్ర వేపుగుంట జంక్షన్, గోపాలపట్నం, ఎన్‌ఏడీ జంక్షన్, కంచరపాలెం, అక్కయ్యపాలెం, మద్దిలపాలెం మీదుగా ఎండాడ వరకు సాగింది. విశాఖ నగరంలో అక్కచెల్లెమ్మలు అడుగడుగునా హారతులు పట్టి, పూలుచల్లి ఘనస్వాగతం పలికారు. చిన్నారుల కోలాటాలు, యువకుల డ్యాన్సులు, తీన్‌మార్ స్టెప్పులతో ఆద్యంతం బస్సుయాత్ర అద్భుతంగా సాగింది.


చిన్నయపాలెం: జగనన్నను చూసిన ఆనందంలో యువత..


పినగాడి జంక్షన్: రోడ్డుపై పూలుచల్లి సీఎంకు స్వాగతం పలుకుతున్న మహిళలు


మర్రిపాలెం: సీఎం జగన్ రోడ్‌షోకు భారీగా తరలివచ్చిన జనసందోహం


చామలపల్లి: అవ్వ పరవశం


గోపాలపట్నం: రహదారికి ఇరువైపులా బారులుదీరిన అశేష జనవాహినికి సీఎం జగన్ అభివాదం



చిన్నయపాలెం: బాలిక ఆరోగ్య సమస్యను తెలుసుకుంటున్న సీఎం జగన్.. వృద్ధురాలి సమస్యలు వింటూ...


వేపగుంట జంక్షన్: సీఎం జగన్ రోడ్ షోకు తరలివచ్చిన జనసందోహం


గోపాలపట్నం: సీఎం జగన్ బస్సు యాత్రలో అశేష జనవాహిని

మీ అక్షరాలు నీటి మీద రాతలే

సాక్షి, అమరావతి: సీఎం కుర్చీలో చంద్రబాబు లేరని ఐదేళ్లుగా రామోజీరావు, ఈనాడు కంట కన్నీరు కారుతోంది. ప్రజారంజక పాలన కొనసాగుతుండటంతో కళ్లు కుట్టి నిత్యం అబద్ధాలు అచ్చు వేస్తున్నారు. 'ఐదేళ్ల పాలనలో సీఎం జగన్ ఏనాడూ తాగునీటి సమస్యను పట్టించుకోలేదు' అంటూ 'మిగిలింది కన్నీరే' అనే ఓ శీర్షిక పెట్టి అసత్యాలతో 'ఈనాడు'లో ఓ తప్పుడు కథనం అచ్చేశారు. వాస్తవానికి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిశాయి. వరుసగా నాలుగేళ్ల పాటు వేసవిలో సైతం రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా మంచినీటి ఇబ్బందులే తలెత్తలేదు. ఆ నాలుగేళ్ల పాటు కోస్తా ప్రాంతంలో కంటే రాయలసీమ



ప్రాంతంలో కూడ చెరువులు ఎప్పుడు చూసినా నీటితో కళకళలాడాయి. గత ఆగస్టు తర్వాత మాత్రమే తక్కువ వర్షాలు కురిసి ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ వేసవిని దృష్టిలో పెట్టుకుని డిసెంబరు నెలలో గ్రామాల్లో వీలైనంత మేర ఎక్కడా మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా రూ.115 కోట్లతో ముందస్తు కార్యాచరణను సిద్ధం చేయడంతో పాటు వేసవి ప్రారంభానికి ముందు నుంచే గత మూడు నాలుగు నెలలుగా ప్రభుత్వం అవసరం ఉన్న ప్రతిచోటా అన్ని రకాల ప్రత్యామ్నాయ చర్యలకు ఉపక్రమించింది. దానికి అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కాకపోతే.. రామోజీరావు, ఈనాడు చూసీచూడనట్లు అబద్ధాలు రాసేస్తున్నారు. లేదంటే కళ్లు బైర్లు కమ్మిన మైకంలో వాస్తవాలను జీర్ణించుకోలేని దుస్థితిలో ఉన్నారు.

■ **ఆరోపణ:** కరువు తరుముతున్నా మొద్దునిద్రే. 250కి పైగా నీటి పథకాల నిర్వహణకు నిధులు ఇవ్వకుండా చేసి వాటిని పాడు పెట్టారు.

వాస్తవం

- రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో వివిధ రక్షిత మంచినీటి పథకాలు ఉండగా ఆయా పథకాలకు అనుబంధంగా నీటిని ఉపయోగించుకునేలా నీటి నిల్వ చేసే 1,557 సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు ఉన్నాయి. ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా సమ్మర్ స్టోరేజీ ట్యాంకులన్నింటిని అధికారులు నీటితో నింపారు. ప్రస్తుతం 1,100కు పైగా సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో 75 శాతం కంటే పైగా నీళ్లు ఉన్నాయి. మరో 288 సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో 50 దాకా నీటి నిల్వలు ఉన్నాయి.
- ఎప్పుడు ఎక్కడ అవసరమొచ్చినా ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేసేలా జనవరి నెలలోనే రూ.115 కోట్లతో ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసింది. క్షేత్రస్థాయిలో గ్రామ సచివాలయాల్లో పనిచేసే ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఆ మండల ఏఈ ప్రతిపాదనల మేరకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా అవసరమని జిల్లా కలెక్టర్ల సిఫార్సు చేసిన ప్రతి గ్రామంలో నీటి సరఫరాకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తోంది. తీవ్ర వేసవిలో తాగునీటి ఇబ్బందులకు అవకాశాలున్న 2,602 గ్రామాల్లో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు ప్రభుత్వం స్థానిక అధికారులకు అనుమతులు మంజూరు చేసింది.
- గ్రామాల్లో రక్షిత మంచినీటి పథకాల నిర్వహణకు గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్‌ల వద్ద రూ.1,650 కోట్ల మేర 15వ ఆర్థిక సంఘం నిధులు అందుబాటులో ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆ నిధుల్లో 60 శాతం కేవలం తాగునీటి అవసరాలతో పాటు పారిశుద్ధ్య అవసరాలకు మాత్రమే ఖర్చు పెట్టాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు.
- ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు ఎప్పటికప్పుడే చెల్లిస్తోంది. 2019లో చంద్రబాబు ప్రభుత్వం దిగేపోయే నాటికి ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేసిన కాంట్రాక్టర్లకు రూ.160 కోట్లకు పైగా పెండింగ్ బిల్లులు చెల్లించాల్సి ఉంది. వైఎస్ జగన్ ప్రభుత్వం ఆ పెండింగ్ బిల్లులతో సహా గత ఐదేళ్ల బిల్లులను దాదాపు పూర్తిగా చెల్లించింది. కేవలం ఒక ఏడాది (2023–24 ఆర్థిక సంవత్సరం) లోనే ప్రభుత్వం పెండింగ్ బకాయిలతో కలిపి రూ. 217 కోట్లను ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేసిన కాంట్రాక్టర్లకు చెల్లించింది. ఈ నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి నిధుల కొరత లేదని అధికారులు వివరించారు.

■ **ఆరోపణ:** రాష్ట్రంలో ఐదేళ్లుగా కొత్తగా తాగునీటి ప్రాజెక్టులు లేవు. రాష్ట్రంలో వర్షాభావం వెంటాడుతుంటే అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వమైనా ప్రజలకు తాగునీటి ఎద్దడి వస్తుందని ముందే ఆలోచిస్తుంది. ఉపశమన ప్రణాళిక రూపొందించి అమలు చేస్తుంది.

వాస్తవం

ఈ కథనం చదివిన జనం నవ్వుతారన్న సిగ్గులేకుండా అబద్ధాలు రాసేశారు రామోజీ. దాదాపు 40 ఏళ్లకు పైగా కిడ్నీ సమస్యతో అల్లాడుతున్న శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంతంలో ఎలాంటి విపత్కర పరిస్థితులలోనైనా ఏడాది పొడవునా ఆటంకాలు లేకుండా తాగునీటిని అందించేందుకు జగన్ సీఎం అయ్యాకే రూ.700 కోట్లతో రక్షిత మంచినీటి పథకాన్ని పూర్తిచేశారు. కర్నూలు జిల్లాలో రూ.297 కోట్లు, వైఎస్సార్ జిల్లాలో రూ.480 కోట్లతో ప్రస్తుతం మొదలు పెట్టిన వాటర్ గ్రిడ్ పనులు 60 శాతానికి పైగా పూర్తయ్యాయి. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో రూ.1,650 కోట్లు, పశ్చిమగోదావరి జిల్లాలో రూ.1,400 కోట్లు, ఉమ్మడి గుంటూరు జిల్లా పల్నాడు ప్రాంతంలో రూ.1,200 కోట్లు, ప్రకాశం జిల్లాలో రూ.1,290 కోట్లు, కృష్ణా జిల్లాలో రూ.750 కోట్లు, చిత్తూరు జిల్లాలో రూ.2,370 కోట్లతో ఈ ప్రభుత్వం ప్రారంభించిన వాటర్ గ్రిడ్‌లకు సంబంధించి టెండర్ల ప్రక్రియ పూర్తయి పనులు కూడా మొదలయ్యాయి. మరోవైపు రాష్ట్రంలోని 'ఇంటింటికీ కుళాయి' ఏర్పాటు పనులు శరవేగంగా సాగుతున్నాయి.

వైఎస్సార్‌సీపీ ప్రభంజనం సుస్పష్టం

- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి

కంకిపాడు: 'సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సుస్పష్టమైంది. నానాజాతి సమితిగా గుంటనక్కలు, హైనాలు, ముళ్ల పందులు ఒకవైపు ఉంటే సంక్షేమం, మంచి అజెండాతో ఆశీస్సులు కోరుతూ జగన్ ఒక్కరే మరోవైపు ఉన్నారు. ఆయన వెంటే జనం ఉన్నారు. ఎవరెవరితో కలిసివచ్చినా ఒరిగేదేమీలేదు. వైఎస్సార్‌సీపీ విజయాన్ని అడ్డుకోవటం ఎవరి తరమూ కాదు'.. అని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. కృష్ణాజిల్లా పెనమలూరు నియోజకవర్గం గంగూరులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ రీజినల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, నవరత్నాల కమిటీ వైస్‌చైర్మన్ నారాయణమూర్తి, మంత్రి జోగి రమేష్‌తో కలిసి ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రమంతటా సంస్కరణలు, సంక్షేమ పథకాలను సీఎం వైఎస్ జగన్ తీసుకొచ్చారన్నారు. 87 శాతం మంది ప్రజానీకానికి సంక్షేమ ఫలాలు సంపూర్ణంగా అందాయన్నారు. ప్రజల జీవితాల్లో మంచి మార్పు లక్ష్యంగా సీఎం జగన్ పాలన సాగించారన్నారు. సజ్జల ఇంకా ఏమన్నారంటే..

జగన్‌కు బాసటగా ప్రజాప్రవాహం..

సంక్షేమం, మంచి అజెండాతో ప్రజాశీస్సులు కోరుతూ సీఎం జగన్ ఒక్కడిగా పోరాడుతున్నారు. ప్రజల అండదండలు, ఆశీస్సులు జగన్‌కే ఉన్నాయి. 2014–19 వరకూ అరాచక పాలన సాగింది. 2019 నుంచి దేశం యావత్తూ ఆదర్శంగా తీసుకునేలా రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ పాలన సాగింది. ప్రజలు వాస్తవాలను తెలుసుకోవాలని, నిర్ణయం తీసుకోవాలనే ఉద్దేశంతోనే జగన్ ప్రజా మద్దతు కోరుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బస్సుయాత్ర, 'సిద్ధం' సభలకు జనం నీరాజనాలు పలుకుతున్నారు. ఉప్పెనలా ప్రజాప్రవాహం జగన్‌కు బాసటగా నిలుస్తోంది. ప్రజల్లో లభిస్తున్న ఆదరణ వైఎస్సార్‌సీపీ విజయాన్ని స్పష్టంచేస్తోంది.

గుంట నక్కలు, ముళ్ల పందులు అన్నీ కలిసి నానాజాతి సమితిగా..

ముళ్ల పందులు, గుంట నక్కలు, హైనాలు అన్నీ ఒక వైపు ఉంటే, జగన్ ఒక్కడే ఒక వైపు ప్రజల మద్దతుతో ఉన్నారు. అజెండా లేకుండా, అధికారం కోసం పొత్తులతో నానా జాతి


మాట్లాడుతున్న సజ్జల రామకృష్ణారెడ్డి. పక్కన అయోధ్యరామిరెడ్డి, జోగి రమేష్ తదితరులు

సమితిగా ఏర్పడ్డారు. అధికారం కోసం శక్తులన్నీ ఏకమయ్యాయి. అధికారం అంటే కేవలం కుర్చీకాదు. అధికారం అంటే బాధ్యత, సేవే లక్ష్యంగా జగన్ పాటుపడుతున్నారు. అఖండ మెజారిటీలతో 151కు పైగా స్థానాల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించటం ఖాయం. ఈ నెల 25న సీఎం జగన్ నామినేషన్ దాఖలు చేస్తారు. రెండ్రోజుల్లో ప్రజల మేనిఫెస్టో రానుంది.

పవన్ ఎప్పుడూ పరిపక్వ నేతగా మాట్లాడలేదు..

ఇక పవన్‌కళ్యాణ్ ఒక స్పష్టతలేని వ్యక్తి. ఎప్పుడూ పరిపక్వత కలిగిన నేతగా మాట్లాడలేదు. నాయకుడు కావాలన్న నేతగానూ ఎప్పుడూ వ్యవహరించలేదు. పవన్ పుట్టింది, పెరిగింది చంద్రబాబు కోసమే. బాబు బటన్ నొక్కితేనే పవన్ కదులుతాడు, మాట్లాడతాడు. ఇక కూటమికి చిరంజీవి మద్దతిస్తే ఒరిగేదేమీలేదు. ఎంతమంది కూటమిగా ఏర్పడ్డా, కలిసొచ్చినా రానున్న ఎన్నికల విజయం వైఎస్సార్‌సీపీదే. ఎన్నికల అనంతరం చంద్రబాబుతో పాటుగా పవన్ అంకం కూడా ముగుస్తుంది.

ఫిరాయింపుదారుడి కంటే ఎక్కువ మెజారిటీ రావాలి..

ఇక్కడి ఎమ్మెల్యే పార్థసారథి టీడీపీకి ఫిరాయించాడు. పెనమలూరులో గతంకంటే రెండు, మూడు రెట్లు అధికంగా వైఎస్సార్‌సీపీకి మెజారిటీ రావాలి. మంత్రి జోగి రమేష్‌ను పార్టీ పెనమలూరు నుంచి నిలబెట్టింది. మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, జోగి రమేష్‌తో పాటుగా ఇతర ఎమ్మెల్యే అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలి. అందుకు అనుగుణంగా పనిచేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కేడీసీసీ బ్యాంక్ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి, నేతలు దేవినేని స్మిత, అబ్దుల్ రహీం, పరిశీలకులు ఆకుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా...

23న విజయవాడలో కాపుల ఆత్మీయ సమ్మేళనం

హాజరుకానున్న మాజీ మంత్రి, కాపు ఉద్యమనేత ముద్రగడ



మాట్లాడుతున్న కాపు సంఘం నాయకులు

అజిత్‌సింగ్‌నగర్ (విజయవాడసెంట్రల్): విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం సింగ్‌నగర్ ఫ్లైఓవర్‌రోడ్డులోని ఆహ్వానం కన్వెన్షన్‌లో ఈ నెల 23న కాపుల ఆత్మీయ సమ్మేళనం జరగనుంది. దీనికి కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం హాజరుకానున్నారు. సింగ్‌నగర్ ఆంధ్రప్రభ కాలనీలోని సెంట్రల్ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం కాపు సంఘం నాయకులు మీడియాకు ఈ విషయాలను వెల్లడించారు. టీడీపీ పాలనలో కాపులకు తీరని అన్యాయం జరిగిందని, కాపు నేతలకు ఘోర అవమానాలూ జరిగాయని గుర్తు చేశారు. కాపుల సంక్షేమానికి సీఎం జగన్ పెద్ద పీట వేశారని, కాపు నేస్తం ద్వారా వేల కుటుంబాల్లో వెలుగులు నింపారని చెప్పారు. సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి గెలుపు కోసం ముద్రగడ వస్తున్నారని, కాపులందరూ ఈ సమ్మేళనంలో పాల్గొనాలని కోరారు. వైఎస్సార్‌సీపీ కాపు సంఘం నేతలు కమ్మిలి రత్నకుమార్, ముత్యాల శ్రీనివాసరావు, కనుగుల బాల, చింతా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేతలపై కేసు నమోదు

రామకుప్పం: చిత్తూరు జిల్లా రామకుప్పం మండలం రాజుపేట గ్రామంలో శనివారం రాత్రి అనుమతి లేకుండా ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించి చంద్రబాబు జన్మదిన వేడుకలను నిర్వహించిన టీడీపీ నేతలపై కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ. శివకుమార్ తెలిపారు. గ్రామానికి చెందిన నారాయణ, టీడీపీకి చెందిన ఆరుగురు బహిరంగ ప్రదేశంలో చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు నిర్వహించినట్లు ఎంసీసీ బృందం ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

ఏపీకి కేంద్ర ప్రభుత్వ తోడ్పాటుపై బీజేపీ కరపత్రం

పార్టీ రాష్ట్ర కార్యాలయంలో విడుదల

సాక్షి, అమరావతి: పదేళ్లుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ఎలాంటి తోడ్పాటు అందించిందనే దానిపై ఆ పార్టీ రాష్ట్ర శాఖ కరపత్రాన్ని సిద్ధం చేసింది. ఏపీ బీజేపీ ఎన్నికల కో ఆర్డినేటర్ శేఖర్, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడు వేటుకూరి సూర్యనారాయణ రాజు తదితరులు ఆదివారం విజయవాడలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కరపత్రాలను ఆవిష్కరించారు. బీజేపీ జాతీయ నాయకత్వం ఇటీవల ప్రకటించిన పార్టీ 2024 ఎన్నికల మేనిఫెస్టో తెలుగు ప్రతులను ఆవిష్కరించారు. ఆయా కరపత్రాలను గ్రామ స్థాయి వరకు తెలియచేస్తామంటూ నేతలు చెప్పారు.

ప్రజలకు మట్టి కుండ ఇచ్చి.. వెండి కుండ లాక్కున్న జగన్

పీసీసీ చీఫ్ షర్మిల



కర్నూలు(సెంట్రల్): సీఎం వైఎస్ జగన్ ప్రజలకు మట్టి కుండ ఇచ్చి.. వారి నుంచి వెండికుండను లాక్కున్నారని పీసీసీ చీఫ్ షర్మిల అన్నారు. ఆమె ఆదివారం కర్నూలులో ఏపీ న్యాయ యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా రూ.60 క్వార్టర్ బాటిల్ ధరను రూ.250 చేసి సీఎం జగన్ పేదల రక్తం పిండుతున్నారని ఆరోపించారు. సీఎం జగన్, చంద్రబాబులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ప్రత్యేక హోదా, పోలవరం, రాజధానికి నిధులపై రాజీపడి మోదీని ప్రశ్నించలేకపోయారని చెప్పారు. రాష్ట్రంలో 23 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే ఐదేళ్ల తర్వాత ఎన్నికలకు రెండు నెలలు ముందు 6 వేల పోస్టులతో సీఎం జగన్ దగా కోరు డీఎస్సీని విడుదల చేశారన్నారు. ఇదిలా ఉండగా, కర్నూలులో జనాలు లేకపోవడంతో అసహనంతో ఆమె తన ప్రసంగాన్ని 10 నిమిషాల్లోనే ముగించారు.

ఏపీ కాంగ్రెస్ అభ్యర్థుల మరో జాబితా విడుదల

తొమ్మిది మంది లోక్‌సభ అభ్యర్థుల జాబితా ప్రకటన

సాక్షి, న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికల్లో బరిలో నిలవనున్న అభ్యర్థుల మరో జాబితాను కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. తొమ్మిది లోక్‌సభ స్థానాలకు తమ పార్టీ అభ్యర్థులను ఖరారు చేసింది. ఈ మేరకు ఆదివారం రాత్రి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు. తొమ్మిది లోక్‌సభ స్థానాల్లో ఒక ఎస్సీ నియోజకవర్గం ఉంది. అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాకుళం నుంచి డా.పేడాడ పరమేశ్వరరావు, విజయనగరం.. బొబ్బిలి శ్రీను, అమలాపురం(ఎస్సీ).. జంగా గౌతం, మచిలీపట్నం.. గొల్లు కృష్ణ, విజయవాడ.. వల్లూరు భార్గవ్, ఒంగోలు.. ఈదా సుధాకరరెడ్డి, నంద్యాల.. జంగిటి లక్ష్మీ నరసింహయాదవ్, అనంతపురం.. మల్లికార్జున్ వజ్జల, హిందూపూర్.. బీఏ సమద్ షాహీన్.

బాబు జమానాలో..

ఆస్తుల తాకట్టు... రామోజీ దాచిపెట్టు

ఆంధ్రాలో అప్పులపై ఈనాడు తప్పుడు ఇంటర్వ్యూ

బొంకరా వెంకా...అంటే మా ఊరి మిరియాలు తాటికాయంత అన్నాట్ట వెనకటికో అబద్ధాలకోరు...రామోజీ తీరు అచ్చం ఇలాగే ఉంది. ఫ్లీజ్ ...రాష్ట్ర ప్రభుత్వం అప్పుల్లో కూరుకుపోయిందని చెప్పరా?... అని ఆర్థికవేత్త మహేంద్ర దేవ్‌ను బతిమలాడుకుని తప్పుడు ప్రశ్నలు వేస్తే...ఆ ప్రశ్నల్లో నిజానిజాలేమిటో వివేచన లేకుండా ఒక ఆర్థిక వేత్త ఇచ్చిన తప్పుడు సమాధానాల హాస్యభరిత ఇంటర్వ్యూ ఆదివారం ఈనాడులో ప్రచురితమై రాష్ట్ర ప్రజానీకానికి విస్తుగొలిపింది..రాష్ట్రంలో సంక్షేమం ఎలా అమలవుతుందో, దాని ఫలితాలు ఎలా ఉన్నాయో ఈ ఆర్థికవేత్తకు ఏ మాత్రం తెలియవు...రాష్ట్ర అప్పులెంతో ఆయనకు తెలియదు...అయినా ఈనాడు ప్రశ్నలు అడగడమే మహద్భాగ్యమన్నట్లుగా ...ఆ బొంకుల ప్రశ్నలకు ఈ ఆర్థికవేత్తా కాస్త మసాలా జోడించి, అబ్బే... రాష్ట్రం ఇంత అప్పులు చేయకూడదంటూ...ఇంకొంచెం ఎగస్త్రా పాత్ర పోషిస్తూ సమాధానాలిచ్చారు...ఈనాడు వేసే ప్రశ్నలన్నీ పచ్చి అబద్ధాలు....ఈ ఏడాది జనవరి నాటికి రాష్ట్ర అప్పులు మొత్తం రూ.7.03 లక్షల కోట్లే...ఈనాడుకు అబద్ధాలు అలవాటైపోయాయి కనుక రామోజీ రూ.10 లక్షల కోట్లని, రూ. 14 లక్షల కోట్లంటూ చీటీపాటలా అబద్ధాల రాతలను పెంచుకుంటూ పోయారు...ఇలాంటి తప్పుడు రాతలపై ఎన్నిసార్లు ఈనాడుకు గడ్డి పెట్టినా... వెనుకటి గుణమేల మాను ..చందంగా నీచ పాత్రికేయాన్ని జనంపైకి వదులుతూనే ఉంది...ఈ దుష్ట పాత్రికేయంపై ఆర్థిక శాఖ ఝుళిపించిన వాస్తవాల చర్నాకోలా ఇది....



సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో అప్పులపై ఆర్థికవేత్త నోటితోనూ తప్పుడు అంకెలు చెప్పించి ఈనాడు రామోజీ వికృతానందాన్ని పొందుతున్నారు. ఈనాడు తప్పుడు గణాంకాల ప్రశ్నలు... వాటికి తందాన తాన అన్నట్లుగా ఆర్థికవేత్త మహేంద్రదేవ్ సమాధానాలతో 'ఆంధ్రాకు అప్పుల శాపం' శీర్షికన ఆదివారం నాడు ఒక ఇంటర్వ్యూను అచ్చేశారు. వాస్తవానికి ఆంధ్రాకు శాపం ఈనాడు రామోజీయే తప్ప అప్పులు కాదని ఆర్థిక శాఖ వర్గాలు వ్యాఖ్యానించాయి. ఎందుకంటే లేని అప్పులున్నట్లు చెబుతూ పదే పదే ప్రజలకు తప్పుడు సమాచారాన్ని రామోజీ గాల్లోకి వదులుతున్నారు. ఈనాడు చెప్పినట్లు పది లక్షల కోట్లు అప్పులు లేవు. కార్పొరేషన్లు, గ్యారంటీతో పాటు నాన్ గ్యారంటీ అప్పులన్నీ కలిపినా సరే రాష్ట్ర అప్పులు ఈ ఏడాది జనవరి నాటికి కేవలం రూ.7.03 లక్షల కోట్లే. ఈ నిజాలు తెలియక ఈనాడుతో పాటు ఆర్థిక వేత్త మహేంద్రదేవ్ రాష్ట్ర అప్పులు రూ. 10 లక్షల కోట్లు, రూ.14 లక్షల కోట్లకు చేరాయని ఆర్థిక పరిజ్ఞానం లేకుండా మాట్లాడడం చౌకబారుగా ఉందని ఆర్థిక శాఖ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. గణాంకాలను చెప్పే ముందు ఆర్‌బీఐ, కాగ్ గణాంకాలను చూసి వాస్తవాలు చెబితే ఆ ఆర్థికవేత్తకు విలువ ఉండేదని, అలా కాకుండా 'అంటున్నారంటూ'... లేని అప్పులున్నట్లు చెప్పడంతో ఆ ఆర్థిక వేత్తకు –ఈనాడు రామోజీకి తేడా లేకుండానే పోయిందని ఆర్థిక శాఖ ఉన్నతాధికారి వ్యాఖ్యానించారు. వాస్తవానికి గత చంద్రబాబు సర్కారే ఆర్టీసీ బస్సులు, సాగునీటి ప్రాజెక్టులు, ఆఖరికి తాగునీటి ప్రాజెక్టులను తాకట్టు పెట్టి అప్పులు తేవడం ప్రారంభించింది. అదేదీ రామోజీకి తప్పుగా అనిపించలేదు. ఇప్పుడు తప్పుగా అనిపించి మహేంద్ర దేవ్‌కు ఈనాడు తాకట్టు ప్రశ్నలను వేసింది. ఈ ఇంటర్వ్యూను చదివితే ...సీఎం జగన్ సర్కారుపై ఈర్ష్యాసూయలతో ఈ వక్రాక్షర మేధావి నిత్యం రగిలిపోతూ తప్పుడు సమాచారాన్ని అచ్చేస్తున్నారని ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది. మహేంద్ర దేవ్ చెప్పినట్లు సంక్షేమంతో పాటు సామాజిక, ఆర్థిక సేవలకు సీఎం వైఎస్.జగన్ గత ఐదేళ్లలో భారీగా వ్యయం చేశారు. ఆర్థిక సేవలైన వ్యవసాయం, పరిశ్రమలపైన, సామాజిక సేవలైన విద్య, వైద్యం, నీటి సరఫరా, సంక్షేమ రంగాలకు గత ఐదేళ్లలో చేసిన వ్యయం ఏటేటా పెరుగుతోందని కాగ్ గణాంకాలే స్పష్టం చేస్తున్నాయి. ఈ గణాంకాలను పరిగణనలోకి తీసుకోకుండా మహేంద్రదేవ్ మాట్లాడినట్లుందని ఆర్థిక శాఖ వర్గాలు పేర్కొన్నాయి.

- ▲ 2018-19లో సామాజిక సేవలకు చంద్రబాబు ప్రభుత్వం రూ.64,280 కోట్ల వ్యయం చేస్తే, 2019-10 నుంచి సీఎం వైఎస్.జగన్ సర్కారు ఏటాటా పెంచుతూ వెళ్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి వరకు ఏకంగా రూ.1.16 లక్షల కోట్ల వ్యయం చేసింది. ఈ గణాంకాలన్నీ కాగ్ నివేదికలోనివేనని ఆర్థిక శాఖ వర్గాలు తెలిపాయి.
- ▲ ఈ ప్రభుత్వమే విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యమిస్తూ ప్రభుత్వ స్కూళ్లలో 'మన బడి నాడు-నేడు' పేరుతో మౌలిక సదుపాయాలను కల్పించింది. మారిన బడుల అత్యద్భుత రూపురేఖలు రామోజీకి తప్ప రాష్ట్ర ప్రజానీకానికంతటికీ స్పష్టంగా కనిపిస్తున్నాయి.
- ▲ ఎలిమెంటరీ విద్యలో జీఈఆర్ బాబు హయాంలో 83.29 ఉంటే ఇప్పుడు 100.1కు పెరిగింది.
- ▲ గత ఐదేళ్లుగా సీఎం జగన్ సర్కారు సంక్షేమం, అభివృద్ధిలో సమతుల్యత పాటిస్తున్నందునే 2023-24 ఆర్థిక సంవత్సరంలో స్థిర ధరల ప్రకారం జీఎస్‌డీపీ వృద్ధిలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ఆరవ స్థానంలో ఉందని కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ పేర్కొంది.
- ▲ ఈ ప్రభుత్వం గత ఐదేళ్లలో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, తాగునీటి సరఫరాలకు అత్యధిక వ్యయం చేసినందునే పేదరికం గణనీయంగా తగ్గింది.
- ▲ బాబు హయాంలో పేదరికం 11.77 శాతం ఉండగా, ఇప్పుడు సీఎం జగన్ పాలనలో 4.19 శాతానికి తగ్గింది.ఇవన్నీ నీతి ఆయోగ్ ప్రకటించిన గణాంకాలే.

కాగ్ గణాంకాల మేరకు గత ఐదేళ్లలో సామాజిక సేవల వ్యయం పెరుగుదల ఇలా..

ఆర్థిక సంవత్సరం	సామాజిక సేవల వ్యయం (కోట్లలో)
2019-2020	70,157
2020-21	71,193
2021-22	76,302
2022-23	90,112
2023-24 (ఫిబ్రవరి వరకు)	1,16,413

- ▲ 2019 నాటికి 30.74 లక్షల గృహాలకు తాగునీటి కనెక్షన్లు ఇస్తే, ఇప్పుడా సంఖ్య రెట్టింపుగా 69.88 లక్షల గృహాలకు పెరిగింది.
- ▲ ప్రత్యక్ష నగదు బదిలీతో పైసా లీకేజీ లేకుండా పేదలకు నేరుగా ప్రభుత్వ నిధులను చేరవేస్తున్నారు. ఇందులోనూ సంక్షేమంతో పాటు అభివృద్ధి సమతుల్యతతోనే నగదు బదిలీ జరిగింది.
- ▲ బాబు హయాంలో నిరుద్యోగిత రేటు 5.2 శాతం ఉండగా , ఇప్పుడు 4.1 శాతానికి తగ్గింది. ఇవీ కేంద్ర ప్రభుత్వ గణాంకాలే .
- ▲ ఎఫ్ఆర్‌బీఎం నిబంధనల ప్రకారం 2022-23లో జీఎస్‌డీపీలో అప్పులు 36.3 శాతం ఉండాల్సి ఉండగా, అంతకంటే తక్కువగానే 32.60 శాతం ఉన్నట్లు ఇటీవలే అసెంబ్లీకి సమర్పించిన కాగ్ నివేదిక స్పష్టం చేసింది.
- ▲ రాష్ట్ర విభజన నాటికి బడ్జెట్, కార్పొరేషన్లు, గ్యారంటీ అప్పులన్నీ కలిపి రూ.1,53,346.80 కోట్లు ఉండగా , 2019 మే నాటికి చంద్రబాబు హయాంలో బడ్జెట్ అప్పులు, కార్పొరేషన్ల అప్పులు, గ్యారంటీ, గ్యారంటీ లేని అప్పులన్నీ కలిపి రూ.4,12,288.00 కోట్లకు పెరిగాయి. అంటే 21.87 శాతం మేర బాబు హయాంలో అప్పులు పెరిగాయి.
- ▲ ఇప్పుడు సీఎం వైఎస్.జగన్ హయాంలో ఈ ఏడాది జనవరి నాటికి బడ్జెట్ అప్పులు, కార్పొరేషన్లు, గ్యారంటీతో పాటు గ్యారంటీ లేని అప్పులన్నీ కలిపి రూ.7,03,471.97 కోట్లకు పెరిగాయి. అంటే 12.13 శాతం మాత్రమేనని స్పష్టమవుతోంది. ఈ నిజాలను టీడీపీ కళ్లద్దాల్లోంచి చూస్తారు కనుక రామోజీ అంగీకరించరు. నిజాలను మాట్లాడాల్సిన ఆర్థిక వేత్త మహేంద్రదేవ్ వాస్తవ గణాంకాలను తెలుసుకుని మాట్లాడితే విలువ ఉండేదని ఆర్థిక శాఖ ఉన్నతాధికారి ఒకరు వ్యాఖ్యానించారు.

ప్రభుత్వ వైద్యురాలు ఎన్నికల ప్రచారం

- టీడీపీ అభ్యర్థి 'ఉగ్ర' తరపున ఆయన భార్య కవిత ప్రచారం
- ఎన్నికల సంఘానికి వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు



కనిగిరిలో టీడీపీ తరపున ఎన్నికల ప్రచారం చేస్తున్న డాక్టర్ కవిత, అంగన్‌వాడీ టీచర్ జి.సత్య

సాక్షి ప్రతినిధి, ఒంగోలు: ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఓ ప్రభుత్వ వైద్యురాలు ముమ్మరంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. కనిగిరి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి భార్య డాక్టర్ కవిత గుంటూరు జీజీహెచ్‌లో గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగం హెచ్‌వోడీగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఆమె తన ఉద్యోగానికి సెలవు పెట్టి కనిగిరికి వచ్చి టీడీపీ తరఫున ప్రచారం చేస్తున్నారు. వాస్తవానికి ఎన్నికల సమయంలో ప్రభుత్వ ఉద్యోగులకు సాధారణ సెలవులు ఉండవు. అత్యవసరమైతే మెడికల్ లీవ్ ఇస్తారు. నిజంగా ఆరోగ్యం బాగా లేకపోతే ఉద్యోగానికి సెలవు పెట్టి ఇంట్లో ఉండాలే కానీ... తన భర్త టీడీపీ అభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డికి ఓటు వేయాలని ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. లక్షల రూపాయలు ప్రభుత్వం నుంచి జీతం తీసుకుంటూ ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన అత్యవసర విభాగంలో పనిచేసే వైద్యురాలు.. ప్రజల ఆరోగ్యాన్ని గాలికొదిలేసి ఎన్నికల ప్రచారంలో పాల్గొనడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అదేవిధంగా డాక్టర్ కవితతోపాటు పట్టణానికి చెందిన జి.సత్యవతి అనే అంగన్‌వాడీ కార్యకర్త కూడా ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులు సెలవులో ఉన్నా కూడా ప్రచారంలో పాల్గొన కూడదు. కానీ డాక్టర్ కవిత, సత్యవతి మాత్రం ముమ్మరంగా ప్రచారంలో పాల్గొంటున్నారు.

ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు..

కనిగిరిలో టీడీపీ అభ్యర్థి తరఫున ఎన్నికల ప్రచారం చేస్తున్న డాక్టర్ కవిత, జి.సత్యవతిలపై వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ ఉద్యోగినులుగా ఉన్న వీరిద్దరూ ప్రచారంలో పాల్గొన్న ఫొటోలు, వీడియోలను ఎన్నికల కమిషన్‌కు అందజేశారు.

కోడ్ ఉల్లంఘించి ఉద్యోగులతో సమావేశం

- ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాల ఐక్యవేదిక చైర్మన్ సూర్యనారాయణ బరితెగింపు
- ఎంసీసీ అధికారి వారించినా వినని వైనం



ఎంసీసీ అధికారిణి గీతావాణితో వాగ్వాదం చేస్తున్న సూర్యనారాయణ

రాప్తాడు: ఏపీ ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాల ఐక్యవేదిక చైర్మన్ కేఆర్ సూర్యనారాయణ ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారు. ఎన్నికల కమిషన్ నుంచి ఎలాంటి అనుమతి తీసుకోకుండానే అనంతపురంలో ఆదివారం రాప్తాడు మండలం ప్రసన్నాయపల్లి పంచాయతీ చిన్మయనగర్‌లోని ఆర్‌జేసీ ప్యాలెస్ ఫంక్షన్ హాలులో అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల ప్రభుత్వ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ విషయం రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) వసంతబాబు దృష్టికి వెళ్లడంతో.. అనుమతి లేని సమావేశాన్ని అడ్డుకోవాలంటూ మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ (ఎంసీసీ) అధికారి, ఎంపీడీఓ గీతావాణిని ఆదేశించారు. దీంతో ఆమె సమావేశం జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి అనుమతి లేకుండా ఎలా నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. ఇందుకు సూర్యనారాయణ స్పందిస్తూ.. తాము రాజకీయ నాయకులం కాదని, అందువల్ల అనుమతి అవసరం లేదని వితండవాదం చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున సమావేశాలు నిర్వహించాలంటే రాజకీయ నాయకులైనా, ప్రభుత్వ ఉద్యోగులైనా ఆర్ఓ అనుమతి కచ్చితంగా తీసుకోవాల్సిందేనని ఎంపీడీఓ స్పష్టం చేశారు. అయినా సూర్యనారాయణ వినలేదు. అసలు మీరెవరు మమ్మల్ని అడగడానికంటూ వాగ్వాదానికి దిగారు. ఎంసీసీ అధికారినని చెబుతున్నా వినిపించుకోలేదు. ఈ విషయంపై రాప్తాడు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వసంతబాబును వివరణ కోరగా.. సూర్యనారాయణ అనుమతి లేకుండా సమావేశం నిర్వహించారని తెలిపారు. ఇది రాజకీయ నాయకుల సమావేశం కాదని.. ఉద్యోగుల సమావేశం మాత్రమేనని చెప్పారన్నారు. సమావేశానికి సంబంధించిన వీడియో టేపులు పరిశీలించి తగిన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.

పుట్టపర్తిలో టీడీపీ రెబల్ అభ్యర్థిగా బరిలో ఉంటా

సిమెంట్ పోలన్న వెల్లడి



మాట్లాడుతున్న సిమెంట్ పోలన్న

పుట్టపర్తి రూరల్: బీసీలకు టీడీపీ ద్రోహం చేసిందని ఆ పార్టీ సీనియర్ నేత సిమెంట్ పోలన్న అన్నారు. టీడీపీ తిరుగుబాటు అభ్యర్థిగా తాను పోటీలో ఉంటానని ఆదివారం శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ఆయన విలేకరులతో చెప్పారు. వడ్డెర్లకు పుట్టపర్తి టికెట్ ఇస్తానని నమ్మబలికిన చంద్రబాబు చివరకు మాట తప్పారని విమర్శించారు. తమకు అన్యాయం చేస్తోన్న చంద్రబాబు, పల్లె రఘునాథరెడ్డిలకు వడ్డెర్లు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ నెల 24న తాను రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్నట్లు ప్రకటించారు.

కూటమి నేతలపై చర్యలు తీసుకోండి

ఎన్నికల కమిషన్‌కు వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు

సాక్షి, అమరావతి: ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు చేసింది. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ నాయకులు రావెల కిషోర్‌బాబు, ఎ.నారాయణమూర్తి, న్యాయవాది కె.శ్రీనివాసరెడ్డి ఆదివారం వెలగపూడిలోని సచివాలయంలో ఎన్నికల అధికారులను కలిసి టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులపై ఫిర్యాదు చేయడంతోపాటు తగిన ఆధారాలను అందజేశారు. ×మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఈ నెల 16వ తేదీన జరిగిన ఆ పార్టీ ఎన్ఆర్ఐ విభాగం సమావేశంలో టీడీపీ యూఎస్ కో–ఆర్డినేటర్ కోమటి జయరాం మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌కు విరుద్ధంగా ఓటర్లను ప్రలోభాలకు గురిచేయాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలోని గ్రామాల్లో లక్షలాది రూపాయలు వెచ్చించి కనీసం వెయ్యిమంది ఓటర్లను కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని టీడీపీ ఎన్ఆర్ఐ విభాగం నేతలకు చెప్పారు.' అని వైఎస్సార్‌సీపీ నేతలు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనికి సంబంధించిన వీడియోలను ఎన్నికల కమిషన్‌కు అందించి, కోమటి జయరాంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ఈ నెల 20వ తేదీన రాజానగరం నియోజకవర్గంలో ప్రసంగిస్తూ ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, జక్కంపూడి రామ్మోహనరావు కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆయనపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు. 'బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఈ నెల 20న రాజానగరం నియోజకవర్గంలో జరిగిన సభలో సీఎం వైఎస్ జగన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. సర్వేపల్లి, గూడూరు నియోజకవర్గాల్లో ఈ నెల 20న జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు ప్రసంగిస్తూ సీఎం వైఎస్ జగన్‌పై వ్యక్తిగత దూషణలు, అనుచిత వ్యాఖ్యలు చేశారు.' ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న చంద్రబాబు, పురందేశ్వరిలపై చర్యలు తీసుకోవాలని ఈసీని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు.

ఆక్వా రైతులను జగన్ ముంచేశారు

- జగన్ నువ్వెంత.. నీ బతుకెంత?
- జగన్ టెన్త్ పేపర్లు లీక్ చేస్తున్న సమయంలో నేను చేగువేరా గురించి చదువుకున్నా
- చిరంజీవిని కించపరిచేలా సజ్జల మాట్లాడుతున్నారు
- భీమవరం, నరసాపురం సభలో జనసేన అధ్యక్షుడు పవన్



నరసాపురంలో ప్రసంగిస్తున్న పవన్‌కళ్యాణ్

సాక్షి, భీమవరం/ నరసాపురం: 'జగన్ నువ్వెంత.. నీ బతుకెంత? ముఖ్యమంత్రి అయితే మా స్వేచ్ఛను హరించే హక్కు లేదు' అంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. జగన్ టెన్త్ క్లాస్ పేపర్లు లీక్ చేస్తున్న సమయంలో తాను చేగువేరా గురించి చదువుకున్నానని చెప్పారు. ఆదివారం రాత్రి పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం, భీమవరంలో జరిగిన సభల్లో పవన్ మాట్లాడారు. చిన్న ప్రభుత్వ ఉద్యోగి కొడుకునైన తాను డబ్బు, బలుపు, గూండాగిరీ, దోపిడీ వ్యూహాలతో ఉండే జగన్ పార్టీని ఎదుర్కోవాలంటే ఎంత సత్తా కావాలో తనకు తెలుసునని అన్నారు. జగన్ కులాలను విడగొడితే, తాను ఏకం చేస్తున్నానని చెప్పారు. జగన్‌కు కాపుల ఓట్లు కావాలి, కానీ కాపులతోనే తనను తిట్టిస్తారన్నారు. జగన్ గొడుగు కింద ఉన్న వారంతా రౌడీయిజాన్ని నమ్ముతారని అన్నారు. సాయం చేయకుండా ఆక్వా రైతులను జగన్ ముంచేశారని చెప్పారు. టీడీపీ హయాంలో ఆక్వాకు విద్యుత్ యూనిట్ రూ.1.50 ఉండగా జగన్ వచ్చి రూ.5కు పెంచారన్నారు. జగన్ ప్రభుత్వం మత్స్యకారులకు అన్యాయం చేసిందని, నర్సాపురం నియోజకవర్గంలో 51 మత్స్యకార సొసైటీల్లో ఒక్కదానికీ రుణమివ్వలేదని చెప్పారు. హార్బర్, జెట్టీలు పూర్తి చేయకుండా జగన్ ప్యాలెస్‌లు కట్టుకుంటున్నారని అన్నారు. విశాఖ హార్బర్ ప్రమాదంలో బాధితులకు జనసేన రూ.50 వేలు ఆర్థిక సాయం చేస్తుంటే వైఎస్సార్‌సీపీ నాయకులు అడ్డుకుని బాధితులను బెదిరించారని ఆరోపించారు. ఆస్తుల రికార్డులపై ప్రభుత్వ సింబల్ తీసేసి జగన్ తన ఫొటో వేసుకున్నారన్నారు. అన్నీ డిజిటల్ చేసేశారని, మీ ఆస్తి పత్రాలు జగన్ చేతిలో ఉంటాయని, ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టేశారని, మీవి కూడా తాకట్టు పెట్టేస్తారని ఆరోపించారు. అధికారం ఎక్కువైన సజ్జల రామకృష్ణారెడ్డి అజాతశత్రువులాంటి చిరంజీవి గురించి కించపరిచేలా మాట్లాడుతున్నారని చెప్పారు. చివరికి బాబుకు రజనీకాంత్ విషెస్ చెబితే ఆయన్నీ తిట్టారన్నారు. ఒక కులానికి చెందిన వారని 40 మంది అధికారులను ఎమ్మెల్యే ప్రసాదరాజు బదిలీ చేయించారని ఆరోపించారు. భీమవరంలో తాను ఇల్లు కట్టుకోవడానికి స్థలం దొరక్కుండా చేశారని అన్నారు. తాను భీమవరం వదిలి పారిపోయానని జగన్ అంటున్నారని, ఎవరు పారిపోతారో ఎవరు ఉంటారో చూద్దామన్నారు.

స్పందన లేని సభలు

జిల్లాలో పవన్‌కళ్యాణ్ పర్యటనకు స్పందన కరువైంది. భీమవరం, నరసాపురం సభలు జనంలేక వెలవెలబోయాయి. రెండు సభలకు పవన్ రెండేసి గంటలు ఆలస్యంగా వచ్చారు. వచ్చిన కొద్ది మంది ప్రజలు కూడా ఆయన ప్రసంగిస్తున్న సమయంలోనే తిరిగి వెళ్లిపోయారు.

నిబంధనలు ఉల్లంఘించినందుకే గొట్టిపాటిపై కేసు

చీరాల డీఎస్పీ ప్రసాద్



చీరాల: ఎన్నికల కమిషన్, పోలీసుల నిబంధనలు ఉల్లంఘించినందుకే అద్దంకి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌పై కేసు నమోదు చేసినట్లు బాపట్ల జిల్లా చీరాల డీఎస్పీ బేతపూడి ప్రసాద్ తెలిపారు. చీరాలలోని తన కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక పత్రిక (సాక్షి కాదు)లో వచ్చిన కథనం సత్యదూరమన్నారు. కనీసం తమ వివరణ కోరకుండా పోలీసులు పక్షపాత ధోరణిగా వ్యవహరిస్తున్నారని రాయడం సరికాదని చెప్పారు. ఈనెల 19న అద్దంకి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ నామినేషన్ వేశారని ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పాదయాత్ర, ర్యాలీకి అనుమతి తీసుకున్నారని తెలిపారు. కానీ అందులో డీజేలకు, బాణసంచా వినియోగాలకు అనుమతి లేదని పొందుపర్చడమే కాకుండా తాను నేరుగా అభ్యర్థితోకే వివరించానని చెప్పారు. ఈసీ నిబంధనలను ఉల్లఘించి 20 చక్రాల లారీలో డీజేను ఏర్పాటుచేసి పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారని తెలిపారు. బాణసంచా వలన ప్రత్యర్థిపార్టీల ఇళ్లపై నిప్పురవ్వలు పడితే ఘర్షణలకు అవకాశం ఉంటుందన్నారు. పోలీసులు ఏ పార్టీకి అనుకూలం, వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. అందరినీ ఒకే దృష్టితో చూస్తామన్నారు. ఈనెల 19న బాపట్లలో నామినేషన్ వేసే క్రమంలో బాణసంచా కాల్చిన వారిపై కేసు నమోదు చేశారని చెప్పారు. తాము పార్టీలకు అతీతంగా పనిచేస్తామని, ఉద్దేశపూర్వకంగా అసత్యవార్తలు రాస్తే సహించబోమని పేర్కొన్నారు. సబ్ డివిజన్ పరిధిలో ఎవరు నామినేషన్ వేసినా ఈసీ నిబంధనలు పాటించాలని, లేకపోతే ఎవరిపైన అయినా కేసులు నమోదు చేస్తామని ఆయన చెప్పారు.

'ఆక్వా' గురించి పవన్‌కు ఏమీ తెలీదు

- అప్సడా వైస్ చైర్మన్ రఘురాం



సాక్షి, అమరావతి: ఎవరో రాసిన స్క్రిప్ట్‌ను చదవడం కాదు.. ముందు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడడం నేర్చుకోవాలని ఏపీ ఆక్వాకల్చర్ అథారిటీ కో వైస్ చైర్మన్ వడ్డి రఘురాం జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు సూచించారు. ఆదివారం నరసాపురం సభలో పవన్ చేసిన వ్యాఖ్యలపై రఘురాం మండిపడ్డారు. పవన్ చేసిన ఆరోపణలు ఆక్వారంగం గురించి ఆయనకు ఏమీ తెలియదనడానికి నిదర్శనమని చెప్పారు. పవన్ దత్త తండ్రి చంద్రబాబు హయాంలో ఆక్వా రంగం ఎంతలా కుదేలైందో రాష్ట్రంలో ఏ ఆక్వా రైతును అడిగినా చెబుతారన్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వం గతంలో ఏన్నడూ లేని విధంగా ఈ ఐదేళ్లు ఆక్వా రైతులకు అన్ని విధాలుగా అండగా నిలిచిందని చెప్పారు. చంద్రబాబు ఎగ్గొట్టిన రూ.340 కోట్ల విద్యుత్ సబ్సిడీ బకాయిలతో పాటు ఈ 57 నెలల్లో ఏకంగా రూ.3,400 కోట్ల విద్యుత్ సబ్సిడీని భరించిందన్నారు. అస్తవ్యస్తంగా ఉన్న ఆక్వా జోన్ విధానాన్ని సరిచేసిందని అన్నారు. బాబు హయాంలో నాసిరకం సీడ్, ఫీడ్ పంపిణీ చేసినా ప్రాసెసింగ్ ఆపరేటర్లు, ఫీడ్ తయారీదారులను ప్రశ్నించే అవకాశం ఉండేది కాదన్నారు. ఇప్పుడు ఆక్వా కార్యకలాపాలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తెచ్చేందుకు అప్సడా చట్టాన్ని, సీడ్, ఫీడ్ చట్టాలను తీసుకొచ్చి ఆక్వా రైతులకు రక్షణగా నిలిచిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనని చెప్పారు. ప్రాసెసింగ్ ఆపరేటర్లు, ఫీడ్ తయారీదారులు, రైతులతో 15 రోజులకోసారి సమావేశాలు ఏర్పాటు చేసి జవాబుదారీతనం తెచ్చారన్నారు. కౌంట్ ధరలు తగ్గకుండా సమీక్షించడంతో పాటు సీడ్ ఫీడ్ ధరలు పెరగకుండా నియంత్రించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషి ఫలితంగా ఈ ఐదేళ్లలో 3 సార్లు కంపెనీలు పెంచిన ఫీడ్ ధరలను వెనక్కి తీసుకున్నాయని తెలిపారు. దీనివల్ల రైతులపై టన్నుకు రూ.860 మేత ఖర్చుల భారం పడకుండా అడ్డుకున్నారన్నారు. పవన్ సభ పెట్టిన నర్సాపురంలోనే ఆక్వా యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత వైఎస్ జగన్‌దేనని చెప్పారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఆక్వా రైతులకు కలగా మిగిలిన బీమా సౌకర్యాన్ని తీసుకొచ్చిన ఘనత కూడా సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. స్థానిక వినియోగం పెంచడానికి రాష్ట్రంలోని ప్రముఖ నగరాల్లో ప్రాన్స్ ఫెస్టివల్స్ నిర్వహిస్తున్నారని, ఆక్వా హబ్స్‌కు అనుబంధంగా 2,500కు పైగా రిటైల్ అవుట్‌లెట్స్ ఏర్పాటు చేశారని అన్నారు. సింహంలా సింగిల్‌గా వస్తోన్న వైఎస్ జగన్‌ను ఎదుర్కోలేక దొంగ కూటమి కట్టిన పవన్, చంద్రబాబు ఎన్ని మాయ మాటలు చెప్పినా రాష్ట్రంలో ఏ ఒక్కరూ నమ్మే స్థితిలో లేరని స్పష్టంచేశారు. 2019 ఎన్నికల ఫలితాలు రిపీట్ కాబోతున్నాయని, మరో రెండు నెలల్లో వైఎస్ జగన్ రెండోసారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని రఘురాం చెప్పారు.

సాక్షి ఫ్యామిలీ
విజయవాడ
సోమవారం ॥ 22-4-2024



మంచిమాట

శరీరమాద్యమ్ ఖలు ధర్మసాధనం

ధర్మాచరణానికి శరీరమే మొదటి సాధనం. శరీరం లేకపోతే ఏమీ చేయటం కుదరదు. అది వ్యక్తిగత ధర్మం కాని, ఉద్యోగ ధర్మం కాని, కర్తవ్య నిర్వహణ కాని ఏది నిర్వర్తించటానికైనా శరీరం అన్నది ఉండాలి కదా! శరీరం వదిలిన తరువాత ఏం చేయగలరు? ఎట్లా చేయగలరు?

శరీరం కదలలేని పరిస్థితిలో ఉంటేనే చేయాలనుకున్నది చేయలేరు. శరీరమే లేకుంటే ఎట్లా? ఈ సత్యాన్నే శివుడు తీవ్రంగా తపస్సు చేస్తున్న పార్వతితో తపస్సు విరమించమంటూ చెప్పిన మాట – ''శరీర మాద్యం ఖలు ధర్మ సాధనం'' అని. కఠినమైన తపోనిష్ఠకి నియమాలకి తట్టుకోలేక శరీరం రాలి పడిపోతే తపస్సు చేయటానికి అవకాశమే లేదు కదా! ఇక సాధించేది ఏముంది? ఒకవేళ తరవాత ఫలితం వచ్చినా ఎవరు అనుభవిస్తారు? ఏదైనా సాధించాలన్నా, సిద్ధించిన దానిని అనుభవించాలన్నా భౌతిక శరీరం ఉండాలి.

ఇదే మాటని సీతాన్వేషణ ఫలించలేదు, అనుకున్నది సాధించకుండా తిరిగి వెళ్ళటం కన్న ప్రాణాలు వదలటం మంచిది అనుకున్న హనుమ, పునరాలోచన చేసి ఈ విధంగా నిశ్చయించుకుంటాడు.

ప్రాణములను విడువ
బహుదోషములు గల్గు
బ్రదికి యున్న గాదె
పడయు శుభము గాన
దాల్చువాడ మేన ప్రాణంబులు
బ్రదికి యున్న భద్ర మొదవు నిజము.
– (మందరం – వావిలికొలను సుబ్బారావు గారి రామాయణం – సుందర కాండం)

కాలు లేనివాడు కదల లేడు. నోరు లేనివాడు పలక లేడు. కన్ను లేనివాడు చూడ లేడు. పాప కార్యం జరుగుతుంటే ఆపటానికి పరుగు పెట్టాలంటే - కాళ్ళు ఉండాలి. మందలించటానికి నోరు ఉండాలి. లేనివాడు అది అధర్మం అని తెలిసినా చేయగలిగింది ఏమీ ఉండదు. ఆలోచనకి మనసు ఎంత ముఖ్యమో, ఆచరణకి శరీరం అనే పరికరం అంత ముఖ్యం.

హనుమ నిస్పృహలో శరీరం వదిలేస్తే సీతని చూడటం, రావణ సంహారం జరిగేవా? అందుకే ''జీవితం మరణాచ్ఛ్రేయో జీవన్ ధర్మ మవాప్నుయాత్'' (మరణం కన్న జీవితం మేలైనది. బ్రతికి ఉంటే ధర్మాన్ని ఆచరించవచ్చు) అంటుంది మహాభారతం – విశ్వామిత్ర చండాల సంవాదంలో. అంతే కాదు ''బ్రదికి యుండిన శుభముల బడయ వచ్చు'' నని కూడా ఉపదేశిస్తుంది. నిజానికి చచ్చి సాధించేది ఏముంది?

''శరీరం ధర్మ సర్వస్వం, రక్షణీయం ప్రయత్నతః శరీరాత్ ప్రవతే ధర్మః పర్వతాత్ సలిలం యథా'' అంటాడు శంఖుడు.

(శరీరమే ధర్మసర్వస్వం, కనుక ప్రయత్నపూర్వకంగా కాపాడుకో తగినది అంటే తప్పక కాపాడుకొని తీరాలి. పర్వతం నుండి నీరు జాలువారిన విధంగా శరీరం నుండి ధర్మం ప్రవహిస్తుంది) అంటే ధర్మాచరణ కోసం శరీరాన్ని తప్పక జాగ్రత్తగా కాపాడుకోవాలి.

ధర్మం అన్న ప్రాతిపదిక మీద మిగిలిన పురుషార్థాలు వర్తించినప్పుడే కదా చివరి పురుషార్థమైన మోక్షం సిద్ధించేది. ధర్మాచరణకి పనిముట్టు అయిన శరీరాన్ని రక్షించటానికి ద్రష్టలు మనకి అందించినదే వైద్య శాస్త్రం. దీనినే భారతీయులు ఆయుర్వేదం అన్నారు. ''హృదయం యంత్ర సంకాశం, ఆత్మా విద్యుత్ సమొ మతః
ఆత్మనో హృదయే చేష్టా, యంత్రే చేష్టా చ విద్యుతః'' – కావ్యకంఠ గణపతి ముని

కావ్యకంఠ గణపతి ముని హృదయాన్ని యంత్రంతో పోల్చారు. ఆత్మ దానిని నడిపే విద్యుత్తు. గుండె మొదలు అన్ని అవయవాలు శరీరం అనే యంత్రంలో భాగాలు, వాటిని నడిపే విద్యుచ్ఛక్తి ఆత్మ అని ఎంత బాగా చెప్పారో కదా!

ఈ యంత్రాన్ని జాగ్రత్తగా కాపాడుకుందాం!

– డా. ఎన్. అనంతలక్ష్మి

గృహస్థాశ్రమ వైశిష్ట్యం

పెళ్ళి పత్రికలో...!!!



సమాజంలో ఎంత కీర్తి ప్రతిష్ఠలున్నాయి, వారు ఎంత డబ్బు సంపాదించారు, విధి నిర్వహణలో ఎంత అద్భుతంగా రాణించారు... వంటి విషయాలకన్నా... ఎక్కువ విలువ దేనికిస్తారు.. అంటే... వాళ్ళది ఎంత అన్యోన్య దాంపత్యం! వారు సంతానంతో కలిసి ఎంత బాగా బతకగలిగారు! వాళ్ళు సమాజానికి ఎంత సేవ చేసారు! ఎంత త్యాగం చేసారు! కుటుంబాన్ని నలుగురిలో గొప్పగా నిలబెట్టడానికి ఎంత శ్రమించారు! అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళ బాధ్యతలను నెరవేరుస్తూ వారిని ఎంత ప్రేమగా చూసుకున్నారు! తల్లిదండ్రులను ఎంత గౌరవించారు! గురువులంటే వారికి ఎంత అభిమానం!... వంటి అంశాలనుబట్టి వారికి సమాజం విలువ కడుతుంటుంది. దానికి గుర్తు..''మా అబ్బాయిని పెళ్ళి కొడుకును చేస్తున్నాం. మీరు వచ్చి తలమీద చమురు పెట్టాలమ్మా... మీ దంపతులు వచ్చి వారి తలమీద నాలుగు అక్షింతలు వేసి ఆశీర్వదించాలమ్మా !'' అని అడగడం. ఎవరిని అడుగుతారు అలా... గృహస్థాశ్రమాన్ని పండించుకున్న వాళ్ళను మాత్రమే అడుగుతారు. కొత్తగా గృహస్థాశ్రమ స్వీకారం చేస్తున్నవారికి వారు మార్గదర్శకులవుతారు. అలాకాక సమాజంలో ఉంటూ దాంపత్య జీవితాన్ని పాడుచేసుకున్న కొందరుంటారు. వారి ప్రభావం పిల్లల మీద పడిపోతుందని నలుగురు భయపడుతుంటారు. అది సమాజం భ్రష్టం కావడానికి కారణం అవుతుంది.

అందుకే గృహస్థాశ్రమ పరిసరాల్లో ఇంకా పరిపక్వత రాని పిల్లల మధ్య .. ఒక స్త్రీపురుషుల జంట భౌతికంగా ఒకరిమీద మరొకరు ఇష్టపడి దాంపత్య జీవితం గడపవచ్చు.. అని పెద్దలు చెప్పలేదు. ప్రాతఃస్మరణీయులు, కంచి కామకోటి పీఠానికి ఆధిపత్యం వహించిన చంద్రశేఖరేంద్ర సరస్వతీ మహాస్వామివారు తరచుగా ఒక మాట అంటూండేవారు...''నిజానికి దేముడొక్కడే. కానీ ఆదర్శంగా నిలబడడానికి దంపతులుగా దర్శనం ఇస్తాడు. మనం కూడా 'దంపతులు'గానే ఆవాహన చేస్తాం. అసలు గృహస్థాశ్రమ ప్రవేశం చేయించే ముందు.. సీతారాముల ధ్యానశ్లోకం లేకుండా 'శుభలేఖ' రాయవద్దు.. అని చెబుతుండేవారు. గృహస్థాశ్రమం అంటే సీతారాములే. ''సీతారాములనుంచి పిల్లలు బాగా తెలుసుకునేటట్లు చూడండి. వాళ్ళకు జీవితం మీద మంచి అవగాహన కలుగుతుంది'' అని కూడా చెబుతుండేవారు.


గృహస్థాశ్రమ ప్రవేశం చేయడానికి ఒక పిల్లవాడికి, ఒక పిల్లకు ఉండవలసిన సాధారణ లక్షణాలు ఐదింటిని శ్రీ రామాయణంలోనే నిర్దేశించారు. ఈ ఐదూ కలిస్తే తప్ప పెళ్ళి ప్రయత్నం చేయకు, వాళ్ళు ఇబ్బంది పడతారు.... అని ఉద్బోధించారు. పెళ్ళి పత్రికలో– ఫలానా వారి అబ్బాయికి ఫలానా వారి అమ్మాయినిచ్చి వివాహం జరిపించడానికి ''పెద్దలు నిర్ణయించారు. కావున...'' అని ఉంటుంది. ఎవరీ పెద్దలు ? వాళ్ళు నిర్ణయించేదేమిటి.. అంటే... పెద్దలు అంటే శాస్త్రం తెలిసిన వారు. శాస్త్రం చెప్పిన ఐదు అర్హతలు ఆ ఇద్దరిలో సమతూకంలో ఉన్నాయా లేదా... అనేది వారు చూస్తారు. వధూవరులు, వారి కుటుంబీకులు, పూర్వీకులు, పుట్టబోయే సంతానం అందరూ సంతోషించేలా వారు ఆదర్శంగా బతకాలని కోరుతూ పదిమంది వచ్చి ఆశీర్వదించాలంటే ఈ ఐదు అర్హతలు ఉండేలా పెద్దలు చూసి నిర్ణయిస్తారు... అని దాని అర్థం.



బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు

తాత్త్వికథ

ఎగిరిపోవడం చిలుక నైజం



తనకి వృద్ధాప్యం సమీపిస్తున్నదని గుర్తించాడు ఓ రాజు. అప్పటినుంచీ అతడికి మరణం గురించి దిగులు పట్టుకుంది. వెళ్ళి ఓ ఆధ్యాత్మిక గురువును కలిశాడు.

చిన్ననవ్వు నవ్విన గురువు ''మీ ప్రాణభయం దిగులు పోయే చిన్న సలహా ఇస్తాను. పాటించండి. మీ సేవకులను పంపి అడవిలో ఒక అందమైన చిలుకను పట్టుకు రమ్మనండి. దాన్ని పంజరంలో పెట్టి బాగా చూసుకోండి'' అని చెప్పి పంపాడు. మూడు నెలల తర్వాత రాజు, ఫలపుష్పాదులతో గురువును కలిశాడు.

''ఎలా ఉంది మీ చిలుక?'' అని ప్రశ్నించాడు గురువు. రాజు ఎంతో గొప్పగా ''మా అదృష్టం కొద్దీ చక్కటి చిలుక దొరికింది. ఆ చిలుకకు అందమైన బంగారు పంజరం చేయించాము. మంచి గాలి, వెలుతురు ఉన్న ప్రదేశంలో దాన్ని ఉంచాము. అతి మధురమైన ఫలాలు, శ్రేష్ఠమైన తృణధాన్యాలూ పెడుతున్నాము. అది మమ్మల్ని చాలా ఇష్టపడుతుంది. ఎంతో గౌరవాభిమానాలు ప్రదర్శిస్తుంది. దానికి మాపైన ఎంత ప్రేమంటే ఇక ఎప్పటికీ అది మమ్మల్ని విడిచిపోదు. మా మీద దానికి, దానిమీద మాకు ఎంతో నమ్మకం కలిగింది'' అని చెప్పాడు.

''చాలా సంతోషం. ఇకపై ప్రతి ఆదివారం దాని పంజరం తెరిచి ఉంచండి. ఎందుకంటే అది మిమ్మల్ని, దాన్ని మీరు నమ్మారు కాబట్టి అది ఎక్కడికీ ఎగిరి వెళ్ళకపోవచ్చు'' అని చెప్పాడు. మరుసటి ఆదివారం సాయంత్రమే రాజు ఆఘమేఘాల మీద గురువు దగ్గరకు వచ్చాడు. చిలుక ఎగిరిపోయిందని బాధగా చెప్పాడు.

గురువు చిన్న నవ్వు నవ్వి ''ఎగిరిపోవడం దాని నైజం. ఎంత మంచి చిలుకైనా, మనం పంజరంలో దానికి ఎన్ని సౌకర్యాలు కల్పించినా అది ఎప్పటికైనా అడవిలోకి ఎగిరిపోయేదే. దాన్ని బంగారు పంజరంలో ఉంచినా, మంచి సదుపాయాలు, ఆహారం ఏర్పాటు చేసినా వెళ్ళేటప్పుడు ఎవ్వరికీ చెప్పదు. ఏమీ తీసుకెళ్ళదు కూడాను.

అలాగే ఈ దేహమనే పంజరం నుంచి జీవమనే చిలుక కూడా... ఎప్పుడైనా ఎగిరిపోతుంది. ఈ దేహం అశాశ్వతమని తెలిసి కూడా ఎందుకు బాధపడుతావు. బాధపడటం మానేయ్. ఈ ప్రపంచంలో అందరూ పంజరంలోని చిలుకలే. చెప్పాపెట్టకుండా పంజరాన్ని వీడి వెళ్ళే వాళ్ళే'' అని హితోపదేశం చేశాడు.

మన జీవం, ఈ దేహంలో ఉండేది తాత్కాలికమేనని, ఏ క్షణమైనా వీడి వెళ్తుందని, దానికోసం చింతించాల్సిన అవసరం లేదనీ గుర్తించాడు రాజు.

– ఆర్.సి. కృష్ణస్వామి రాజు

సినిమా

మ..మ.. మాస్



అల్లు అర్జున్

అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న తాజా సినిమా 'పుష్ప'. ఈ మూవీ తొలి భాగం 'పుష్ప: ది రైజ్' 2021లో విడుదలై, బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ప్రస్తుతం 'పుష్ప' మలిభాగం 'పుష్ప: ది రూల్'తో బిజీగా ఉన్నారు అల్లు అర్జున్, సుకుమార్. ఈ సినిమా చిత్రీకరణ కూడా తుది దశకు చేరుకుందని ఫిల్మ్‌నగర్ సమాచారం. మైత్రీమూవీ మేకర్స్‌పై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఆగస్టు 15న థియేటర్స్‌లో విడుదల కానుంది. అయితే ఈ నెల 8న అల్లు అర్జున్ బర్త్ డే సందర్భంగా 'పుష్ప: ది రూల్' సినిమా టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. అలాగే ఇప్పుడు మే మొదటి వారంలో ఈ సినిమా నుంచి ఓ మాస్ పాటను రిలీజ్ చేయాలనే ఆలోచనలో ఉన్నారట చిత్రయూనిట్. రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో ఫాహద్ ఫాజిల్, సునీల్, జగపతి బాబు, అనసూయ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాకు దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

యాక్షన్‌తో స్టార్ట్



సూర్య

సూర్య హీరోగా కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. సూర్య కెరీర్‌లో ఇది 44వ చిత్రం. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. కాగా ఈ పనులను ఈ వేసవిలోపు పూర్తి చేసి, జూన్ నుంచి సినిమాను సెట్స్‌పైకి తీసుకెళ్లాలని కార్తీక్ సుబ్బరాజ్ అండ్ టీమ్ సన్నాహాలు చేస్తున్నారని కోలీవుడ్ సమాచారం. ప్రేమ, నవ్వు, యుద్ధం.. అంశాల నేపథ్యంలో ఈ సినిమా కథనం సాగనుంది. తొలుత యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించాలని కార్తీక్ సుబ్బరాజ్ ప్లాన్ చేస్తున్నారట. ఈ సినిమాకు సంతోష్ నారాయణన్ మ్యూజిక్ అందించనున్నారనే టాక్ కోలీవుడ్‌లో వినిపిస్తోంది. 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్, స్టోన్ బెంచ్ ఫిలింస్ నిర్మించనున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ప్రారంభంలో విడుదల కానుందట. ఇక సూర్య హీరోగా నటించిన తాజా చిత్రం 'కంగువ' ఈ ఏడాది విడుదలకు రెడీ అవుతోంది. అలాగే దర్శకులు వెట్రిమారన్, సుధా కొంగరలతో సినిమాలు చేసేందుకు సూర్య గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన విషయం కూడా తెలిసిందే. అయితే ఈ సినిమాల చిత్రీకరణలు కొన్ని కారణాల వల్ల ఆలస్యంగా ప్రారంభంకానున్నాయి.

అశ్వత్థామ



అమితాబ్ బచ్చన్

ప్రభాస్ హీరోగా నటిస్తున్న తాజా పాన్ ఇండియన్ చిత్రం 'కల్కి 2898 ఏడీ'. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, దీపిక పదుకోన్, దిశా పటానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ కథాంశంతో వైజయంతీ మూవీస్‌పై అశ్వినీదత్ నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది. కాగా ఈ చిత్రం నుంచి అమితాబ్ బచ్చన్ పాత్ర అశ్వత్థామకు సంబంధించిన వీడియోను రిలీజ్ చేశారు మేకర్స్. గుబురు గడ్డం.. పాత దుస్తులు.. మొహం కనిపించకుండా కళ్ల మాత్రమే కనిపిస్తున్న అమితాబ్ లుక్ బాగుంది. కాగా మహా శివరాత్రి సందర్భంగా ఈ మూవీలో ప్రభాస్ నటిస్తున్న భైరవ పాత్రని పరిచయం చేస్తూ టీమ్ విడుదల చేసిన స్పెషల్ పోస్టర్‌కి మంచి స్పందన వచ్చింది. తాజాగా అమితాబ్ అశ్వత్థామ వీడియోకి సూపర్ రెస్పాన్స్ వస్తోంది. ఈ సినిమాని జూన్‌లో విడుదల చేసే ఆలోచనలో ఉన్నారట మేకర్స్.

వీర ధీర శూరన్‌లో..



సిద్దిఖీ

విక్రమ్ హీరోగా ఎస్.యు. అరుణ్ కుమార్ దర్శకత్వంలో 'వీర ధీర శూరన్: పార్ట్ 2' సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. కాళి పాత్రలో విక్రమ్ నటిస్తున్న ఈ సినిమాలో ఎస్‌జే సూర్య, దుషార విజయన్ లీడ్ రోల్స్‌లో కనిపిస్తారు. ఈ సినిమాలో మలయాళ విలక్షణ నటుడు సిద్దిఖీ ఓ కీలక పాత్రలో నటించనున్నట్లు చిత్రయూనిట్ ఆదివారం ప్రకటించింది. మలయాళం, తెలుగు, హిందీ, తమిళ భాషల్లో సిద్దిఖీ దాదాపు 350పైగా సినిమాల్లో నటించారు. తెలుగులో 'అంతిమతీర్పు', 'నా బంగారు తల్లి' వంటి సినిమాల్లో నటించి, ప్రేక్షకుల్ని మెప్పించారాయన. ఈ సినిమాకు సంగీతం: జీవీ ప్రకాష్‌కుమార్.

అలాంటి పాత్రలంటే ఇష్టం

– మానుషీ చిల్లర్



''**ఓ** నటిగా అన్ని పాత్రలు చేయాలనుంది.. ప్రత్యేకించి 'యానిమల్' సినిమాలో రష్మిక నటించిన గీతాంజలి వంటి క్యారెక్టర్స్, నన్ను సవాల్ చేసే పాత్రలు చేయాలని ఉంది'' అని హీరోయిన్ మానుషీ చిల్లర్ అన్నారు. అక్షయ్ కుమార్, పృథ్వీరాజ్ సుకుమారన్, టైగర్ ష్రాఫ్, మానుషీ చిల్లర్, సోనాక్షీ సిన్హా లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం 'బడే మియాన్ ఛోటే మియాన్'. అలీ అబ్బాస్ జాఫర్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఈ నెల 10న విడుదలైంది. ఈ చిత్రం ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మానుషీ చిల్లర్ మాట్లాడుతూ–''డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సినిమాలంటే చాలా ఇష్టం. అవకాశం వస్తే ఆయన చిత్రాల్లో నటించాలనుంది. ఇటీవల 'యానిమల్' సినిమా చూశా. కుటుంబంలో కలతలు వచ్చినప్పుడు ధైర్యంగా నిలబడే గీతాంజలి పాత్రలో రష్మిక నటన అద్భుతం. నటిగా నన్ను సవాల్ చేసే అలాంటి పాత్రలు చేయాలని ఉంది. అదేవిధంగా 'కబీర్ సింగ్'లో ('అర్జున్ రెడ్డి' మూవీ హిందీ రీమేక్) హీరోయిన్ పాత్ర కోసం మేకర్స్ తొలుత నన్నే సంప్రదించారు. షాహిద్ కపూర్ మూవీలో అవకాశం వచ్చిందని తెలియక తిరస్కరించాను. పైగా అదే సమయంలో నేను ప్రపంచ సుందరి కిరీటం అందుకున్నా. ఆ కారణంతో కూడా 'కబీర్ సింగ్' లో నటించలేకపోయాను'' అన్నారు.

మళ్లీ షురూ



వెట్రిమారన్, లారెన్స్

హీరో రాఘవా లారెన్స్ ఫుల్‌జోష్‌లో ఉన్నారు. ఇటీవల తమిళ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని 'బెంజ్','హంటర్' సినిమాలకు పచ్చజెండా ఊపినట్లు ప్రకటించారు లారెన్స్. తాజాగా 'అధిగారం' (తెలుగులో 'అధికారం') సినిమా షూటింగ్‌ను మళ్లీ షురూ చేయనున్నట్లు 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు లారెన్స్. ''అధికారం' షూటింగ్ స్క్రిప్ట్‌ను వెట్రిమారన్ సార్ వినిపించారు. ఈ అద్భుతమైన స్క్రిప్ట్‌తో సినిమాను మొదలు పెట్టడానికి ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నాను. ఇటీవల నేను ప్రకటించిన రెండు సినిమాలు ('బెంజ్', 'హంటర్'లను ఉద్దేశిస్తూ..) పూర్తికాగానే 'అధికారం' షూటింగ్‌లో పాల్గొంటాను'' అంటూ పోస్ట్ చేశారు లారెన్స్. అయితే వెట్రిమారన్ కథతో ఆర్ఎస్ దురై సెంథిల్ కుమార్ దర్శకత్వంలో 'అధికారం' సినిమాని లారెన్స్ గతంలోనే ప్రారంభించారని, కొన్ని కారణాల వల్ల ఈ ప్రాజెక్ట్ అప్పట్లో ఆగిపోయిందని కోలీవుడ్ టాక్. తాజాగా మళ్లీ షురూ కానుంది. అయితే ఈ సినిమాకు ఆర్ఎస్ దురై సెంథిల్ కుమారే దర్శకత్వం వహిస్తారా? లేదా? అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది.

నేను హీరో కాదు.. కథే హీరో

– అజయ్ ఘోష్



అజయ్ ఘోష్, చాందినీ చౌదరి

''మ్యూజిక్ షాప్ మూర్తి' సినిమా నాతోనే చేయాలని డైరెక్టర్ శివ మూడేళ్లు తిరిగాడు. నేను హీరో ఏంటి? అన్నాను. కానీ కథ విన్నాక, మూవీ సెట్స్ మీదకు వచ్చాక ఈ సినిమా గొప్పదనం తెలిసింది. ఇందులో ఒక జీవితం కనిపిస్తుంది. ఈ మూవీలో నేను హీరో కాదు. కథే హీరో. మేం మా పాత్రలు పోషించామంతే'' అని నటుడు అజయ్ ఘోష్ అన్నారు. శివ పాలడుగు దర్శకత్వంలో అజయ్ ఘోష్, చాందినీ చౌదరి ముఖ్య పాత్రల్లో భానుచందర్ కీలక పాత్రలో నటించిన చిత్రం 'మ్యూజిక్ షాప్ మూర్తి'. ఫ్లై హై సినిమాస్‌పై హర్ష గారపాటి, రంగారావు గారపాటి నిర్మించారు. ఈ మూవీ టీజర్‌ని ముఖ్య అతిథిగా హాజరైన డైరెక్టర్ అజయ్ భూపతి విడుదల చేసి, మాట్లాడుతూ–''అజయ్ ఘోష్‌గారు కోటా శ్రీనివాసరావుగారి స్థాయికి ఎదిగే సత్తా ఉన్న నటుడు'' అన్నారు. ''ఈ మూవీలో హీరోయిన్ తండ్రిగా చేశాను'' అన్నారు భానుచందర్. ''మా సినిమా ప్రేక్షకుల్ని నిరాశపరచదు'' అన్నారు చాందినీ చౌదరి. ''ఓ మంచి చిత్రం తీయాలనే ఈ కథను ఎంచుకున్నాం'' అన్నారు హర్ష గారపాటి. ''నన్ను నమ్మి ఈ సినిమా నిర్మించిన నిర్మాతలకు ధన్యవాదాలు'' అన్నారు శివ పాలడుగు.

రహస్యం ఏంటి?

'హ్యాపీ డేస్', 'కొత్త బంగారులోకం' చిత్రాల ఫేమ్ వరుణ్ సందేశ్ హీరోగా రూపొందిన తాజా చిత్రం 'నింద'. 'కాండ్రకోట మిస్టరీ' అన్నది ఉపశీర్షిక. ఆనీ, తనికెళ్ల భరణి, భద్రం, సూర్య కుమార్, 'ఛత్రపతి' శేఖర్, శ్రేయా రాణిరెడ్డి, దుర్గా అభిషేక్ కీలక పాత్రల్లో నటించారు. ది ఫర్వెంట్ ఇండీ ప్రొడక్షన్స్‌పై రాజేష్ జగన్నాథం స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. ఈ చిత్రం టైటిల్ పోస్టర్‌ను నటుడు తనికెళ్ల భరణి రిలీజ్ చేసి, యూనిట్‌కి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ జగన్నాథం మాట్లాడుతూ– ''మంచి కథ, కొత్త కథాంశంతో రూపొందిన చిత్రాలను ప్రేక్షకులు బాగా ఆదరిస్తున్నారు. అలాంటి ఓ కొత్త కాన్సెప్ట్‌తో వాస్తవ ఘటనల ఆధారంగా 'నింద' రూపొందించాం. మా మూవీ ఫైనల్‌కాపీ సిద్ధమైంది. ఇప్పటికే ఇండస్ట్రీలోని ప్రముఖులకు సినిమా చూపించగా మంచి కాన్సెప్ట్‌తో తెరకెక్కించారని ప్రశంసించారు. త్వరలోనే మా చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది'' అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: సంతు ఓంకార్, కెమెరా: రమీజ్ నవీత్.



తనికెళ్ల భరణి, వరుణ్ సందేశ్

వాస్తవ ఘటనలతో...

''**జార్జ్ రెడ్డి**' మూవీ ఫేం డైరెక్టర్ జీవన్ రెడ్డి అందించిన కథతో 'సింగరేణి జంగ్ సైరెన్' అనే సినిమా తెరకెక్కనుంది. 'ది అండర్ గ్రౌండ్ లైవ్స్' అనేది ట్యాగ్ లైన్. ఈ మూవీ ద్వారా వివేక్ ఇనుగుర్తి దర్శకునిగా పరిచయం కానున్నారు. ధూమ్ర వారాహి బ్యానర్‌పై ఈ చిత్రం రూపొందనుంది. ''1999లో సింగరేణిలో జరిగిన ఒక వాస్తవ ఘటన ఆధారంగా 'ది అండర్ గ్రౌండ్ లైవ్స్' సినిమా తెరకెక్కనుంది. ఈ సర్వైవల్ డ్రామా మూవీకి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి. త్వరలోనే సినిమాని సెట్స్ పైకి తీసుకెళతాం. ఈ చిత్రంలోని నటీనటులు, ఇతర వివరాలు ప్రపంచ కార్మిక దినోత్సవం అయిన మేడే(మే 1)న ప్రకటించనున్నాం'' అని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: రాకీ వనమాలి, సంగీతం: సురేష్ బొబ్బిలి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్: లలన్ మహేంద్ర, టి.మురళి రఘువరన్.



పారిస్ ఒలింపిక్స్‌కు రోయర్ బల్‌రాజ్ అర్హత

పారిస్ ఒలింపిక్స్ రోయింగ్ క్రీడాంశంలో భారత్‌కు తొలి బెర్త్ లభించింది. దక్షిణ కొరియాలో ఆదివారం జరిగిన వరల్డ్ ఆసియా ఓసియానియా ఒలింపిక్ క్వాలిఫయింగ్ టోర్నీలో ఇండియన్ ఆర్మీకి చెందిన 25 ఏళ్ల బల్‌రాజ్ పన్వర్ మూడో స్థానంలో నిలిచాడు. పురుషుల సింగిల్ స్కల్ 2000 మీటర్ల రేసును హరియాణాకు చెందిన బల్‌రాజ్ 7ని:01.27 సెకన్లలో ముగించి పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించాడు.

చైనా గ్రాండ్‌ప్రిలో వెర్‌స్టాపెన్‌దే విజయం

ఈ ఏడాది ఫార్ములావన్ సీజన్‌లో రెడ్‌బుల్ జట్టు డ్రైవర్ వెర్‌స్టాపెన్ తన జోరు కొనసాగిస్తూ నాలుగో విజయాన్ని సొంతం చేసుకున్నాడు. షాంఘైలో ఆదివారం జరిగిన సీజన్ ఐదో రేసు చైనా గ్రాండ్‌ప్రిలో వెర్‌స్టాపెన్ విజేతగా నిలిచాడు. 'పోల్ పొజిషన్'తో రేసును ఆరంభించిన వెర్‌స్టాపెన్ నిర్ణీత 56 ల్యాప్‌లను ఒక గంటా 40 నిమిషాల 52.554 సెకన్లలో పూర్తి చేసి అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. నోరిస్ (మెక్‌లారెన్) రెండో స్థానంలో, పెరెజ్ (రెడ్‌బుల్) మూడో స్థానంలో నిలిచారు. తదుపరి రేసు మయామి గ్రాండ్‌ప్రి మే 5న జరుగుతుంది.



ఆధిక్యంలో గుకేశ్



టొరంటో: క్యాండిడేట్స్ చెస్ టోర్నీ ఓపెన్ విభాగంలో 13వ రౌండ్ తర్వాత భారత యువ గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేశ్ 8.5 పాయింట్లతో ఒంటరిగా ఆధిక్యంలో ఉన్నాడు. అలీరెజా ఫిరూజా (ఫ్రాన్స్)తో జరిగిన 13వ రౌండ్ గేమ్‌లో తమిళనాడుకు చెందిన 17 ఏళ్ల గుకేశ్ 63 ఎత్తుల్లో గెలిచాడు. నిపోమ్‌నిషి (రష్యా), నకమురా, కరువానా (అమెరికా) 8 పాయింట్లతో సంయుక్తంగా రెండో స్థానంలో ఉన్నారు. 13వ రౌండ్‌లో భారత ఇతర గ్రాండ్‌మాస్టర్లు ప్రజ్ఞానంద 89 ఎత్తుల్లో కరువానా చేతిలో ఓడగా... అబసోవ్ (అజర్‌బైజాన్)తో జరిగిన గేమ్‌ను విదిత్ 31 ఎత్తుల్లో 'డ్రా' చేసుకున్నాడు. మహిళల విభాగంలో అనా ముజిచుక్ (ఉక్రెయిన్)తో జరిగిన గేమ్‌ను భారత గ్రాండ్‌మాస్టర్ హంపి 45 ఎత్తుల్లో 'డ్రా' చేసుకోగా... వైశాలి 67 ఎత్తుల్లో టింగ్‌జీలె (చైనా)పై గెలిచింది.

రిత్విక్-నిక్కీ జోడీకి టైటిల్



అకాపుల్కో (మెక్సికో): జీఎన్‌పీ సెగురోస్ ఓపెన్ ఏటీపీ-125 చాలెంజర్ టెన్నిస్ టోర్నీలో హైదరాబాద్ ప్లేయర్ బొల్లిపల్లి రిత్విక్ చౌదరీ పురుషుల డబుల్స్ టైటిల్‌ను సాధించాడు. ఆదివారం జరిగిన ఫైనల్లో రిత్విక్-నిక్కీ పునాచా (భారత్) ద్వయం 7-6 (7/4), 7-5తో టాప్ సీడ్ ల్యూక్ జాన్సన్ (బ్రిటన్)-మన్సూరి (ట్యునిసియా) జంటను బోల్తా కొట్టించి విజేతగా నిలిచింది. రిత్విక్-నిక్కీ జోడీకి 9,350 డాలర్ల (రూ. 7 లక్షల 79 వేలు) ప్రైజ్‌మనీ, 125 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. రిత్విక్ కెరీర్‌లో ఇది మూడో ఏటీపీ చాలెంజర్ డబుల్స్ టైటిల్. గత ఏడాది అక్టోబర్‌లో ఇటలీలో జరిగిన ఒల్బ్లా ఓపెన్‌లో అర్జున్ ఖడేతో కలిసి తొలి టైటిల్ నెగ్గిన రిత్విక్ గత నెలలో మెక్సికోలో జరిగిన సాన్ లూయిస్ ఓపెన్‌లో నిక్కీతో కలిసి రెండో టైటిల్ సాధించాడు.


ఫెర్గూసన్ ఫిల్ సాల్ట్

బెంగళూరు రనౌట్

- ఆఖరి బంతికి ఓడిన ఆర్‌సీబీ
- ఏడో ఓటమితో ప్లే ఆఫ్స్ ఆశలు ఆవిరి!
- కోల్‌కతా ఖాతాలో ఐదో విజయం
- మెరిపించిన సాల్ట్, శ్రేయస్
- మలుపు తిప్పిన రసెల్ బౌలింగ్

కోల్‌కతా: చేతిలో 2 వికెట్లున్న బెంగళూరు ఆఖరి ఓవర్లో గెలవాలంటే 21 పరుగులు చేయాలి. దినేశ్ కార్తీక్ సహా బ్యాటర్లంతా అవుటవడంతో కోల్‌కతా గెలుపు దాదాపు ఖాయమైంది. క్రీజులో ఉన్నది కరణ్ శర్మ, సిరాజ్‌లాంటి బౌలర్లే! స్టార్క్ వేసిన ఈ ఓవర్లో తొలి నాలుగు బంతుల్లో కరణ్ 3 సిక్స్‌లు బాదడంతో 2 బంతుల్లో 3 పరుగుల సమీకరణం అనూహ్యంగా బెంగళూరువైపు మొగ్గేలా చేసింది. ఒక్కసారిగా నరాలు తెగే ఉత్కంఠ... ఐదో బంతికి కరణ్ రిటర్న్ క్యాచ్‌తో స్టార్క్‌కు చిక్కాడు. 1 బంతికి 3 పరుగులు చేయాల్సి ఉండగా ఫెర్గూసన్ రెండో పరుగు తీసే లోపే సాల్ట్ మెరుపు వేగంతో వికెట్లను పడేశాడు. అంతే రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) పరుగు తేడాతో ఓటమి పాలైంది. కోల్‌కతా ఖాతాలో ఐదో విజయం చేరింది. ఆదివారం జరిగిన ఈ ఐపీఎల్ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతా నైట్‌రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 222 పరుగుల భారీస్కోరు చేసింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ (14 బంతుల్లో 48; 7 ఫోర్లు, 3 సిక్స్‌లు) మెరుపు వేగంతో బ్యాటింగ్ చేయగా, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (36 బంతుల్లో 50; 7 ఫోర్లు, 1 సిక్స్) విలువైన ఇన్నింగ్స్ ఆడాడు. రింకూ సింగ్ (16


రసెల్

బంతుల్లో 24; 2 ఫోర్లు, 1సిక్స్), 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' రసెల్ (20 బంతుల్లో 27 నాటౌట్; 4 ఫోర్లు), రమణ్‌దీప్ (9 బంతుల్లో 24 నాటౌట్; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) ధాటిగా ఆడారు.

జాక్స్, పటిదార్ మెరుపులతో...

కోహ్లి (7 బంతుల్లో 18; 1 ఫోర్, 2 సిక్స్‌లు), డుప్లెసిస్ (7) అవుటయ్యాక కూడా ఆర్‌సీబీ... జాక్స్ (32 బంతుల్లో 55; 4 ఫోర్లు, 5 సిక్స్‌లు), రజత్ పటిదార్ (23 బంతుల్లో 52; 3 ఫోర్లు, 5 సిక్స్‌లు)ల సిక్సర్లతో గెలుపు దారిలో కనిపించింది. 11 ఓవర్లలో ఆర్‌సీబీ 137/2 స్కోరు చేసింది. 12వ ఓవర్ వేసిన రసెల్ జోరు మీదున్న జాక్స్, పటిదార్‌లను అవుట్ చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. 13వ ఓవర్ వేసిన నరైన్ కూడా గ్రీన్ (6), మహిపాల్ (4)లను అవుట్ చేయడంతో బెంగళూరు కష్టాల్లో పడింది. తర్వాత ప్రభుదేశాయ్ (24), దినేశ్ కార్తీక్ (25) కీలకదశలో నిష్క్రమించారు. చివరి ఓవర్లో కరణ్ ఆశలు రేకెత్తించినా బెంగళూరు విజయానికి చేరువై దూరమైంది.

స్కోరు వివరాలు

కోల్‌కతా నైట్‌రైడర్స్ ఇన్నింగ్స్: సాల్ట్ (సి) పటిదార్ (బి) సిరాజ్ 48; నరైన్ (సి) కోహ్లి (బి) యశ్ 10; రఘువంశీ (సి) గ్రీన్ (బి) యశ్ 3; వెంకటేశ్ (సి) మహిపాల్ (బి) గ్రీన్ 16; శ్రేయస్ (సి) డుప్లెసిస్ (బి) గ్రీన్ 50; రింకూ సింగ్ (సి) యశ్ (బి) ఫెర్గూసన్ 24; రసెల్ (నాటౌట్) 27; రమణ్‌దీప్ (నాటౌట్) 24; ఎక్స్‌ట్రాలు 20; **మొత్తం (20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి) 222. వికెట్ల పతనం:** 1-56, 2-66, 3-75, 4-97, 5-137, 6-179. **బౌలింగ్:** సిరాజ్ 4-0-40-1, యశ్ దయాళ్ 4-0-56-2, ఫెర్గూసన్ 4-0-47-1, కరణ్ శర్మ 4-0-33-0, గ్రీన్ 4-0-35-2.

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఇన్నింగ్స్: కోహ్లి (సి అండ్ బి) హర్షిత్ రాణా 18; డుప్లెసిస్ (సి) వెంకటేశ్ (బి) వరుణ్ 7; జాక్స్ (సి) రఘువంశీ (బి) రసెల్ 55; పటిదార్ (సి) హర్షిత్ రాణా (బి) రసెల్ 52; గ్రీన్ (సి) రమణ్ దీప్ (బి) నరైన్ 6; ప్రభుదేశాయ్ (సి) రఘువంశీ (బి) హర్షిత్ రాణా 24; మహిపాల్ (సి అండ్ బి) నరైన్ 4; దినేశ్ కార్తీక్ (సి) సాల్ట్ (బి) రసెల్ 25; కరణ్ శర్మ (సి అండ్ బి) స్టార్క్ 20; సిరాజ్ (నాటౌట్) 0; ఫెర్గూసన్ (రనౌట్) 1; ఎక్స్‌ట్రాలు 9, **మొత్తం (20 ఓవర్లలో ఆలౌట్) 221. వికెట్ల పతనం:** 1-27, 2-35, 3- 137, 4-138, 5-151, 6-155, 7-187, 8-202, 9-220, 10-221. **బౌలింగ్:** హర్షిత్ 4-0-33-2, స్టార్క్ 3-0-55-1, వరుణ్ 4-0-36-1, నరైన్ 4-0-34-2, సుయశ్ 2-0-33-0, రసెల్ 3-0-25-3.

విజేత యూకీ-అల్బానో జోడీ

మ్యూనిక్: భారత టెన్నిస్ స్టార్ యూకీ బాంబ్రీ తన కెరీర్‌లో రెండో ఏటీపీ-250 టోర్నీ డబుల్స్ టైటిల్ సాధించాడు. బీఎండబ్ల్యూ ఓపెన్ ఏటీపీ-250 టోర్నీలో అల్బానో ఒలివెట్టి (ఫ్రాన్స్)తో కలిసి యూకీ విజేతగా నిలిచాడు. ఫైనల్లో యూకీ-ఒలివెట్టి జంట 7-6 (8/6), 7-6 (7/5)తో ఆంద్రియా మీస్-లెనార్డ్ స్ట్రఫ్ (జర్మనీ) జోడీపై గెలిచింది. టైటిల్ నెగ్గిన యూకీ జోడీకి 30,610 యూరోల (రూ. 27 లక్షల 16 వేలు) ప్రైజ్‌మనీ, 250 పాయింట్లు లభించాయి. గత ఏడాది యూకీ మలోర్కా ఓపెన్‌లో లాయిడ్ హారిస్ (దక్షిణాఫ్రికా)తో కలిసి తొలి ఏటీపీ టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు.



సాయికిశోర్ మాయాజాలం

పంజాబ్ కింగ్స్‌పై గుజరాత్ టైటాన్స్ విజయం

ముల్లాన్‌పూర్: అహ్మదాబాద్ గడ్డపై 200 లక్ష్యం విధించినా ఛేదించి గెలిచిన పంజాబ్ కింగ్స్‌ను వారి సొంతగడ్డపై గుజరాత్ టైటాన్స్ ఓడించి బదులు తీర్చుకుంది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' సాయికిశోర్ (4/33) స్పిన్ మాయాజాలం... రాహుల్ తెవాటియా (18 బంతుల్లో 36 నాటౌట్; 7 ఫోర్లు) మెరుపు బ్యాటింగ్‌తో టైటాన్స్ 3 వికెట్ల తేడాతో పంజాబ్ కింగ్స్‌పై విజయం సాధించింది. తొలుత పంజాబ్ కింగ్స్ సరిగ్గా 20 ఓవర్లలో 142 పరుగులు చేసి ఆలౌటైంది. ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ (21 బంతుల్లో 35; 3 ఫోర్లు, 3 సిక్స్‌లు), ఆఖర్లో హర్‌ప్రీత్ బ్రార్ (12 బంతుల్లో 29; 4 ఫోర్లు, 1 సిక్స్) ధాటిగా ఆడారు. ఈ టోర్నీలో నిలకడగా రాణిస్తున్న శశాంక్ సింగ్, అశుతోష్ శర్మ ఈసారి విఫలమయ్యారు. కెప్టెన్ స్యామ్ కరన్ (19 బంతుల్లో 20; 2 ఫోర్లు) మెరుగ్గా ఆడాడు. స్పిన్నర్ సాయికిశోర్ పంజాబ్‌ను అదేపనిగా దెబ్బమీద దెబ్బ తీశాడు. నూర్ అహ్మద్, మోహిత్ శర్మ చెరో 2 వికెట్లు తీశారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన గుజరాత్ టైటాన్స్ 19.1 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 146 పరుగులు చేసి గెలిచింది. కెప్టెన్ శుబ్‌మన్ గిల్ (29 బంతుల్లో 35; 5 ఫోర్లు), సాయి సుదర్శన్ (34 బంతుల్లో 31; 3 ఫోర్లు) రాణించారు. ఒకదశలో జట్టు స్కోరు 97 పరుగుల వద్ద నాలుగో వికెట్‌గా సుదర్శన్, 103 పరుగుల వద్ద ఒమర్జాయ్ (13) అవుట్ కావడంతో 28 బంతుల్లో 40 పరుగుల సమీకరణం వద్ద పంజాబ్ ఆశలు పెంచుకోగా తెవాటియా ధాటైన ఇన్నింగ్స్‌తో ప్రత్యర్థికి ఆ అవకాశం ఇవ్వలేదు. హర్షల్ పటేల్ 3, లివింగ్‌స్టోన్ 2 వికెట్లు తీశారు.

స్కోరు వివరాలు

పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్: స్యామ్ కరన్ (ఎల్బీడబ్ల్యూ) (బి) రషీద్ ఖాన్ 20; ప్రభ్‌సిమ్రన్ (సి) సాహా (బి) మోహిత్ 35; రోసో (ఎల్బీడబ్ల్యూ) (బి) నూర్ అహ్మద్ 9; జితేశ్ (బి) సాయికిశోర్ 13; లివింగ్‌స్టోన్ (సి) తెవాటియా (బి) నూర్ అహ్మద్ 6; శశాంక్ (సి అండ్ బి) సాయికిశోర్ 8; అశుతోష్ (సి) మోహిత్ (బి) సాయికిశోర్ 3; హర్‌ప్రీత్ సింగ్ (రనౌట్) 14; హర్‌ప్రీత్ బ్రార్ (సి) షారుఖ్ ఖాన్ (బి) సాయికిశోర్ 29; హర్షల్ (సి) షారుఖ్ ఖాన్ (బి) మోహిత్ 0; రబడ (నాటౌట్) 1; ఎక్స్‌ట్రాలు 4; **మొత్తం (20 ఓవర్లలో ఆలౌట్) 142. వికెట్ల పతనం:** 1-52, 2-63, 3-67, 4-78, 5-86, 6-92, 7-99, 8-139, 9-140, 10-142. **బౌలింగ్:** ఒమర్జాయ్ 2-0-13-0, సందీప్ 1-0-21-0, మోహిత్ శర్మ 4-0-32-2, రషీద్ ఖాన్ 4-0-15-1, నూర్ అహ్మద్ 4-0-20-2, సాయికిశోర్ 4-0-33-4, షారుఖ్ 1-0-7-0.


సాయికిశోర్

గుజరాత్ టైటాన్స్ ఇన్నింగ్స్: సాహా (సి) అశుతోష్ (బి) అర్ష్‌దీప్ 13; గిల్ (సి) రబడ (బి) లివింగ్‌స్టోన్ 35; సుదర్శన్ (బి) స్యామ్ కరన్ 31; మిల్లర్ (బి) లివింగ్‌స్టోన్ 4; ఒమర్జాయ్ (సి) జితేశ్ (బి) హర్షల్ 13; తెవాటియా (నాటౌట్) 36; షారుఖ్ ఖాన్ (బి) హర్షల్ 8; రషీద్ ఖాన్ (సి) రోసో (బి) హర్షల్ 3; సాయికిశోర్ (నాటౌట్) 0; ఎక్స్‌ట్రాలు 3; **మొత్తం (19.1 ఓవర్లలో 7 వికెట్లకు) 146. వికెట్ల పతనం:** 1-25, 2-66, 3-77, 4-97, 5-103, 6-138, 7-142. **బౌలింగ్:** రబడ 4-0-40-0, అర్ష్‌దీప్ 2.1-0-17-1, హర్షల్ 3-0-15-3, స్యామ్ కరన్ 2-0-18-1, హర్‌ప్రీత్ బ్రార్ 4-0-35-0, లివింగ్‌స్టోన్ 4-0-19-2.

ఐపీఎల్‌లో నేడు

రాజస్తాన్ × ముంబై
వేదిక: జైపూర్
రాత్రి 7: 30 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో సినిమా యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం

ఐపీఎల్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.రే
రాజస్తాన్	7	6	1	12	0.677
కోల్‌కతా	7	5	2	10	1.206
హైదరాబాద్	7	5	2	10	0.914
చెన్నై	7	4	3	8	0.529
లక్నో	7	4	3	8	0.123
గుజరాత్	8	4	4	8	-1.055
ముంబై	7	3	4	6	-0.133
ఢిల్లీ	8	3	5	6	-0.477
పంజాబ్	8	2	6	4	-0.292
బెంగళూరు	8	1	7	2	-1.046

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.రే-నెట్ రన్‌రేట్

భవిత

విద్య, ఉద్యోగ సమాచారం

నీట్ పీజీ-2024

న్యూఢిల్లీలోని నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ (ఎన్‌బీఈఎంఎస్).. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పోస్టు గ్రాడ్యుయేషన్(పీజీ)లో ప్రవేశాలకు నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్)-2024 పరీక్ష నిర్వహిస్తోంది. ఈ పరీక్ష ద్వారా ఎండీ/ఎంఎస్/పీజీ డిప్లొమా తదితర కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

» **అర్హత:** ఎంబీబీఎస్ డిగ్రీ/ప్రొవిజనల్ ఎంబీబీఎస్ ఉత్తీర్ణతతో పాటు ఏడాది ఇంటర్న్‌షిప్ పూర్తిచేసి ఉండాలి.
» **పరీక్ష విధానం:** కంప్యూటర్ ఆధారిత పరీక్ష. మొత్తం 200 ప్రశ్నలు ఉంటాయి. ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు. దీనికి నెగిటివ్ మార్కింగ్ ఉంటుంది. ప్రతి తప్పు సమాధానానికి ఒక మార్కు తగ్గిస్తారు. మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఉంటాయి. పరీక్ష ఇంగ్లిష్ మాధ్యమంలో ఉంటుంది. పరీక్ష సమయం 3 గంటల 30 నిమిషాలు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 06.05.2024
» **పరీక్ష తేది:** 23.06.2024.
» **ఫలితాల వెల్లడి:** 15.07.2024.
» **వెబ్‌సైట్:** https://natboard.edu.in

ఎన్‌ఎల్‌సీ ఇండియా లిమిటెడ్, కడలూరు జిల్లాలో 34 పోస్టులు

కడలూరు జిల్లా(తమిళనాడు)లోని నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన తలబిరా ప్రాజెక్ట్‌లో వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 34
» **పోస్టుల వివరాలు:** ఇండస్ట్రియల్ వర్కర్(డ్రాఫ్ట్స్‌మ్యాన్)-01, ఇండస్ట్రియల్ వర్కర్(ఎలక్ట్రీషియన్)-03, ఇండస్ట్రియల్ వర్కర్(ఫిట్టర్)-02, ఇండస్ట్రియల్ వర్కర్ (మెకానిక్-మోటార్ వెహికల్)-02, ఇండస్ట్రియల్ వర్కర్ (వైర్‌మ్యాన్)-01, క్లరికల్ అసిస్టెంట్-17, జూనియర్ ఇంజనీర్(సివిల్)-05, జూనియర్ ఇంజనీర్ (మెకానికల్) -02, జూనియర్ ఇంజనీర్(ఎలక్ట్రికల్)-01.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో 12వ తరగతి, ఐటీఐ, డిప్లొమా డిగ్రీ ఉత్తీర్ణులవ్వాలి. వయసు: 01.03.2024 నాటికి 35 ఏళ్లలోపు ఉండాలి.
» **వేతనం:** జూనియర్ ఇంజనీర్ పోస్టులకు రూ.38,000, క్లరికల్ అసిస్టెంట్, ఇండస్ట్రియల్ వర్కర్ పోస్టులకు రూ.30,000 ఉంటుంది.
» **ఎంపిక విధానం:** రాతపరీక్ష, ధ్రువపత్రాల పరిశీలన ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 24.04.2024
» **వెబ్‌సైట్:** https://www.nlcindia.in

హాల్ హైదరాబాద్‌లో అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టులు

హైదరాబాద్‌లోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్(హాల్), ఏవియోనిక్స్ డివిజన్‌లో పనిచేసేందుకు అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 06.
» **పోస్టుల వివరాలు:** అసిస్టెంట్ ఇంజనీర్(ఎలక్ట్రానిక్స్)-03, అసిస్టెంట్ ఇంజనీర్(మెకానికల్)-03.
» **అర్హత:** సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి. **వయసు:** 35 ఏళ్లు మించకూడదు.
» **వేతనం:** నెలకు రూ.30,000 నుంచి 1,20,000.
» **ఎంపిక విధానం:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తును ది మేనేజర్(హెచ్‌ఆర్) రిక్రూట్‌మెంట్, హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, ఏవియోనిక్స్ డివిజన్, బాలానగర్, హైదరాబాద్ చిరునామకు పంపించాలి.
» **దరఖాస్తులకు చివరితేది:** 08.05.2024.
» **వెబ్‌సైట్:** https://www.hal-india.co.in

ఎంఎస్‌ఎంఈలో డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలు

హైదరాబాద్‌లోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్(సీఐటీడీ).. సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమ(మినిస్ట్రీ ఆఫ్ మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్) వివిధ విభాగాల్లో డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

కోర్సుల వివరాలు

» డిప్లొమా ఇన్ టూల్, డై అండ్ మౌల్డ్ మేకింగ్ (డీటీడీఎం); డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్(డీఈసీఈ); డిప్లొమా ఇన్ ఆటోమేషన్ అండ్ రోబోటిక్స్ ఇంజనీరింగ్(డీఏఆర్‌ఈ); డిప్లొమా ఇన్ ప్రొడక్షన్ ఇంజనీరింగ్(డీపీఈ).
» **అర్హత:** జనరల్ అభ్యర్థులు 50 శాతం,ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులు మార్కులతో పదో తరగతి ఉత్తీర్ణులవ్వాలి. **గరిష్ఠ వయసు:** 19 ఏళ్లు మించకూడదు.
» **ఎంపిక విధానం:** సీఐటీడీ ప్రవేశ పరీక్ష ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తును ది ప్రిన్సిపల్ డైరెక్టర్, సీఐటీడీ, బాలానగర్, హైదరాబాద్ చిరునామకు పంపించాలి.
» **ఆన్‌లైన్ /ఆఫ్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 20.05.2024.
» **ప్రవేశ పరీక్షతేది:** 26.05.2024.
» **వెబ్‌సైట్:** https://www.citdindia.org

» యూపీఎస్సీ సీఎంఎస్‌ఈ-2024 నోటిఫికేషన్ విడుదల
» కేంద్ర ఆరోగ్య శాఖ పరిధిలో మెడికల్ ఆఫీసర్ పోస్టులు
» మొత్తం నాలుగు విభాగాల్లో 827 ఉద్యోగాల భర్తీ
» ప్రారంభ వేతన శ్రేణి రూ.56,100-రూ.1,77,500

కేంద్రంలో మెడికల్ ఆఫీసర్

ఎంబీబీఎస్ అర్హతతో కేంద్రంలో ఉన్నత స్థాయి కొలువు స్వాగతం పలుకుతోంది. యూపీఎస్సీ.. కంబైన్డ్ మెడికల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్(సీఎంఎస్‌ఈ)-2024కు నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ద్వారా కేంద్ర ఆరోగ్య శాఖ పరిధిలోని పలు విభాగాల్లో.. మెడికల్ ఆఫీసర్లుగా ఉద్యోగాలు సొంతం చేసుకోవచ్చు. రాత పరీక్ష, పర్సనాలిటీ టెస్టు ద్వారా ఎంపిక చేస్తారు. ఈ నేపథ్యంలో.. సీఎంఎస్‌ఈ-2024 వివరాలు, ఎంపిక ప్రక్రియ, పరీక్ష విధానం, ప్రిపరేషన్ తదితర వివరాలు..

ప్రస్తుత పరిస్థితుల్లో ఎంబీబీఎస్ ఉత్తీర్ణులు.. ఆ తర్వాత పీజీ, సూపర్ స్పెషాలిటీ కోర్సులు చేస్తేనే.. కెరీర్‌లో నిలదొక్కుకునే పరిస్థితి ఉంది. కాని సీఎంఎస్‌ఈ ద్వారా ఎంబీబీఎస్‌తోనే సుస్థిర కెరీర్ సొంతం చేసుకోవచ్చు.

మొత్తం 827 పోస్టులు

యూపీఎస్సీ తాజాగా విడుదల చేసిన సీఎంఎస్‌ఈ-2024 నోటిఫికేషన్ ప్రకారం- కేంద్ర ఆరోగ్య శాఖ పరధిలోని నాలుగు విభాగాల్లో మొత్తం 827 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులను రెండు కేటగిరీలుగా వర్గీకరించారు. ఇందులో కేటగిరీ-1లో సెంట్రల్ హెల్త్ సర్వీస్ సబ్ కేడర్‌లో జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్స్-163 పోస్టులు ఉన్నాయి. అదేవిధంగా కేటగిరీ-2లో.. రైల్వేలో అసిస్టెంట్ డివిజనల్ మెడికల ఆఫీసర్ పోస్టులు 450; న్యూఢిల్లీ మున్సిపల్ కౌన్సిల్‌లో జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ పోస్టులు 14, మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీలో జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ 200 పోస్టులు భర్తీ చేయనున్నారు.

అర్హతలు

ఎంబీబీఎస్ ఉత్తీర్ణత ఉండాలి. కోర్సు చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. వీరు ఇంటర్వ్యూ సమయానికి సర్టిఫికెట్లు చూపించాల్సి ఉంటుంది. అదే విధంగా.. కంపల్సరీ రొటేటింగ్ ఇంటర్న్‌షిప్‌లో ఉన్న విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే వీరికి ఇంటర్న్‌షిప్ పూర్తయ్యాకే అపాయింట్‌మెంట్ ఖరారు చేస్తారు.

వయసు

ఆగస్టు1, 2024 నాటికి 32 ఏళ్లు మించకూడదు. సెంట్రల్ హెల్త్ సర్వీస్‌లో సబ్‌కేడర్ జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ పోస్టుల అభ్యర్థులకు 2024, ఆగస్టు 1 నాటికి 35 ఏళ్లు మించకూడదు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు చొప్పున గరిష్ఠ వయో పరిమితిలో సడలింపు లభిస్తుంది.

ఆకర్షణీయ వేతనాలు

ఎంపికైే కొలువులో చేరిన వారికి పే లెవల్-10తో ప్రారంభ వేతనం ఉంటుంది. వేతన శ్రేణి రూ.56,100 - రూ.1,77,500 లభిస్తుంది.

రెండు దశల ఎంపిక ప్రక్రియ

సీఎంఎస్‌ఈ ద్వారా మెడికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి రెండు దశల ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తారు. తొలిదశలో రాత పరీక్ష ఉంటుంది. ఇందులో ప్రతిభ ఆధారంగా మలిదశలో ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.

తొలి దశ రాత పరీక్ష

- సీఎంఎస్‌ఈ ఎంపిక ప్రక్రియలో తొలిదశ రాత పరీక్ష రెండు పేపర్లుగా 500 మార్కులకు ఉంటుంది. ఒక్కో పేపర్‌కు 250 మార్కులు కేటాయించారు. అవి..
- **పేపర్-1:** జనరల్ మెడిసిన్ అండ్ పిడియాట్రిక్స్. ఈ పేపర్‌లో జనరల్ మెడిసిన్ నుంచి 96 ప్రశ్నలు, పిడియాట్రిక్స్ నుంచి 24 ప్రశ్నలు అడుగుతారు. ఇలా మొత్తం 120 ప్రశ్నలు ఉంటాయి.
- పేపర్-2ను మూడు భాగాలుగా వర్గీకరించారు. అవి.. ఎ) సర్జరీ; బి) గైనకాలజీ అండ్ ఆబ్‌స్టెట్రిక్స్; సి) ప్రివెంటివ్ అండ్ సోషల్ మెడిసిన్. ప్రతి విభాగం నుంచి 40 ప్రశ్నలు చొప్పున మొత్తం 120 ప్రశ్నలు అడుగుతారు. రెండు పేపర్లలోని ప్రశ్నలన్నీ ఆబ్జెక్టివ్ విధానంలోనే ఉంటాయి. నెగెటివ్ మార్కింగ్ నిబంధన కూడా ఉంది. ప్రతి తప్పు సమాధానానికి ఒక మార్కు తగ్గిస్తారు.



మలిదశలో పర్సనాలిటీ టెస్ట్

రాత పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా.. మలిదశలో పర్సనాలిటీ టెస్ట్(ఇంటర్వ్యూ) ఉంటుంది. పోస్టుల సంఖ్యను అనుసరించి 1:2లేదా 1:2.5 నిష్పత్తిలో పర్సనాలిటీ టెస్ట్‌కు ఎంపిక చేస్తారు. పర్సనాలిటీ టెస్ట్ 100 మార్కులకు ఉంటుంది. అభ్యర్థుల్లోని జనరల్ నాలెడ్జ్‌ను, వైద్య రంగం పట్ల వారికున్న సేవా దృక్పథాన్ని,వ్యక్తిత్వాన్ని, నాయకత్వ నైపుణ్యాలను పరిశీలిస్తారు. ఇందులోనూ ప్రతిభ చూపితే తుది జాబితాలో చోటు సాధిస్తే.. కొలువు ఖరారైనట్లే!

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
- **ఆన్‌లైన్ దరఖాస్తు చివరి తేదీ:** 2024, ఏప్రిల్ 30
- **ఆన్‌లైన్ దరఖాస్తు సవరణ అవకాశం:** మే 1 నుంచి మే 7 వరకు
- **సీఎంఎస్‌ఈ పరీక్ష తేదీ:** 2024, జూలై 14
- **తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, తిరుపతి, విశాఖపట్నం
- **వెబ్‌సైట్:** www.upsc.gov.in

రాత పరీక్షలో రాణించే మార్గం

- రెండు పేపర్లుగా నిర్వహించే తొలిదశ రాత పరీక్షలో రాణించేందుకు అభ్యర్థులు ఎంబీబీఎస్ అకడమిక్స్‌పై పట్టు సాధించాల్సి ఉంటుంది.
- పేపర్-1(జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్స్)లో కార్డియాలజీ, రెస్పిరేటరీ డిసీజెస్, గ్యాస్ట్రో ఇంటెస్టినల్, జెనిటో యూరినరీ, న్యూరాలజీ, హెమటాలజీ, ఎండోక్రినాలజీ, మెటబాలిక్ డిసీజెస్, ఇన్ఫెక్షన్స్-కమ్యూనికబుల్ డిసీజెస్, న్యూట్రిషన్/గ్రోత్, డెర్మటాలజీ, మస్కులో-స్కెలిటల్ సిస్టమ్, సైకియాట్రీ, జనరల్ మెడిసిన్ తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలి.అదే విధంగా పిడియాట్రిక్స్‌కు సంబంధించి కామన్ చైల్డ్‌హుడ్ ఎమర్జెన్సీస్, న్యూబార్న్ కేర్, నార్మల్ డెవలప్‌మెంటల్ మైల్ స్టోన్స్, ఇమ్యునైజేషన్ ఇన్ చిల్డ్రన్, ప్రత్యేక అవసరాలున్న చిన్నారులను గుర్తించడం, వారికి కల్పించే చికిత్స మార్గాలు, విధానాలు తదితర అంశాలపై దృష్టి పెట్టాలి.

పేపర్-2కు ఇలా

- పేపర్-2లోని మూడు విభాగాలకు సంబంధించి దృష్టి పెట్టాల్సిన అంశాలు..
- **సర్జరీ:** జనరల్ సర్జరీకి సంబంధించి గాయాలు, కాలేయం, రక్త నాళాలు, పేగులు, కణితులు, ఉదర సంబంధ సమస్యలు తదితరాలకు సంబంధించిన శస్త్రచికిత్సల అంశాల నుంచి ప్రశ్నలు వస్తాయి. వీటితోపాటు యూరలాజికల్ సర్జరీ, న్యూరో సర్జరీ, ఈఎన్‌టీ సర్జరీ, థొరాసిక్ సర్జరీ, ఆర్థోపెడిక్ సర్జరీ, ఆప్తమాలజీ, అనస్థీసియాలజీ, ట్రామటాలజీ అంశాలను ఔపోసన పట్టాలి.
- **గైనకాలజీ అండ్ ఆబ్‌స్టెట్రిక్స్:** ఈ విభాగానికి సంబంధించి గైనకాలజీలో అప్లయిడ్ అనాటమీ, అప్లయిడ్ ఫిజియాలజీ, జెనిటల్ ట్రాక్ట్‌లో ఇన్ఫెక్షన్లు, నియోప్లాస్మా, గర్భాశయం స్థానంలో మార్పులు, కన్వెన్షనల్ కాంట్రాసెప్టివ్స్, యూడీ, ఓరల్ పిల్స్, ఆపరేటివ్ ప్రొసీజర్, మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ అంశాలపై అవగాహన ఏర్పరచుకోవాలి.
- **ప్రివెంటివ్ అండ్ సోషల్ మెడిసిన్:** ఈ విభాగంలో మంచి మార్కుల కోసం సోషల్ అండ్ కమ్యూనిటీ మెడిసిన్, కాన్సెప్ట్ ఆఫ్ హెల్త్, డిసీజ్, ప్రివెంటివ్ మెడిసిన్, హెల్త్ అడ్మినిస్ట్రేషన్ అండ్ ప్లానింగ్, డెమోగ్రఫీ అండ్ హెల్త్ స్టాటిస్టిక్స్, ఎన్విరాన్‌మెంటల్ హెల్త్, న్యూట్రిషన్ అండ్ హెల్త్, ఆక్యుపేషనల్ హెల్త్, జెనిటిక్స్ అండ్ హెల్త్, ఇంటర్నేషనల్ హెల్త్, మెడికల్ సోషియాలజీ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్, మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్, నేషనల్ ప్రోగ్రామ్స్ అంశాలను ప్రత్యేక శ్రద్ధతో చదవాలి.

సమకాలీన సమస్యలపైనా

అభ్యర్థులు సమకాలీన ఆరోగ్య సమస్యలపైనా దృష్టిసారించాలి. ముఖ్యంగా కోవిడ్ పరిస్థితులు, వ్యాక్సిన్లు, వ్యాక్సిన్ ప్రయోగాలు తదితర అంశాల గురించి సమాచారం తెలుసుకోవాలి. అదే విధంగా అంతర్జాతీయంగా కోవిడ్ ప్రభావానికి గురైన దేశాలు, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ గణాంకాలు, నివేదికలు, యూఎన్‌ఓ నివేదికల్లోని ముఖ్యాంశాలపైనా అవగాహన ఏర్పరచుకోవాలి.

అకడెమిక్స్‌పై పట్టు

రాత పరీక్షలో మెరుగ్గా రాణించడానికి అభ్యర్థులు తమ అకడమిక్ పుస్తకాల ఆధారంగా ప్రిపరేషన్ సాగించాలి. ముందుగా పరీక్ష సిలబస్‌ను పరిశీలించి.. అకడమిక్స్‌లోని అంశాలతో బేరీజు వేసుకుంటూ అప్లికేషన్ ఓరియెంటేషన్‌తో చదవాలి. అదే విధంగా పాత ప్రశ్న పత్రాల సాధన కూడా ఉపకరిస్తుంది.

ప్రొబేషన్ నిబంధన

ఇండియన్ రైల్వేస్‌లో ఒక ఏడాది, మిగిలిన విభాగాల్లో రెండేళ్ల ప్రొబేషన్ పిరియడ్ ఉంటుంది. ఇండియన్ రైల్వేస్‌లో ప్రొబేషన్‌తో పాటు ఫౌండేషన్ కోర్సు విధానాన్ని కూడా అమలు చేస్తున్నారు. ప్రొబేషన్ పూర్తి చేసుకున్న వారిని జూనియర్ టైం స్కేల్ ఆఫీసర్లుగా శాశ్వత ప్రాతిపదికగా విధుల్లోకి తీసుకుంటారు.

- సీఎంఎస్‌ఈ ద్వారా ఆయా విభాగాలకు ఎంపికైన వారు భవిష్యత్తులో పదోన్నతులతో ఉన్నత స్థానాలకు చేరుకునే అవకాశం ఉంది.

స్టాక్ మార్కెట్లు (శుక్రవారం ముగింపు)

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▲	నిఫ్టీ ▲
559	151
73,088	22,147

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ప్లస్' చూడండి

విదేశీ సూచీలు

నాస్డాక్	15,282	▽	319
డోజోన్స్	37,986	▲	211
ఎఫ్టీఎస్ఈ 100	7,896	▲	19
డాక్స్	17,742	▲	95
షాంఘై	3,065	▽	9
నికాయ్	37,091	▽	964

అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

		కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	83.17	84.19
£	బ్రిటన్ పౌండ్	102.67	105.22
€	యూరో	87.86	90.22
¥	జపాన్ ఎన్ (100)	53.62	54.82
AU$	ఆస్ట్రేలియా డాలర్	52.57	54.49
S$	సింగపూర్ డాలర్	59.20	63.40
SAR	సౌదీ రియాల్	12.37	22.91
UAE D	యూఏఈ దిర్హామ్	21.84	23.61
¥	చైనా యువాన్	10.39	12.39

రేట్ల కోతతో రాణించేవి ఏవి?

- బంగారానికి అనుకూలం
- ఈక్విటీలకు గణనీయ నష్టాలు
- డాలర్‌కు స్వల్ప బలహీనత
- బాండ్ ఈల్డ్స్‌కు కష్టమే
- సంక్షోభాల రిస్క్ కాదనలేం

యావత్ ప్రపంచం ఆసక్తిగా ఎదురుచూస్తున్న ముఖ్యమైన ఘట్టాల్లో ఒకటి.. ఫెడ్ వడ్డీ రేట్ల తగ్గింపు ఎప్పుడు మొదలు పెడుతుందా? అని. ప్రస్తుతానికి ఇది జవాబు లేని ప్రశ్నే. ఫెడ్ ఇప్పటికైతే ఈ దిశగా ఎలాంటి సంకేతాలను పంపలేదు. కానీ, అనలిస్టులు ఎవరికి తోచినట్టు వారు అంచనాలు వేసుకుంటున్నారు. 2024 చివరికి తమ మధ్యస్థ ఫండ్ రేటు 4.6 శాతంగా ఉండొచ్చని మార్చిలో విడుదల చేసిన అంచనాల్లో ఫెడ్ పేర్కొంది. ప్రస్తుతానికి ఇది 5.37 శాతంగా ఉంది. రేట్ల కోత ముహూర్తం ఇంకా ఖరారు కాకపోయినప్పటికీ, ఈ ఏడాది చివరికి 0.75 శాతం మేర ఫెడ్ రేటు తగ్గించడానికి అవకాశాలున్నట్టు స్పష్టమవుతోంది. ఈ పరిస్థితుల్లో రేట్ల కోత ఆరంభమైన తర్వాత ఈక్విటీలు, బంగారం, బాండ్ల చలనం ఎలా ఉంటుందన్న దానిపై విశ్లేషకుల అంచనాలు ఎలా ఉన్నాయో చూద్దాం.





ఈ ఏడాది ముగిసేసరికి మరో ఆరు సార్లు ఫెడ్ సమావేశం కానుంది. సీఎంఈ ఫెడ్‌వాచ్ టూల్ ప్రకారం జూన్‌లో ఫెడ్ రేట్ల కోత చేపడుతుందన్న అంచనాలు 51 శాతంగా ఉన్నాయి. కానీ, ఇది నిజం కావాలని లేదు. ఎందుకంటే ఇజ్రాయెల్–పాలస్తీనా మధ్య యుద్ధం తీవ్రతరం కావడం.. ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణి దాడులతో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారాయి. ఈ తరుణంలో ఫెడ్ రేట్ల కోత ఆలస్యం కావచ్చు. కనుక ఇప్పుడా, అప్పుడా అని కాకుండా.. గతంలో ఫెడ్ వడ్డీ రేట్లు గరిష్టానికి చేరి అక్కడే కొనసాగడం.. అక్కడి నుంచి తగ్గించడం మొదలు పెట్టిన తర్వాత వివిధ సాధనాల పనితీరు ఎలా ఉందో చారిత్రక గణాంకాల ఆధారంగా తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.



ఈక్విటీలు

వడ్డీ రేట్లు గరిష్టాలకు చేరి అక్కడే కొనసాగిన అన్ని సందర్భాల్లోనూ ఈక్విటీలు ర్యాలీ చేయడాన్ని గమనించొచ్చు. 1989 నుంచి నాలుగు రేట్ల కోత కాలాలను పరిశీలించినప్పుడు.. అన్నింటిలోకి 2006 జూన్ నుంచి 2007 ఆగస్ట్ మధ్య ఈక్విటీలు బంపర్ రాబడులను ఇచ్చాయి. ఈ కాలంలో డోజోన్స్ 20 శాతం ర్యాలీ చేస్తే, నిఫ్టీ 43 శాతం లాభపడింది. రేట్లను తగ్గించే తరుణలో మాత్రం ఈక్విటీలు గణనీయంగా నష్టపోవడం కనిపించింది. డోజోన్స్‌తో పోలిస్తే నిఫ్టీలోనే నష్టాలు ఎక్కువగా వచ్చాయి. 2019 జూలై నుంచి 2020 మార్చి మధ్య ఫెడ్ వడ్డీ రేటును 2.25 శాతం నుంచి 0.25 శాతానికి తగ్గిస్తూ వచ్చింది. ఈ కాలలో డోజోన్స్ 12 శాతం నష్టపోయింది. కానీ, నిఫ్టీ 28 శాతం పతనాన్ని చూసింది. ఇక 1989 జూన్ నుంచి 1992 సెప్టెంబర్ కాలాన్ని ప్రత్యేకమైనదిగా చెప్పుకోవాలి. ఆ సమయంలో రేట్లు 9.75 శాతం నుంచి 3 శాతానికి దిగిరాగా.. ఈ కాలంలో డోజోన్స్ 32 శాతం లాభపడింది. చారిత్రక గణాంకాల ఆధారంగా చూస్తే.. ఫెడ్ వడ్డీ రేట్ల తగ్గింపు సమయంలో ఈక్విటీలు అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొనే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని తెలుస్తోంది. ప్రస్తుతం డోజోన్స్, నిఫ్టీ రెండూ ఆల్‌టైమ్ గరిష్టాల్లోనే ఉన్నాయి. కనుక ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండడం మంచిది. సాంకేతిక అనలిస్టుల విశ్లేషణ ప్రకారం.. రేట్ల కోత ఆరంభానికి ముందు నిఫ్టీ 23,650 వరకు ర్యాలీకి అవకాశం ఉంది. రేట్ల తగ్గింపు మొదలైన తర్వాత నిఫ్టీ 21,500–21,000 వరకు క్షీణించొచ్చని.. అమ్మకాలు మరింత తీవ్రమైతే 20,000–19,500 వరకు వెళ్లినా ఆశ్చర్యపోనవసరం లేదన్నది విశ్లేషణ.

బంగారం

1989–1992 కాలం మినహా, వడ్డీ రేట్లు గరిష్టాలకు చేరి అక్కడే కొనసాగిన కాలం, అక్కడి నుంచి వడ్డీ రేట్లు తగ్గిన అన్ని సందర్భాల్లో బంగారం ర్యాలీ చేయడం కనిపించింది. ఒక్క 1989–1992 మధ్య వడ్డీ రేట్లు గరిష్టాల్లో కొనసాగిన తరుణంలో బంగారం 6.5 శాతం క్షీణించింది. అంతే కాదు తర్వాత రేట్లు తగ్గించిన తరుణంలోనూ 3 శాతం నష్టపోయింది. మిగిలిన అన్ని సందర్భాల్లో రేట్ల కోత బంగారానికి అనుకూలించింది. సగటున 25 శాతం రాబడిని ఇచ్చింది. ఇక్కడి నుంచి వడ్డీ రేట్లు తగ్గే దశ ఉంది. దీనికితోడు భౌగోళిక ఉద్రిక్తతలు ప్రతికూలంగా మారుతున్నాయి. కనుక ఇక్కడి నుంచి బంగారం ర్యాలీకే ఎక్కువ అవకాశాలున్నట్టు తెలుస్తోంది.

కరెన్సీ

వడ్డీ రేట్లు గరిష్టాల్లో కొనసాగినప్పుడు.. అక్కడి నుంచి తగ్గించినప్పుడు డాలర్ ఇండెక్స్ పనితీరు మిశ్రమంగా ఉండడం కనిపించింది. కనుక రేట్ల కోత మొదలైన తర్వాత డాలర్ గమనం ఎటన్నది అంచనా వేయడం కష్టమే. కాకపోతే రెండు దశల్లోనూ డాలర్ బలహీనపడే ధోరణే ఎక్కువగా కనిపించింది. కొన్ని సందర్భాల్లో డాలర్ సగటున 2 శాతం మేర లాభపడగా, అదే బలహీనపడిన సందర్భాల్లో అది 10 శాతంగా ఉంది. కానీ మన రూపాయి విషయంలో భిన్నంగా ఉంది. రేట్ల తగ్గింపు దశల్లో డాలర్‌తో పోలిస్తే రూపాయి నష్టపోవడం కనిపించింది. 2001 జనవరి నుంచి 2003 మధ్య రేట్లు 6.5 శాతం నుంచి 1 శాతానికి తగ్గించారు. ఈ ఒక్కటి మాత్రం మినహాయింపు. ఈ దశలో రూపాయి 0.4 శాతం లాభపడింది. వడ్డీ రేట్లు ప్రస్తుత గరిష్టాల్లోనే కొనసాగించినంత కాలం డాలర్ ఇండెక్స్‌లో ప్రస్తుత ధోరణే కొనసాగొచ్చు. రేట్ల కోత మొదలైన తర్వాత డాలర్ బలహీనపడేందుకే అవకాశాలు ఉన్నాయి. రూపాయి ఇటీవల డాలర్‌తో బలహీనపడడం మొదలైంది. రేట్ల కోతతో మరింత నష్టపోవచ్చని తెలుస్తోంది. గతేడాది సెప్టెంబర్ నుంచి డాలర్‌తో రూపాయి 82.50–83.50 మధ్యే చలిస్తోంది. ఫెడ్ రేట్ల తగ్గింపు తర్వాత 85.75–86.25 వరకు క్షీణించొచ్చని అనలిస్టులు భావిస్తున్నారు.



బాండ్ ఈల్డ్స్

బాండ్లపై రాబడి (ఈల్డ్స్) అమెరికాలో, మన దగ్గరా ఒకే తీరులో చలిస్తుంటాయి. యూఎస్ 10ఏళ్ల ట్రెజరీ, భారత ప్రభుత్వ పదేళ్ల బాండ్ ఈల్డ్స్ రెండూ కూడా అమెరికాలో వడ్డీ రేట్లు గరిష్టానికి చేరడానికి ముందు, లేదంటే రేట్లను గరిష్ట స్థాయిల్లో కొనసాగించినప్పుడు శిఖర స్థాయికి చేరడం గమనించొచ్చు. రేట్ల కోత సైకిల్ మాత్రం బాండ్ ఈల్డ్స్‌కు ప్రతికూలమే. అమెరికాలో వడ్డీ రేటు (2007 ఆగస్ట్ సమయంలో) 5.25 శాతం నుంచి 0.25 శాతానికి (2008 డిసెంబర్) చేరిన కాలంలో యూఎస్ 10 ఏళ్ల ట్రెజరీ ఈల్డ్స్ 4.5 శాతం నుంచి 2.2 శాతానికి తగ్గాయి. భారత ప్రభుత్వ పదేళ్ల బాండ్ ఈల్డ్స్ 7.94 శాతం నుంచి 5.26 శాతానికి క్షీణించాయి. వడ్డీ రేట్లు ప్రస్తుతం గరిష్టానికి చేరి ఇక ఇక్కడి నుంచి తగ్గే అవకాశాలే ఉన్నందున.. బాండ్ ఈల్డ్స్ తగ్గుతాయనే చారిత్రక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. కనుక ఇన్వెస్టర్లు ఇక్కడి నుంచి బాండ్ ఈల్డ్స్ ర్యాలీ చేస్తాయనే అంచనాలపై బెట్టింగ్‌కు దూరంగా ఉంటే మంచిది.





వడ్డీ తగ్గింపు - సంక్షోభాలు

చారిత్రకంగా చూస్తే ఫెడ్ రేట్ల కోత చేపట్టిన రెండు సందర్భాల్లో సంక్షోభాలు చవిచూశాయి. 2000 సంవత్సరంలో యూఎస్‌లో వడ్డీ రేట్లు గరిష్టానికి చేరాయి. అదే ఏడాది మేలో 6.5 శాతానికి చేరింది. 2001 జనవరిలో ఒకసారి, మార్చిలో ఒకసారి రెండు విడతల్లో ఫెడ్ రేట్లు తగ్గించింది. అదే ఏడాది నవంబర్‌లో డాట్‌కామ్ బబుల్ ఏర్పడింది. 2006 జూన్‌లో ఫెడ్ రేటు 5.25 శాతం గరిష్టానికి చేరింది. 2007 సెప్టెంబర్‌లో మొదటిసారి ఫెడ్ రేటు తగ్గించింది. అదే ఏడాది డిసెంబర్‌లో ప్రపంచ ఆర్థిక మాంద్యం సంభవించింది. గతంలో మాదిరి ఈ విడత సంక్షోభం రావాలనేమీ లేదు. కానీ ఇన్వెస్టర్లు సదా అప్రమత్తంగా ఉండాలన్నది సూచన. భౌగోళిక ఉద్రిక్తతలు, ద్రవ్యోల్బణం వంటి సంక్షోభాలు ప్రస్తుతం పలు దేశాల ఎకానమీలపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. ఆయా సమస్యల పరిణామాలు ఎటు దారి తీస్తాయో ఎవ్వరూ చెప్పలేని పరిస్థితి ప్రస్తుతం నెలకొనడం ఇక్కడ ప్రధానంగా ప్రస్తావనాంశం.



వికసిత భారత్ లక్ష్యానికి కీలకంగా సీఎంఏలు



అశ్విన్ దల్వాడి
ఐసీఎంఏఐ ప్రెసిడెంట్

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: వికసిత భారత్ లక్ష్యాల సాధనలో కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్స్ (సీఎంఏ) కీలక పాత్ర పోషించగలరని ఐసీఎంఏఐ ప్రెసిడెంట్ అశ్విన్ జి. దల్వాడి తెలిపారు. వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం, వ్యయాల నియంత్రణ, రిస్కు మేనేజ్‌మెంట్ మొదలైన అంశాల్లో వారు సేవలు అందించగలరన్నారు. మరోవైపు, శరవేగంగా మారిపోతున్న వ్యాపార పరిస్థితులకు తగ్గట్లుగా కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్స్ సిలబస్‌ను సవరిస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే సమీక్ష ప్రక్రియ ప్రారంభించామని, 2026 జనవరి నుంచి సవరించిన సిలబస్‌ను ప్రవేశపెట్టే అవకాశం ఉందని ఆయన వివరించారు. ఈ కెరియర్‌లో రాణించాలంటే ఎప్పటికప్పుడు నైపుణ్యాలను పెంచుకుంటూ, ఆర్థిక వ్యవస్థ, సమాజంలో పరిణామాలపై అప్‌డేటెడ్‌గా ఉండాలని విద్యార్థులకు అశ్విన్ సూచించారు. ప్రస్తుతం పరిశ్రమ కేవలం సర్టిఫికెట్‌ను మాత్రమే చూడటం లేదని సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాలు కూడా ఉండాలని కోరుకుంటోందని వివరించారు. లక్ష మంది పైచిలుకు సీఎంఏలు, అయిదు లక్షల మంది పైగా విద్యార్థులతో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఎంఏఐ) .. సీఎంఏలకు సంబంధించి ప్రపంచంలోనే అతి పెద్ద ప్రొఫెషనల్ సంస్థగా ఉందని చెప్పారు.

ప్రస్తుతం శాప్ సర్టిఫికేషన్, మైక్రోసాఫ్ట్ సర్టిఫికేషన్, ఈ–ఫైలింగ్ వంటి శిక్షణ సదుపాయాలను విద్యార్థులకు కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. అలాగే 15 నెలల ప్రాక్టికల్ శిక్షణను తప్పనిసరి చేయడంతో పాటు బిజినెస్ డేటా అనలిటిక్స్, బిజినెస్ కమ్యూనికేషన్ మొదలైన అంశాలను కూడా ప్రవేశపెట్టినట్లు వివరించారు. సీఎంఏలు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలతో పాటు కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాల్లోనూ కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని చెప్పారు. చైర్మన్, ఎండీ, సీఈవో తదితర స్థాయిలో సేవలు అందిస్తున్నారని వివరించారు.

లేటెంట్ వ్యూ | ఆనంద్ రాఠీ | కొనొచ్చు


సాక్షి షేర్లు

ప్రస్తుత ధర: రూ. 508 టార్గెట్: రూ. 630

ఎందుకంటే: ఏఐ ఆధారిత బిజినెస్ ట్రాన్స్‌ఫార్మేషన్, రెవెన్యూ గ్రోత్ మేనేజ్‌మెంట్ సర్వీసులందించే డెసిషన్ పాయింట్‌లో తొలుత మెజారిటీ(70 శాతం) వాటాను కొనుగోలు చేయనుంది. తద్వారా డిజిటల్ అనలిటిక్స్ కన్సల్టింగ్, సొల్యూషన్లు అందించే లేటెంట్ వ్యూ అనలిటిక్స్ లిమిటెడ్ రిటైల్ సీపీజీ విభాగంలో మరింత బలపడనుంది. 2024 ఏడాదిలో డెసిషన్ పాయింట్ ఆదాయం 12.8 మిలియన్ డాలర్లుకాగా.. వార్షికంగా 50–60 శాతం వృద్ధిని సాధిస్తోంది. 30 శాతం నిర్వహణ లాభ(ఇబిటా) మార్జిన్లతో కంపెనీపరంగా 19 శాతం పురోగతిని అందుకుంది. డెసిషన్ పాయింట్‌లో 70 శాతం వాటా విలువ 39.1 మిలియన్ డాలర్లుకాగా, ఈవీ/అమ్మకాలతో పోలిస్తే 4.4 రెట్లు, 21 పీఈకి సమానం. నో క్యాష్, నో డెట్ ప్రాతిపదికన చేసిన మదింపు ఇది. 2024 మార్చికల్లా లేటెంట్ వ్యూ చేతిలో 147 మిలియన్ డాలర్ల నగదు నిల్వలను కలిగి ఉంది. వెరసి డెసిషన్ పాయింట్ కొనుగోలు తదుపరి 110 మిలియన్ డాలర్ల నగదు బ్యాలెన్స్‌ను కలిగి ఉంటుంది. డెసిషన్ పాయింట్‌లో మిగిలిన 30 శాతం వాటాను 2027 ఆర్థిక సంవత్సరం క్యూ1లో సొంతం చేసుకోనుంది. ఈ కొనుగోలు ద్వారా కంపెనీ ఆదాయానికి 17 శాతం జత కలవనున్నట్లు అంచనా. ఫలితంగా 2025కల్లా కన్సాలిడేటెడ్ ఆదాయం 108 మిలియన్ డాలర్లకు చేరే అవకాశముంది. డెసిషన్ పాయింట్ పూర్తిగా విదేశాలలో కార్యకలాపాలు సాగిస్తోంది. అత్యంత లాభదాయకంగా నిలుస్తోంది. రెండు కంపెనీల కలయిక రెండేళ్లలో (2025–26) అర్థవంతమైన మార్పులకు దారి చూపవచ్చని అంచనా.



ముందస్తు రిటైర్మెంట్‌కు ఎంత కావాలి?



ధీరేంద్ర కుమార్
సీఈవో, వ్యాల్యూ రీసెర్చ్

మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు నష్టాలను చూపిస్తుంటే.. విక్రయించి, మంచి రాబడులు ఇచ్చే ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేయడం మంచి ఆలోచనేనా?

– మునావర్

వైదొలిగే నిర్ణయానికి ముందు.. మీరు పెట్టుబడులు పెట్టిన మ్యూచువల్ ఫండ్ పథకం పనిచేసే విభాగంలోని ఇతర పథకాల పనితీరు కూడా ఒకసారి విశ్లేషించాలి. వాటి పనితీరు కూడా ఇదే మాదిరి తగ్గిందా..? లేక మీరు ఇన్వెస్ట్ చేసిన పథకం పనితీరు మాత్రమే తగ్గిందా? చూడాలి. మీరు ఇన్వెస్ట్ చేసిన ఫండ్ ఎన్‌ఏవీ క్షీణించడానికి ఎన్నో కారణాలు ఉండొచ్చు. స్టాక్ మార్కెట్ పడిపోయినా రాబడులు తగ్గుతాయి. ఒక్కో పథకం ఒక్కో కాలంలో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ ఉంటుంది. అది చూసి ఒక పథకం నుంచి మరో పథకంలోకి మారిపోవడం సరైన నిర్ణయం కాదు. కాకపోతే ఏదైనా ఒక పథకం వరుసగా రెండు నుంచి మూడేళ్ల పాటు ప్రతికూల పనితీరే చూపిస్తున్నట్టు అయితే, అప్పుడు పెట్టుబడులను వెనక్కి తీసుకోవడం గురించి ఆలోచన చేయవచ్చు. దీనికంటే ముందు తక్కువ పనితీరు చూపించడం వెనుక కారణాన్ని గుర్తించాలి. ఫండ్ మేనేజర్‌లో మార్పు కారణంగా రాబడులు తగ్గితే మాత్రం, మీ పెట్టుబడులను తీసుకుని బయటకు రావచ్చు. ఒకవేళ ఫండ్ మేనేజర్‌లో మార్పు లేకపోతే.. రాబడులు మందగించడానికి గల కారణాన్ని సాధారణంగా వారు మీడియాకు వెల్లడించే ప్రయత్నం చేస్తుంటారు. లేదంటే ఆయా ఫండ్ సంస్థ నెలవారీ న్యూస్‌లెటర్‌లోనూ సమాచారాన్ని వెల్లడిస్తుంటారు. పథకం పెట్టుబడుల విధానం వల్ల కూడా తాత్కాలికంగా రాబడులు మెరుగ్గా ఉండకపోవచ్చు. అలాంటి సందర్భాల్లో పథకం పనితీరును తప్పుబట్టడం సరైనది కాకపోవచ్చు. ఉదాహణకు గ్రోత్ ఆధారిత విధానంతో పోలిస్తే వ్యాల్యూ ఆధారిత పెట్టుబడుల విధానం కాస్త ఆలస్యంగా ఫలితాలను ఇస్తుంది. అటువంటప్పుడు మీరు పెట్టుబడులను కొనసాగించొచ్చు. ప్రతి ఒక్క ఇన్వెస్టర్ తాను ఎంపిక చేసుకున్న పథకం అన్ని కాలాల్లోనూ అద్భుత పనితీరు చూపించాలంటే, ఆచరణలో సాధ్యం కాదు. అన్ని పథకాలు సానుకూల, ప్రతికూల సందర్భాలను ఎదుర్కొంటూ వెళుతుంటాయి. కనుక పెట్టుబడులను వెనక్కి తీసుకునే ముందు ఈ అంశాలన్నింటినీ చూడాలి.

నేను 40 ఏళ్లకే రిటైర్మెంట్ తీసుకోవాలని అనుకుంటున్నాను. రిటైర్మెంట్ కోసం ఎంత ఫండ్ కావాలో ఎలా తెలుసుకోవాలి?

– శ్రీమన్నారాయణ భట్టు

రిటైర్మెంట్‌కు ఎంత కావాలో నిర్ణయించుకునే విషయంలో ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. ద్రవ్యోల్బణం మీ జీవన వ్యయాలను పెంచుతుంది. కనుక ప్రస్తుతం మీ వార్షిక వ్యయాలు ఎంతన్నది లెక్కించుకోవాలి. ఈ మొత్తానికి ఏటా 6 శాతం ద్రవ్యోల్బణాన్ని రిటైర్మెంట్ పీరియడ్ వరకు కలపాలి. రిటైర్మెంట్ తర్వాత ఎంత కాలం పాటు అంచనాగా జీవిస్తారో.. అన్నేళ్లతో దీన్ని హెచ్చించాలి. ఉదాహరణకు ప్రస్తుతం మీకు నెలవారీ ఖర్చులు రూ.50 వేలు ఉన్నాయనుకుంటే, ఏడాదికి రూ.6 లక్షలు అవుతుంది. ఇక్కడి నుంచి మరో పదేళ్లలో రిటైర్ అవుతారు. ఈ పదేళ్ల కాలానికి 6 శాతం ద్రవ్యోల్బణం కలిపి చూస్తే ప్రస్తుతం ఉన్న వార్షిక జీవన వ్యయం రూ.6 లక్షలు కాస్తా, పదేళ్ల తర్వాత 10.74 లక్షలకు పెరుగుతుంది. మీరు 48 ఏళ్లకు రిటైర్మెంట్ తీసుకుని, 80 ఏళ్ల వరకు జీవించి ఉంటారని అనుకుంటే, అప్పుడు రిటైర్మెంట్ తర్వాత 32 ఏళ్ల జీవన కాలం ఉంటుంది. 32 ఏళ్లను వార్షిక జీవన వ్యయం 10.74 లక్షలతో లెక్కిస్తే అప్పుడు రూ.3.44 కోట్లు అవుతుంది. ఈ మొత్తం రిటైర్మెంట్ ఫండ్‌గా కావాల్సి ఉంటుంది.

కోడిగుడ్లు (హోల్‌సేల్–నెక్ / 100కు రూ.లలో)


22-4-2024 ఫామ్ ధర...

విశాఖ	411–00
చిత్తూరు	493–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	397–00
విజయవాడ	397–00
రిటైల్ ధర (డజను)	60.00
హైదరాబాద్	390–00
వరంగల్	392–00
రిటైల్ ధర	4.50

65 ఏళ్లు దాటినా కొత్త హెల్త్ పాలసీ

వయో పరిమితి తొలగించిన రెగ్యులేటర్

న్యూఢిల్లీ: ఆరోగ్య బీమా మార్కెట్‌ను విస్తరించడంతో పాటు ఆరోగ్య సంరక్షణ వ్యయాల భారం నుంచి ప్రజలకు తగినంత రక్షణ కల్పించే దిశగా బీమా రంగ నియంత్రణ సంస్థ ఐఆర్‌డీఏఐ చర్యలు తీసుకుంది. వ్యక్తులు హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకోవడానికి 65 ఏళ్ల వయో పరిమితిని తొలగించింది. ఇప్పటివరకు ఉన్న నిబంధనల ప్రకారం 65 ఏళ్ల వయస్సు వరకే కొత్త ఆరోగ్య బీమా పాలసీని తీసుకోవడానికి వీలుంది. అయితే, తాజాగా ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త సవరణ ప్రకారం వయస్సుతో సంబంధం లేకుండా ఎవరైనా కొత్త హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీని కొనుగోలు చేయొచ్చు. అన్ని వయస్సులు, వర్గాల వారికి (సీనియర్ సిటిజన్లు, విద్యార్థులు, పిల్లలు, మెటర్నిటీ) అనువైన ఆరోగ్య బీమా పథకాలను రూపొందించడంపై బీమా సంస్థలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించింది. అలాగే ముందు నుంచి ఏ రకమైన అనారోగ్యాలు ఉన్న వారికైనా (ప్రీ–ఎగ్జిస్టింగ్ మెడికల్ కండీషన్) కవరేజీనిచ్చేలా హెల్త్ పాలసీల రూపకల్పన చేయాలని పేర్కొంది. ట్రావెల్ పాలసీలను కేవలం జనరల్, హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థలే ఆఫర్ చేయాలి. ఆయుష్ ట్రీట్‌మెంట్ కవరేజీపై ఎటువంటి పరిమితి ఉండదు. ఆయుర్వేద, యోగా, నేచురోపతి, యునానీ, సిద్ధ, హోమియోపతి కింద చికిత్సలకు సైతం ఎటువంటి పరిమితి లేకుండా సమ్ ఇన్సూర్డ్ వరకు కవరేజీ వర్తిస్తుంది.



యుఫో మూవీజ్ | వెంచురా సెక్యూరిటీస్ | కొనొచ్చు

ప్రస్తుత ధర: రూ. 144 టార్గెట్: రూ. 214

ఎందుకంటే: ఎంటర్‌టైన్‌మెంట్ రంగ కంపెనీ యుఫో మూవీజ్ ఇండియా లిమిటెడ్ రానున్న కాలంలో పటిష్ట పనితీరు చూపేందుకు వీలుంది. కంపెనీ ఇటీవలే టీఎస్ఆర్ ఫిల్మ్స్‌ను కొనుగోలు చేసింది. దీంతో కంపెనీ నిర్వహణలోని మొత్తం స్క్రీన్ల సంఖ్య 3,808ను తాకాయి. 2023 సెప్టెంబర్‌లో వీటి సంఖ్య 3,303గా నమోదైంది. ఈ బాటలో కంపెనీ మొత్తం ఆదాయం సైతం 2022–23లో సాధించిన రూ. 396 కోట్ల నుంచి 2026–27 ఆర్థిక సంవత్సరానికల్లా రూ. 639 కోట్లకు పుంజుకోగలదని అంచనా. వార్షికంగా సగటున దాదాపు 13 శాతం పురోగతిని అందుకోగదని భావిస్తున్నాం. అప్పటికల్లా నిర్వహణ సామర్థ్యం ఫలితంగా కన్సాలిడేటెడ్ నిర్వహణ లాభం(ఇబిటా) దాదాపు 40 శాతం స్థాయిలో జంప్‌చేసే అవకాశముంది. దీంతో ఇబిటా రూ. 122 కోట్లకు చేరగలదని ఊహిస్తున్నాం. ఈ ప్రభావంతో 2023లో నమోదైన రూ. 21 కోట్ల నికర నష్టం స్థానే 2024లో టర్న్‌అరౌండ్ ఫలితాలు సాధించే వీలుంది. రూ. 16 కోట్ల నికర లాభం ఆర్జించవచ్చు. ఆపై రానున్న మూడేళ్లపాటు వార్షిక ప్రాతిపదికన నికర లాభం 32.2 శాతం చొప్పున మెరుగుపడగలదని అంచనా. వెరసి 2027కల్లా రూ. 37 కోట్లను అధిగమించే అవకాశముంది. 2024తో పోలిస్తే 2027కల్లా నిర్వహణ లాభ(ఇబిటా) మార్జిన్లు 11 శాతం బలపడి 19.1 శాతానికి, నికర లాభమార్జిన్లు 1.9 శాతం పుంజుకుని 5.9 శాతానికి చేరవచ్చని భావిస్తున్నాం. అయితే ప్రకటనల విభాగం మందగించడం, సినిమా ప్రేక్షకులు తగ్గడం, క్యూబ్‌తో ఏర్పాటు చేసుకున్న జేవీ ముగిసిపోవడం వంటి అంశాలు ప్రధాన రిస్కులుగా పేర్కొనవచ్చు.



గమనిక: ఈ కాలమ్‌లో షేర్లపై ఇచ్చిన సలహాలు వివిధ బ్రోకరేజ్ సంస్థలు వ్యక్తం చేసిన అభిప్రాయాలు మాత్రమే

24 నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు

- 23న పాఠశాలలకు ఆఖరి పనిదినం
- జూన్ 12వ తేదీ పునఃప్రారంభం

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ప్రభుత్వం ఈ నెల 24వ తేదీ నుంచి అన్ని పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటించింది. ఇప్పటికే పదో తరగతి పరీక్షలు పూర్తయ్యాయి. ఫలితాలను ప్రకటించడానికి అధికారులు సమాయత్తమవుతున్నారు. ప్రస్తుతం ఒకటి నుంచి తొమ్మిదో తరగతి వరకు విద్యార్థులకు ఒంటిపూట బడులు కొనసాగుతున్నాయి. వారికి కూడా వార్షిక పరీక్షలు ముగింపు దశకు చేరుకోవడంతో ఈ నెల 24 నుంచి వేసవి సెలవులు ఇస్తున్నట్లు విద్యాశాఖ అధికారికంగా ప్రకటించింది. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఈ నెల 23వ తేదీ ఆఖరి పని దినమని, అదేరోజు విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను అందించనున్నట్లు తెలిపింది. జూన్ 12వ తేదీన పాఠశాలలు పునఃప్రారంభమవుతాయని వెల్లడించింది. తమ ఆదేశాలు పాటించకుండా ఎవరైనా పాఠశాలలను నడిపితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టంచేసింది. వేసవి సెలవుల దృష్ట్యా విద్యార్థులు ఇళ్లవద్ద జాగ్రత్తలను పాటించాలని విద్యాశాఖ సూచనలు చేసింది.

ముగిసిన ఆదర్శ పాఠశాలల ప్రవేశ పరీక్ష

సాక్షి, అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా 164 ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్స్)ల్లో ప్రవేశాలకు ఆదివారం నిర్వహించిన అర్హత పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఆరో తరగతి ప్రవేశం కోసం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరిగింది. మొత్తంగా 36,079 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 31,376 మంది పరీక్షకు హాజరయ్యారు. గతేడాదితో పోలిస్తే అత్యధికంగా 87 శాతం హాజరు నమోదైంది. ప్రవేశ పరీక్షకు స్టేట్ అబ్జర్వర్‌గా ఆదర్శ పాఠశాలల జాయింట్ డైరెక్టర్ ఎంవీ కృష్ణారెడ్డి కర్నూలు జిల్లా, సిరివెళ్లలోని స్థానిక ఆదర్శ పాఠశాలలో పరీక్షల తీరును పర్యవేక్షించారు. పరీక్ష రాస్తున్న విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల హెచ్ఎం డాక్టర్ ఇష్రత్ బేగం, సిరివెళ్ల ఎంఈఓ శంకర్ ప్రసాద్ తదితరులున్నారు.

ఏఎన్‌యూ పీజీసెట్ నోటిఫికేషన్ విడుదల

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సెల్ఫ్ సపోర్ట్ కేటగిరీ పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఏఎన్‌యూ అడ్మిషన్ల డైరెక్టర్ డాక్టర్ అనిత తెలిపారు. ఈ మేరకు ఏఎన్‌యూ పీజీ సెట్–2024 నోటిఫికేషన్ విడుదల చేశామని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. సెల్ఫ్ సపోర్ట్ కేటగిరీ కోర్సుల్లో ఎంఏ, ఎం.కామ్, ఎంఎస్సీ, ఎంఏ జర్నలిజం, పెర్ఫార్మింగ్ ఆర్ట్స్, ఎమ్ఎల్ఐఎస్‌సీ, ఎంఈడీ, ఎంపీఈడీ వంటి కోర్సులు ఉన్నాయని తెలిపారు. వివరాలకు యూనివర్సిటీ వెబ్ సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

యూజీసీ నెట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

మే 10వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

- ఈ సారి ఓఎంఆర్ పద్ధతిలో పరీక్ష
- జూన్ 16న దేశవ్యాప్తంగా పరీక్ష
- నోటిఫికేషన్ విడుదల చేసిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ
- డిగ్రీ నాలుగో ఏడాది చదువుతున్న విద్యార్థులకూ దరఖాస్తుకు అవకాశం



సాక్షి, అమరావతి: జాతీయ అర్హత పరీక్ష (యూజీసీ నెట్) జూన్ 2024కు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నోటిఫికేషన్ విడుదల చేసింది. ఉన్నత విద్యలో వృత్తి అభ్యాసనలో భాగంగా 83 సబ్జెక్టుల్లో జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ (జేఆర్ఎఫ్)– అసిస్టెంట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్–పీహెచ్‌డీ ప్రవేశం, కేవలం పీహెచ్‌డీలో ప్రవేశానికి అర్హత పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. మే 10వ తేదీలోగా ugcnet.nta.ac.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని, 12వ తేదీలోగా పరీక్ష రుసుము చెల్లించాలని సూచించింది. యూజీసీ గుర్తించిన వర్సిటీ నుంచి జనరల్ విద్యార్థులు పీజీలో 55 శాతం, ఇతరులు 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన వారు ఈ పరీక్షకు అర్హులుగా పేర్కొంది. పీహెచ్‌డీ కలిగిన వారికి 5 శాతం మార్కుల్లో సడలింపు ఇస్తున్నట్టు తెలిపింది.

ఈ ఏడాది నుంచి కొత్తగా..

నాలుగు సంవత్సరాల గ్రాడ్యుయేషన్ లేదా 8 సెమిస్టర్ల యూజీ కోర్సును అభ్యసిస్తున్న విద్యార్థుల్లో చివరి సంవత్సరం/చివరి సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులు జూన్ నెట్ పరీక్షకు అర్హులుగా యూజీసీ ప్రకటించింది. నాలుగేళ్ల గ్రాడ్యుయేషన్ చేస్తున్న అభ్యర్థులు ఏదైనా సబ్జెక్ట్‌లో నెట్ పరీక్షకు హాజరయ్యే అవకాశం ఇచ్చింది. అంటే, వారు గ్రాడ్యుయేషన్ చేసిన సబ్జెక్టుల్లో మాత్రమే నెట్ పరీక్షకు హాజరుకావాలని ఎటువంటి నిబంధన లేదు. అయితే, అభ్యర్థి నెట్ పరీక్ష సబ్జెక్టుల నుంచి పీహెచ్‌డీ చేయాలనుకుంటున్న సబ్జెక్టును ఎంచుకోవాలి.

ఏటా రెండుసార్లు

దేశవ్యాప్తంగా ఏటా రెండు సెషన్లలో జూన్, డిసెంబర్‌లో యూజీసీ నెట్ పరీక్షలను ఎన్‌టీఏ నిర్వహిస్తోంది. ఏటా 8 నుంచి 10 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకుంటున్నారు. గత డిసెంబర్‌లో 292 పట్టణాల్లో నిర్వహించిన పరీక్షకు 9.45 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా 6.95 లక్షల మంది పరీక్ష రాశారు. వారిలో 58,794 మంది అర్హత సాధించారు. ఇందులో 53,762 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్, 5,032 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్, జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ (జేఆర్ఎఫ్) రెండింటికీ అర్హులుగా నిలిచారు.

ఓఎంఆర్ పద్ధతిలో పరీక్ష

- యూజీసీ నెట్‌ను ఓఎంఆర్ (పెన్ అండ్ పేపర్) పద్ధతిలో జూన్ 16న నిర్వహిస్తుంది
- ఆబ్జెక్టివ్ విధానంలో రెండు పేపర్లలో కలిపి మొత్తం 300 మార్కులకు పరీక్ష ఉంటుంది
- నెగెటివ్ మార్కుల నిబంధన లేదు
- రెండు పేపర్లలో కలిపి జనరల్ కేటగిరీ అభ్యర్థులు 40 శాతం, ఇతరులు 35 శాతం మార్కులు సాధిస్తే యూజీసీ నెట్‌కు అర్హత సాధిస్తారు
- అసిస్టెంట్ ప్రొఫెసర్, జేఆర్ఎఫ్‌కు కటాఫ్‌ను ఫలితాల తర్వాత ప్రకటిస్తారు
- జనరల్ కేటగిరీ అభ్యర్థులు రూ.1150, ఈడబ్ల్యూఎస్, ఓబీసీ నాన్ క్రిమీలేయర్ రూ.600, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ విద్యార్థులు రూ.325 పరీక్ష ఫీజు చెల్లించాలి
- దరఖాస్తుల సవరణకు మే 13 నుంచి 15 వరకు అవకాశం ఉంటుంది
- ఆ తర్వాత పరీక్ష కేంద్రాలు, అడ్మిట్ కార్డుల వివరాలను ప్రకటిస్తారు

నేడు డీఈఈ సెట్ నోటిఫికేషన్

- 23 నుంచి ఫీజు చెల్లింపు
- 24 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

యడ్లపాడు: ఏపీ డీఈఈసెట్–2024కు సంబంధించి ప్రభుత్వం సోమవారం నోటిఫికేషన్ విడుదల చేయనుంది. డిప్లొమో ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డీఈఈ) రెండేళ్ల కోర్సులో ప్రవేశ పరీక్షకు ఈనెల 23వ తేదీ ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించి, 24 నుంచి దరఖాస్తు చేసుకోవచ్చని ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రభుత్వ డైట్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ఎం. సుభాని ఆదివారం తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలు ఆయన వెల్లడించారు. రెండేళ్ల కోర్సులో చేరేందుకు ఇంటర్మీడియెట్, లేదా తత్సమాన కోర్సులో కనీసం 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించినవారు అర్హులన్నారు. ఉమ్మడి ప్రవేశ పరీక్ష (కంప్యూటర్ బేస్డ్) ఆధారంగా ఎంపిక ప్రక్రియ ఉంటుందని వివరించారు. 2024 సెప్టెంబర్ 1వ తేదీనాటికి అభ్యర్థికి 17 ఏళ్లు నిండి ఉండాలన్నారు. దీనికి గరిష్ట వయో పరిమితి ఉండదని తెలిపారు. దరఖాస్తు రుసుం రూ.750 చెల్లించాలన్నారు. మే నెల 8వ తేదీన ఫీజు చెల్లింపుకు, 9న దరఖాస్తు చేసుకొనుటకు గడువు ముగుస్తుందన్నారు. అదే నెల 21వ తేదీన ఆన్‌లైన్ ద్వారా అభ్యర్థులు తమ హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. 24వ తేదీన పరీక్ష, మే 30 తేదీన ఫలితాలు వెల్లడి అవుతాయన్నారు. జూన్ ఆరోతేదీ నుంచి 8 వరకు అభ్యర్థులు కళాశాల ఎంపికకు వెబ్‌ఆప్షన్ పెట్టుకోవచ్చునన్నారు. 10వ తేదీన అభ్యర్థుల మెరిట్ ఆధారంగా ప్రభుత్వం డీఎడ్ కళాశాలలను కేటాయిస్తుందని, 12 నుంచి 15 వరకు సర్టిఫికెట్ల పరిశీలన కొనసాగుతుందన్నారు. జూన్ 20వ తేదీన కళాశాలల్లోని తరగతులకు హాజరుకావాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

సాక్షి 2024
జైత్రయాత్ర
సోమవారం
ఏప్రిల్, 22





గుసగుస

టన్నుల్లో భయం



'మొదటిసారి నాకు భయమేస్తోంది మామయ్యా.. జీవితంలో ఎమ్మెల్యే అవ్వకుండానే.. చచ్చిపోతానేమోనని'.. పవన్‌కల్యాణ్ గబ్బర్ సింగ్ సినిమాలోనిదే ఈ డైలాగ్. గత ఎన్నికల్లో పోటీ చేసిన రెండు చోట్ల పురుష అభ్యర్థుల చేతుల్లో ఓటమి చెందారు. పిఠాపురంలో ఆయనకు గెలుపుపై నమ్మకాల్లేవట. పైపెచ్చు మహిళా అభ్యర్థి చేతిలో ఓడిపోతే తలెత్తుకోగలనా? అంటూ సన్నిహితుల వద్ద వాపోయారట. తక్కువ (21) సీట్లకే లాలూచీ పడటంతో 'కాపు'కాస్తారనుకున్న సొంత సామాజిక వర్గమే ఎదురు తిరుగుతోంది. దీంతో పిఠాపురంలో పవన్‌కు టన్నుల్లో ఓటమి భయం పట్టుకుందని స్థానికులు చెప్పుకుంటున్నారు.

గ'లాస్'



గాజువాక నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థికి గ్లాస్ గుర్తు షాకిచ్చేలా ఉంది. ఇక్కడ జాతీయ జనసేన పార్టీ అభ్యర్థిగా పల్లి శ్రీనివాసరావు బరిలో నిలుస్తున్నారు. తనకు గ్లాస్ గుర్తు కేటాయించాల్సిందిగా ఎన్నికల సంఘానికి విన్నవించుకున్నారు. పొత్తులో భాగంగా గాజువాకను టీడీపీ (పల్లా శ్రీనివాసరావు)కి జనసేన వదిలేసింది. జాతీయ జనసేన పార్టీ గత ఏడాది జరిగిన తెలంగాణ ఎన్నికల్లో కూకట్‌పల్లిలో బకెట్ గుర్తుతో బరిలో నిలిచింది. బ్యాలెట్ పేపర్‌పై గ్లాస్, బకెట్ దగ్గర పోలికలతో ఉన్నాయి. గాజువాకలో ఇరు పార్టీల అభ్యర్థుల పేర్లు ఒకటే. దీంతో గ్లాసైనా, బకెట్ అయినా టీడీపీకి షాక్ తప్పదని గుసగుస.

ఈ ఐదూ పాయే..!




'నా బతుకు రోడ్డు వైడెనింగ్‌లో సగం కొట్టేసిన బిల్డింగ్‌లాగైపోయిందిరా.. ఉండడానికి పనికిరాదు.. వదలడానికి మనసు రాదు'.. రావు రమేశ్ డైలాగ్‌ను చంద్రబాబు పదేపదే వల్లెవేస్తున్నారట. తాజాగా చేసిన ఉండి, పాడేరు, మాడుగుల, మడకశిర, వెంకటగిరి నియోజకవర్గాల మార్పులతో ఎలాంటి ఉపయోగం లేదని పార్టీ శ్రేణులు బాహాటంగానే పెదవి విరుస్తున్నాయి. ఇప్పటికే ఈ నియోజకవర్గాల్లో గెలుపుపై ఆశలు వదిలేసుకున్నారు. తాజా మార్పుల వల్ల అభ్యర్థులకు ఎన్నికల ఖర్చుల రూపంలో పార్టీ నుంచి పైసా ఇవ్వక్కర్లేదని, అవకాశం ఉంటే వారి నుంచే ఎంతో కొంత పార్టీ ఫండ్‌గా వసూలు చేయొచ్చన్నదే అధినేత అభిప్రాయమట. దీంతో ముందస్తు ఓటమిలో జనసేన, బీజేపీలకు కేటాయించిన 31 సీట్లకు మరో ఐదు కలిశాయని చెప్పుకుంటున్నారు.

పు'రన్'దేశ్వరి

చంద్రబాబుతో పురందేశ్వరి లాలూచీ రాజకీయాలు రాజమండ్రి బీజేపీ శ్రేణుల్లో ఆగ్రహాన్ని తెప్పిస్తున్నాయి. పార్టీని నమ్ముకున్న శివరామకృష్ణంరాజును కాదని, నిన్నటి వరకు టీడీపీ అభ్యర్థిగా ప్రచారం చేసుకుని, భార్యతో నామినేషన్ వేయించిన నల్లమిల్లికి బీజేపీ సీటు కేటాయించడాన్ని ఆక్షేపిస్తున్నారు. అనపర్తిని టీడీపీకి అప్పగించి, దెందులూరు, తంబళ్లపల్లెలో ఒకదాన్ని బీజేపీ తీసుకోవాలనుకుంది. బాబుతో లోపాయికారీ ఒప్పందాలు చేసుకున్న పురందేశ్వరి బీజేపీ నుంచీ సీటును టీడీపీకే కేటాయించారు. దీంతో గుర్రుగా ఉన్న ఆర్ఎస్ఎస్ శ్రేణులు ఎలాగైనా ఆమెను ఓడించి, వచ్చే ఎన్నికల నాటికి మరో నియోజకవర్గానికి పరుగుతీయించాలని పావులు కదుపుతున్నారట.

మీ ఆరోగ్యానికి మాదీ భరోసా



రూ.5 లక్షల్లోపు వార్షికాదాయ వర్గాల వారికి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ వర్తింపు

ఏకంగా రూ.25 లక్షల విలువ చేసే వైద్య సేవలు ఉచితం

వైద్యం ఖర్చు రూ.వెయ్యి దాటితే ఈ పథకం పరిధిలోకే..

ప్రజారోగ్యానికి భరోసానిస్తూ ఆచరణలో చేసి చూపించిన జగన్

దేశంలో ఎక్కడా లేనట్టుగా రాష్ట్రంలో 95 శాతం కుటుంబాలకు లబ్ధి

గత ప్రభుత్వ హయాంలో 1,059 ప్రొసీజర్లతో అరకొరగా అమలు

నేడు ఏకంగా 3,257 ప్రొసీజర్లతో బలోపేతం

చికిత్స అనంతరం కోలుకునే వరకు 'వైఎస్సార్ ఆరోగ్య ఆసరా'తో ఆర్థిక తోడ్పాటు

ఐదేళ్లలో 45.10 లక్షల మందికి ఉచిత వైద్యం

ఆరోగ్యశ్రీ, ఆసరా కోసం రూ.14,887 కోట్లు ఖర్చు

వైద్యం కోసం ఎక్కువగా పేదలు అప్పులపాలవుతుంటారు. ఆస్తులు అమ్ముకుంటుంటారు. ఆస్తులు లేని వారి పరిస్థితి ఏమిటి? ఏదైనా పెద్ద జబ్బు చేస్తే వాళ్లకు దిక్కెవరు? ఈ పరిస్థితి మన రాష్ట్రంలో ఎక్కడా ఉండకూడదు. వైద్యం అందక ఈ లోకాన్ని వీడారనే పరిస్థితి ఎక్కడా ఉండకూడదు. ఎంత డబ్బు ఖర్చు అయినా సరే మీ బిడ్డ ప్రభుత్వం భరిస్తుంది. పెద్ద పెద్ద కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం పొందినా, ఒక్క రూపాయి ఖర్చు కాకుండా క్షేమంగా ఇంటికి చేర్చే బాధ్యతను మీ ప్రభుత్వమే తీసుకుంది. ఆస్పత్రులకు వచ్చే రోగుల విషయంలో వైద్య ఆరోగ్య సిబ్బంది వెనువెంటనే స్పందించాలి. మన ఇంట్లో వ్యక్తికి ఏదైనా జబ్బు చేస్తే ఎలాంటి చికిత్స అందాలని కోరుకుంటామో అలానే అందరికీ సేవలందించాలి. అందుకోసం ఈ ఐదేళ్లలోనే ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఏకంగా 54 వేల మంది వైద్యులు, వైద్య సిబ్బందిని నియమించాం.

ఇదీ ప్రజల ఆరోగ్యం పట్ల సీఎం వైఎస్ జగన్ తపన, తాపత్రయం

రెండుసార్లు ఉచితంగా శస్త్రచికిత్స



ముత్యాలపల్లి మణి

ఈమె పేరు ముత్యాలపల్లి మణి. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం మండలం రాయలం. చిన్నపాటి ఫ్యాన్సీ షాపు నడుపుకొంటూ జీవించే ఈమెకు చిన్న వయస్సులోనే గుండెకు సంబంధించి అనారోగ్య సమస్య ఏర్పడింది. 2006లో వైఎస్ రాజశేఖరరెడ్డి దయతో ఆరోగ్యశ్రీ ద్వారా హైదరాబాద్ నిమ్స్‌లో ఓపెన్ హార్ట్ సర్జరీ చేశారు. 15 ఏళ్ల తర్వాత మళ్లీ గుండెకు ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారు. తీవ్ర ఆందోళన చెందుతున్న సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బలోపేతం చేసిన ఆరోగ్య శ్రీ ఈమెను మరోసారి బతికించింది. 2021లో హైదరాబాద్ సన్‌షైన్ ఆస్పత్రిలో ఓపెన్ హార్ట్ సర్జరీ విజయవంతంగా చేశారు. ఈ ఆపరేషన్‌కు రూ.8 లక్షలు ఖర్చు అయింది. మొత్తం ఖర్చు ప్రభుత్వమే భరించింది. ఈమె ఆరోగ్యం ఇప్పుడు పూర్తిగా కుదుట పడింది.

పూర్తి వివరాలు IVలో



దటీజ్ జగన్..

చిన్నారి వైద్యం కోసం రూ.కోటి

ఈ పాప పేరు హనీ. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం నక్కా రామేశ్వరం. కొప్పాడి రాంబాబు, నాగలక్ష్మి దంపతుల కుమార్తె. కాలేయ సంబంధిత గాసెర్స్ (జన్యుపరమైన వ్యాధి) అనే అరుదైన వ్యాధితో బాధ పడుతోంది. ఎన్నో ఆస్పత్రులు తిరిగారు. ప్రతి నెలా రూ.లక్షల్లో ఖర్చవుతుంది. రెక్కాడితేగానీ డొక్కాడని కుటుంబం. ఓ దశలో పాప ప్రాణాలపై ఆశలు వదిలేశారు. ఆ పరిస్థితిలో.. సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్తే పాప బతికేలా చర్యలు తీసుకుంటారని చుట్టుపక్కల వాళ్లు చెప్పారు. అది 2022 జూలై 26వ తేదీ. కోనసీమలోని వరద బాధిత ప్రాంతాలైన పి.గన్నవరం మండలంలోని ముంపు లంక గ్రామాల పర్యటనకు ముఖ్యమంత్రి జగన్ వచ్చారు. పర్యటన ముగించుకుని జి.పెదపూడిలోని హెలిప్యాడ్‌కు బయలుదేరారు. ఆ సమయంలో 'సీఎం గారూ.. మా పాపను కాపాడండి' అనే ప్లకార్డు పట్టుకుని చిన్నారి హనీని ఎత్తుకుని ఉన్న తండ్రి రాంబాబును వైఎస్ జగన్ చూసి స్పందించారు. వారిని దగ్గరకు పిలిచి ఆరా తీశారు. 'ప్రతి నెలా అత్యవసరంగా మూడు, నాలుగు ఇంజక్షన్లు చేయాలట. ఒక్కో ఇంజక్షన్ రూ.1.25 లక్షలవుతుంది. ఎలాగైనా మీరే ఆదుకోవాలి' అని రాంబాబు విన్నవించారు. అధైర్య పడొద్దని పాపకు వైద్యం చేయిస్తామని ధైర్యం చెప్పారు. రూ.కోటి మంజూరు చేశారు. సీఎం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అమలాపురం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ద్వారా హనీకి ప్రత్యేక వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు. సబ్సిడీతో ఇతర దేశాల నుంచి ఒక్కో ఇంజక్షన్‌ను రూ.75 వేలకు తెప్పించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు నెలకు మూడు, నాలుగు చొప్పున ఇంజక్షన్లు చేస్తున్నారు. ఇప్పుడు ఆ చిన్నారి బరువు పెరిగి, క్రమేపీ సంపూర్ణ ఆరోగ్యం దిశగా కోలుకుంటోంది. ఇప్పుడు ఆ చిన్నారికి ఐదేళ్లు. ఆ చిన్నారి కోసం నెలకు రూ.10 వేలు పింఛన్ కూడా మంజూరు చేశారు. వీరికి ఇంకో అబ్బాయి ఉన్నాడు. పిల్లలిద్దరినీ ప్రభుత్వమే చదివిస్తోంది.



అమలాపురం టౌన్

విదేశాలకు 'ఉద్యాన' కుసుమాలు

వందలాది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్న వైఎస్సార్ ఉద్యాన వర్సిటీ

- ఇక్కడ చదివిన వారికి దేశ విదేశాల్లో ఉన్నత ఉద్యోగాలు
- విదేశాల్లో ఉన్నత విద్యకు 43 మంది ఎంపిక
- 33 మందికి విదేశాల్లో ఉన్నత కొలువులు
- 2,650 మందికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కొలువులు
- ప్రైవేటు రంగంలో 300 మందికి ఉద్యోగ అవకాశాలు

జగనన్న విద్యా,వసతి దీవెనల ద్వారా 13,535 మందికి రూ.37 కోట్లు



పరమజ్యోతి గరికిముక్కుల.. కెనడాలోని లాంప్టన్ కాలేజ్ ఆఫ్ అప్‌లైడ్ ఆర్ట్స్ అండ్ టెక్నాలజీలో అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో పీజీ చేస్తోంది. డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన వర్సిటీలో 2023లో బీఎస్సీ (హానర్స్) హార్టికల్చర్ పూర్తి చేసింది. వైఎస్ జగన్ ప్రభుత్వం అందిస్తున్న జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన ద్వారా చదువుకుని వర్సిటీలోనే గోల్డ్‌మెడల్ సాధించిన ఈమె ఉన్నత విద్యాభ్యాసం కోసం విదేశాలకు వెళ్లింది. 'ప్రభుత్వ పరంగా వర్సిటీలో కల్పించిన వసతులు, అత్యుత్తమ విద్యా బోధన వల్లే విదేశాల్లో చదవాలన్న నా కల నిజమైంది. మహిళా పారిశ్రామికవేత్తగా ఏపీలో ఉద్యాన ఉత్పత్తుల తయారీ పరిశ్రమ ఏర్పాటు చేయాలన్నదే నా జీవిత లక్ష్యం' అని ఆమె చెబుతోంది.



సాక్షి, అమరావతి: వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం.. తాడేపల్లిగూడెం వద్ద 2007లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 216 ఎకరాల్లో ఏర్పాటు చేసిన విశ్వవిద్యాలయం. ఆ తర్వాత ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురి చేయగా, గడిచిన ఐదేళ్లుగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహంతో ఈ యూనివర్సిటీ అద్భుతమైన పురోగతి సాధించింది. ఏటా వందలాది విద్యార్థులను ఉద్యాన రంగంలో ఉన్నతులుగా తీర్చిదిద్దుతోంది. భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్), జాతీయ వ్యవసాయ విద్య అక్రిడిటేషన్ బోర్డు ద్వారా ఏ గ్రేడ్ సంస్థగా గుర్తింపు పొందిన యూనివర్సిటీకి గడిచిన ఐదేళ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఏటా రూ.100 కోట్లు మంజూరవుతున్నాయి. ఈ నిధులతో పెద్ద ఎత్తున మౌలిక వసతులు కల్పించారు. పలు నూతన కోర్సులు, కళాశాలలు ఏర్పాటు చేశారు. సుశిక్షితులైన అధ్యాపకులతో నాణ్యమైన విద్యను అందిస్తుండటంతో దేశ విదేశాల్లో కొలువులు సంపాదించే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. గత ఐదేళ్లలో 43 మంది అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, బ్రిటన్, జర్మనీ వంటి దేశాల్లో ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశాలు పొందారు. మరో 33 మంది విదేశాల్లో ఉన్నత కొలువులు చేపట్టారు. మరో 2,650 మంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో, 300 మందికి పైగా ప్రైవేటు రంగంలోనూ ఉన్నత కొలువులు సాధించారు.

89 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకం

గత ఐదేళ్లలో యూనివర్సిటీలో ఇంక్యుబేషన్ సెంటర్, రోజ్ గార్డెన్, ధన్వంతరీ పార్కు, డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేశారు. దేశంలోనే తొలిసారి బీఎస్సీ హార్టికల్చర్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సెన్సార్

-మిగతా IIIలో

విద్యాదీవెన ద్వారా చదువుకున్నా..

పార్వతీపురం ఉద్యాన కళాశాలలో జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా ఉద్యాన డిగ్రీ పూర్తి చేశాను. రాష్ట్ర ప్రభుత్వం ఏపీపీఎస్సీ ద్వారా చేపట్టిన నియామకాల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఉద్యాన శాఖాధికారిణిగా ఎంపికై, గతేడాది జూన్‌లో బాధ్యతలు చేపట్టాను. ఆర్బీకేల ద్వారా సాగులో మేలైన యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు సూచనలు అందిస్తున్నా. ఉద్యాన శాఖ ద్వారా అందిస్తోన్న రాయితీలు, సంక్షేమ ఫలాలను రైతులకు అందించడంలో తోడ్పడుతున్నాను.

- బలరాం మహంతి శరణ్యమాధురి, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం జిల్లా

కనుమరుగైన జేసీ, పరిటాల కుటుంబాల ప్రాభవం

ఫ్యాక్షన్ రాజకీయాలను పెంచి పోషించినందుకు ప్రజల నుంచి నిరసన

మూడు దశాబ్దాలుగా గ్రామాల్లో చిచ్చుపెట్టి హత్యలను ప్రోత్సహించిన జేసీ సోదరులు

పరిటాల రవి హయాంలో ఫ్యాక్షన్ మంటల్లో ఎందరో అమాయకులు బలి

జిల్లాను శాసించిన ఈ రెండు కుటుంబాలకూ ఇప్పుడు గడ్డు కాలం

సీట్లు ఇప్పించే స్థాయి నుంచి ఇచ్చిన సీటు గెలవలేని దుస్థితి

తాడిపత్రి, రాప్తాడులో ఏటికి ఎదురీదుతున్న వైనం

అనంతపురం టీడీపీ ఎంపీ టికెట్ కోసం జేసీ పవన్ విఫలయత్నం

ఈసారి రాప్తాడు టీడీపీ టికెట్ సునీతకు కాదు.. ఆమె కుమారుడికంటూ ప్రచారం



ఆ రోజులకు చెల్లు...

సాక్షి ప్రతినిధి, అనంతపురం : చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకుంటున్న పరిస్థితి ఇప్పుడు రివర్స్ అయింది. ఒకప్పుడు ఉమ్మడి అనంతపురం జిల్లాను శాసించిన రెండు కుటుంబాలు ఇప్పుడు ప్రాభవం కోల్పోయి ప్రజల నుంచి ఛీత్కారాలు ఎదుర్కొంటున్నాయి. తమ రాజకీయ స్వలాభం కోసం ఎన్నో కుటుంబాల మధ్య చిచ్చుపెట్టి చలి కాచుకున్న వీళ్లు ఇప్పుడు రాజకీయంగా దయనీయ పరిస్థితి ఎదుర్కొంటున్నారు. ఈ కుటుంబాలు ప్రజల్లోకి వెళుతూంటే ఛీత్కారాలు ఎదురవుతున్నాయి. ఈ రెండు కుటుంబాలు ఎవరో కాదు.. తాడిపత్రిలో జేసీ దివాకర్‌రెడ్డి సోదరులు, రాప్తాడులో పరిటాల సునీత కుటుంబం. ప్రాభవం గతం..వర్తమానం అంధకారం అన్నరీతిలో వీళ్ల పరిస్థితి ఉంది.


30 ఏళ్లుగా పెత్తనం చేసి...

జేసీ సోదరులు 30 ఏళ్ల రాజకీయాలను శాసించారు. ఇష్టారాజ్యంగా అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు. ఎదురొచ్చిన వారిని చేతికి మట్టి అంటకుండా ఆ గ్రామంలోనే మరో వర్గాన్ని ఎగదోసి చేయాల్సింది చేయించారు. బస్సుల పేరుతో కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదించారు. ఒక బస్సుకు అనుమతి ఉంటే ఎనిమిది బస్సులు తిప్పారు. మైనింగ్‌ను, ఇసుకను చేతుల్లో పెట్టుకున్నారు. 2014 దాకా కాంగ్రెస్‌లో.. ఆ తర్వాత టీడీపీలోకి ఫిరాయించి దౌర్జన్యాలు చేశారు. రెవెన్యూ, పోలీసు అధికారులను బెదిరించారు. అప్పట్లో ఆర్డీవో స్థాయి వ్యక్తి సైతం ఇంటి వద్దకే ఫైళ్లు తీసుకొని వెళ్లే దుస్థితి ఉండేదని అధికారులు చెబుతున్నారు. తమకు ఎదురే లేదనుకున్నారు. కానీ 2019లో జేసీ సోదరులు దారుణంగా ఓడిపోవడం.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో జేసీ సోదరుల అక్రమాలు బయటకు వచ్చాయి. ఒకప్పుడు ప్రచారానికి వెళ్లకపోయినా గెలుస్తామన్న అహంకారంతో ఉండేవారు. ఇప్పుడు

-మిగతా IIIలో

పెన్నహోబిలేశుడు కొలువై ఉన్న నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆ ఎమ్మెల్యే అవినీతి చూస్తే కళ్లు బైర్లు కమ్మకమానవు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పెద్దల అండదండలతో ఎమ్మెల్యే సోదరులు, వారి అనుచరులు సాగించిన దందాలు అన్నీ ఇన్నీ కావు. పెన్నహోబిలేశుని మాన్యాలనూ కబళించారు. వందల ఎకరాల ప్రభుత్వ భూములను కబ్జా చేశారు.

అక్రమాల ఉరవడి



కేశవాయ స్వాహా..

-వివరాలు IIIలో

స్టేట్ స్కాన్

గెండూ.. బఘూ...!

- ఓటర్లను ఆకర్షించేందుకు మస్కట్లు
- బెంగాల్లో ఈసీ వినూత్న యత్నం



గెండూ, బఘూ, మోహన్‌బావో... ఇవేమిటో తెలుసా? వివిధ జంతువులకు ఈసీ పెట్టిన పేర్లు! ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు పశ్చిమబెంగాల్లో ఎన్నికల అధికారులు చేస్తున్న వినూత్న ప్రయత్నాలివి! జిల్లాకు ఒక జంతువు చొప్పున ఎంపిక చేసుకుని వాటితో కూడిన మస్కట్లను పోలింగ్ బూత్‌ల దగ్గర ప్రదర్శనగా పెట్టాలని నిర్ణయించారు. ఓటింగ్ శాతం పెంచడానికి ఎంతగా కృషి చేస్తున్నా పెద్దగా ఫలితాలు లేని నేపథ్యంలో కనీసం ఈ మస్కట్లను చూసేందుకైనా ఓటర్లు మరింతగా పోలింగ్ బూత్‌లకు తరలివస్తారని అధికారులు ఆశిస్తున్నారు. తప్పకుండా వచ్చి ఓటేయాల్సిందిగా వాటి పేరిట ప్రజలకు పిలుపులు కూడా వెళ్తున్నాయి! అలీపుర్‌దార్ జిల్లాలో 'గెండు' (ఖడ్గమృగం), కూచ్‌బెహార్ జిల్లాలో మోహన్‌బావో (తాబేలు) పేర్లతో ఆకర్షణీయమైన మస్కట్లు ఓటర్లకు ఆహ్వానం పలుకుతాయి. 24 దక్షిణ పరగణాల జిల్లాలో బాఘు పేరిట రాయల్ బెంగాల్ టైగర్ మస్కట్ దర్శనమిస్తోంది. డార్జిలింగ్ పర్వత ప్రాంతాల్లో పోలింగ్ బూత్‌ల వద్ద పాండా మస్కట్‌లు ఆకట్టుకుంటున్నాయి. జల్పాయ్‌గురి జిల్లాలో స్థానికులకు జీవనాధారమైన తీస్తా నది పేరుతో మస్కట్ వెలిసింది. ప్రజలకు సుపరిచితమైన జానపద గాథల్లోని కల్పిత పాత్ర తెనిద మస్కట్ కోల్‌కతా ఉత్తర నియోజకవర్గంలో ఓటర్లను ఆకర్షిస్తోంది. నాదియా జిల్లాలో 'వోట్ గోపాల్', హౌరాలో కామిక్ పాత్ర 'బతుల్ ద గ్రేట్' పేరుతో మస్కట్లను ఏర్పాటు చేశారు. పూర్వ మేదినీపూర్‌లో పీతల ఆధారిత మస్కట్, హుగ్లీలో జగన్నాథ్ రథ మస్కట్లు ఓటేసేందుకు రమ్మంటూ పిలుస్తున్నాయి.

ప్రేరణ కల్పించేందుకే

మస్కట్ల ప్రచారం ద్వారా బెంగాల్ సాంస్కృతిక వైవిధ్యాన్ని కూడా గుర్తు చేస్తున్నట్టు ఎన్నికల అధికారి ఒకరు తెలిపారు. ఓటర్ల మనసులకు దగ్గరైన పాత్రలతో వారికి సందేశమివ్వడమే దీని ఉద్దేశమన్నారు.

– న్యూఢిల్లీ



మలబార్ వార్

పచ్చని ప్రకృతి సోయగాలతో పర్యాటకులకు కనువిందు చేసే కేరళలో రాజకీయాలు మాత్రం భగభగలాడుతుంటాయి. గాడ్స్ ఓన్ కంట్రీలో లోక్‌సభ ఎన్నికల పోరు దేశవ్యాప్తంగా ఆసక్తి రేపుతోంది. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఈసారి కూడా కేరళ బరిలో ఉన్నారు. పోటీ ప్రధానంగా కాంగ్రెస్ సారథ్యంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్), సీపీఎం నేతృత్వంలోని లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్) మధ్యే సాగుతోంది. ఈసారైనా రాష్ట్రంలో పాగా వేసేందుకు బీజేపీ గట్టి ప్రయత్నాలే చేస్తోంది. దాంతో మలబార్ తీరంలో ట్రయాంగిల్ వార్‌కు తెర లేచింది...

కేరళలో టఫ్ ఫైట్ | యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్ పోరు | పాగాకు బీజేపీ యత్నం

అక్షరాస్యతలో దేశంలోనే అగ్రగామిగా నిలుస్తున్న కేరళలో ఓటర్ల చైతన్యం ఎక్కువ. ఇక్కడి 20 లోక్‌సభ స్థానాల్లో గత ఎన్నికల్లో యూడీఎఫ్ కూటమి 19 సీట్లు గెలిచి క్లీన్‌స్వీప్ చేసింది. కాంగ్రెస్ 16 చోట్ల పోటీ చేసి 15 హస్తగతం చేసుకోగా కూటమిలోని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయూఎంఎల్)కు 2, కేరళ కాంగ్రెస్ (ఎం), రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ (ఆర్ఎస్‌పీ)కు చెరో స్థానం దక్కాయి. మోదీ వేవ్‌లో ఘోరంగా దెబ్బతిన్న యూపీఏ కూటమికి అత్యంత విజయవంతమైన రాష్ట్రంగా కేరళ నిలిచింది. అధికార ఎల్‌డీఎఫ్ నుంచి సీపీఎం మాత్రమే ఖాతా తెరవగలిగింది. 16 చోట్ల పోటీ చేస్తే ఒకే ఒక్క స్థానంలో గెలిచింది. సీపీఐ సున్నా చుట్టింది. యూపీలోని గాంధీల కంచుకోట అమేథీలో ఘోర ఓటమి చవిచూసిన రాహుల్‌ను ఇక్కడి వయనాడ్ ఓటర్లు మాత్రం భారీ మెజారిటీతో గెలిపించారు. ఇక బీజేపీ 15 చోట్ల పోటీ చేస్తే ఒక్క సీటూ దక్కలేదు.



ఎవరెన్ని చోట్ల...

2019 మాదిరిగానే ఈసారి కూడా ఇండియా కూటమిలో కాంగ్రెస్ 16, ఐయూఎంఎల్ 2, కేఈసీ(ఎం), ఆరెస్పీ చెరో స్థానంలో పోటీ చేస్తున్నాయి. ఎల్‌డీఎఫ్‌లో సీపీఎం 16, సీపీఐ 4 సీట్లలో తలపడుతున్నాయి. బీజేపీ 16 స్థానాల్లో అదృష్టం పరీక్షించుకుంటోంది. మిత్రపక్షం బీడీజేఎస్‌కు 4 సీట్లిచ్చింది.

ఆంటోనీ వెర్సస్ ఆంటోనీ



● అనిల్ ఆంటోనీ

దక్షిణ కేరళలోని పత్తనంతిట్ట లోక్‌సభ స్థానం ఈసారి కాకరేపుతోంది. కాంగ్రెస్ వెటరన్ ఏకే ఆంటోనీ కుమారుడు అనిల్ ఆంటోనీ ఇక్కడ బరిలో ఉన్నారు. గతేడాది కాషాయ తీర్థం పుచ్చుకున్న అతన్ని ఓడించాలని తండ్రే పిలుపునివ్వడంతో ఇది హాట్ సీట్‌గా మారింది. అనిల్‌ను ఎలాగైనా గెలిపించుకునేందుకు బీజేపీ సర్వశక్తులూ ఒడ్డుతోంది. అనిల్ వంటి నాయకులు యువతకు ప్రతిరూపమని, కేరళకు ఇలాంటి వారి అవసరముందని మోదీ కొనియాడారు. ఇక్కడ కాంగ్రెస్ తరఫున హ్యాట్రిక్ వీరుడు ఆంటో ఆంటోనీ బరిలో ఉన్నారు. సీపీఎం నుంచి థామస్ ఐజాక్ పోటీ చేస్తున్నారు. హిందూ క్షేత్రం శబరిమల ఈ నియోజకవర్గంలోనే ఉంది. ఇక్కడ తలపడుతున్న ప్రధాన అభ్యర్థులు ముగ్గురూ క్రైస్తవులే కావడం విశేషం!

కూటముల కొట్లాట

కేరళలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో అధికారం యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్ కూటముల మధ్యే మారుతూ వస్తోంది. 2018లో కేరళను కుదిపేసిన శబరిమల సంక్షోభం నేపథ్యంలో 2019 లోక్‌సభ ఎన్నికలు కాంగ్రెస్‌కు కలిసొచ్చాయి. కానీ వాటిలో మట్టికరిచిన అధికార ఎల్‌డీఎఫ్ కూటమి రెండేళ్లకే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం ఏకంగా 99 స్థానాలు నెగ్గింది. సీపీఎం నేత పినరయి విజయన్ సీఎం పీఠాన్ని తిరిగి చేజిక్కించుకున్నారు. ఈసారి యూడీఎఫ్ పక్షాలు 'ఇండియా' కూటమి పతాకం కింద పోటీ పడుతున్నాయి. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, కార్పొరేట్లతో మోదీ సర్కారు కుమ్మక్కు వంటి అంశాలను ఇండియా కూటమి ప్రచారాస్త్రాలుగా మలచుకుంటోంది. విజయన్ ప్రభుత్వ వైఫల్యాలనూ ఎండగడుతోంది. 6 న్యాయాలు, 25 గ్యారంటీలతో విడుదల చేసిన జాతీయ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్తోంది. అధికార ఎల్‌డీఎఫ్ కూడా మోదీ ప్రభుత్వం కేరళపై వివక్ష చూపుతోందంటూ విరుచుకుపడుతోంది. రాష్ట్ర సమస్యలపై పోరాడటంలో కాంగ్రెస్ ఘోరంగా విఫలమైందని, దానికి ఓటేస్తే బీజేపీకి వేసినట్లేనంటూ విజయన్ ప్రచారం చేస్తున్నారు.

సర్వేలు అటూ ఇటూ...

కేరళలో ఈసారి సర్వేల అంచనాలు రకరకాలుగా ఉన్నాయి. బీజేపీకి 3 సీట్లు రావచ్చని, యూడీఎఫ్ 11, ఎల్‌డీఎఫ్ 6 సీట్లను దక్కించుకోవచ్చని తాజాగా ఒక సర్వే పేర్కొంది. బీజేపీకి ఈసారీ బోణీ దక్కకపోవచ్చని మరో సర్వే అంటోంది. ఓట్ల శాతం మాత్రం ప్రస్తుత 15 శాతం నుంచి 17కు పెరగవచ్చని పేర్కొంది. మొత్తం 20 సీట్లనూ యూడీఎఫ్ ఎగరేసుకుపోతుందనే లెక్కలూ ఉన్నాయి.

బీజేపీ ఆపసోపాలు...

కేరళలో పాగా వేయాలని కమలనాథులు చాలా ఏళ్లుగా ప్రయత్నిస్తున్నా కాలం కలిసి రావడం లేదు. కాంగ్రెస్, లెఫ్ట్ హిందూ వ్యతిరేకులంటూ ఎంతగా ఎండగడుతున్నా ఎన్నికల్లో మాత్రం ఆశించిన ఫలితాలు దక్కడం లేదు. 2018 శబరిమల సంక్షోభ సమయంలో హిందువుల పక్షాన పోరాడినా 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి ఏమాత్రం ప్రయోజనం చేకూరలేదు. ఓట్ల శాతం 12 నుంచి 15కు పెరగడం ఒక్కటే ఊరట. దాంతో ఈసారి బీజేపీ రూటు మార్చింది. పలువురు కొత్తవారికి అవకాశమిచ్చింది. ప్రముఖ సినీ నటుడు సురేశ్ గోపీకి త్రిసూర్ టికెటిచ్చింది. కీలకమైన తిరువనంతపురంలో కాంగ్రెస్ సిట్టింగ్ ఎంపీ శశిథరూర్‌పై కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్‌ను బరిలో దింపింది. మరో కేంద్ర మంత్రి వి.మురళీధరన్ కూడా అట్టింగల్ నుంచి పోటీ చేస్తున్నారు. అయోధ్య రామమందిర నిర్మాణం హిందూ ఓట్లను తనకు అనుకూలంగా మరింతగా సంఘటితం చేస్తుందని బీజేపీ ఆశలు పెట్టుకుంది. రాష్ట్రంలో 55 శాతం హిందూ జనాభా కాగా 26 శాతం ముస్లింలు, 18 శాతం క్రైస్తవులున్నారు. కేరళపై మోదీ కూడా ప్రత్యేక దృష్టి పెట్టారు. ఉధృతంగా ప్రచారం కూడా చేస్తున్నారు. అభివృద్ధి నినాదంతో పాటు లెఫ్ట్ పాలనలో హింస, అవినీతిని ఎండగడుతూ కేరళలో ఈసారి ఎలాగైనా బోణీ కొట్టాలని గట్టిగా ప్రయత్నిస్తున్నారు.

– సాక్షి, నేషనల్ డెస్క్



యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్ కూటములకు బ్రేక్ పడితేనే రాష్ట్రంలో అభివృద్ధి మొదలవుతుంది. వాటి అసమర్థ పాలనలో కేరళ ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. జాతీయ రహదారుల ప్రాజెక్టులను అడ్డుకోవడమే కాకుండా కేంద్ర నిధులను లెఫ్ట్ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా దుర్వినియోగం చేస్తోంది. శాంతిభద్రతలను గాలికొదిలేసింది. ఇక్కడి కాలేజీలు కమ్యూనిస్ట్ గూండాలకు అడ్డాలుగా మారాయి.

– పత్తనంతిట్ట సభలో ప్రధాని మోదీ



బీజేపీ మతతత్వ, విభజన రాజకీయాలను ఎదుర్కోవడంలో కాంగ్రెస్ ఘోరంగా విఫలమైంది. పౌరసత్వ సవరణ చట్టాన్ని సీపీఎం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కాంగ్రెస్ మేనిఫెస్టోలో మాత్రం ఆ ఊసే లేదు. సంఘ్ విధానాలనే అనుసరిస్తున్న కాంగ్రెస్‌కు ఓటేస్తే ప్రజలకు ఏ ప్రయోజనం ఉండదు.

– అలప్పుజ ర్యాలీలో సీఎం పినరయి విజయన్



మోదీ హయాంలో నిత్యావసరాల ధరలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పరాకాష్టకు చేరాయి. బీజేపీ విధానాలు దేశానికే శాపంగా మారాయి. ఆ పార్టీ దేశంలో నిత్య అలజడిని, తీవ్ర అశాంతిని వ్యాప్తి చేస్తోంది. పాగా వేసిన చోటల్లా ప్రజల మధ్య విభజన తెస్తున్న కాషాయ పార్టీ కేరళలోనూ అవే ప్రయత్నాలకు తెగబడుతోంది.

– కన్నూర్ సభలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ


తెలుగువారి ఠీవి

మైనారిటీ సర్కారుతోనే పీవీ ఇంద్రజాలం

- దేశాన్ని ప్రగతిపథాన నడిపిన దార్శనికుడు
- మరింత బలం పుంజుకున్న బీజేపీ
- పలు విశేషాల పదో లోక్‌సభ

రాజీవ్ హత్యకు ముందు, తర్వాత! 1991లో జరిగిన పదో లోక్‌సభ ఎన్నికలను ఇలా రెండు భాగాలుగా చూస్తుంటారు. మే 20న 211 లోక్‌సభ స్థానాలకు జరిగిన తొలి దశ పోలింగ్‌లో కాంగ్రెస్ ప్రభావం అంతంతే. కానీ మర్నాడు మే 21న రాజీవ్ దారుణ హత్యతో వీచిన సానుభూతి పవనాలు రెండు, మూడో విడత పోలింగ్‌లో పార్టీకి బాగా కలిసొచ్చాయి. అయినా మెజారిటీకి కాంగ్రెస్‌కు కూతవేటు దూరంలోనే నిలిచింది. అనూహ్య పరిణామాల నడుమ తెలుగుతేజం పీవీ గద్దెనెక్కడం, మైనారిటీ సర్కారును ఐదేళ్లూ విజయవంతంగా నడిపి ఔరా అనిపించడం, దివాలా దశ నుంచి దేశాన్ని గట్టెక్కించి ప్రగతిపథంలో పరుగులు పెట్టించడం... ఇదంతా చరిత్ర!

– సాక్షి, నేషనల్ డెస్క్



ఉగ్ర కల్లోలం కారణంగా జమ్మూ కశ్మీర్, పంజాబ్‌లోని 19 స్థానాలు మినహా 523 లోక్‌సభ స్థానాలకు 1991లో ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్ 36.26 శాతం ఓట్లతో 232 స్థానాలు దక్కించుకుంది (తర్వాత 252కు పెరిగింది). బీజేపీకి 120, వీపీ సింగ్ నాయకత్వంలోని జనతాదళ్‌కు 59, సీపీఎంకు 35 సీట్లు దక్కాయి.

పీవీ చాణక్యం...

సంస్కరణలతో దేశానికి నూతన దిశానిర్దేశం చేసిన దార్శనికుడు, తెలుగుతేజం పీవీ నిజానికి 1991 ఎన్నికల్లో పోటీయే చేయలేదు. రాజకీయాలకు శాశ్వతంగా గుడ్‌బై చెప్పాలని నిర్ణయించుకున్నారు. కానీ రాజీవ్ దూరమైన డీలా పడ్డ కాంగ్రెస్‌కు ఆయనే పెద్ద దిక్కుగా మారారు. గాంధీ కుటుంబానికి నమ్మకస్థుడు కావడం, రాజకీయాలు, పాలనలోనూ లోతైన అనుభవం కలిసొచ్చింది. పార్టీ కోరిక మేరకు ప్రధానిగా పగ్గాలు చేపట్టారు. అనంతరం నంద్యాల ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థి బంగారు లక్ష్మణ్‌పై ఏకంగా ఐదు లక్షల ఓట్లకు పైగా మెజారిటీతో నెగ్గారు. సభలో పూర్తి బలం లేకపోయినా మైనారిటీ సర్కారును ఐదేళ్లూ అద్భుతంగా నడిపారు. అన్నాడీఎంకే, ఆరెల్డీ, జేఎంఎం ఫిరాయింపుదారుల మద్దతుతో 1993లో అవిశ్వాస గండం గట్టెక్కారు. సాహసోపేతమైన ఆర్థిక సంస్కరణలతో దేశ బంగారు భవితకు పటిష్ట పునాదులు వేసి చిరస్మరణీయునిగా నిలిచిపోయారు.

గతం

కీలక నిర్ణయాలు

పీవీ ప్రధాని అయ్యేనాటికి దేశం దివాలా అంచుల్లో ఉంది. చంద్రశేఖర్ సర్కారు దిగిపోవడానికి ముందే బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ స్విట్జర్లాండ్ వద్ద 67 టన్నుల బంగారాన్ని తాకట్టు పెట్టాల్సిన దుస్థితి! మూడు వారాల దిగుమతుల అవసరాలకు మించి చాలని విదేశీమారక నిల్వలు! ఇలాంటి దుస్థితి నుంచి దేశాన్ని గట్టెక్కించేందుకు పీవీ సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు. అన్నింటికంటే ముఖ్యమైనది బ్యూరోక్రాట్ అయిన మన్మోహన్‌సింగ్ ఆర్థిక మంత్రిని చేయడం! విదేశీ పెట్టుబడులకు ద్వారాలు తెరిచి సంస్కరణలతో మార్కెట్లో పోటీతత్వాన్ని ప్రోత్సహించారు. లైసెన్స్‌రాజ్‌కు చమరగీతం పాడారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం దిశగా కీలక చర్యలు తీసుకున్నారు. విమర్శకులు సైతం పీవీ నిర్ణయాలను ప్రస్తుతించేలా ఆయన పాలన సాగింది! అణ్వస్త్ర ప్రయోగానికి కూడా పీవీ హయాంలోనే సర్వం సిద్ధమైంది.

బాబ్రీ మరక

1992 డిసెంబర్ 6న జరిగిన బాబ్రీ మసీదు కూల్చివేత మాత్రం పీవీని బాగా అప్రతిష్టపాలు చేసింది. తదనంతర మత ఘర్షణల్లో వేలమంది మరణించారు. అలాగే జేఎంఎం ఎంపీలకు ముడుపులిచ్చారన్న ఆరోపణలు కూడా పీవీని చాలాకాలం పాటు వెంటాడాయి.

పదో లోక్‌సభలో పార్టీల బలాబలాలు
(మొత్తం స్థానాలు 542)

పార్టీ	స్థానాలు
కాంగ్రెస్	252
బీజేపీ	121
జనతాదళ్	63
సీపీఎం	36
సీపీఐ	14
ఇతరులు	55
స్వతంత్రులు	1

రథయాత్రతో మొదలైన బీజేపీ జైత్రయాత్ర

1991 ఎన్నికలతో బీజేపీ మరింత బలపడింది. 1984లో 2, 1989లో 85 స్థానాల నుంచి 120 సీట్లకు ఎదిగింది. ఓట్ల శాతాన్ని కూడా 7.74, 11.36 నుంచి 20.11కి పెంచుకుంది. అయోధ్య రామమందిర నిర్మాణం అంశం 1991 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి బాగా కలిసొచ్చింది. ఎన్నికలకు సరిగ్గా ఆర్నెల్ల ముందు అద్వానీ చేపట్టిన రథయాత్ర, దాన్ని బిహార్లో లాలూ సర్కారు అడ్డుకోవడం బీజేపీ గ్రాఫ్‌ను బాగా పెంచింది. యూపీలోని 85 సీట్లలో కాంగ్రెస్‌కు కేవలం 5 రాగా బీజేపీ ఏకంగా 51 స్థానాలను గెలుచుకోవడం విశేషం!

రాజీవ్‌ను బలి తీసుకున్న ఎల్టీటీఈ

ప్రధానిగా శ్రీలంకకు సైన్యాన్ని పంపి ఎల్టీటీఈపై ప్రత్యక్ష పోరుకు దిగడం రాజీవ్ ప్రాణాలనే బలిగొంది. 1991 మే 21న చెన్నై సమీపంలోని శ్రీపెరంబుదూర్ ఎన్నికల ర్యాలీలో థాను అనే ఎల్టీటీఈ ఆత్మాహుతి బాంబు నడుం చుట్టూ పేలుడు పదార్థాలతో రాజీవ్‌ను సమీపించి తనను తాను పేల్చేసుకుంది. అలా దేశం మరో మాజీ ప్రధానిని కోల్పోయింది.

హ్యాట్రిక్ వీరుడు శశి థరూర్, కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ తలపడుతున్న తిరువనంతపురం లోక్‌సభ స్థానం దేశవ్యాప్తంగా అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. ఇద్దరు హై ప్రొఫైల్ నేతలే కావడంతో పోటీ ప్రతిష్టాత్మకంగా మారింది. చారిత్రక ప్రాధాన్యమున్న కేరళలోని ఈ కీలక నియోజకవర్గం కాంగ్రెస్ కంచుకోట. ఈసారి దాన్నెలాగైనా బద్దలు కొట్టేందుకు బీజేపీ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. సీపీఐ కూడా రంగంలో ఉన్నా ప్రధాన పోటీ థరూర్, రాజీవ్ మధ్యే నెలకొని ఉంది...


తిరువనంతపురం బడా నేతల లడాయి

హ్యాట్రిక్ వీరుడు థరూర్‌తో కేంద్ర మంత్రి రాజీవ్ అమీతుమీ

- నిర్ణాయకంగా పట్టణ ఓటర్లు
- సీపీఐ చీల్చే ఓట్లే కీలకం!

రక్షణ మంత్రిగా చేసిన వీకే మీనన్ వంటి ప్రముఖులు గెలిచిన సీటు తిరువనంతపురం. 2009 నుంచి శశి థరూర్ వరుసగా మూడుసార్లు గెలిచారు. ఇక్కడ కాంగ్రెస్ తొమ్మిదిసార్లు నెగ్గింది. గత ఎన్నికల్లో శశిథరూర్‌కు బీజేపీ గట్టి పోటీ ఇచ్చింది. జాతీయ స్థాయిలో ఇండియా కూటమి భాగస్వామిగా ఉన్న సీపీఐ ఇక్కడ మాత్రం ఎల్‌డీఎఫ్ తరఫున కాంగ్రెస్‌కు ప్రత్యర్థిగా రంగంలో ఉంది. ఆ పార్టీ తరఫున అగ్ర నేత పన్నియన్ రవీంద్రన్ బరిలో ఉన్నారు. థరూర్, రాజీవ్‌లలో ఆయన ఎవరి ఓట్లను చీలుస్తారన్న దాన్నిబట్టి విజేత ఎవరో తేలవచ్చంటున్నారు.

పవర్‌ఫుల్ బిజినెస్‌మేన్ రాజీవ్



రాజీవ్ చంద్రశేఖర్ గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో మలయాళీ తల్లిదండ్రులకు జన్మించారు. త్రిసూర్ జిల్లా కొండయూర్‌లో ఆయన పూర్వీకుల ఇల్లుంది. షికాగోలోని ఇల్లినాయీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్స్ చేసిన ఆయన ఇంటెల్‌లో పని చేశారు. 1991లో ఇండియా తిరిగొచ్చి మామగారి కంపెనీ బీపీఎల్ గ్రూప్‌లో చేరారు. 2005లో బీపీఎల్‌లో తన వాటాను విక్రయించి జూపిటర్ క్యాపిటల్‌ను స్థాపించారు. 2006లో కర్ణాటక నుంచి స్వతంత్ర సభ్యునిగా రాజ్యసభకు ఎన్నికై రాజకీయ అరంగేట్రం చేశారు. బీజేపీ అధికార ప్రతినిధిగా ఉన్నారు. 2018లో మూడోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. మోదీ ప్రభుత్వంలో ఐటీ, స్కిల్ డెవలప్‌మెంట్ శాఖ సహాయ మంత్రిగా ఉన్నారు. ఆయన లోక్‌సభకు తొలిసారి పోటీ చేస్తున్నారు. దమ్ముంటే నియోజకవర్గ అభివృద్ధిపై తనతో బహిరంగ చర్చకు రావాలంటూ థరూర్‌కు సవాలు కూడా విసిరారు.

హ్యాట్రిక్ వీరుడు థరూర్

మలయాళీ దంపతులైన చంద్రన్ థరూర్, సులేఖా మీనన్‌కు శశి థరూర్ లండన్‌లో జన్మించారు. తమిళనాడులో సేలం సమీపంలోని మోంట్‌ఫోర్ట్ స్కూల్, ముంబైలోని క్యాంపియన్ స్కూల్లో చదివారు. న్యూఢిల్లీ సెయింట్ స్టీఫెన్స్ కాలేజీ నుంచి చరిత్రలో బ్యాచిలర్స్, అమెరికాలో మెడ్‌ఫోర్డ్‌లోని టఫ్ట్స్ వర్సిటీ నుంచి ఇంటర్నేషనల్ రిలేషన్స్‌లో మాస్టర్స్ చేశారు. ఇంటర్నేషనల్ రిలేషన్స్, అఫైర్స్‌లో పీహెచ్‌డీ చేశారు. ఐక్యరాజ్యసమితిలో హైకమిషనర్ ఫర్ రెఫ్యూజీస్‌గా 1978లో థరూర్ కెరీర్ మొదలైంది. 2006లో ఐరాస ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ పడ్డారు. 2009లో తిరువనంతపురం నుంచి తొలిసారి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 2014, 2019ల్లో వరుసగా నెగ్గి హ్యాట్రిక్ కొట్టారు. యూపీఏ హయాంలో విదేశాంగ, మానవ వనరుల శాఖల సహాయ మంత్రిగా చేశారు. రాజీవ్‌తో చర్చకు సిద్ధమని ప్రకటించి రాజకీయ వేడిని మరింతగా పెంచారు.



– సాక్షి, నేషనల్ డెస్క్

మహిళా ఓటర్లే ఎక్కువ!

తిరువనంతపురం నిజయోకవర్గంలో పట్టణ జనాభా ఏకంగా 74 శాతం! గెలుపును నిర్ణయించేది పట్టణ ఓటర్లే. ఇక్కడ హిందువులు 65 శాతం, క్రైస్తవులు 25 శాతమున్నారు. ఇక్కడ మహిళా ఓటర్ల సంఖ్యే ఎక్కువ కావడం విశేషం! కేరళలో ఏప్రిల్ 26న ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. దాంతో థరూర్, రాజీవ్ కాలికి బలపం కట్టుకుని సుడిగాలి ప్రచారంతో హోరెత్తిస్తున్నారు.

ఇదిగో నవరత్నాల వెలుగులు



ఈ ప్రభుత్వంలో లక్ష్మి కుటుంబానికి కలిగిన లబ్ధి

పథకం	సాయం (రూ.ల్లో)
ఆరోగ్యశ్రీ	5,00,000
వైఎస్సార్ ఆసరా	64,000
సున్నా వడ్డీ	12,000
రైతు భరోసా	67,500
అమ్మ ఒడి	75,000
వాహనమిత్ర	50,000
ఇంటి స్థలం	5,00,000
మొత్తం	12,68,500

అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం కొరుప్రోలు గ్రామానికి చెందిన కోరండి లక్ష్మి కుటుంబం గత ప్రభుత్వం **బతు**కు తెరువుకోసం నానా కష్టాలు పడింది. ఈ సర్కారు దయతో ఇప్పుడు హాయిగా జీవిస్తోంది. ఆమెకు ఇదే గ్రామానికి చెందిన శివ అనే వ్యక్తితో పదిహేనేళ్ల క్రితం వివాహమైంది. వివాహ సమయంలో ఆమెకు పుట్టింటివారు అర ఎకరం భూమి ఇచ్చారు. కూలి పనులు చేస్తూ జీవనం సాగించేవారు. పనులు సరిగా లేక ఆమె భర్త పదేళ్ల క్రితం ప్రైవేటు ఫైనాన్స్ వద్ద అప్పు చేసి ఆటో కొన్నాడు. అప్పు వాయిదాలు కట్టగా మిగిలిన సొమ్ము ఇల్లు గడవడానికి సరిపోయేది కాదు. ఇప్పుడు వారి పరిస్థితి మారింది. అది ఎలా సాధ్యమైందో ఆమె మాటల్లోనే.

అప్పుల ఊబి నుంచి అభివృద్ధి వైపు..

గత ప్రభుత్వ హయాంలో మాకు ఏ సాయం అందలేదు. మా మామయ్యకు వృద్ధాప్య పింఛను వచ్చేది. ఆయన మరణించాక మా అత్తగారి పేరున వితంతు పింఛను ఇవ్వడానికి చంద్రబాబు ప్రభుత్వంలో అధికారుల చుట్టూ రెండేళ్లు తిరగవలసి వచ్చింది. ఏదయినా సబ్సిడీ రుణం ఇప్పించాలని, ఇంటి జాగా ఇప్పిస్తే అప్పు చేసైనా సొంతగూడు అమర్చుకుంటామని గత ప్రభుత్వంలో నాయకుల చుట్టూ తిరిగినా ప్రయోజనం దక్కలేదు. నెలకు రూ.15 వేలకు పైగా అప్పులు చేయాల్సి వచ్చేది. ఆటోపై రాబడి రోజు రోజుకు తగ్గిపోయేది. వాయిదాలు చెల్లించడానికి, పెట్టుబడులకు డబ్బుల్లేక ఆటోను అమ్మేద్దామని నిర్ణయించుకున్నాం.

జగనన్న పాలనలో మా బతుకులు మారాయి

2019లో జగనన్న ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మాకు మంచి రోజులు వచ్చాయి. మా కుటుంబం ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కింది.



లక్ష్మి-శివ కుటుంబం

మాకు అరెకరం భూమి ఉంది. రైతు భరోసా పథకం కింద ఏటా పెట్టుబడిసాయం అందుకుంటున్నాం. వాహనమిత్ర, వైఎస్సార్ ఆసరా, సున్నా వడ్డీ కింద మరో రూ.12 వేలు అందింది. అలాగే స్త్రీనిధి కింద మరో రూ.25 వేలు అప్పు తీసుకున్నా. నేను కూడా కొంత సంపాదించాలనే ఉద్దేశంతో టైలరింగ్ నేర్చుకున్నాను. కుట్టు మెషిన్ కొనుక్కుని ఇంటివద్దే టైలరింగ్ ప్రారంభించాను. -నక్కపల్లి

పేదరికం తగ్గుదలకు దోహదం



పేదల ఖాతాల్లోకి నేరుగా డబ్బులు జమచేయడం మంచి నిర్ణయం. తద్వారా వినియోగదారుడికి స్వేచ్ఛ ఉంటుంది. ప్రభుత్వం సంక్షేమంలో భాగంగా అందించిన నిధులతో తనకు అవసరమైన నిత్యావసరాలు, ఇంటిలో ఉపయోగపడే వస్తువులు, సొంతంగా వ్యాపారం చేయడానికి పెట్టుబడిగా విభిన్న రూపాలలో వీటిని వినియోగిస్తారు. అదే విధంగా సర్క్యులేషన్ ఆఫ్ వెల్త్ అనేది జరుగుతుంది. ప్రజల కొనుగోలు శక్తి పెరిగి మార్కెట్‌లోకి తిరిగి వస్తుంది. తద్వారా పేదరికం తగ్గిపోతుంది.

–ఆచార్య కె.శ్రీరామ్మూర్తి, ఆర్థికశాస్త్ర నిపుణుడు,పూర్వ ప్రిన్సిపాల్, ఏయూ ఆర్ట్స్, కామర్స్ కళాశాల

III సాక్షి
సోమవారం ఏప్రిల్, 22
జైత్రయాత్ర 2024

నాలుగు చట్టసభల్లోనూ వారి ప్రాతినిధ్యం

కేంద్ర, రాష్ట్ర చట్టసభల వ్యవస్థలో నాలుగు విభాగాలు(శాసన సభ, శాసన మండలి, లోక్‌సభ, రాజ్యసభ) ఉన్న విషయం తెలిసిందే. ఈ నాలుగు విభాగాలకు ఎంపికైన నేతలు అరుదుగా ఉంటారు. అలాంటి అరుదైన నేతలు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఉండడం విశేషం.

బుచ్చిరెడ్డిపాలెం నుంచి ఢిల్లీ వరకూ...



నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలేనికి చెందిన బెజవాడ పాపిరెడ్డి ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యుడిగా 1958 నుంచి 62 వరకు కొనసాగారు. 1967 నుంచి 1972 వరకు అల్లూరు నియోజకవర్గం నుంచి తొలి శాసనసభ్యుడిగా పనిచేశారు. 1972 నుంచి 78 వరకు రాజ్యసభ సభ్యుడిగా, అనంతరం 1983 నుంచి 84 వర కు అల్లూరు నియోజకవర్గం నుంచి మళ్లీ శాస నసభ్యుడిగా ఎన్నికయ్యారు. 1984 నుంచి 89 వరకు ఒంగోలు ఎంపీగా పనిచేసి నాలుగు సభల సభ్యుడిగా విలక్షణమైన చరిత్ర సృష్టించారు.

ముఖ్యమంత్రిగా... ఎంపీగా...



ఉమ్మడి నెల్లూరు జిల్లా వాకాడుకు చెందిన నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి కూడా నాలుగు సభలకు ఎంపికయ్యారు. 1972లో రాజ్యసభ సభ్యుడిగా ఎంపికయ్యారు. 1978 నుంచి 1984 వరకు శాసనమండలి సభ్యుడిగా, 1989 నుంచి 1994 వరకు వెంకటగిరి నియోజకవర్గం నుంచి శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ సమయంలోనే 1990–92 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కూడా వ్యవహరించారు. అనంతరం 1998–99లో బాపట్ల నుంచి, 1999 నుంచి 2004 వరకు నరసరావుపేట నుంచి లోక్‌సభలో సభ్యుడిగా ప్రాతినిధ్యం వహించారు. 2009లో తిరిగి రాజ్యసభకు ఎంపికయ్యారు.

– నెల్లూరు(దర్గామిట్ట)

• అక్రమాల ఉరవడి

కేశవాయ స్వాహా

ఎమ్మెల్యే సోదరులు, అనుచరుల దోపిడీ

- గత ప్రభుత్వంలో కళ్లు బైర్లు కమ్మే రీతిలో దందాలు
- రూ.వందల కోట్లలోనే హాంఫట్
- హంద్రీ–నీవా ప్యాకేజీలో భారీగా దోపిడీ
- 33వ ప్యాకేజీలోనూ చేతివాటంతో దండుకున్న వైనం
- కూడేరు మండలంలో 1,200 ఎకరాల ప్రభుత్వ భూముల కబ్జా



సాక్షి, టాస్క్‌ఫోర్స్

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీలక్ష్మీ నృసింహ స్వామి ఆలయ భూములు దాదాపు 70 ఎకరాల మాన్యాన్ని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఆయన పార్టీ నేతలు తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. సర్వే నంబర్ 118లో దాదాపు 10 ఎకరాలను వారి కుటుంబ సభ్యుల పేరుతో రిజిస్టర్ చేయించుకున్నారు.

పలు పంచాయతీల్లో గాలిమరల నిర్మాణం పేరుతో ఎమ్మెల్యే సోదరులు రైతుల నోట్లో మట్టి కొట్టారు. రైతుల నుంచి కారు చౌకగా భూములు కొని, వాటిని గాలిమరల కంపెనీలకు పెద్ద మొత్తానికి అమ్మి రూ.80 కోట్ల మేర వెనకేసుకున్నారు. కొందరు రైతుల వద్ద బలవంతంగా భూములు లాక్కున్నారు.

పలు గ్రామాల్లో నీరు-చెట్టు ద్వారా పొలాలకు మట్టి తరలించినట్లు చూపి ఎమ్మెల్యే అనుచరులు అక్రమంగా బిల్లులు డ్రా చేసుకున్నారు. రూ. వంద కోట్ల వరకు స్వాహా చేశారు. ఓ గ్రామంలో ఇంకుడు గుంతలు తవ్వకుండానే రూ.20 లక్షలు మింగేశారు.

బినామీ సంస్థ ద్వారా అక్రమాలు

గత ప్రభుత్వ హయాంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టాలన్నా ఎమ్మెల్యే తన బినామీ సంస్థకు అప్పగించేవారు. ఆ సంస్థ యజమాని ఎమ్మెల్యేకు సమీప బంధువు. ఇప్పుడు ఈయన కూడా 'దేశం' తరఫున జిల్లాలోని ఓ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. ఈయన నుంచి ఎమ్మెల్యేకు భారీగా పర్సంటేజీలు అందేవి. అనంతపురం నుంచి బళ్లారి వరకు 42వ జాతీయ రహదారి నిర్మాణంతోపాటు రూ.113.32 కోట్లతో చేపట్టిన హంద్రీ–నీవా, గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ (జీబీసీ) ఆధునికీకరణ పనుల్లోనూ ఎమ్మెల్యేకు భారీగా పర్సంటేజీలు ముట్టాయి. జీబీసీ పనులను ఎమ్మెల్యే బినామీ సంస్థ అధ్వానంగా చేసింది. ఫలితంగా చివరి ఆయకట్టు భూములకు నీరు అందని దుస్థితి నెలకొంది. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా ఎమ్మెల్యే బినామీ సంస్థ రూ.8 కోట్లతో నిర్మించిన రోడ్డు ఆరు నెలలకే కంకర తేలింది. అప్పట్లో హంద్రీ–నీవా ద్వారా ఒక్క ఎకరాకూ సాగునీరు ఇవ్వని ఎమ్మెల్యే కమీషన్ల కోసం చెరువులకు నీళ్లు విడుదల చేస్తున్నట్లు షో చేసేవారు. నీటి విడుదలకు పనులు చేస్తున్నట్టు భారీగా నిధులు కొల్లగొట్టేవారు. ఈ పనుల్లో రూ.10 కోట్ల వరకు కమీషన్లు ముట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి.

→ పీఏబీఆర్ నుంచి ధర్మవరం కుడికాలువలో రూ.కోటితో చేపట్టిన లైనింగ్ ఎర్త్ బెడ్డింగ్ పనులనూ నాసిరకంగా చేయించి రూ.30 లక్షల వరకు ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు స్వాహా చేశాడు.

→ కూడేరు మండల పరిధిలో ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు ఓ భారీ జూద కేంద్రం నిర్వహించేవాడు. జిల్లా నలుమూలల నుంచే కాక కర్ణాటక నుంచి కూడా అతి ఖరీదైన కార్లలో జూదరులు వచ్చి ఇక్కడ జూదం ఆడేవారు.

→ విడపనకల్లు మండలంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 560 ఎకరాల భూమిని కొనుగోలు చేసి ఎస్సీలకు పంపిణీ చేయాలని అప్పటి ప్రభుత్వం తలంచడంతో ఎమ్మెల్యే బినామీల ద్వారా భూ పంపిణీకి ఒక్కో రైతు నుంచి రూ.2 లక్షల వరకు వసూలు చేసినట్టు విమర్శలు ఉన్నాయి.

→ వజ్రకరూరు, తట్రకల్లు, ఎస్ఎస్‌పీ తండా, రాగులపాడు తదితర గ్రామాల్లో జరిగిన వాటర్‌షెడ్డు పనుల్లో ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు అక్రమాలకు పాల్పడ్డారు. పనులు తూతూ మంత్రంగా చేసి రూ.కోటి వరకు స్వాహా చేశారు. చాబాలకు చెందిన మరో అనుచరుడు వందలాదిమంది రైతుల నుంచి కారుచౌకగా భూములు కొని.. వాటిని భారీ మొత్తాలకు గాలిమరల సంస్థలకు విక్రయించి సొమ్ము చేసుకున్నారు.

హంద్రీ-నీవా ప్యాకేజీల్లో భారీ అక్రమాలు

వజ్రకరూరు మండలంలో హంద్రీ–నీవా 33, 34 ప్యాకేజీల కింద డిస్ట్రిబ్యూటరీల నిర్మాణ పనులు జరిగాయి. ఈ పనుల్లో భారీ అక్రమాలకు ఎమ్మెల్యే పాల్పడ్డారు. సబ్ లీజుకు తీసుకున్న ఏజెన్సీకి రూ.2.5 కోట్ల బిల్లులు అప్పటి ప్రభుత్వం చెల్లించలేదు. దీంతో సంస్థ పనులు నిలిపేసింది. ఇదే అదనుగా భావించిన ఎమ్మెల్యే అప్పటి భారీ నీటి పారుదల శాఖ మంత్రితో కలిసి దోపిడీకి స్కెచ్ వేశారు. పనులకు రీటెండర్ పిలిపించి తమ అనుయాయుడికి చెందిన సంస్థకు పనులు దక్కేలా చూశారు. పైగా పనుల విలువ రూ.6 కోట్ల నుంచి ఏకంగా రూ.24 కోట్లకు పెంచేశారు. ఇందులో మంత్రితోపాటు ఎమ్మెల్యే రూ.18 కోట్లు స్వాహా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. బెళుగుప్ప మండలంలో హంద్రీనీవా 36వ ప్యాకేజీలో భాగంగా రూ.56 కోట్లతో పనులు చేపట్టాల్సి ఉండగా.. ఎమ్మెల్యే కమీషన్లకు కక్కుర్తి పడి రూ.350 కోట్లకు అంచనాలు పెంచి తన బినామీ సంస్థ ద్వారా దోపిడీ చేశారు. దీంతోపాటు రైతులకు భూ పరిహారం అందించకుండా కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు చేపట్టారు. రైతులు పనులను అడ్డుకున్నా ఎమ్మెల్యే అండదండలతో కొనసాగించారు.

ప్రధాన కేసులివీ..

- ఎమ్మెల్యేపై మూడు క్రిమినల్ కేసులు ఉన్నాయి. అనంతపురం త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 190/2012, ఐపీసీ 151 సీఆర్‌పీసీ ప్రకారం కేసు ఉంది. అనంతపురం టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోనూ క్రైమ్ నంబర్ 202/2022, ఐపీసీ 151 సీఆర్‌పీసీ ప్రకారం కేసు నమోదైంది. ఉరవకొండ పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 238/2023, ఐపీసీ సెక్షన్ 341,188 ప్రకారం కేసు ఉంది.
- కూడేరు మండలంలో 2018లో అప్పటి ఎమ్మెల్సీ అయిన ఎమ్మెల్యే ఆదేశాలతో రెవెన్యూ శాఖ అధికారులు వంకలు, వాగులు, గుట్టలకు పాస్ పుస్తకాలు మంజూరు చేయడం అప్పట్లో తీవ్ర విమర్శలకు దారితీసింది. సర్వే నంబరు 535లోని 421.37 ఎకరాల భూమిని పట్టాలుగా చేసి పంపిణీ చేశారు. ఆరోపణలు వెల్లువెత్తడంతో అప్పటి కలెక్టర్ పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి అందుకు బాధ్యులైన తహసీల్దార్ వసంతలత, మరో ఐదుగురు వీఆర్వోలను, ఒక టైపిస్టును 2019లో సస్పెండ్ చేశారు.

మీకు తెలుసా?



ఏడు దశాబ్దాలుగా తమ్మినేని కుటుంబం

ప్రస్తుత శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం కుటుంబం 70 ఏళ్లుగా సార్వత్రిక ఎన్నికల్లో తలపడుతోంది. 1983 నుంచి తమ్మినేని సీతారాం శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస నియోజకవర్గం నుంచి ఒక ఉప ఎన్నికతో కలిపి మొత్తం పదిసార్లు పోటీచేయగా ఆరుసార్లు గెలిచారు. ఈ సారి కూడా అదే స్థానం నుంచి వైఎస్సార్‌సీపీ తరఫున బరిలో నిలిచారు. 1991 ఉపఎన్నిక, 1994, 1999 ఎన్నికల్లో గెలుపొంది సీతారాం హ్యాట్రిక్ సాధించారు. అంతకుముందు నగరికటకం నియోజకవర్గం నుంచి తమ్మినేని సీతారాం పెదనాన్న తమ్మినేని పాపారావు 1955, 1962, 1967 ఎన్నికల్లో గెలుపొందారు. 1972లో ఓడిపోయారు. 1978లో నగరికటకం రద్దయి ఆమదాలవలస నియోజకవర్గం ఏర్పడగా తమ్మినేని పాపారావు జనతా పార్టీ తరఫున పోటీచేసి ఓడిపోయారు. 1983 నుంచి ఈ నియోజకవర్గం నుంచి తమ్మినేని సీతారాం ఎన్నికల బరిలో నిలుస్తున్నారు.

ఆ పోలింగ్ కేంద్రంలో మహిళలే సిబ్బంది

2019 ఎన్నికల్లో మణిపూర్‌లోని ఇంఫాల్ జిల్లాలో ఒక నియోజకవర్గంలో మహిళా ఓటింగ్ 77.55 శాతంగా నమోదయింది. ఆ జిల్లాలోని యైస్కూల్ అసెంబ్లీ నియోజకవర్గం అర్బన్ పరిధిలోకి వస్తుంది. ఈ నియోజకవర్గంలో మొత్తంగా మహిళలే నిర్వహించేలా ఒక పోలింగ్ కేంద్రాన్ని ఎంపిక చేశారు. ఇది అర్బన్ నియోజకవర్గమైనా 2014 లోక్‌సభ ఎన్నికల్లో అత్యల్ప ఓటింగ్ నమోదయిన పోలింగ్ కేంద్రం ఇదే. ఇదే అసెంబ్లీ నియోజకవర్గంలో 2019 లోక్‌సభ ఎన్నికల్లో 79.31 శాతం పోలింగ్ జరిగింది. ఇందులోనూ మహిళల ఓటింగ్ 77.55 శాతానికి పెరగడం విశేషంగా నిలిచింది.

డిజిటల్ ఫొటో ఓటర్ స్లిప్

బూత్ యాప్‌లో ఉన్న ప్రయోజనాల్లో ఓటరు స్లిప్ డౌన్‌లోడ్ చేసుకోవడం ఒకటి. ఓటరు హెల్ప్‌లైన్‌పై అందుబాటులో ఉంచిన డిజిటల్ ఫొటో స్లిప్‌ను ఈ యాప్ స్కాన్ చేస్తుంది. ఓటర్లు తమ మొబైల్ ఫోన్లను, ఓటర్ హెల్ప్‌లైన్ యాప్‌తో అనుసంధానం చేసుకొని, దాన్నుంచి ఓటర్లు తమ డిజిటల్ ఫొటో ఓటరు స్లిప్పును డౌన్‌లోడ్ చేసుకునే సౌలభ్యముంది. డిజిటల్ స్లిప్‌పై ఎన్‌క్రిప్ట్ చేసిన క్యూఆర్ కోడ్ ఉంటుంది. ఈ కోడ్‌ను బూత్ యాప్ మాత్రమే చదవగలుగుతుంది. అందువల్ల ఒకసారి డిజిటల్ ఫొటో ఓటరు స్లిప్పును చూపితే పోలింగ్ అధికారులు కేవలం స్కాన్ చేసి, ఓటరును ఇట్టే గుర్తిస్తారు.

పలు దేశాలకు ఈసీఐ సాంకేతిక సహకారం

భారత ఎన్నికల సంఘం(ఈసీఐ) పలు దేశాలకు సాంకేతిక సహకారాన్ని అందిస్తోంది. జోర్డాన్, మాల్దీవులు, నమీబియా, ఈజిప్ట్, భూటాన్, నేపాల్ దేశాలు ఈ సాంకేతిక సహకారాన్ని పొందుతున్నాయి. భూటాన్, నేపాల్, నమీబియా దేశాలు మన దేశంలో తయారైన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ఉపయోగిస్తున్నాయి. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశంలో స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు నిర్వహిస్తున్న ఈసీఐగా భారత్ ప్రపంచ దేశాల్లో విశేష గౌరవాన్ని పొందింది. ఈ నేపథ్యంలో ప్రపంచ దేశాల్లో ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం, ఎన్నికల నిర్వహణ, యాజమాన్య ప్రక్రియలను ప్రోత్సహించడంలో ఈసీఐ ముందువరుసలో నిలిచింది.

జన్మనిచ్చిన ఊరు.. ఇవాళ బహుబాగు

- జగన్‌ను గెలిపించేందుకు వస్తున్నాం
- సొంత ఊరిలో మార్పులు చూసి పొంగిపోతున్న తెలుగు ఎన్నారైలు
- ఖండాంతరాలు దాటి వచ్చి జగన్‌కు ఓటేస్తామంటూ స్పష్టీకరణ

ఏ దేశమేగినా.. ఎందుకాలిడినా..భూమి భారతిని పొగుడుతారు. అలాగే కన్నతల్లి లాంటి పుట్టిన ఊరి బాగోగుల గురించి ఆరాటపడతారు. దశాబ్దాలుగా విదేశాల్లో నివసిస్తోన్న ఆంధ్రులు వైఎస్ జగన్ సీఎం అయ్యాక తమ సొంత ఊళ్లలో వస్తున్న మంచి మార్పుల్ని చూసి మురిసిపోతున్నారు. ఒకప్పుడు తమ ఊరి గురించి మాట్లాడాలంటే ఏముందిలే అక్కడ? అనేవారు. ఇప్పుడు కలిసిన ప్రతి ఒక్కరితో ప్రగతి పథంలో ఉన్న తమ పల్లె విశేషాలు పంచుకుంటున్నారు. అలాంటి కొందరి ఎన్నారైలతో సాక్షి ఫోన్ ద్వారా సంభాషించింది. వారు పంచుకున్న విశేషాలు వారి మాటల్లోనే..

– సత్యార్థ్

వలంటీర్... సూపర్



మాది కడప జిల్లా వుల్లంపేట మండలం దేవసముద్రం. గతంలో మా ఊరిలో సరైన స్కూల్స్ లేక టౌన్‌కు వెళ్లి చదువుకునేవాళ్లం. ఇటీవల సంక్రాంతికి మా ఊరికి వెళ్లినప్పుడు అద్భుతమైన మార్పులు కనిపించాయి. నాడు-నేడు కింద స్కూళ్లను అన్ని రకాల సౌకర్యాలతో అభివృద్ధి చేశారు. అలాగే రైతు భరోసా కేంద్రాలు ఊరిలో రైతుల సమస్యలన్నింటికీ వన్‌స్టాప్ సొల్యూషన్ సెంటర్స్‌గా మారాయి. గుమ్మం ముందుకు ఏదైనా రావాలంటే డబ్బుంటేనే సాధ్యం అనే ఆలోచనను వలంటీర్ వ్యవస్థ మార్చేసింది. మా ఊరిలో వచ్చిన ఇలాంటి మార్పులు నాకు చాలా సంతోషాన్ని కలిగిస్తున్నాయి. ఈ మంచి మార్పులు ఇలాగే కొనసాగాలి.

- సతీష్ కుమార్, జర్మనీ

కరోనాలో సేవలు వెలకట్టలేనివి



మాది చిత్తూరు జిల్లాలోని చామంచిపురం. మా ఊరికి పుల్లూరు ఎర్రెపల్లికి మధ్య రహదారి కావాలని చాలా కాలంగా మా ఊరి ప్రజల కోరిక. ఆ విజ్ఞప్తి జగన్ సీఎం అయ్యాకే సాకారమైంది. కరోనా సమయంలో జగన్ ప్రభుత్వం చేసినంత సాయం అంతా ఇంతా కాదు. ఆ సమయంలో నేను ఇండియాలోనే ఉన్నాను. మా ఇంట్లో నాతో సహా మా అమ్మ, భార్య అందరికీ కరోనా వచ్చింది. అప్పుడు ప్రభుత్వం అందించిన వైద్య సేవలు మర్చిపోలేను. నా బంధువుల్లోని 10 మంది పిల్లలు అమ్మ ఒడి కారణంగానే స్కూల్స్‌కు వెళుతున్నారు. ఇంత చూశాక ఎన్ని వ్యయ ప్రయాసలు ఓర్చుకునైనా నేను సతీసమేతంగా వచ్చి ఓటేస్తా.

-విష్ణుకుమార్, ఐటీ ఉద్యోగి, లండన్

ఈ మార్పే మేము కోరుకున్నది



మాది చిత్తూరు జిల్లా యాదమర్రి మండలం చిన్నరెడ్డిపల్లి. ఇటీవల ఊరికి వెళ్లినప్పుడు నాడు-నేడు కింద పనులు జరిగిన 4 స్కూల్స్ విజిట్ చేశాను. స్కూల్స్ పరిశుభ్రంగా ఆధునికంగా ఉండడం ఆశ్చర్యం కలిగింది. ఈ ప్రభుత్వం తెచ్చిన బైలింగ్వల్ టెక్స్ట్ బుక్స్ నాలా పల్లెటూరి నేపథ్యం ఉన్నవారి ఇబ్బందులకు చక్కని పరిష్కారం. మా నాన్న రిటైర్డ్ ప్రభుత్వ టీచర్. నన్ను ప్రభుత్వ పాఠశాలలో చదివించనందుకు బాధపడేవారు. ఎందుకంటే నాడు ప్రభుత్వ పాఠశాలలో స్టాండర్డ్స్ అలా ఉండేవి. ఈ మార్పులు చూసి ''అప్పట్లో స్కూల్స్ ఇలా ఉంటే నిన్ను కూడా ఇక్కడే చదివించి ఉండేవాడ్ని'' అన్నారు. ఇన్ని మార్పులు చూశాక తప్పకుండా ఓటేయాల్సిన బాధ్యత మా మీద ఉంది. అంటే తప్పకుండా ఓటెయ్యాలి.

-వంశీ, అమెరికా

మార్పులు గమనిస్తున్నాం

మా ఇద్దరిలో ఒకరిది తిరువూరు, ఇంకొకరిది గుడివాడ. మేం ఊరికి దూరంగా ఉన్నా అక్కడ జరుగుతున్న మార్పులు ఎప్పటికప్పుడు మా కళ్లకు కడుతూనే ఉన్నాయి. ఇప్పుడు గ్రామ సెక్రటేరియట్స్, రైతు భరోసా కేంద్రాలు, నాడు-నేడు కింద ప్రభుత్వ



పాఠశాలలకు కొత్త వైభవం తీసుకు రావడం సాధారణమైన విషయం కాదు. పేదల అవసరాలను గుర్తించి ప్రభుత్వం సేవలు అందించడం అనేది జగన్ ప్రభుత్వంలో మాత్రమే చూస్తున్నాం. వైఎస్ జగన్ అధికారంలోకి రావడం కోసం చేసిన పోరాటం ..ప్రజలకు మేలు చేయడానికి పడుతున్న తపన ప్రతీది స్ఫూర్తిదాయకమే. తప్పకుండా జగన్ పాలన కొనసాగాలి...దాని కోసం మేం అక్కడికి వచ్చి ఓటేస్తాం.

-బొగ్గారపు గురు, లక్ష్మి దంపతులు, ఫినిక్స్ సిటీ, అరిజోనా రాష్ట్రం, అమెరికా

ఊహించని మార్పు...జగన్ గెలుపే మా తీర్పు



మాది చిత్తూరు జిల్లా ఐరాల మండలం పొలకలరెడ్డివారి పల్లె. మా ఊళ్లో ఊహించని సేవల్ని అందిస్తోంది సచివాలయం. ఇక ప్రభుత్వ స్కూల్స్ చాలా అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. విలేజ్ క్లినిక్స్ సేవలు చాలా ఉపయుక్తంగా ఉంటున్నాయి. ఈ క్లినిక్స్ నుంచి వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సేవలు ఇవ్వడం వల్ల మా తల్లిదండ్రుల ఆరోగ్యం గురించి మాకు ఆందోళన లేదు. 16 ఏళ్లగా విదేశాల్లో ఉంటున్నాం. మా ఊరి గురించి, అక్కడి స్థానికుల పరిస్థితుల గురించి జగన్ ప్రభుత్వం ఏర్పడ్డాక వచ్చిన ఈ రకమైన ధీమా గతంలో ఎప్పుడూ రాలేదు. రైతు భరోసా కేంద్రాలు కూడా మా ఊళ్లో చాలా ఉపయోగకరంగా ఉన్నాయి. జగన్‌ను గెలిపించడం అంటే ఈ మంచి మార్పుల్ని గెలిపించడమే.

-సందీప్, ఉగాండా

విదేశాలకు 'ఉద్యాన' కుసుమాలు

▶ మొదటి పేజీ తరువాయి

టెక్నాలజీ రోబోటిక్స్‌ను ప్రత్యేక పాఠ్యాంశంగా చేర్చారు. ఏపీ ప్రభుత్వ స్ఫూర్తితో స్మార్ట్ తరగతి గదులతో పాటు డ్రోన్ ఆధారిత సేవలను అందుబాటులోకి తెచ్చారు. యూనివర్సిటీలో ప్రత్యేకంగా ఇంగ్లిష్, హిందీ లాంగ్వేజ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేశారు. ఐదేళ్లలో 89 నూతన అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమించారు. కొత్తగా ఏర్పాటు చేసిన పులివెందుల ఉద్యాన కళాశాలలో 30 బోధన, 56 బోధనేతర సిబ్బంది పోస్టులు మంజూరు చేశారు. పీజీ విద్యార్థులకు రూ.5 వేల నుంచి రూ.7 వేలకు, పీహెచ్‌డీ విద్యార్థులకు రూ.7వేల నుంచి రూ.10వేలకు స్కాలర్‌షిప్‌లను పెంచారు. 38 రకాల నూతన వంగడాలను ఆవిష్కరించారు.

13,535 మందికి జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన

ఏటా 1,200 మంది విద్యార్థులు వివిధ కోర్సుల్లో ప్రవేశాలు పొందుతున్నారు. ఐసీఏఆర్ కోటా కింద వివిధ రాష్ట్రాల విద్యార్థులకు, విదేశీ విద్యా పథకాల ద్వారా పదికిపైగా దేశాల విద్యార్థులకు సైతం ఈ యూనివర్సిటీ వివిధ కోర్సుల్లో విద్యనందిస్తోంది. గడిచిన ఐదేళ్లలో జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన ద్వారా 13,535 మంది చదువుకున్నారు. జగనన్న విద్యా దీవెన ద్వారా రూ.31 కోట్లు, వసతి దీవెన కింద రూ.6 కోట్లకు పైగా మొత్తం రూ.37 కోట్లకు పైగా లబ్ధి పొందారు. 5,707 మంది యూజీ, 803 మంది పీజీ/ పీహెచ్‌డీకి, 3,483 మంది డిప్లమో ప్రోగ్రామ్‌కు ప్రవేశాలు పొందగా, 3,744 మంది యూజీ, 750 మంది పీజీ, పీహెచ్‌డీ, 2,623 మంది డిప్లమో ప్రోగ్రామ్‌లను పూర్తి చేశారు.

శాస్త్రవేత్తనయ్యాను



కృష్ణా జిల్లా గిరిజన తండా అయిన వేదాద్రికి చెందిన నేను వైఎస్సార్ ఉద్యాన వర్సిటీలో పీహెచ్‌డీ చేశాను. అదే విశ్వవిద్యాలయంలో 2022లో ఉద్యాన శాస్త్రవేత్తగా నియమితుడినయ్యాను. ప్రస్తుతం పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ ద్వారా వివిధ ఉద్యాన ఉత్పత్తుల తయారీలో పరిశోధనలు చేస్తున్నా. మారుమూల తండాకు చెందిన నేను ఉద్యాన శాస్త్రవేత్త స్థాయికి ఎదిగేందుకు తోడ్పాటు అందించిన వైఎస్ జగన్ ప్రభుత్వానికి, యూనివర్సిటీ అధ్యాపకులకు ధన్యవాదాలు.

- డాక్టర్ బానావత్ బాబూరావు, ఉద్యాన శాస్త్రవేత్త, వెంకటరామన్నగూడెం

ఆ రోజులకు చెల్లు...

▶ మొదటి పేజీ తరువాయి

తండ్రీ కొడుకులు (జేసీ ప్రభాకర్‌రెడ్డి, జేసీ అస్మిత్ రెడ్డి) కాలికి బలపం కట్టుకుని ప్రతి ఇల్లూ తిరుగుతూ ఓట్లు అడుక్కుంటున్నారు. అయినా సరే ఇక్కడ వారికి గెలుపు ఎండమావిలానే కనిపిస్తోంది. జేసీ దివాకర్ రెడ్డి చాలా రోజులుగా సైలెంట్ అయ్యారు. విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయన కుమారుడు జేసీ పవన్ అనంతపురం టీడీపీ ఎంపీ టికెట్ కోసం ఇప్పటికీ విఫలయత్నాలు చేస్తూనే ఉన్నారు.

ఆ మారణహోమం మాకొద్దు

పరిటాల రవి..ఈ పేరు చెబితేనే అనంతపురం జిల్లాలో హత్యారాజకీయాలు గుర్తుకొస్తాయి. వందల మంది కనిపించకుండా పోయారు. వారి కుటుంబ సభ్యుల వేదన వర్ణనాతీతం. జిల్లాలో తనకు రాజకీయంగా, ఆర్థికంగా ఎవరు అడ్డొచ్చినా వారిని నిర్దాక్షిణ్యంగా ఊచకోతలు కోశారన్న విమర్శలు వినిపిస్తాయి. పరిటాల రవి హయాంలో ఆర్‌టీసీ పేరుతో ఊచకోతలు ఎన్నో జరిగాయి. రమారమి 700కు పైగా మిస్సింగ్ కేసులు ఉన్నాయి. వీళ్లు పదిహేనేళ్లుగా లేరు. ఎక్కడికెళ్లారో, ఉన్నారో లేదో తెలియదు. పరిటాల మరణానంతరం రాప్తాడులో ఆయన భార్య సునీత గెలిచారు. మంత్రి అయ్యారు. 2019లో ఓడిపోయారు. ఈ కుటుంబం అంటేనే ఇక్కడి ప్రజలు భయపడుతున్నారు. పాత రోజులు మాకొద్దు అంటున్నారు. గడిచిన ఐదేళ్లుగా రాప్తాడు నియోజకవర్గం ప్రశాంతంగా ఉందని, పరిటాల కుటుంబం గెలిస్తే మళ్లీ హత్యారాజకీయాలు మొదలవుతాయని ప్రజలు భయపడుతున్నారు. ప్రధానంగా పరిటాల శ్రీరామ్ వ్యవహార శైలిని రాప్తాడు ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు. జిల్లాలో పరిటాల రవి హయాంలో ఎవరికి ఎమ్మెల్యే సీటు చెబితే వారికే ఇవ్వాలి...కానీ ఇప్పుడు ఇచ్చిన సీటు గెలవడమే గగనమైంది. పరిటాల పేరు చెబితే ఓట్లు వేసే రోజులు లేవు. మాకు మంచి ప్రభుత్వం కావాలి, మా బాగోగులు చూసే ప్రభుత్వం కావాలని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఈసారి రాప్తాడు స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా పరిటాల సునీత పేరును పార్టీ ప్రకటించినప్పటికీ, రేపో మాపో ఆమె స్థానంలో ఆమె కుమారుడు పోటీ చేస్తారనే ప్రకటన వస్తుందని ప్రచారం జరుగుతోంది.

జగన్ ప్రభుత్వానికి రారెవరు సాటి



గత ప్రభుత్వంతో పోల్చుకుంటే ఈ ప్రభుత్వం పథకాల అమల్లో చాలా పారదర్శకంగా ఉంది. విద్య, వైద్యం కోసం గణనీయంగా నిధులు వెచ్చించింది. నాడు–నేడు పథకంలో ప్రభుత్వ బడుల రూపురేఖలు పూర్తిగా మారాయి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాగుంది. జగనన్న గోరుముద్దతో మెనూలో సమూల మార్పులు చేపట్టారు. విభిన్న రుచులతో పౌష్టికాహారం అందిస్తున్నారు. వైద్య రంగానికి జగనన్న ప్రభుత్వం పెద్ద పీట వేసింది. గత ప్రభుత్వంలో ఉన్న జన్మభూమి కమిటీల్లా కాకుండా నేరుగా లబ్ధిదారులకు పథకాలు అందించారు. ఈ ప్రభుత్వానికి ఎవరూ సాటిరారు.

– బొడ్డేపల్లి క్రాంతికుమార్, దోల గోవిందపురం, శ్రీకాకుళం

మీరూ స్పందించండి

పబ్లిక్ వాయిస్

ఎన్నికల గురించి మీరేం అనుకుంటున్నారు.. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి మధ్య తేడా ఏమిటి? పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెరగాలంటే మీ సూచనలేంటి? అభివృద్ధికి మీరిచ్చే నిర్వచనం ఏమిటి? ప్రజలకు, రాజకీయ పార్టీలకు మీరేమైనా చెప్పాలనుకుంటున్నారా? ఇలా ఎన్నికలకు సంబంధించి ఏ అంశంపై అయినా సరే మీ అభిప్రాయాలను **73867 92224** నంబర్‌కు మీ ఫొటో సహా వాట్సాప్ ద్వారా పంపిస్తే ప్రచురిస్తాం.

దేశానికి స్ఫూర్తి సచివాలయ వ్యవస్థ



సీఎం జగన్ ప్రభుత్వం ఏర్పడ్డాక తీసుకున్న సంచలన నిర్ణయం సచివాలయ వ్యవస్థ. దీంతో అర్హులైన ప్రతివారికి సంక్షేమ పథకాలు అందించారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చేతులెత్తేశాయి. వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ప్రాణాలకు తెగించి చేసిన సేవలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి. ట్రేసింగ్, టెస్టింగ్, ట్రీట్మెంట్‌లో దేశానికి ఏపీ దిక్సూచిలా నిలిచింది. ప్రజల వద్దకు ప్రభుత్వాన్ని తీసుకెళ్లిన జగన్ మళ్లీ సీఎం కావడం ఖాయం. దేశంలోని పార్టీలే కాదు పక్క దేశాల్లోని పార్టీలతో కలిసి వచ్చినా జగన్ గెలుపును ఆపలేరు.

–స్వర్ణ వంశీ(సోని), డైరెక్టర్, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ, ప్రకాశం జిల్లా

"రూ.5 లక్షల్లోపు వార్షికాదాయ వర్గాల వారికి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ వర్తింపు. వైద్యం ఖర్చు రూ.1,000 దాటితే ఆరోగ్య శ్రీ కింద ఉచిత వైద్యం. హైదరాబాద్, బెంగళూర్, చెన్నై, వంటి నగరాల్లోని కార్పొరేట్ ఆస్పత్రుల్లోనూ పథకం కింద ఉచిత చికిత్సలు" అంటూ 2019 ఎన్నికల సమయంలో మేనిఫెస్టో ద్వారా చెప్పిన మాటను గత ఐదేళ్లుగా ఆచరణలో చేసి చూపించారు. వైద్యానికి డబ్బులు వెచ్చించే స్తోమత లేని లక్షలాది కుటుంబాలను 'డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ' పథకం ద్వారా ఆదుకున్నారు. ఏకంగా రూ.25 లక్షల విలువ చేసే వైద్య సేవలను పథకం కింద పూర్తి ఉచితంగా అందించారు. గుండె, కిడ్నీ, న్యూరో, క్యాన్సర్ లాంటి ఎంత పెద్ద జబ్బులకైనా చేతి నుంచి చిల్లి గవ్వ ఖర్చు చేయాల్సిన అవసరం లేకుండా కార్పొరేట్ ఆసుపత్రుల్లో నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలకు ఖరీదైన చికిత్సలు అందించారు. కేవలం ఉచిత చికిత్సలు అందించడమే కాకుండా చికిత్సానంతరం వైఎస్సార్ ఆరోగ్య ఆసరా కింద విశ్రాంత సమయానికి భృతి ఇవ్వడం ద్వారా చేయూతనిచ్చారు.


-వడ్డే బాలశేఖర్, సాక్షి ప్రతినిధి

ఆరోగ్యశ్రీ అండగా దిగుల్లేదిక



45.10 లక్షల మంది ఆరోగ్యానికి అభయం

2019లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఐదేళ్లలో ఆరోగ్యశ్రీ పథకం కింద 45,10,645 మందికి సీఎం జగన్ ప్రభుత్వం ఉచితంగా వైద్య సేవలు అందించి వారి ఆరోగ్యాలకు అండగా నిలిచింది. ఇందుకోసం ఏకంగా రూ.13,421.43 కోట్లు పైగా ఖర్చు చేసింది. మరోవైపు చికిత్స పొందిన రోగులకు ఆరోగ్య ఆసరా కింద రూ.1,465.67 కోట్లు వెచ్చించారు. ఇలా ఐదేళ్లలో ఆరోగ్యశ్రీ, ఆసరా కోసం ఏకంగా రూ.14,887 కోట్లకు పైగా ఖర్చు చేసి రికార్డు సృష్టించారు. అదే బాబు హయాంలో 2014–19 మధ్య అరకొర ప్రొసీజర్లతో రూ.5,177.38 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. 2020, 2021లో ప్రపంచాన్ని కోవిడ్ మహమ్మారి అతలాకుతలం చేసింది. ఈ వైరస్‌ను సమర్థంగా ఎదుర్కొన్న రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే తొలిసారిగా కరోనాకు సంబంధించిన 10 రకాల చికిత్సలను 2021 మే, జూన్ నెలల్లో ఆరోగ్యశ్రీలోకి చేర్చింది. రాష్ట్రంలో వైరస్ బారిన పడ్డ రెండు లక్షల మందికిపైగా బాధితులకు ఉచితంగా చికిత్స అందించింది. కోవిడ్ బాధితుల చికిత్స కోసం రూ.744 కోట్ల మేర ఖర్చు చేసింది.





నెల్లూరులో కార్పొరేట్ ఆస్పత్రిలో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సేవలు పొందుతున్న ప్రజలు

ఇలాంటి సేవలు మరెక్కడా లేవు..

దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనట్టుగా ఒక్క ఏపీలోనే వైద్య ఖర్చులతో సంబంధం లేకుండా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పూర్తి ఆరోగ్య రక్షణ కల్పిస్తోంది. గత ఏడాది పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో వివిధ పార్టీలు ఆరోగ్యశ్రీ తరహాలో ఉచిత వైద్యానికి హామీలు ఇచ్చాయి. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని, బీఆర్ఎస్ పార్టీ రూ.15 లక్షల వరకూ ఉచిత వైద్యం అందిస్తామని, బీజేపీ రూ.10 లక్షల వరకూ ఉచిత వైద్యం అందిస్తామని తమ మేనిఫెస్టోల్లో ప్రకటించాయి. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లోని పార్టీలు కూడా ఇలాంటి హామీలనే ఇచ్చాయి. అయితే దేశంలో ఎక్కడాలేని విధంగా రూ.25 లక్షల వరకు ఉచితంగా ఆరోగ్యశ్రీ పథకం కింద సీఎం జగన్ ప్రభుత్వం వైద్యం అందిస్తోంది. క్యాన్సర్ వంటి పెద్ద జబ్బులతో బాధపడే వారికి రూ.25 లక్షలు ఖర్చు అయినా సరే చికిత్సల భారాన్ని మొత్తంగా స్వీకరించింది. గతంలో క్యాన్సర్ చికిత్సలకు ఆరోగ్యశ్రీ కింద ఇచ్చే డబ్బుపై రూ.5 లక్షల పరిమితి ఉండేది. ఆ తర్వాత ఎంత ఖర్చు అయినా రోగులే వైద్య ఖర్చులు భరించాల్సి ఉండేది.

ఆరోగ్యశ్రీతో ఉచితంగా ఖరీదైన శస్త్ర చికిత్సలు

ప్రొసీజర్	ఖర్చు	ఐదేళ్లలో చేపట్టిన మొత్తం కేసులు	చేసిన ఖర్చు (రూ.కోట్లలో)
బైలాట్రల్ కాక్లియర్ ఇంప్లాంటేషన్	రూ. 11,97,248	179	12.69
అల్లోజెనిక్ బోన్ మ్యారో స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ (14 ఏళ్లపైన)	రూ.11 లక్షలు	118	12.77
అల్లోజెనిక్ బోన్ మ్యారో స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంటేషన్(14 ఏళ్ల లోపు)	రూ.10 లక్షలు	110	10.88
గుండె మార్పిడి	రూ.10,77,510	13	1.38
ఆటో ట్రాన్స్‌ప్లాంటేషన్ ఫర్ లింఫోమాస్	రూ.9,35,000	101	9.25
ఒక చెవికి కాక్లియర్ ఇంప్లాంట్	రూ.6,63,624	476	20.42
మైలోమా ఆటోలోగస్ హెచ్ఎస్‌సీటీ	రూ. 6.50 లక్షలు	125	7.95
ట్రాన్స్‌ప్లాంట్ ఫర్ పీడియాట్రిక్ సాలిడ్ క్యాన్సర్	రూ.6.50 లక్షలు	15	0.94

పైసా ఖర్చులేకుండా ఖరీదైన శస్త్రచికిత్స



నేను సాధారణ రైతును. నాలుగేళ్ల క్రితం కిడ్నీలో రాళ్లు చేరాయి. తెలియక అశ్రద్ధ చేయడంతో కిడ్నీలు ఇన్‌ఫెక్షన్ అయ్యాయి. వైద్యులకు చూపిస్తే శస్త్రచికిత్స చేయడానికి రెండు లక్షల రూపాయల వరకూ ఖర్చవుతుందన్నారు. అంత మొత్తం వెచ్చించి ఆపరేషన్ చేసుకొనే శక్తి నాకు లేదు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ నా పాలిట వరంగా మారింది. ఆరోగ్య మిత్ర ద్వారా విశాఖలోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చేరా. పైసా ఖర్చు లేకుండా వైద్యం చేశారు. నయం అయింది. ఇప్పుడు ఆరోగ్యంగా జీవించగలుగుతున్నాను. గడిచిన ఏడాదిలో మళ్లీ రాళ్లు చేరితే ఆరోగ్యశ్రీ ద్వారానే ఆపరేషన్ చేయించుకున్నా. ఆరోగ్యశ్రీ పథకమే లేకుంటే నాకు వైద్యం అందేది కాదు. నా ప్రాణం నిలబడేది కాదు.

– శానాపతి సూర్యనారాయణ, ఉలకాం, నరసన్నపేట మండలం, శ్రీకాకుళం జిల్లా

రోగుల సంతృప్తే ప్రామాణికం

పథకాన్ని బలోపేతం చేయడంతో పాటు, రోగుల సంతృప్తే ప్రామాణికంగా అమలు చేశారు. ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయ్యే రోజు అందించిన చికిత్సలపై రోగుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టి, సంతృప్తి స్థాయిలో అందాయా? లేదా? అనేదానిపై సమ్మతి పత్రం తీసుకుని, రోగుల ఖాతాల నుంచే ఆస్పత్రికి బిల్లు చెల్లింపులు చేపట్టారు. మరో అడుగు ముందుకు వేసి రోగి ఇంటికి వెళ్లాక ఏఎన్ఎంలను వారి ఇళ్ల వద్దకు పంపి మరోసారి అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఆరోగ్యశ్రీ సేవల్లో ఏవైనా సమస్యలుంటే ఫిర్యాదు చేసేందుకు 104 కాల్ సెంటర్‌ను అందుబాటులోకి తెచ్చారు.

కొత్తగా 2,198 ప్రొసీజర్స్

సీఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారం రూ.వెయ్యి వైద్యం ఖర్చు దాటిన చికిత్సలన్నింటినీ ఆరోగ్య శ్రీ పథకం పరిధిలోకి తెచ్చారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనట్టుగా 95 శాతం (1.49 కోట్ల కుటుంబాలకు) ఆరోగ్య భద్రత కల్పించారు. బాబు పాలనలో 1059గా ఉన్న ప్రొసీజర్‌లను 2020 జనవరిలో తొలుత 2059కి పెంచారు. అనంతరం అదే ఏడాది జూలైలో 2,200కి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. దీని ద్వారా 54 క్యాన్సర్ చికిత్సలు పథకంలో అందుబాటులోకి వచ్చాయి. మరోవైపు 2020 నవంబర్‌లో బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ లాంటి పలు పెద్ద చికిత్సలతో ప్రొసీజర్ల సంఖ్యను 2,436కు పెంచారు. పది రకాల కరోనా చికిత్సలను పథకంలోకి చేర్చడంతో ప్రొసీజర్లు 2,446కు చేరాయి. 2022లో మరో 811 చికిత్సలను చేర్చడంతో ఆరోగ్యశ్రీ పథకంలో ప్రొసీజర్ల సంఖ్య 3,257కు చేరింది. ఇలా ఏకంగా 2,198 ప్రొసీజర్లను ఆరోగ్యశ్రీలో చేర్చి మొత్తం 3,257 ప్రొసీజర్లతో పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నారు.

(నాడు - నేడు ఆరోగ్య సేవలు ఇలా)


అంశం	టీడీపీ హయాంలో	ప్రస్తుతం
పరిధిలోకి వచ్చే లబ్ధిదారులు	కేవలం తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలు	తెల్లరేషన్ కార్డు కలిగిన కుటుంబాలతోపాటు, రూ.5లక్షల లోపు ఆదాయం ఉన్న మధ్య తరగతి కుటుంబాలు (1.42 కోట్లకు పైగా కుటుంబాలకు ప్రస్తుతం వర్తింపు)
హెల్త్ కార్డు జారీకి టైమ్‌లైన్	ఉండేది కాదు	దరఖాస్తు చేసుకున్న 20 రోజుల్లో వారి గుమ్మం వద్దకే స్మార్ట్ హెల్త్ కార్డు
ప్రొసీజర్స్	1,059	3,257
నెట్‌వర్క్ ఆస్పత్రులు	919	2371
ఇతర రాష్ట్రాల్లో నెట్‌వర్క్ ఆస్పత్రులు	72	204
ప్రీ ఆథరైజేషన్‌కు సగటు సమయం	మూడు రోజుల వరకూ	24 గంటలలోపు
క్లైమ్ ప్రాసెసింగ్‌కు సగటు సమయం	60 రోజుల పైనే	21 రోజుల లోపు
ఖరీదైన ప్రొసీజర్స్	ఒక చెవికి కాక్లియర్, గుండె మార్పిడి	రెండు చెవులకు కాక్లియర్ ఇంప్లాంటేషన్, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ లాంటి ఖరీదైన ప్రొసీజర్స్, వైద్య ఖర్చుతో సంబంధం లేకుండా క్యాన్సర్ రోగులకు కాంప్రహెన్సివ్ కేర్ సేవలు





చికిత్స అనంతరం అండగా..

అనారోగ్యం కారణంగా ఏదైనా శస్త్ర చికిత్స చేయించుకున్న వారు కొద్ది కాలం బెడ్ రెస్ట్ తీసుకోవాల్సి ఉంటుంది. ఆ సమయంలో పౌష్టికాహారం తీసుకుంటే త్వరగా కోలుకుని తిరిగి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారవుతారు. ఈ క్రమంలో రైతు, ఆటోవాలా, రోజువారీ కార్మిక కుటుంబంలో ఇంటి పెద్ద అనారోగ్యం బారినపడి శస్త్ర చికిత్సలు చేయించుకోవాల్సి వస్తే ఆ ఇల్లు గడవడం కష్టంతో కూడుకుని ఉంటుంది. దీంతో ఇంటి అవసరాల రీత్యా వారు పూర్తిగా కోలుకోకుండానే తిరిగి పనుల్లో నిమగ్నం అయ్యే పరిస్థితులు ఉంటాయి. ఈ నేపథ్యంలో అనారోగ్య సమస్యలు భవిష్యత్‌లో మళ్లీ తిరగబడే అవకాశాలుంటాయి. దీన్ని గుర్తించిన సీఎం జగన్ ఆరోగ్యశ్రీ కింద శస్త్ర చికిత్సలు చేయించుకున్న నిరుపేద, మధ్యతరగతి ప్రజలకు విశ్రాంత సమయంలో అండగా నిలిచేలా వైఎస్సార్ ఆరోగ్య ఆసరా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా 1519 ప్రొసీజర్స్‌లో వైద్యులు సూచించిన విశ్రాంత సమయానికి రోజుకు రూ.225 చొప్పున, లేదా నెలకు గరిష్టంగా రూ.ఐదు వేలు చొప్పున ప్రభుత్వం జీవన భృతి అందిస్తోంది. రోగి ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయిన రోజున బ్యాంక్ ఖాతాలో ఆసరా మొత్తాన్ని జమ చేస్తున్నారు. 2019 డిసెంబర్ 12వ తేదీ నుంచి ఇప్పటి వరకు 24,59,090 మందికి రూ.1,465.75 కోట్ల మేర సాయం అందించారు. అంతకు ముందు బాబు జమానాలో ఈ తరహాలో నిరుపేద, మధ్యతరగతి ప్రజలకు ఏనాడు అండగా నిలవలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే తొలిసారిగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.



మా బిడ్డకు పునర్జన్మనిచ్చారు

మా బాబుకు తొమ్మిదేళ్లు. ఆరు నెలల క్రితం ఉన్నట్టుండి ఫిట్స్ వచ్చింది. స్థానిక వైద్యుడికి బాబును చూపించాం. ఆయన సలహాతో విజయవాడలోని ఆంధ్ర ఆస్పత్రికి తీసుకెళ్లాం. వైద్య పరీక్షలన్నీ చేసిన వైద్యులు గుండెకు సంబంధించిన సమస్య తో బాబు బాధపడుతున్నాడని చెప్పారు. ఓపెన్ హార్ట్ సర్జరీ చేయాలన్నారు. తాపీ పని చేస్తూ జీవనం సాగిస్తుంటాను. ఆ సంపాదనతో బాబుకు ఓపెన్ హార్ట్ సర్జరీ అంటే ఏం చేయాలో కూడా తెలీలేదు. ఆ కష్టకాలంలో సీఎం జగన్ ప్రభుత్వం అందించిన ఆరోగ్యశ్రీ కార్డు ఆదుకుంది. బాబుకు ఉచితంగా ఆంధ్ర ఆస్పత్రిలోనే ఓపెన్ హార్ట్ సర్జరీ నిర్వహించారు. ప్రస్తుతం బాబు ఆరోగ్యంగా ఉన్నాడు. మేం బాబుకు జన్మనిస్తే.. సీఎం జగన్ పునర్జన్మనిచ్చారు. ఆయన రుణం ఏమిచ్చినా తీర్చుకోలేం.

– సీహెచ్.అబ్రహం, ఆళ్లవారిపాలెం, బాపట్ల జిల్లా

ఉచితంగా క్యాన్సర్‌కు వైద్యం



ఛాతీలో గడ్డలు రావడంతో అనంతపురంలోని ఓ ఆస్పత్రికి వెళ్లాను. టెస్ట్‌లు చేసి క్యాన్సర్ అని చెప్పారు. వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తుంటాం. అలాంటి మేము అంతమొత్తంలో ఖర్చయ్యే శస్త్రచికిత్స చేయించుకోవడం ఎలా అని మథనపడ్డాం. ఆ పరిస్థితుల్లో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా శస్త్రచికిత్స ఉచితంగా చేస్తారని తెలిసిన వాళ్లు చెప్పడంతో అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లాం. అక్కడ రూపాయి ఖర్చు లేకుండా చికిత్స చేస్తున్నారు.

– పి.రామలక్ష్మి, నల్లబోయనపల్లి, శ్రీసత్యసాయి జిల్లా

ఇంటింటా ఆరోగ్య విప్లవం

ఇంటర్వ్యూ

"డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని పేదల పాలిట అపర సంజీవనిగా ఆవిష్కరించారు.. ఆయన తనయుడిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇంకో నాలుగడుగులు ముందుకు వేసి ఈ పథకానికి మరిన్ని హంగులు చేర్చారు.. మారుతున్న జీవన ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని నేడు రూ.25 లక్షల వరకు వైద్య సేవలను పెంచడం ద్వారా వైద్య ఆరోగ్య రంగంలోనే పెను విప్లవం సృష్టించారు.. నిరుపేదకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు ఉచితంగా అందాలన్న జగన్ సంకల్ప బలమే ఈ పథకం విజయానికి తొలిమెట్టు.. నిరంతరం వైద్య ఆరోగ్య రంగంపై సమీక్షలు నిర్వహించి, ఆరోగ్యశ్రీ పథకం దశ దిశను అద్భుతంగా మార్చేశారు.. పేదింటి మొదలు మధ్యతరగతి వరకు ఆరోగ్యశ్రీ సేవలను అందించడంలో సీఎం జగన్ అద్వితీయ కృషి చేశారు" అని రాష్ట్ర నెట్‌వర్క్ ఆస్పత్రుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి 'సాక్షి'తో పంచుకున్నారు.

- రోగుల సంతృప్తే ప్రామాణికంగా సేవలు
- వివిధ మార్గాల్లో సేవలపై ప్రజాభిప్రాయ సేకరణ
- నెట్‌వర్క్ ఆస్పత్రుల్లోనూ పెరిగిన జవాబుదారీతనం
- బిల్లు చెల్లింపుల్లోనూ జాప్యం తగ్గుదల

సాక్షి ఇంటర్వ్యూలో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసుపత్రుల రాష్ట్ర చైర్మన్ డా బూసిరెడ్డి నరేంద్ర రెడ్డి వెల్లడి



సాక్షి, అమరావతి: 'గడిచిన ఐదేళ్ల పాలనలో విప్లవాత్మక సంస్కరణలతో సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని బలోపేతం చేసింది. రూ.5 లక్షల లోపు వార్షికాదాయమున్న వారందరినీ పథకం పరిధిలోకి తేవడం ద్వారా మధ్యతరగతి కుటుంబాలకు సైతం ఆరోగ్య భరోసా కల్పించింది..' అని ఆరోగ్యశ్రీ ప్రైవేట్ నెట్‌వర్క్ ఆస్పత్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బూసిరెడ్డి నరేంద్ర రెడ్డి అంటున్నారు. గతంతో పోలిస్తే నెట్‌వర్క్ ఆస్పత్రులకు బిల్లు చెల్లింపుల్లో జాప్యం తగ్గిందని వెల్లడించారు. గత ఐదేళ్ల పాలనలో ఆరోగ్యశ్రీ పథకం అమలు, ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా రోగులకు జరిగిన మేలు తదితర అంశాలను 'సాక్షి'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో నరేంద్రరెడ్డి వివరించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

ప్రతి రోగి సంతృప్తిగా ఇంటికి వెళ్తున్నారు

ఆరోగ్యశ్రీ సేవల్లో ప్రొసీజర్‌ల సంఖ్యను ఏకంగా 3257కు పెంచారు. దీంతో అన్ని రకాల వ్యాధులు, అనారోగ్య సమస్యలకు చికిత్సలు లభిస్తున్నాయి. ఉదాహరణకు అధిక వ్యయంతో కూడుకున్న క్యాన్సర్, గుండె సంబంధిత జబ్బులు, రెండు చెవులకు కాక్లియర్ ఇంప్లాంటేషన్ వంటి చికిత్సలు పథకంలో కవర్ అవుతున్నాయి. రూ.5 లక్షల లోపు వార్షికాదాయమున్న వారినీ పథకం పరిధిలోకి తీసుకురావడంతో ఓ మోస్తరు ఎగువ మధ్యతరగతి కుటుంబాలు సైతం ఉచిత వైద్య సేవలు పొందుతున్నాయి. వైద్య సేవల వ్యయ పరిమితినీ రూ.25 లక్షలకు పెంచడంతో ఏదైనా ఖరీదైన చికిత్సలకు పథకం అండగా ఉంటుందనే ధీమా ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ఆరోగ్యశ్రీ సేవలను ఎలా వినియోగించుకోవాలో ప్రజలను విస్తృతంగా ప్రభుత్వం చైతన్య పరిచింది. ఏదైనా అనారోగ్య సమస్య వస్తే ఆరోగ్యశ్రీ కార్డు చేతిలో పట్టుకుని నేరుగా నెట్‌వర్క్ ఆస్పత్రులకు ప్రజలు వస్తున్నారు. దీంతో చేతి నుంచి రూపాయి ఖర్చు పెట్టే పనిలేకుండానే లబ్ధిదారులకు చికిత్సలు అందుబాటులో ఉంటున్నాయి. గతంతో పోలిస్తే 200 శాతం వైద్య సేవల్లో వృద్ధి నమోదైంది.

ఆసుపత్రుల్లో జవాబుదారీతనం పెరిగింది

2019కి ముందు ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్స పొందిన రోగుల నుంచి అభిప్రాయ సేకరణ ఉండేది కాదు. సీఎం జగన్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో వైద్య సేవలపై వివిధ మార్గాల్లో అభిప్రాయ సేకరణ ప్రారంభించింది. చికిత్సానంతరం రోగి ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ తర్వాత ఇంటికి వెళ్లే సమయంలో వైద్య సేవలు సంతృప్తికరంగా ఉన్నాయా? అన్నదానిపై సమ్మతి పత్రం తీసుకునే విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇంటికి వెళ్లాక.. చికిత్స అందించడానికి ఆస్పత్రిలో అదనంగా డబ్బు వసూలు చేశారా? వైద్య సేవలన్నీ మెరుగ్గా ఉన్నాయా? లేదా? ఇలా వివిధ అంశాలపై ఏఎన్ఎంలు సర్వే చేస్తున్నారు. చికిత్స పొందడంలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే ఫిర్యాదులు చేయడానికి 104 కాల్ సెంటర్లను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ఈ క్రమంలో నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో యాజమాన్యాల్లో జవాబుదారీతనం పెరిగింది. ఏ చిన్న తప్పు జరిగినా, ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనే ఉద్దేశంతో వైద్య సేవలను మేం మెరుగ్గా అందించడానికి ప్రాధాన్యం ఇచ్చాం. ఒకప్పుడు నెట్‌వర్క్ ఆస్పత్రులు వెయ్యి లోపు ఉండేవి. నేడు 2 వేలకు పైగా ఆస్పత్రులకు సేవలను విస్తరించారు. ఈ క్రమంలో ప్రజలకు వైద్య సేవల అవకాశాలతో పాటు మాలో మాకు పోటీ పెరిగింది. ఎందుకంటే నాణ్యమైన వైద్య సేవలు అందిస్తేనే ప్రస్తుతం రోగులు మా వద్దకు వచ్చే పరిస్థితి ఉంది. ఈ ఆస్పత్రి కాకుంటే మరో ఆస్పత్రి అన్న ధీమా ఆరోగ్యశ్రీ లబ్ధిదారుల్లో వచ్చింది. గతంలో ఈ పరిస్థితి ఉండేది కాదు.

మొట్టమొదటి ప్రభుత్వం

కరోనా వైరస్ వ్యాప్తి సమయంలో బాధితులకు ఉచిత వైద్య సేవల కల్పనలో ఈ ప్రభుత్వం ఎంతో వేగంగా స్పందించి, బాధితులను వైరస్ నుంచి సత్వరమే కోలుకునేలా వ్యవహరించింది. ప్రైవేట్ ఆస్పత్రుల్లోనూ 50 శాతం పడకల్లో ఆరోగ్యశ్రీ కింద ఉచిత చికిత్సలు అందించింది. దేశంలోనే మొట్టమొదటగా కరోనాకు సంబంధించిన అన్ని రకాల చికిత్సలను ఈ ప్రభుత్వం ఆరోగ్యశ్రీలో పరిధిలోకి తెచ్చింది. ఈ వైరస్ బారినపడిన బాధితులు వైద్యం కోసం ఆర్థిక ఇబ్బందుల పాలు కాకుండా ఆదుకుంది. అదే సమయంలో తీవ్ర ఆర్థిక సంక్షోభ పరిస్థితులకు ఎదురొడ్డి చికిత్సలు చేసిన ఆస్పత్రులకు త్వరితగతిన ప్రభుత్వం బిల్లులు చెల్లింపులు చేసింది. వందల ఆస్పత్రులు మూత పడకుండా అండగా నిలిచింది.

ప్రాధాన్యం పెరిగింది

ఆరోగ్యశ్రీ పథకం అమలులో నెట్‌వర్క్ ఆస్పత్రుల పాత్ర ఎంతో కీలకం. ఈ క్రమంలో మాకు ఎదురయ్యే సమస్యలు, మా డిమాండ్ల పరిశీలన, పరిష్కారానికి ప్రభుత్వం తగిన ప్రాధాన్యం ఇచ్చింది. నెట్‌వర్క్ ఆస్పత్రుల యాజమాన్యాల సమస్యలను ట్రస్ట్ దృష్టికి తీసుకుని వెళ్లి, వాటి పరిష్కారానికి ప్రత్యేకంగా గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసింది. ఈ సెల్‌లో ఆస్పత్రుల యాజమాన్య సంఘం ప్రతినిధులను భాగస్వామ్యం చేసింది. ట్రస్ట్ సాఫ్ట్‌వేర్‌లోనూ మార్పులు తెచ్చింది. గతంలో వన్‌వే ట్రాఫిక్ లాగా సాఫ్ట్‌వేర్ ఉండేది. మాకు ఏమైనా సందేహాలు, సమస్యలు ఉంటే వాటిని తెలియజేసే వీలు ఉండేది కాదు. ప్రస్తుతం మా వైపు నుంచి ఏదైనా చెప్పుకోవాలన్నా చెప్పుకోగలుగుతున్నాం. వైద్య సేవల ప్యాకేజీ రివిజన్ చేయాలన్న మా డిమాండ్‌ను ప్రభుత్వం పరిశీలించింది. ఆ ప్రక్రియనూ ప్రారంభించింది. భవిష్యత్తులో ఈ అంశం కొలిక్కి వస్తుందని ఆశిస్తున్నాం. విధాన పరంగా ఏమైనా నిర్ణయాలు తీసుకునే సమయంలో యాజమాన్యాల అభిప్రాయాలను తీసుకోవడం ఈ ప్రభుత్వంలోనే ప్రారంభమయింది.